# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

(పన్నెండవ సమావేశము: మూడవ రోజు)

---

శుక్రవారము, 18 ఫిబ్రవరి, 1994

---

(సభ ఉదయం 8·30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

### ప్రశ్నలు–వాగ్రూప సమాధానములు

మిస్టర్ స్పీకర్:– క్వశ్చన్ నెం *(9116) 20 గౌరవసభ్యులు శ్రీ పి·నాగేశ్వర రావు గారి అభ్యర్థనపై పోస్ట్‌పోన్ చేయబడింది·

### సున్నా శాతం ఫలితాలతో పాఠశాలలు

21-

*8787– సర్వశ్రీ ఎన్·రాఘవరెడ్డి (నక్రేకల్) బి·వెంకటేశ్వరరావు (మధిర) డి· రాజగోపాల్ (ఆచంట) పి·రామయ్య,(నిడుమోలు):-ప్రాథమిక, సెంకడరీ విద్యాశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1992–93 విద్యా సంవత్సరంలో పదవ తరగతి, ఏడవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో సున్నా శాతంగానీ, పది శాతంకంటే తక్కువగానీ పలితాలు పొందిన పాఠశాలలున్నాయా; ఉంటే వాటి వివరాలేమి;

(ఆ) అందుకు కారణాలేమి; వాటి సామర్థ్యాన్ని 1993–94లో పెంపొందించేందుకు తీసుకున్న చర్యలేమిటి?

ప్రాథమిక,సెకండరీ విద్యాశాఖ మంత్రి డా॥ పి·వి·రంగారావు:– అవునండీ· వాటి వివరాలు ఈ విధంగా ఉన్నాయి·

---

*An asterisk before the name indicates confirmation by the Member.

| పాఠశాల యాజమాన్యం పేరు | నున్నాశాతం ఫలితాలు పొందిన పాఠశాలల సంఖ్య | | 10 శాతం కంటే తక్కువ ఫలితాలు పొందిన పాఠశాలలసంఖ్య | |
|---|---|---|---|---|
| | 10వ తరగతి | 7వ తరగతి | 10వ తరగతి | 7వ తరగతి |
| (1) | (2) | (3) | (4) | (5) |
| ప్రభుత్వ పాఠశాలలు | 46 | 5 | 92 | 10 |
| జిల్లాపరిషత్తు పాఠశాలలు | 172 | 20 | 327 | 38 |
| మునిసిపల్ పాఠశాలలు | 2 | -- | 7 | 3 |
| ఇతర పాఠశాలలు | 10 | 4 | 25 | 2 |
| | 230 | 29 | 451 | 53 |

(ఆ) ఫలితాల విశ్లేషణ జరిపి, ఈ క్రింది అంశాలు ముఖ్య కారణాలుగా గుర్తించడమయింది

(1) పాఠశాలలలో సబ్జెక్టును బోధించే ఉపాధ్యాయులు లేకపోవడం
(2) విద్యార్థులు పరీక్ష వ్రాయడానికి తగినంత కృషి చేయకపోవడం
(3) పాఠశాలలు మారుమూల ప్రదేశాలలో ఉండడం.
(4) కొన్ని పాఠశాలలు షిఫ్టు పద్ధతిలో పనిచేయడం

<u>తీసుకున్న చర్యలు.</u>

జిల్లా కలెక్టర్ల అధ్వర్యంలో జిల్లాస్థాయి కమిటీలు అతి తక్కువగా ఉన్న ఫలితాలను సమీక్షించి, విద్యాబోధన నాణ్యతను మెరుగు పరిచేందుకు పెక్కు చర్యలు గైకొనడం జరిగింది అవి ఏమంటే:-

(i) అవసరం ఉన్న పాఠశాలకు సబ్జెక్టు ఉపాధ్యాయులను నియోగించడం.
(ii) సిలబసును సకాలంలో పూర్తిచేయడం.
(iii) ప్రస్తుత విద్యా సంవత్సరంలో అత్యధిక శాతం ఫలితాలు సాధించడానికి పాఠశాలలకు లక్ష్యాలను నిర్ణయించడం.

(iv) తరచు అధికారులచేత పాఠశాలలను నియతకాలికంగా తనిఖీ చేయించడం, ప్రధానోపాధ్యాయుల చేత అంతరంగిక పర్యవేక్షణ జరిపించడం.

మిస్టర్ స్పీకర్ :- ప్రశ్న నెం.8787. సెంకడరీ విద్యాశాఖ మంత్రి సమాధానం చెప్పవలసి ఉంది.

శ్రీ ఎం.ఓంకార్ (నర్సంపేట):- గిన్నీస్ బుక్‌లోకి ఎక్కడానికి ఎంత తేడా ఉందని అంటున్నాను.

డా.పి.వి.రంగారావు:- గిన్నీస్ బుక్‌లోకి వెళ్ళడానికి చాలా తేడా వుంది.

మిస్టర్ స్పీకర్:- నేను వినలేదు. కొత్తగా ఏమిటి ? ఏమి వచ్చింది ?

శ్రీ ఎం.ఓంకార్:- గిన్నీస్ బుక్‌లోకి ఎంత తేడా వుంది?

శ్రీ పి. అశోక గజపతి రాజు:- అబ్బో...అబ్బో..

డా.పి.వి.రంగారావు:- గిన్నీస్ బుక్ చాలా దూరం వుంది. లాభం లేదు. అసలు మీ కాలంలోనే ఎక్కవలసింది.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు చాలా పొడవయిన సమాధానం చెప్పారు. అసలు 451, 230 మొత్తం 680 అంటే దాదాపు 700 పాఠశాలలు సున్నా రిజిల్ట్సలోపల ఉందని వచ్చింది. 10వ తరగతి మాత్రమే నేను చెబుతున్నాను 7వ తరగతిలో కూడా 29, 53 దాదాపు 80 పైన 7వ తరగతిలో సున్నా రిజల్ట్స వచ్చాయని అన్నారు. దానికి మంత్రిగారు అంగీకరిస్తున్నారు. కనీసం వాటికి ఉండే టీచర్స్ లేకపోవడం ఒక కారణం అనీ, రెండవ కారణం మారుమూల ఉండే గ్రామాలు అని అనడం. మారుమూల పాఠశాలలు వుంటే జీరో రిజల్ట్స ఎందుకు రావాలి. వారు ఇప్పటికీ పర్యవేక్షణ ఎక్కువ చేయమని చెబుతున్నాము అని చెబుతున్నారు. నాకు అర్థం అయినంత వరకు పర్యవేక్షణ ప్రతిసంవత్సరం నిజంగా జరిపితే అటువంటి రిజల్ట్స వచ్చేవా? మేము 1, 2సార్లు జిల్లా స్థాయికి వెళ్ళి చూశాము. రాష్ట్రస్థాయిలో వేస్తేనయినా ప్రాధాన్యత వహిస్తుంది అని చూస్తున్నాము. ఒక్క పాఠశాలలో ముగ్గురు లెక్కల టీచర్లు ఉంటారు, ఇద్దరు సైన్సు టీచర్లు ఉంటారు. అటువంటి పరిస్థితులలో అక్కడినుండి వారిని మార్చడానికి జడ్.పి.కి అధికారం లేదు. ప్రత్యేకంగా మీకు రాసి తెప్పించుకోవాలి. కనీసం కలక్టరు గారికి అయినా అటువంటి అధికారం ఇవ్వవచ్చు. ఒక బడి షిఫ్ట్‌చెయడానికి, టీచర్స్‌ను మార్చడానికి కలక్టరుకు అధికారం ఇవ్వవచ్చు. టీచర్ ఇష్టపడితేనే మార్చే పద్ధతి వుంటే అసలు స్కూల్స్ బాగుపడతాయా అని నా ప్రశ్న. మీరు ఏదయితే చెబుతున్నారో, పర్యవేక్షణ వున్న పాఠశాలలో ఎంతమంది డి.ఇ.వో.లు గానీ, వారి క్రింద వున్న ఉప అధికారులు గానీ ఎన్ని పాఠశాలలు పర్యవేక్షించారు, ఏమేమి సజెషన్స్ ఇచ్చారో చెప్పండి. తక్షణం టీచర్స్ ఎక్కువ వున్నచోటనుండి తక్కువ వున్న చోటుకు మార్చడానికి ప్రయత్నిస్తారా ? ఖాళీలు భర్తీచేయడానికి మీరు చెస్తున్న ప్రయత్నం ఏమిటి? 20 వేలు పోస్టులు ఖాళీగా వుంటే స్కూల్స్ పెట్టడం ఎందుకు? మానివేయడం మంచిది కదా,

అందుకని మంత్రిగారిని అడిగేది పోస్టులు ఫిలప్ చేయడానికి ఏమి చేస్తారు? మార్చే అధికారం కనీసం కలక్టరుకు ఇస్తారా? ఎందుకు ఆలస్యం చేస్తున్నారు? అడిగిన వాటికి సమాధానం చెప్పండి.

డా. పి. వి. రంగారావు:– అధ్యక్షా, పెద్దలు రాఘవ రెడ్డిగారు వెలబుచ్చిన అభిప్రాయాలతో, ఆవేదనతో మేము కూడా అంగీకరిస్తున్నాము. వారు మొదట ప్రశ్నవేశారు ఏమిటంటే, రిమోట్ ఏరియాలలో వున్నంత మాత్రాన పాఠశాలలో జీరో పర్సెంట్ ఎందుకు వస్తుంది అని అడిగారు. అధ్యక్షా, అదిలాబాద్ జిల్లాలో 41 పాఠశాలలకు, నిజామాబాద్ జిల్లాలో 34 పాఠశాలలకు అంటే దాదాపు 55 శాతం పాఠశాలలకు జీరో పర్సెంట్ రావడానికి కారణం ఏమిటంటే, రిమోట్ ఏరియాలలో వున్నందున. శాంతి భద్రతలు కరవయినందున, ఒకవేళ పాఠశాలలో ఉపాధ్యాయులను వేసినా, వారు అనేకరకాల వత్తిడులు వచ్చి ఆ ప్రాంతాలకు వెళ్ళడానికి నిరాకరించి ఒక రకంగా నా వద్దకు వచ్చి చాలా ప్రమాదకరమయిన పరిస్థితి అక్కడ వుంది కాబట్టి, ఆ గ్రామాలకు వెళ్ళడానికి నిరాకరిస్తున్నారు. ఇది ప్రముఖమయిన కారణంగా నేను భావిస్తున్నాను. మిగతా కారణాలు ఇంతకు ముందు చెప్పినట్లుగా, పాఠశాలలో కొన్ని సబ్జక్టుల టీచర్లు లేకపోవడం. అందుకే నా అధ్యక్షతన జిల్లా కలక్టర్ల సమావేశం ఏర్పాటుచేసి స్పష్టమయిన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. గత సంవత్సరం జూలై నెలలో డి. ఇ. వోల సమావేశం ఏర్పాటు చేసి జీరో పర్సెంట్ ఎందుకు వస్తుంది అనేదానిమీద కూడా కొంత ఆలోచన చేయడం జరిగింది. గమ్మత్తు ఏమిటంటే టీచర్స్ లేకపోతే ప్రభుత్వాన్ని అనవచ్చు. కానీ 21 పాఠశాలలలో టీచర్స్ – ఉపాధ్యాయులు అందరూ వుండగా, అన్ని వసతులు ఏర్పాటు చేయగా అక్కడ జీరో పర్సెంట్ ఎందుకు వచ్చింది అని విశ్లేషణ చేశాను. విద్యార్థులు వున్నారు, టీచర్స్ వున్నారు. ఉదాహరణకు సికింద్రాబాద్‌లోని గుజరాతీ.....

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– చర్యలేమన్నా తీసుకున్నారా? అది చెప్పండి ముందు.

డా. పి. వి. రంగారావు:– చర్య తీసుకున్నాము కనుకనే పరిస్థితులు మెరుగు పడుతున్నాయి. గవర్నమెంట్ గుజరాతీ స్కూలు సికింద్రాబాదు జీరాలో వుంది. ఒక ఉదాహరణ చెబుతున్నాను. అక్కడ పాఠశాల గేట్‌దాకా, అధ్యక్షా....మీరు ప్రత్యేకంగా వినాలి.

మిస్టర్ స్పీకర్:– నేను వింటే లాభం లేదు.

డా. పి. వి. రంగారావు:– మీరు వింటే అందరూ వింటారు.

శ్రీ ఎం. ఓంకార్:– అధ్యక్షా, మీరు బెత్తం చూపిస్తున్నట్లుగా వుందేమో మరి.

డా. పి. వి. రంగారావు:– నాకు చూపించరు. (ప్రతిపక్షాలను చూస్తూ) వారికే చూపిస్తారు. అధ్యక్షా, ఆ పాఠశాలలో జీరో రిజల్ట్స్ ఎందుకు వచ్చిందని ఆ పాఠశాలను

అకస్మాత్తుగా తనిఖీ చేశాను. అంటే ఏమిటంటే చక్కటి స్కూలు, సిమెంట్ రోడ్డు పాఠశాల గేటువరకు వేసి ఉంది. పాఠశాల ఆవరణ సిమెంట్ చేశారు. అందరు టీచర్స్ వచ్చారు. లైబ్రరీ వుంది, ల్యాబ్ ఫెసిలిటీ వుంది, టీచర్స్ అందరూ హాజరయ్యారు. టెంత్‌క్లాస్ వాళ్ళను నా పేరు ఏమిటని అడిగితే....21 పాఠశాలలో టీచర్స్ ఉండగా, సైంటిఫిక్ ఎక్విప్‌మెంట్, లైబ్రరీ ఉండగా, ఎందుకు జీరో పర్సంట్ వచ్చింది అని నేను విశ్లేషణ చేస్తే దానికి తెలిసింది ఏమిటంటే....

. శ్రీ కె. విద్యాధర రావు (చింతలపూడి):– ఇంత సుదీర్ఘమయిన సమాధానం ఎట్లా సార్.

డా. పి. వి. రంగారావు:– సుదీర్ఘమయిన ప్రశ్న తరువాత సుదీర్ఘమయిన సమాధానం చెప్పే అవకాశం మీరు కలిగించాలి. సుదీర్ఘమయిన ప్రశ్న వేసిన తరువాత...

మిస్టర్ స్పీకర్:– ఆన్సర్ చెప్పిన తరువాత సప్లిమెంటరీలు ఒకేసారి అడగండి.

డా. పి. వి. రంగారావు:– వారి ఆవేదన పూర్తిగా అర్థం చేసుకున్నాను. అందుకే సవివర మయిన సమాధానం చెప్పడమే నా ఉద్దేశ్యం. ఈ 21 పాఠశాలలలో... అధ్యక్షా, మీరు నా రక్షణకు రావాలి. నేను సమాధానం చెప్పే అవకాశం నాకు కల్పించాలి. సుదీర్ఘమయిన ప్రశ్న వేసే హక్కు వారికి ఎట్లా వుందో, నాకు కూడా సుదీర్ఘమయిన ఆన్సర్ చేసే అవకాశం ఉంటుంది కదా?

మిస్టర్ స్పీకర్:– (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) ఒక పనిచేయండి. వారు సుదీర్ఘ మయిన సమాధానం చెబుతారు కనుక మీకు ఓపిక లేదు. కాబట్టి మీరంగరూ కలిసి ఒకేసారి అడగండి. తరువాత సమాధానం వస్తుంది.

డా. పి. వి. రంగారావు:– ఒకరొకరు అడిగితే సమాధానం చెబుతాను. సహస్రావధానం, అష్టావధానం కాదు. సమాధానానికి క్వశ్చన్ అవర్ మొత్తం తీసుకున్నా నాకేమీ అభ్యంతరం లేదు.

మిస్టర్ స్పీకర్:– అప్పటికీ అనుమానాలు నివృత్తి కావు.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:– (మెట్‌పల్లి) ఒక క్లారిఫికేషన్ సార్. మంత్రిగారు అంటే చాలా వివరంగా ఇచ్చారు. సుదీర్ఘమయిన సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా వున్నారు. మీరు చెప్పారు. 930 వరకు చెప్పవచ్చని. మరీ ఆశ్చర్యకరమయిన విషయం ఏమిటంటే అన్ని సదుపాయాలు ఉన్నా నిల్ రిజల్ట్సు వస్తు ఉంటే కొనసాగించడం, మంత్రిగారు, ఈ ఆశ్చర్యం వారే స్వయంగా కనుగొని....

డా. పి. వి. రంగారావు:– కనుగొన్న తరువాతనే విశ్లేషణకు ప్రయత్నించాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఈ సమాధానం కాదు. వారికి అర్థం కాని విషయం మంత్రిగారికి చెబుతాను. కనుగొన్న తరువాత పరిష్కారం ఆలోచించాలి. మంత్రిగారు 10వ తరగతికి అపియర్ అయితే దానికి కారణం ఏమిటి అనేది అర్థం అవుతుంది.

డా. పి. వి. రంగారావు:- నాకేమీ అభ్యంతరం లేదు. వారు 7వ తరగతి పరీక్షకు కూర్చుంటే, నేను 10వ తరగతి పరీక్షకు కూర్చుంటాను.

(నవ్వులు)

అధ్యక్షా, నా సమాధానం పూర్తి కాలేదు.

శ్రీ ఎం. నర్సింహా రెడ్డి:- క్వశ్చన్ అడిగిన వాళ్లను అందరినీ కూర్చోబెట్టి క్లాస్ తీసుకోమనండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఒక మాట. దయచేసి వినండి. వారు చెప్పిన సమాధానం లోనే, కాలుతొక్కిన రోజే కాపురం చేసే సంగతి తెలుస్తుంది. అని చర్య తీసుకొనే బదులు చాలా హాస్యాస్పదంగా, నవ్వుకుంటూ సమాధానం చెప్పే పద్ధతి కాలుతొక్కిన నాడే కాపురం చేసే పరిస్థితి తెలుస్తోంది అన్నట్లుగా వుంది.

హోంశాఖా మంత్రి శ్రీ ఎ. ధర్మారావు:- రాఘవ రెడ్డిగారి సమాదానం మంత్రిగారికి అప్లయి కాదు.

శ్రీమతి ఇ. సీతారామమ్మ (కూచిపూడి):- అధ్యక్షా, మహిళలను కించపరిచే విదంగా వారు సామెతలు వాడడం మంచి పద్ధతి కాదు. ఇంకా వేరే ఏ సామెతనయినా వాడవచ్చును కానీ ఇటువంటి అవమానకరమయిన సామెతలు వాడవద్దని కోరుతూ, దానిని వెంటనే రికార్డునుండి తొలగించాలని కోరుతున్నాను.

డా. పి. వి. రంగారావు:- అధ్యక్షా, నేను కూడా సీతారామమ్మ గారిని సపోర్టు చేస్తున్నాను. ఈ విషయం రాఘవరెడ్డిగారు, సీతారామమ్మగారు తేల్చుకొన్న తరువాత నా సమాధానం వుంటుంది.

శ్రీమతి ఇ. సీతారామమ్మ:- అది రికార్డునుండి తొలగించండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- తప్పు చెప్పలేదు సార్. నేను అడిగింది ఏమిటంటే మంత్రి గారు ఒకవైపున బాధపడలేదు. ఎందుకంటే ఆ స్కూల్స్‌లో జీరో రిజల్ట్సు వచ్చాయని బాధ పడేదానికి బదులు సంతోషంగా, నవ్వుతూ సమాదానం చెబితే ఏమీ ఘనిపాలేదు. ఆ డిపార్ట్‌మెంట్ ఎంత అధ్వాన్నంగా పని చేస్తున్నదనే బాధలేకుండా ఆవిధంగా మాట్లాడుతుంటే నేను ఆ సందర్భంగా అన్నాను.

మిస్టర్ స్పీకర్:- అందులో ఆడవాళ్ల ప్రస్తావన ఉంది.

శ్రీ ఎన్.రాఘవరెడ్డి:- నేను ఆ సందర్భంగా మాట్లాడుతుంటే ఆమెకు అర్థం కాదు. అర్థం చేసుకోకుండా మాట్లాడుతోంది.

డా.పి.వి.రంగారావు:- రాఘవరెడ్డిగారు చెప్పింది నాకు వర్తించదు. అధ్యక్షా. ప్రశ్న పూర్తిగా....

శ్రీ బి.వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, విద్యారంగం పైన మన ప్రభుత్వానికి ఉన్న 8-5 సవతి తల్లిప్రేమ ఎంతో కనపడుతోంది. బడులు లేవు. పంతులు లేరు చెట్ల క్రిందనే ఉ బడులు ఉన్నాయి. పంతుళ్లురారు, చదువు చెప్పడంలేదు, ఇలా అనేక సమస్యలున్నాయి. దయచేసి మంత్రిగారిని ఇంతకన్నా అడిగినా, దానికి అదనపు సమాదానం వస్తుందని నేను ఆశించడం లేదు. ఏదైనా దయతలచి ఈ సమావేశం అయిపోయే లోగా దీని గురించి ఒక ప్రత్యేకమైన చర్చకు అవకాశం ఇస్తే, దీనికి న్యాయం జరుగుతుందని నా విజ్ఞప్తి.

డా॥ పి.వి.రంగారావు:- అధ్యక్షా, 6,420 పాఠశాలల్లో 230 పాఠశాలలలో సున్న శాతం ఫలితాలు వచ్చాయి. అంటే, 3.6 శాతం పాఠశాలలలో మాత్రమే సున్న శాతం ఫలితాలు వచ్చాయి. అదే విధంగా 2.7 శాతం పాఠశాలల్లో జడ్.పి.పి. పాఠశాలలలో సున్న శాతం ఫలితాలు వచ్చాయి.

(అంతరాయం)

శ్రీ కె.యర్రన్నాయుడు(హరిశ్చంద్రాపురం):- అధ్యక్షా. ఇపుడు బోడేపూడి వెంకటేశ్వరరావుగారు చెప్పిన దానితో నేను ఏకీభవిస్తున్నాను. ఈ రోజు రాష్ట్రంలో 4 సంవత్సరాల నుంచి, ప్రతి శాసన సభలో ఉపాధ్యాయుల నియామకం గురించి ప్రతిసాం చర్చకు వస్తుంది. పంచాయతీరాజ్ శాఖామాత్యులు, విధ్యా శాఖ్యామాత్యులు ఒక నెల లోపల, లేదా 6 నెలల లోపల ఈ సమస్య పరిష్కరిస్తామని అంటారు. కాని ఈ రోజు పాఠశాలల్లో జీరో నిష్పత్తి రావడానికి ఉపాధ్యాయుల నియామకం 4 సంవత్సరాలనుంచి జరుగకపోవడమే ప్రధాన కారణం. ఈ శాసన సభలో ప్రభుత్వం నాలుగు సార్లు హామీ ఇచ్చింది. 6 మాసాలతో ఖాళీలు భర్తీ చేస్తామని, ఇంతవరకు ఆ హామీ అమలుకాలేదు. కాబట్టి ఎపుడు చేస్తారో అది చెప్పండి. మిగతా కారణాలు ఎందుకు? ఈ రోజు రాష్ట్రంలో పెద్ద విప్లవంగా ఉంటుంది. స్వాతంత్ర్యం వచ్చాక ఎప్పుడైనా ఇన్ని ఖాళీలు ఉన్నాయా అని పెద్దలందరినీ అడుగుతున్నాను. 40 వేలు ఖాళీలున్నాయి. మంత్రి గారిని అందరితో సమావేశం పెట్టించండి లేదా అరగంట చర్చకు అనుమతించండి అని మీద్వారా, కోరుతున్నాను.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు(కుప్పం):- అధ్యక్షా, నేను సప్లిమెంటరీ అడగడం లేదు. మీకు ఒక సూచన ఇస్తున్నాను. మాకు ఈ జీరో శాతం ఫలితాల గురించి జీరోఅన్సర్స్‌తో సమాధానం ఇస్తున్నారు. ఆయన చెప్పింది ఎవరికీ అర్థం కావడం లేదు. సమయమంతా వృధా అయిపోతోంది. ఈ ప్రశ్నకు వేరే ఎవరితోనైనా సమాధానం చెప్పించడమో, లేకపోతే, ప్రభుత్వం మొత్తం కూడా ఆయనకే ఇస్తే, జీరో ఫలితాలు ప్రభుత్వానికి కూడా వస్తాయి.

(అంతరాయం)

డా॥ పి.వి.రంగారావు:- అధ్యక్షా, యర్రన్నాయుడుగారు చాలా ఆవేదనతో ప్రశ్న అడిగారు. చంద్రబాబు నాయుడు గారు మీకు సలహా ఇచ్చారు. అది మీ ఇద్దరి మధ్య విషయం. నాకు అది అవసరం లేదు. యర్రన్నాయుడుగారు అడిగిన చాలా చక్కటి ప్రశ్న ఆయన ఆవేదనని ప్రతిబింబించేలా ఉంది. నా ఉద్దేశ్యం కూడా అదే. వీలైనంత తొందరగా....

(అంతరాయం)

(ప్రతిపక్ష సభ్యుల వైపు చూస్తూ) అయితే నేను సమాధానం చెబుతాను, మీరు వినక తప్పదు.

మిస్టర్ స్పీకర్:- యర్రన్నాయుడు గారు అడిగింది అరగంట చర్చకో, గంట చర్చకో ఏర్పాటు చేస్తారా అని.

Dr.P.V. Ranga Rao:- The High Court of Andhra Pradesh has given a......

(అంతరాయం)

శ్రీ కె.యర్రన్నాయుడు:- అధ్యక్షా, నేను ఒక సొల్యూషన్ చెబుతాను. మీరు హైకోర్టు స్టే ఇచ్చిన ఆ పోస్టులు మాత్రం ఒదిలిపెట్టి మిగతావి నింపండి. దానికి అభ్యంతరం ఏముంటుంది?

మిస్టర్ స్పీకర్:- రంగారావు గారూ, హైకోర్టు స్టే వద్దు, మీరు ఒక అరగంట తరువాత అందరినీ పిలిచి మాట్లాడుతారా?

డా॥ పి.వి.రంగారావు:- నేను చాలా స్పష్టంగా చెప్పాను. గత మూడు సంవత్సరాల నుంచి, దాదాపు 18 వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అయినా మేము నింపకపోవడానికి కారణం మా చిత్తశుద్ధి లేకపోవడం కారణం కాదు. హైకోర్టు స్టే ఇచ్చినందువల్ల అలా జరిగింది. వాటి మీద మాకు ఏ విధమైన నియంత్రణ లేదు. ఎవరో ఒకరు వెళ్లి స్టే తెచ్చినందువల్ల ఇలా జరిగింది. తరువాత ఆ స్టే వెకేట్ చేయించడం కూడా జరిగింది.

(అంతరాయం)

ఆదుర్దాగా ప్రశ్న వేసిన వారికి సమాధానం వినే ఓపిక కూడా ఉండాలి కదా?

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడు అరగంట చర్చ ఆఖరుకు వస్తుంది మీకు ఓపిక ఉంటే.

(అంతరాయం)

ఆర్థిక, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి (శ్రీ కె. రోశయ్య):-(శ్రీ ఎం. నరసింహులు వైపుచూస్తూ) నరసింహులుగారు, ఇపుడు చూడండి, 25 నిమిషాలు అయింది. ఇంకా అరగంట చర్చ ఏమిటి?

మిస్టర్ స్పీకర్:- (డా॥ సి. వి. రంగారావుతో) ఫ్లోర్ లీడర్స్‌తో ఒక అరగంట సేపు చర్చ చేస్తారా?

డా॥ పి. వి. రంగారావు:- అధ్యక్షా, దీనికి సంబంధించిన క్వశ్చనే మార్చి ఒకటిన ఉంది. ఈ ప్రశ్నకు పూర్తి వివరాలు మార్చి ఒకటవ తేదీన వస్తాయి. అయినా, 26-10-1993న, అంటే, గత అక్టోబరులో ఈ స్టే వెకేట్ అయిపోయింది. మేము చర్యలు తీసుకుంటున్నాము. డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీలను యాక్టివేట్ చేసి, వీలైనంత తొందరలో, అంటే మే నెలాఖరులోపుగా ఈ సెలక్షన్ ప్రాసెస్‌ను పూర్తి చేయడానికి మాసాయశక్తులా ప్రయత్నిస్తున్నాము. ఈ లోగా ఈ విషయంలో కోర్టు జోక్యం చేసుకోకుంటే.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మీ ఛాంబర్‌లో ఒక పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఇప్పుడు విద్యా ప్రమాణాలు పెంచడానికి, నిర్వహణను సమర్థంగా ఉంచడానికి, గ్రామ స్థాయిలో విద్యా కమిటీలు పెట్టాలనే ఆలోచన మంత్రిగారికి వచ్చింది. ఇది చాలా మంచి ఆలోచన. దానికి చట్టబద్ధమైన హక్కులు కూడా ఇవ్వాలనే ఆలోచన కూడా ఏమైనా ఉందా? దానివల్ల లాభం వస్తుందా లేదా అనేది మంత్రిగారు చెబితేనే బాగుంటుంది. దీనిని అధిగమించడానికి ఒక సొల్యూషన్ కావాలి కదా? ఇంతసేపూ చర్చించిన తరువాత....

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- ఏ సొల్యూషన్ అయినా మిమ్మల్ని అందరినీ, అంటే ఫ్లోర్ లీడర్స్‌ను పిలిచి మాట్లాడతారు. మీరు ఛాంబర్‌కక వస్తానంటే ఒద్దు అంటారా?

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:- దీనిని సమర్థంగా ఎదుర్కోడానికి మంత్రిగారు ఆలోచన చేస్తున్నారా అని అడుగుతున్నాను.

డా॥ పి. రంగారావు - అధ్యక్షా, ఇటీవల నేనూ, విద్యాసాగర రావుగారూ, వారి నియోజకవర్గమ్మన మెట్‌పల్లి వెళ్ళాము. స్టేట్ ఫస్ట్ వచ్చిన ఒక స్టూడెంట్‌ను సన్మానించ డానికి వెళ్ళాము.

## డార్క్ ఏరియాలలో చెక్ డ్యాములు

22-

*8917- శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి, (బాలకొండ) చిన్న తరహా నీటిపారుదలశాఖ మంత్రి దయచేసి ఈ క్రింద విషయములు తెలిపెదరా:

(అ) వివిధ దుర్భిక్ష పీడిత జిల్లాలలోని డార్క్ ఏరియాలలో చెక్ డ్యాములు, పెర్కొలేషన్ ట్యాంకుల నిర్మాణానిక్కై ప్రత్యేక నిధులు ఏర్పాటు చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, జిల్లాలవారీగా కేటాయించిన నిధులు ఎంతెంత, నీటిపారుదల సదుపాయాలు కల్పించుటక్కై డార్క్ ఏరియాలలో చేపట్టిన వివిధ కార్యక్రమములెవ్వి ?

చిన్న తరహా సాగునీటి శాఖా మంత్రి డా॥ పి. శంకరరావు.- (అ) అవునండీ.

(ఆ) 75 శాతానికి మించిన భూగర్భ జలాల వినియోగంలో, డార్క్, గ్రే యేరియాల క్రింద ప్రత్యేకించిన 8 జిల్లాలకు జిల్లాల వారీగా కేటాయించిన నిధులను 183 ఊట చెరువులు/చెక్ డ్యాంల నిర్మాణానికి ఉద్దేశించడమయింది. ఈ సవివరమైన సమాచారాన్ని సభాసమక్షంలో వుంచడమయినది. ఈ ప్రాంతాలలో భూగర్భ జల మట్టాన్ని పెంపొందించి, తద్వారా ఆయకట్టును స్థిరీకరించడం ఈ ఊట చెరువులు/చెక్‌డ్యాంలు నిర్మాణపు ప్రధాన ధ్యేయం.

ఈ క్రింది సవివరమైన సమాచారాన్ని సభా సమక్షంలో ఉంచడమయినది.

| వరుస సంఖ్య | జిల్లాపేరు | జి.ఓ.323 తేది: 29-11-93 ప్రకారం కేటాయించిన మొత్తము | 1993-94, 1994-95 సంవత్సరమునకు కార్యాచరణ ప్రణాళిక ప్రకారం డార్కు, గ్రే ఏరియాల క్రింద ప్రతిపాదించినట్టి చిన్న తరహా సాగునీటి పథకాల మొత్తం పథకాలు. | | డార్కు, గ్రే ఏరియాలో చెక్ డ్యాంలు, ఊట చెరువులు మాత్రమే. | |
|---|---|---|---|---|---|---|
| | | | సంఖ్య | వ్యయము | సంఖ్య | వ్యయము |
| 1. | చిత్తూరు | 6.00 | 19 | 13.13 | 10 | 3.60 |
| 2. | కడప | 50.00 | 38 | 43.97 | 27 | 28.55 |
| 3. | కరీంనగర్ | 16.00 | 16 | 53.00 | 16 | 53.00 |
| 4. | మెదక్ | 25.00 | 47 | 50.00 | 47 | 50.00 |
| 5. | నల్గొండ | 85.00 | 80 | 132.00 | 62 | 79.00 |
| 6. | నిజామాబాదు | 104.00 | 37 | 208.00 | 2 | 6.00 |
| 7. | రంగారెడ్డి | 5.00 | 5 | 8.85 | - | - |
| 8. | వరంగల్ | 72.00 | 36 | 144.24 | 19 | 88.30 |
| | మొత్తము : | 363.00 | 278 | 653.25 | 183 | 308.45 |

*** కేటాయించిన మొత్తానికి రెట్టింపు పనులు చేపట్టడానికి అనుమతించడమయినది.

Sri K.R. Suresh Reddy:- Howmany village are still left out in this dark areas, after the recent micro-survey which was conducted?

What are the various proposals and what are the steps taken as part of rehabilitation in these areas?

Nabard is not re-financing in these areas; hence what are the steps proposed for financing, and what are the steps the Government is contemplating for the dark areas problems?

There are some areas which do not fall under 'dark areas', but where the water table is coming down. In such areas what are the steps taken by the Government?

Will the Minister spell out the Schemes which would help the dark areas in Nizamabad and Warangal Districts?

౯-౦౦ ఉ

డా॥ పి.శంకర రావు:- అధ్యక్షా, తమరికి బాగ తెలుసు. పోయిన సంవత్సరం మార్చి నెలలో డార్క్ ఏరియాల విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల డార్క్ ఏరియాలు గణనీయంగా తగ్గాయి. అప్పుడు రాష్ట్ర మొత్తం మీద 11 జిల్లాలలో సుమారు 1125 గ్రామాలు డార్క్ ఏరియాల క్రింద ఉండేవి ప్రభుత్వం తీసుకొన్న చర్యల వల్ల కేవలం 138 గ్రామాలు డార్క్ ఏరియాలుగా మిగిలి పోయింది. వాటిని రిహాబిలిటేట్ చేయడానికి ప్రత్యేకంగా ఈ యాక్షన్ ప్లాన్‌లో ఒక జి.ఓ. జారీ చేయడం జరిగింది యాక్షన్ ప్లాన్‌లో కేటాయించిన దాంట్లో 10 శాతం ఈ డార్క్ ఏరియాలో రిహాబిలిటేషన్ ప్రోగ్రాం క్రింద రీ చార్జ్ స్ట్రక్చర్స్ ఏవైతే ఉన్నాయో సర్క్యులేషన్ ట్యాంక్స్, చెక్ డాంలు తీసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకొంటోంది దీని నోట్ కూడా గౌరవ సభ్యులకు సర్క్యులేట్ చేయడం జరిగింది ఇప్పుడు ఆ 11 జిల్లాలలో 8 జిల్లాలు మిగిలి పోయాయి. అవి చిత్తూరు, కడప, కరీంనగర్, కృష్ణా, మెదక్, నెల్లూరు, నల్గొండ, రంగారెడ్డి, వరంగల్ జిల్లాలు. ఇప్పుడు కేవలం 8 జిల్లాలు ఉన్నాయి, అవి చిత్తూరు, కడప, కరీంనగర్, ఖమ్మం, నల్గొండ నిజామాబాద్, రంగారెడ్డి, వరంగల్ వాటి క్రింద రిచార్జ్ స్ట్రక్చర్స్ ఏవైతే ఉన్నాయో సర్క్యులేషన్ ట్యాంకులు, చెక్ డామ్స్, సుమారు 278 టోటల్ స్ట్రక్చర్ 8 జిల్లాల నుంచి తీసుకొంటున్నాము. అదే విధంగా ఈ 8 జిల్లాలలో 183 సర్క్యులేషన్ ట్యాంకులు, ప్రత్యేకంగా తీసుకొంటున్నాము. సుమారు ఆరు కోట్ల ఏభై మూడు లక్షల రూపాయలు దీనికి ప్రత్యేకంగా రిహాబిలిటేట్ చేయడానికి రి చార్జ్ స్ట్రక్చర్ తీసుకోవడానికి రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొంటోంది. గ్రౌన్డ్ వాటర్ టేబుల్ దినదినం పడిపోతున్న దృష్ట్యా, దీని విషయంలో రాష్ట్ర ప్రభుత్వం భారత దేశంలోనే ఏ రాష్ట్రంలో చేపట్టని విధంగా పైలెట్ ప్రాజక్టు మన రాష్ట్రంలో చేపడుతున్నాము. దీని ఉద్దేశ్యం ఏమంటే ప్రతి 50 వేల ఎకరాలకు సుమారు అయిదు, ఆరు వందల చెక్ డాంలు కట్టి నీటి మట్టం పెంచి వర్షం వల్ల వచ్చే నీటిని అక్కడ నిల్వ చేసి నీటి మట్టం పెంచి, గ్రౌన్డ్ వాటర్ టేబుల్ పెంచడమే దీని ఉద్దేశ్యం. మొట్ట మొదట సారిగా దీనిని మన రాష్ట్రంలో ప్రవేశ పెడుతున్నాం. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ డార్క్ ఏరియాస్ దృష్టిలో పెట్టుకొని గ్రౌన్డ్ వాటర్ పడిపోయిన దానిని దృష్టిలో పెట్టుకొని ఈ చర్యలు తీసుకొంటున్నాము, పైలెట్ ప్రాజక్టు మహబూబ్‌నగర్, నల్గొండ, అనంతపూర్, కర్నూల్ జిల్లాలలో తీసుకొంటున్నాము. ఈ సంవత్సరం బడ్జటులో ఈ విధంగా ఇప్పుడు తీసుకొంటున్నాం. నాబార్డు వారు మీటింగ్ పెట్టిన తరువాత పోయిన సంవత్సరం మార్చి 21వ తారీకు రీ ఫైనాన్స్ అయ్యింది, దాని విషయంలో ప్రభుత్వం తీసుకొన్న చర్యలు 8 జిల్లాలలో చేపట్టారు, బ్యాంకుల ద్వారా. అదే విధంగా నేషనలైజ్‌డ్

బ్యాంకులు, కో-ఆపరేటివ్ బ్యాంకుల్ను అవి జిల్లా వైజ్ గా చెపుతాను. నల్గొండ, లో డగ్ వెల్స్ 212 తీసుకొన్నారు, బోర్ వెల్స్ 210, ఎలక్ట్రిక్ మోటార్స్ 160 లోన్ రీ ఫైనాన్స్ ఇవ్వడం జరిగింది. ఆయిల్ ఇంజనులు 72 ఇవ్వడం జరిగింది. అదే విధంగా నెల్లూరులో డగ్ వెల్స్ 10, బోర్ వెల్స్, 165 ఎలక్ట్రిక్ మోటార్స్ 135, ఆయిల్ ఇంజన్స్ 15 తీసుకొవడం జరిగింది. కృష్ణా జిల్లాలో సుమారు 50 డగ్ వెల్స్, బోర్ వెల్స్ 500, ఎలక్ట్రిక్ మోటర్స్ 5, ఆయిల్ ఇంజనులు 500. అదే విధంగా చిత్తూరులో 204 డగ్ వెల్స్, 636 బోర్ వెల్స్, ఎలక్ట్రిక్ మోటర్స్ 133, ఆయిల్ ఇంజనులు 576. అదే విధంగా అనంతపూర్ జిల్లాలో 60 డగ్ వెల్స్, 60 బోర్ వెల్స్, 38 ఎలక్ట్రిక్ మోటార్స్ 28 ఆయిల్ ఇంజనులు తీసుకోవడం జరిగింది. మెదక్‌లో 152 డగ్ వెల్స్, బోరి వెల్స్ 40, ఎలక్ట్రిక్ మోటర్స్ 111, ఆయిల్ ఇంజనులు 41 తీసుకోవడం జరిగింది. ఇవన్నీ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న నాబార్డ్ రిఫైనాన్స్ క్రిందవి. ఈ చర్యలలో భాగంగా ఇవన్నీ ఫైనాన్షియల్ ఇన్స్ టిట్యూషన్‌కి ఇవ్వడం జరుగుతోంది. 138 గ్రామాలలో తప్ప మిగిలిన అన్ని గ్రామాలలో ఇవ్వడం జరుగుతోంది. ఇప్పుడు గౌరవ సభ్యులు వాళ్ల ప్రాజక్టు విషయంలో చెప్పారు, దాని గురించి ఒక మీటింగ్ పెట్టి తప్పకుండా చర్యలు తీసుకొంటాము.

శ్రీ జి. యాదగిరిరెడ్డి (రామన్నపేట).- 11 జిల్లాలు డార్క్ ఏరియాలు గా ఉన్న మాట వాస్తవమే. కానీ ఈ డార్క్ ఏరియాలో ఉన్న వాటిని మొదట మీ ద్వారా కొన్ని గ్రే ఏరియా క్రింద తీసుకోవడానికి, రైతులకు ప్రయోజనం కల్పించడానికి చర్యలు ఏమైనా తీసుకొంటారా? తరువాత చిన్న చెరువులు, కుంటలు ఉన్న రైతులు ఉన్న అన్ని భూములు సీల్ చేసి తమ ఆయకట్టుకి ఇరిగేషన్ సౌకర్యం లేకుండా, నీటి మట్టం పెంచడానికి రైతులు ముందుకు వస్తున్నారు, అలాంటి చేయాల్సిన కుంటలు ఎన్ని ? అయిదు మాసములలోపు పారే చెరువులు, గుంటలు పంచాయితీ రాజ్ క్రింద ఉన్న కుంటలన్నీ కూడా పర్కులేషన్ క్రింద మార్చడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకొంటోందా?

అధ్యక్షా, నదులు, వర్రెలు, వాగులు పారిన దగ్గర చెక్ డామ్‌లు వేసి నీటి మట్టాన్ని పెంచడానికి ప్రభుత్వం సర్వేలు తీసుకొంటోందా? ఇప్పుడు తీసుకొంటున్న సర్వేలో డిపార్ట్ మెంటు వారు సక్రమంగా సర్వేలు చేయడం లేదు. ప్రభుత్వానికి అటువంటివి ఏమైనా వచ్చినాయా? వాటర్ షెడ్ వారికి డిపార్ట్‌మెంటు వారికి ఈ సర్వే ఇచ్చారు, ఆ డిపార్ట్‌మెంటు వారు సక్రమంగా చేయడం లేదు, ఈ విషయాల గురించి మంత్రి గారు తెలియజేయాలని కోరుతున్నాను.

డా. పి. శంకర్‌రావు:- అధ్యక్షా, తమకు బాగా తెలుసు, ఈ సంవత్సరం మైనర్ యిరిగేషన్ సంవత్సరం అనీ, ఇందులో సుమారు 4200 క్రొత్త స్ట్రక్చర్స్ తీసుకొన్నాము, ఇదే కాకుండా ఈ సంవత్సరం 8 డిపార్ట్‌మెంట్లు క్లబ్ చేసి చర్యలు తీసుకొంటున్నాము, దీంట్లో భాగంగా పంచాయితీ రాజ్ డిపార్ట్‌మెంట్‌కి మైనర్ ఇరిగేషన్ నార్స్ నుంచి కార్యక్రమాలు తీసుకొంటున్నాము. అంతే కాకుండా పంచాయితీ రాజ్ డిపార్ట్‌మెంటు ద్వారా మైనర్ ఇరిగేషన్ శాఖ ద్వారా ఈ సంవత్సరం 1993-94 లో రిహాబిలిటేషన్ ప్రోగ్రాం, డార్క్ ఏరియా లో గ్రౌండ్ వాటర్ టేబుల్ పడడానికి తెలంగాణా, రాయలసీమ జిల్లాలలో,

అప్‌ల్యాండ్ ఏరియాలలో చెక్ డాంలు, పర్కులేషన్ ట్యాంకులు పెద్ద ఎత్తున తీసుకొంటున్నాము ఈ సంవత్సరం 3000ల చెక్ డాంలు, పర్కులేషన్ ట్యాంకులు తీసుకొన్నాము గౌరవ సభ్యులు చెప్పినట్లు పంచాయితీ రాజ్ ట్యాంకుల విషయంలో కూడా చర్యలు తీసుకొంటున్నాము, సర్వే సరిగా చేయడం లేదని సభ్యులు చెప్పారు అటువంటిది స్పెసిఫిక్‌గా ఏమైనా ఉంటే నాకు చెప్పినట్లయితే వెంటనే చర్యలు తీసుకొంటాను. మా డిపార్ట్‌మెంటు వారు, ప్రభుత్వం రిహాబిలిటేషన్ ప్రోగ్రాం క్రింద చెక్ డాంలు, పర్కులేషన్ ట్యాంకులు, నీటి మట్టం పెంచడానికి ప్రత్యేకమైన చర్యలు తీసుకొంటోందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం. వెంకటేశ్వర రావు (డిచ్‌పల్లి):- మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో నిజామాబాద్ జిల్లాలో ఒక కోటి నాలుగు లక్షల రూపాయలు అలాట్ చేసినట్లు ఇచ్చారు, ఎక్స్‌పెండేచర్‌కి వచ్చేసరికి 6 లక్షలే ఉంది. మిగతా జిల్లాలలో 85 లక్షలు ఇస్తే అందు 80 లక్షలు ఖర్చు పెట్టినట్లు ఉంది, దానికి కారణాలు ఏమిటి? అసలు చిన్న చిన్న ట్యాంకులు ఇరిగేషన్‌లో చేస్తున్నారా? లేక జిల్లాపరిషత్తుతో చేస్తున్నారా? అక్కడ నిధులు లేవన్న మాట స్పష్టంగా చెపుతున్నారు, అంతే కాకుండా మైనర్ ఇరిగేషన్ సంవత్సరం క్రింద చెప్పినట్లు కొత్త వర్క్స్ ఎన్ని టేకప్ చేస్తున్నారు. మీరు చెప్పిన దాంట్లో ఫిగర్స్ ఎంత బుక్ అయినది. ఏ డిపార్ట్‌మెంటు టేకప్ చేస్తున్నది, ఎన్ని పనులు మీరు టేకప్ చేశారో చెప్పాలి.

డా. పి. శంకర్‌రావు:- అధ్యక్షా, నిజామాబాద్ జిల్లాలో సుమారు 208 లక్షల రూపాయలు యాక్షన్ ప్లాన్ మొత్తం అందు 37 స్ట్రక్చర్స్ తీసుకొంటే దీంట్లో రెండు పర్క్యులేషన్ ట్యాంకులు మిగతావి చెక్ డ్యాంలు తీసుకొంటున్నాము, అదే విధంగా ఫండ్స్ ప్రొవైడ్ చేయడం జరిగింది. 104 లక్షల రూపాయలు దానికి డబుల్ ది అమౌంట్ యాక్షన్ ప్లాన్‌లో తీసుకోవడానికి పర్మిట్ చేశాము. ఇంకా స్ట్రక్చర్స్, చెక్ డాంలు, పర్క్యులేషన్ ట్యాంకులను ఐడెంటిఫై చేస్తున్నాము, ఇదే కాకుండా పంచాయితీరాజ్ శాఖ ద్వారా పర్క్యులేషన్ ట్యాంకులను, చెక్ డ్యాంలు కట్టించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నది.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు:- కోట్ల రూపాయలు ఇచ్చి 6 లక్షలు బుక్ చేయడానికి కారణం ఏమిటి?

డా. పి. శంకర్‌రావు:- అధ్యక్షా, అవి రెండు వర్క్సుకి ఆరు లక్షలు చెప్పారు. మొత్తము టోటల్ వర్క్స్ 37 తీసుకొంటున్నాము దానికి సంబంధించిన అమౌంట్స్ దాని విషయంలో......

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు:- అది బుక్ అయినవి సార్, అన్ని జిల్లాలలో బుక్ అయినది సంవత్సరంలో అన్ని జిల్లాలలో బుక్ అయినది మీ డిపార్ట్‌మెంటు నిజామాబాద్ ఎంత బుక్ అయినది, మీరు ఇచ్చిన ప్రకారం 6 లక్షలు ఉంది ఎందుకు ఇంత తేడా ఉంది.

డా॥ పి. శంకరరావు:- నోనో అర్థ లక్షలు కాదు. ఈ 2 పర్క్యులేషన్ ట్యాంక్స్‌కు 6 9-లక్షలు అవుతుందని అక్కడ మెన్షను చేశారు. మొత్తం డ్రాట్ ఏరియా గురించి ఏదైతే కేటాయించారో దానిని సభాముఖంగా గౌరవ సభ్యులకు తెలుపుతున్నాను.

శ్రీ డి. చినమల్లయ్య:- అధ్యక్షా, కరీంనగర్‌లో కేంద్ర ప్రభుత్వం. రాష్ట్ర ప్రభుత్వం అనేక స్కీములు చేపడుతున్నది. చాలా సంతోషం ఇప్పుడు కరీంనగర్‌లో 16 మండలాలు దుర్భిక్ష ప్రాంతాలుగా గుర్తించారు. అందులో ప్రత్యేకంగా 6 మండలాలు అంటే ఉస్నాబాద్, చెదురుమామిడి, స్పైదాపూర్ కోహెడ, . భీమదేవర పల్లి మొదలగు మండలాలను ప్రత్యేకమైనవిగా కలెక్టరు గుర్తించారు. ఇక్కడి నీటి మట్టాన్ని పెంచడానికి 27 కోట్ల రూపాయలతో స్కీములు చేయడానికి ప్రధానమంత్రిగారికి సభాధ్యక్షుల సమక్షంలో ఒక వినతి పత్రం సమర్పించడం జరిగింది. అలాగే సాగునీరు. మంచినీరు గూర్చి కూడా ప్రధానికి తెలుపడం జరిగింది. అయితే ఈ విషయంలో మరి కేంద్ర ప్రభుత్వం నుండి అనుమతి లభించిందా? ఆస్కీములు వస్తున్నాయా? వస్తే ఎప్పుడు వస్తున్నాయి? వస్తే ఎప్పటి లోపల చేపడతారు? సాగునీరు మంచినీరు కరువు ప్రాంతాల మీద ప్రభుత్వం తీసుకోబోయే తక్షణ చర్యల గూర్చి చెప్పండి.

డా॥ పి. శంకరరావు:- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వముల ముఖ్యోద్దేశ్యం మైనర్ ఇరిగేషన పథకాలు చేపట్టడం. దీనికి అత్యంత ప్రాధాన్యతనీయబడింది. మేజర్, మీడియం పథకాలు లేనిచోట మైనర్ ఇరిగేషన్ కొరకు చర్యలు తీసుకొంటున్నారు. అందుకు అత్యంత శ్రద్ధ ప్రకటించి, స్కీమ్స్ చేపడుతున్నాం. సభ్యులు చెప్పినట్లు ప్రధానమంత్రికి త్రూ కలెక్టరు ఈ రెండు స్కీములు పంపించడం జరిగింది. ఆ విషయంలో తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

శ్రీ టి. పెంచలయ్య (కోడూరు:- అధ్యక్షా, కడప జిల్లాలో ఏఏ మండలాలను డార్క్ గ్రే ఏరియాలుగా ప్రకటించబడ్డాయి? అలా చేయడానికి గానూ ఏఏ సూత్రాలను మీరు పరిగణనలోకి తీసుకుంటున్నారు? గైడ్‌లైన్స్ ఏమిటి? ఒక నది వున్న ప్రాంతంలో కొంత గ్రే ఏరియా అని, కొంత బ్లాక్ ఏరియా క్రింద చేరుస్తున్నారు అన్నారు అది నిజమేనా? కడపజిల్లాలో కొన్ని గ్రామాలను మీరిచ్చిన పరిధిలో చేర్చుకోలేదు. అందుకు కారణం ఏమిటి చెపుతారా?

డా॥ పి. శంకరరావు:- అధ్యక్షా, నాబార్డు వారి సూచనల ప్రకారం ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి సర్వే చేయడం జరుగుతుంది. అప్పుడు ప్రతి జిల్లా, తాలూకా, మండలాలను సర్వే చేస్తారు. కడప జిల్లాలో మొత్తం నాలుగు గ్రామాలు యిప్పుడు వున్నాయి. లేటెస్ట్ రిపోర్టు ప్రకారం అక్కడ డార్క్ ఏరియా 20 గ్రామాలు. గ్రే ఏరియా 4 గ్రామాలు. వైట్‌లో 40 గ్రామాలు వున్నాయి. మొత్తం 64 గ్రామాలు వున్నాయి. వీటి గురించి మేము ప్రత్యేక చర్యలు తీసుకొంటాము.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, ఈ డార్క్ ఏరియా మొత్తానికి కలిపి మీరు 10 కోట్ల రూపాయలు కేటాయించారు. అంటే 9.61 లక్షల రూపాయలు ఇందులో

వుంది. మీరు మొత్తం 100 కోట్ల రూపాయ లంటున్నారు. ఇది ఎందులో భాగం. మరి యిది మైనర్ ఇరిగేషన్‌లో ఎక్కడ చూపించారు? ఏఏ డిపార్ట్‌మెంటుల నుంచి ఏ విధంగా పోగు చేస్తున్నారు? మీరిచ్చిన స్టేట్‌మెంట్ ప్రకారం 30 శాతం చెక్ డ్యామ్‌లు, పర్కులేషన్ ట్యాంక్స్ కనపడడం లేదు. మరి దాని మీద ఇన్వెస్టిగేట్ చేసి ఏమి యాక్షను తీసుకున్నారు? దాని రిజల్ట్స్ ఏమిటి? చిత్తూరు జిల్లాలో సుమారు 19 లక్షలు పెట్టారు. మొత్తం 10 కోట్ల రూపాయలలో 19 లక్షలే చూపించారు. అంటే మా జిల్లాలో డార్క్ ఏరియాలు లేవా? లేక బాగా అభివృద్ధి చెందిందనా? లేకపోతే దీనికి సంబంధించిన గైడ్‌లైన్స్ ఏమిటి? వాటిని మాకు వివరించండి.

డా. పి. శంకరరావు:- మైనర్ ఇరిగేషనుకొరకు 100 కోట్ల రూపాయలతో పనులు చేపడుతున్నాము. దాంట్లో భాగంగా ఈ సంవత్సరం 44 కోట్లు చెల్లించ యివ్వడం జరిగింది. దాంట్లో డబుల్ అంటే 89 కోట్ల రూపాయలు ఖర్చు పెడుతూ మొత్తం రాష్ట్రానికి ఇరిగేషన్ సౌకర్యం కల్పిస్తున్నాం. అయితే ఇరిగేటెడ్ ఏరియా లెస్ అయితే ఎక్కువ, ఎక్కువ, వున్న చోట్ల తక్కువ చొప్పున క్రైటీరియా ప్రకారం చేస్తున్నాము. చిత్తూరు జిల్లాలో బంగారుపాలెంలో తప్ప చిత్తూరు జిల్లా మొత్తం గ్రే ఏరియా క్రింద వున్నాయి. బంగారు పాలెంలో 9 మండలాలు డార్క్ ఏరియాలో లేవు. చిత్తూరు జిల్లాలో 54 ఏరియాలు గైడ్‌లైన్స్ ప్రకారం మేము యివ్వడం జరిగింది. ఆ విధంగా మేము డబ్బు ఖర్చు చేస్తున్నాం. గౌరవసభ్యులు చెప్పినట్లుగా చెక్‌డ్యాముల గూర్చి కూడా మేము విజిట్ చేసినపుడు మా దృష్టికి కొందరు తేవడం జరిగింది. వాటి విషయమై నాకు రిపోర్టు తెప్పించమన్నాం. అది వచ్చిన తరువాత తక్షణ చర్యలు చేపడతాం.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- 100 కోట్ల రూపాయలు ఎక్కడ నుండి ఏఏ డిపార్టు మెంట్స్ నుండి వచ్చాయో మాకు సమాధానం కావాలి.

మిస్టర్ స్పీకర్:- ప్రపంచ బ్యాంకు నుండి వచ్చాయి. అగ్రికల్చర్ డిపార్ట్‌మెంటు నుండి వచ్చాయని వారి భావం.

డా. పి. శంకరరావు:- ప్లాన్ ప్రకారం మేము 89 కోట్ల రూపాయలతో పనులు చేపడుతున్నాము. మీకు యింకా డీటేల్డ్‌గా కావాలంటే జిల్లావారిగా ప్రాజెక్ట్‌వైజ్‌గా సర్క్యులేట్ చేస్తాం.

శ్రీ కె. విద్యాధర రావు:- ఏఏ డిపార్టు మెంటులని అడుగుతున్నాం.

డా. పి. శంకరరావు:- మైనర్ ఇరిగేషను ద్వారా. వాళ్లు దేనికి ఎంత ఖర్చు చేస్తున్నారు అన్నది తరువాత చెపుతాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:— నా డ్రాఫ్ట్ ప్లాన్‌లో 30 కోట్లు చూపించారు. ఇప్పుడు 100 కోట్లు అంటున్నారు. అవి ఎక్కడ నుంచి వచ్చాయి. అప్పులిస్తారా ఫైనాన్స్ మినిష్టరు దగ్గర నుంచీ, లేక పోతే వారి జేబులోనుండి వేశారా?

శ్రీ కె. రోశయ్య:— అధ్యక్షా, చంద్రబాబు నాయుడు కూడా మైనర్ ఇరిగేషన్ మంత్రిగా చేశారు. వారు అనుభవజ్ఞులు. మరి ఆ రోజుల్లో వారు కూడా జేబులో నుండి వేశారేమో? ఏ డిమాండుకు అయినా పర్టిక్యులర్ డిపార్ట్‌మెంట్‌కు ప్రొవిజను ప్రస్తుత యాన్యువల్ ప్లాన్‌లో వున్న దానికన్నా ఎక్కువగా పెట్టడానికి ఆస్కారం వుంది. అది వారి వద్ద ఆర్థిక వనరులు వుంటే అలా చేయవచ్చు. జనరల్‌గా డిమాండ్స్‌లో యిది వస్తుంది. 100 కోట్ల రూపాయలు ఏ రకంగా ఎక్కడెక్కడ పెట్టింది మీరు అడగ వచ్చు. వారు చెపుతారు

డా. పి. శంకరరావు:— 100 కోట్ల రూపాయలలో ఎక్కడ నుంచి ఎన్నింటో వివరాలు యిస్తాను. డిపార్ట్‌మెంట్‌ద్వారా అంటే ఇరిగేషన్ ద్వారా 79.41 కోట్ల రూపాయలు, అదే విధంగా పంచాయతీ రాజ్ క్రింద 13.59 లక్షల రూపాయలు, ఎ.పి.ఎస్.ఐ.డి.సి. ద్వారా 5 కోట్లు, గ్రౌండ్ వాటర్ ద్వారా 2 కోట్లు రూపాయలు మొత్తం 100 కోట్ల రూపాయలు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:— నాకు అర్థం కావడం లేదు. సప్లిమెంటరీ బడ్జెటు ఏదైనా పెడుతున్నారా?

శ్రీ కె. రోశయ్య:— ఇందులో వారికి కూడా అనుభవం వుంది. మనం బడ్జెటులో కొంత ప్రొవైడ్ చేసినా, పెంచే అవకాశం ఆర్థిక వనరులు వుంటే తరువాత పెంచి సభముందుకు ఆమోదం కోసం పెట్టడం జరుగుతుంది.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:— ఇవన్నీ ప్రజలను మోసం చేయడం తప్ప మరొకటి కాదు. మీరు ప్రజలను మోసం చేస్తున్నారు.

శ్రీమతి ఇ. సీతారామమ్మ:— మంత్రిగారు మైనర్ ఇరిగేషన్ క్రింద 100 కోట్ల 9-10
రూపాయలు ఖర్చు పెడ్తామంటున్నారు. 29 కోట్ల రూపాయలు అన్ని జిల్లాలకు యిచ్చాం ఉ
అంటున్నారు. గుంటూరు జిల్లాకు మైనర్ ఇరిగేషన్ స్కీములు వున్నాయి. దానికి ఎంత యిస్తున్నారు గుంటూరు జిల్లాలో ఎస్.సి.లకు, ఎస్.టి.లకు, బి.సి.లకు, టైఎండ్ భూముల్లో ఉన్నారో వారికి ఒక్క స్కీమ్ కూడా లేదు. నేను శ్రీ పి. శంకరరావు గారికి రిప్రజెంటేషన్‌కూడా ఇచ్చాను. ఎస్.సి.లకు ఎస్.టి.లకు బి.సి.లకు స్కీమ్‌లు రావడం లేదు. గుంటూరు జిల్లా కృష్ణా నది ఒడ్డున ఉన్నది అనుకొంటే ఎట్లాగు? మంత్రిగారిని కొన్ని స్కీమ్స్‌కు రిప్రజెంటేషన్ ఇచ్చాను దానికి ఇమిడియట్‌గా శాంక్షన్ తీసుకోమని కోరుతున్నాను. అక్కడఉన్న ఎం.ఆర్.ఓ. చాలాఇబ్బంది పెడుతున్నారు. ఎస్.సి.లకు ఎస్.టి.లకు బి.సి.లకు అక్కడ ఉన్న ఎం.ఆర్.ఓ. పట్టాలు ఇవ్వకుండా అది మీ భూమే కాదు ప్రభుత్వ భూమి అని చెప్పి పట్టాలుకొని నెంబర్లు కాని ఇవ్వకుండా ఆటంకం చేస్తున్నారు. నా నియోజక వర్గంలో నగరం మండలంలో, నిజాంపట్నం మండలంలో 5, 6 స్కీమ్‌లు

న్నాయి. మంత్రిగారు తగిన చర్యతీసుకొని ఎస్.సి.లకు ఎస్.టి.లకు బి.సి.లకు ప్రాపర్టు శాంక్షన్ చేయమని ఎం.ఆర్.ఓ.కు ఒకసారి ఇంటిమేషన్ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

డా॥ వి. శంకరరావు -అధ్యక్షా! ఈ ప్రశ్న వారి ఏరియాకు సంబంధించిన ప్రశ్న సపరేట్ క్వశ్చన్ వేస్తే దానికి సమాధానం చెబుతానని అంతే కాకుండా ఎస్.సి.లకు ఎస్.టి.లకు బి.సి.లకు గిరిజనులకు ఇరిగేషన్ చేయాలనే ఉద్దేశ్యంతో ఈ సంవత్సరాన్ని ఇరిగేషన్ సంవత్సరంగా ప్రకటించి వారికి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని డిపార్టుమెంటుల ద్వారా చర్య తీసుకుంటున్నాము

## గొట్టపు బావుల త్రవ్వకం

2-

*3365 - సర్వశ్రీ బద్దం బాల్ రెడ్డి, ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి, ఎన్. నరేంద్ర, వి. రాజేశ్వర రావు - చిన్నతరహా నీటిపారుదలశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా

(అ) 1992-93 సంవత్సరకాలంలో ఆంధ్ర ప్రదేశ్ నీటిపారుదల అభివృద్ధి సంస్థ త్రవ్విన గొట్టపు బావుల సంఖ్య ఎంత; వాటిలో ఫలవంతమైనవి ఎన్ని.

(ఆ) ఆ కాలానికి సదరు ప్రయోజనం నిమిత్తం కేటాయించిన మొత్తమెంత; ఖర్చుచేసినదెంత?

డా॥ వి. శంకరరావు :- (అ) 1992-93 లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాగునీటి అభివృద్ధి సంస్థ 899 బోరుబావులు త్రవ్వింది. వాటిలో 609 బోరు బావులు విజయవంతం అయ్యాయి.

(ఆ) 1992-93 లో కేవలం బోరుబావుల త్రవ్వకం కోసం రూ. 190.52 లక్షల మొత్తాన్ని కేటాయించడమయింది. ఈ సంస్థ రూ. 190.52 లక్షల మొత్తాన్ని ఖర్చు చేసింది

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా! 899 బోరు బావులు వేసినట్లు మంత్రిగారు చెబుతున్నారు వేసిన బోరు బావుల్లో 2/3 వంతు మాత్రమే విజయవంతం అయినాయి, 1/3 వంతు పని చేయడంలేదు. ఎస్.సి.లకు ఎస్.టి.లకు ఎంతమందికి ఎన్ని బోరు బావులు వేసినారని చెప్పాలని కోరుతున్నాను. బోర్లు వేసినప్పటికి మోటార్లు అమర్చడానికి సంవత్సరకాలం పడుతుంది వేసిన బోర్లు వ్యర్థం అయిపోతున్నాయి. బోర్లు వేసిన అవి

పనిచేయకపోవడం వలన లబ్ధిదారులకు ఏమీ లాభం పొందడంలేదు. పేరుకు మాత్రమే బోర్లు వేస్తున్నారు. మోటర్లు అమర్చడానికి సంవత్సరం కాలం పట్టవలసిన అవసరం ఏముంది? డిపార్టుమెంటులో అలసత్వం ఎందుకు జరుగుతుంది. లబ్ధిదారులైన ఎస్.సి. ఎస్.టిలకు అయిన లబ్ధిదారులకు మోటార్లు ఇవ్వకపోవడం వలన ప్రభుత్వం వారు ప్లస్ తగ్గకుండా ఖర్చు పెడుతున్నారు. నిజంగా సత్యం అయిన విషయం కాదు. ప్రభుత్వం వారు మోటార్లు వేయడానికి చాలా జాప్యం జరుగుతుంది. బోర్లు తరువాత మోటార్లు అమర్చిన తరువాత నీటి మట్టం తగ్గుతుంది. ఎక్కడైతే బాండెడు లేబరు లేకపోతే సన్నకారు, చిన్నకారు రైతులకు ఎస్.సి.లకు, ఎస్.టి.లకు బోర్లు వేసినా అవి బోర్లు ఎండిపోతున్నాయి. ప్రభుత్వం వారు బోర్లు వేసిన చోట నీటి మట్టం తగ్గితే డెప్త్‌లో వేయడానికి లేకపోతే మోటరు మార్చడానికి, బోరు పనిచేయడానికి ఆల్టర్ నేటివ్ రిపేరు చేయాలని కొత్త బోరువేసి వాళ్ళకు కంటిన్యూ చేసేదానికి ప్రభుత్వం ఎమైన నిర్ణయమైన చర్యతీసుకొంటుందా? 1992-93 లో ఇచ్చినటువంటి డబ్బు 190.52 లక్షలు అని చెప్పారు. సుమారు రెండు కోట్ల రూపాయలు ఇస్తున్నారు రాగోయే ఉద్దేశ్యాని అగ్రికల్చర్ క్రింద, విద్యుచ్ఛక్తి క్రింద 60 శాతం గడ్డెల్లు కేటాయించాలి దాంట్లో సన్నకారు, చిన్నకారు రైతులకు ఎస్.సి.లకు, ఎస్ టిలకు బోర్‌వెల్ బావులు వేయించడానికి చాలా తక్కువ మొత్తం కాబట్టి కనీసం 23 కోట్ల రూపాయాలు కేటాయించాలని ఈ యొక్క ప్రాజెక్టు క్రింద మంత్రిగారు హామీ ఇస్తారని కోరుతున్నాను.

డా|| వి. శంకరరావు:- అధ్యక్షా! 1992-93 లో 899 బోరు బావులను గ్రిల్లు చేయడం జరిగింది. సక్సెస్‌ఫుల్ 609 బావులు అయినాయి. ఎనర్జైజేషన్ బాక్‌లాగ్ కలుపుకొని 746 బావులు చేయడం జరిగింది. దాంట్లో బాగంగా ఎస్.సి. లకు 207, ఎస్.టిలకు 59, ఇతరులకు 408, మొత్తం 746 చేయడం జరిగింది. గౌరవసభ్యులు చెప్పినట్లు సిక్కు బోరువెల్సు ఉన్నాయో దాని విషయలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రిపేర్సు గురించి ఎమౌంటు రిలీజ్ చేయడం జరిగింది. రాష్ట్రం మొత్తం మీద నెంబరు ఆఫ్ సిక్ వెల్సు 981 ఉన్నాయి దానికి ఎమౌంటు రిక్వర్డు 39 లక్షల 40 వేల రూపాయాలు అదే విధంగా నెంబరు ఆఫ్ సిక్ వెల్సు 605 ఉన్నాయి. ఎమౌంటు రిక్వైర్డు 26 లక్షల 96 వేలు మొత్తం సిక్ వెల్సు 1586 ఉన్నాయి. రాష్ట్రం మొత్తం మీద ఎమౌంటు రిక్వైర్డు 56 లక్షల 36 వేలు దాంట్లో ఎస్.సి.లు ఎస్.టిలకు సంబంధించి 344 ఉన్నాయి. దానికి 12 లక్షల 30 వేలు కావలసి ఉన్నది. ఎమౌంటు రిలీజ్ కూడా చేయడం జరిగింది. గౌరవసభ్యులుచెప్పినట్లు ఎక్కడైతే బోరువెల్సు ఎస్.సి. లకు ఎస్.టి లకు ఇచ్చినారో అక్కడ బోరువెల్సు సిక్ అయిపోవడం వలన కాని లేకుంటే గ్రౌండు వాటరు టేబుల్ తగ్గిపోయిన వారికి ఏవిధంగా రివాబిలిటేట్ చేస్తారని, పంటలు పండించుకొని బోర్లు ఎండిపోతున్నందువల్ల అనాధలు అయిపోతున్నారని వాళ్ళకు దుర్గతి పట్టకుండా ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నారని అడిగినారు, దాని విషయంలో ప్రభుత్వం పెద్ద ఎత్తున హరిజనులకు, గిరిజనులకు, సన్నాకారు, చిన్నకారు రైతుల గురించి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని ఐడిసి ద్వారా కాకుండా ఎస్.సి. కార్పొరేషన్ ద్వారా తరువాత గ్రౌండు వాటర్ డిపార్టుమెంటు ద్వారా డి.ఆర్.డి.ఎ ద్వారా మిగతా అన్ని సంస్థల ద్వారా చర్యలు తీసుకొంటాము. 25 కోట్లరూపాయలు అడిగినారు. మేము ఎస్.సి., ఎస్.టి. కార్పొరేషన్ ద్వారా 100 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినామని

సహాయకంగా తెలియజేస్తున్నాను. అదే విధంగా ఎక్కడెక్కడ బోర్లు వేసినారు డ్రిప్ కాలువ ... చోటే మళ్లీ, బోరు వేసి రైతులను ఆదుకోడానికి కోసం తప్పకుండా చర్య తీసుకుంటాము. బోరువేసినచోట వాటర్ ఆఫ్ ఎనర్జైజేషన్ కోసం నిరుపయోగం ఉన్నచోట బోరువేసినచోట తరువాత ఫీజిబిలిటీ ఉన్నచోట 15 రోజుల లోపల మోటారు ఫిక్స్ చేయడానికి చర్యలు తీసుకొంటాము.

డాక్టర్ ఆర్ రవీంద్రనాథ్‌రెడ్డి:- అధ్యక్షా! 1992-93 లో వైజాగ్ డివిజన్‌లో విజయనగరం జిల్లాలో 140 బోర్లు ఐడిసి ద్వారా డ్రిల్ వేయడం జరిగింది. అయితే సాంక్షన్ ఫండ్స్ డ్రా చేసి డ్రిల్ వేయడం జరిగింది. కాని డ్రిల్ కాలేదని ఆర్ఐసి చైర్మన్ ఎవరైతే ఉన్నారో శ్రీ వెంకటరావు, వారున్నారు ఎం.ఎల్.ఎ, డ్రిల్ వేయకుండా వేసినట్లు డబ్బు డ్రాచేసినారని ముఖ్యమంత్రిగారికి కంప్లైంటు ఇచ్చినారు. అది వాస్తవమా? అయితే తీసుకొన్న చర్యలు ఏమిటి? ఎంతమందిని సస్పెండు చేసినారు, ఎవరు బాధ్యులు, దాని మీద ఎంక్వైరీ చేసినారా? ఎంక్వైరి చేస్తే ఎంత ఎమౌంటు మిస్‌అప్రాప్రియేషన్ అయినది చెప్పండి

9-50 ఉ డా॥ పి. శంకర్ రావు:- అధ్యక్షా ! ఇది ఇరిగేషను డిపార్టుమెంటుకు సంబంధం లేని ప్రశ్న. ఇన్‌వెల్ బోర్సుకు సంబంధించిన ప్రశ్న. అయినా కాని నేను విజయనగరం జిల్లాకు ఇన్‌ఛార్జి మినిస్టరుగా ఉన్నాను. దాని విషయంలో తగిన చర్యలు తీసుకుంటానని మనవిచేస్తున్నాను.

డా॥ ఆర్ రవీంద్రనాధ్ రెడ్డి:- స్పెసిఫిక్‌గా ఐ డి.సి వారు డ్రిల్ చేసారు. కంప్లయింటు ఇచ్చింది ఆర్.ఐ సి చైర్మన్. ఐ.డి.సి. వారే డబ్బు తీసుకొని డ్రిల్ చేసారు. 140 డ్రిల్ చేయలేదు, అందులో కొన్ని మాత్రమే డ్రిల్ చేసారు మిగిలిన డబ్బు అంతా మిస్‌అప్రాప్రియేషన అయింది. అది ఎంక్వయిరి చేసారా? దానిమీద ముఖ్యమంత్రిగారికి కూడా ఒక ఫిర్యాదు వచ్చింది. ముఖ్యమంత్రిగారు దానిమీదా ఏమి యాక్షను తీసుకున్నారు?

డాక్టర్ పి శంకరరావు:- ఇది ఆర్.ఐ.సి. ద్వారా వేసింది. ఐ.డి.సి. వారు వేయరు. అవి ఇన్‌వెల్ బోర్లు. అది కోఆపరేటివ్ డిపార్టుమెంటు క్రిందకు వస్తుంది. రూరల్ ఇరిగేషను కార్పొరేషను వారు వేస్తారు. నేను ఆ జిల్లా ఇన్‌ఛార్జి మినిస్టరుగా ఉన్నాను. ఇది నా దృష్టికి కూడా వచ్చింది. దాని విషయంలో నేను తగు చర్యలు తీసుకొంటున్నాను. అది ఎంక్వయిరీ జరుగుతున్నది. ఎంక్వయిరి రిపోర్టు వచ్చిన తరువాత ఎవరినీ స్పేర్ చేసేది లేదు, తగు చర్యలు, కఠినమైన చర్యలు తీసుకుంటామని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. విద్యాధర రావు:- డ్రాట్ ఏరియాలలో చెక్ డాములు, పర్కొలేషన్ టాంకులు శాంక్షను చేసామని మీరు కొన్ని జిల్లాల పట్టిక ఇచ్చారు. ఈ బోర్ వెల్సు ఎక్కడైతే గ్రౌండు వాటరు లెవెల్ ఉందో అక్కడ ఉపయోగించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఒకప్రక్కన 1993-94 లో 100 కోట్లు శాంక్షను చేసామని అంటున్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో హరిజనులకు అయినా కనీసం ఒక బోరు అయినా మీరు శాంక్షను చేసారా అని

అడుగుతున్నాను. మీరు హరిజనుల్కి ఉండి బడుగు, బలహీన వర్గాలకు చేయూతనిచ్చే కార్య క్రమాల ఉంటే కనీసం ఒక్క బోరు వెల్ అయినా పశ్చిమగోదావరి జిల్లాకు శాంక్షను చేసారా? పశ్చిమగోదావరి జిల్లాకు ఎన్ని చేసారు? ఈ బోరువెల్సు ఏవైతే మీరు వేసారో అవి రిపేర్సుకు వస్తే – మోటరు పాడైపోయో, కొలాప్స్ అయ్యో లేక స్పేర్స్ ఏవైతే వేసారో అవి రస్టుపట్టి పాడైపోతే వాటిని రిపేరు చేయడానికి నిధులు ఏమైనా కేటాయించారా?

డాక్టర్ పి. శంకర రావు:– రిపేర్సుకు నిధుల కేటాయించాము అని ఇప్పుడు నాసమాధానములో తెలియజేసాను. ఏఏ జిల్లాలో ఎన్నెన్ని సిక్ వెల్సు ఉన్నాయి అనే విషయం కావలిస్తే గౌరవసభ్యులకు నేను తెలియజేస్తాను. పశ్చిమగోదావరి జిల్లాకు 3.6 లక్షలు రిపేర్సుకు కేటాయించామని మనవిచేస్తున్నాను. 36 బోరు వెల్సు ఉన్నాయి.

శ్రీ కె. విద్యాధర రావు:– మంత్రిగారు పశ్చిమగోదావరి జిల్లాకు 36 బోర్సు అంటున్నారు.

డాక్టర్ పి. శంకర రావు:–ఇవి టోటల్ సిక్ వెల్సు.

శ్రీ కె. విద్యాధర రావు:– మీరు పశ్చిమగోదావరి జిల్లాలకు ఐ.డి.స్సిలో ఎన్ని శాంక్షను చేసారని అంటే 36 అంటున్నారు.

డాక్టర్ పి. శంకర రావు: తమకు ముందే మనవిచేసాను. మోర్ ఇరిగేటెడ్ ఏరియా లెస్ ఫండ్సు, లెస్ ఇరిగేటెడ్ ఏరియా మోర్ ఫండ్సు అనేదాని విషయంలో నేను గౌరవసభ్యులకు తెలియజేసాను.

శ్రీ కె. విద్యాధర రావు:– పశ్చిమగోదావరి జిల్లాకు ఐ.డి.సి ద్వారా ఎన్ని ఇచ్చారు?

డాక్టర్ పి. శంకర రావు:– 1992–93వ సంవత్సరంలో 32 ట్యూబ్ వెల్సు ఐ.డి.సి. ద్వారా తీసుకున్నాము. దానిలో 26 సక్సెస్ అయినాయి. కావలిస్తే ఆ విలేజెస్ లిస్టు పంపిస్తాను.

శ్రీ కె. విద్యాధర రావు:– 1993–94 అని అడిగితే 1992–93 విషయం చెబుతున్నారు. 1992–93లో 32 ఇచ్చామని, ఆ లిస్టు ఇస్తామని అన్నారు. ఆ లిస్టు ఇమ్మనిచెప్పండి. అది కూడా సత్య దూరం. 1993–94 మీరు పశ్చిమ గోదావరి జిల్లాలో ఎన్ని శాంక్షను చేసారు? 3 లక్షల 60 వేల రూపాయలతో రిపేర్సు, మెయిన్‌టెనెన్సు చేసారని ఉన్నారు. అది ఒక్క బోరు మెయిన్‌టెనెన్సుకు సరిపోతుందా అని అడుగుతున్నాను. ఆ 3 లక్షల 60 వేల రూపాయలు జీతాల క్రింద కూడా సరిపోదు.

డాక్టర్ పి. శంకరరావు:– అది కేవలం సిక్ వెల్సు రిపేర్సు గురించి నేను చెప్పాను. దానితోబాటు ఎస్.సి. కార్పొరేషనుద్వారా సెపరేటు ఫండ్సు ఇచ్చి గ్రౌండువాటరుద్వారా ఐ.డి.సి బోరు వెల్సు టేకప్ చేస్తున్నారు.

శ్రీ కె· విద్యాధర రావు:- మీచేత అవాస్తవాలు పలికించాలని చూస్తున్నారు· మీకిచ్చే స్లిప్స్·మిస్‌లీడ్ చేసేవిధంగా ఉన్నాయి· You are misleading the House. It will be a breach of Privilege of the House. వాస్తవాలు తెలుసుకో కుండా మాట్లాడకండి· సమాచారం లేకపోతే సమాచారం లేదని చెప్పండి·

డాక్టర్ పి· శంకరరావు:- 1993-94వ సంవత్సరంలో 7 ట్యూబ్ వెల్సు వేసాము·

శ్రీ కె· విద్యాధరరావు:- 7 ట్యూబ్ వెల్సు వేసామని అంటున్నారు· ఆ ట్యూబ్ వెల్సు ఎక్కడ వేసారో చెప్పమనండి· సమాచారం లేకపోతే సమాచారం లేదని చెప్పమనండి· హౌసును don't mislead.

Shri P. Shanker Rao:- We are not misleading the House.

Shri P. Shankara Rao:- We are not misleading the House. అని గౌరవసభ్యులకు చెబుతున్నాను· ఇది చేసిన లిస్టు·

Shri K. Vidyadhara Rao:- I would like to remind him, through you Mr. Speaker Sir, any information which is misleading the House, will be the breach of privilege of the House.

డాక్టర్ పి· శంకరరావు:- 1993-94లో 7 ట్యూబ్ వెల్సు తీసుకున్నారు· ఈ హౌసు ఎడ్జర్న్ కాకముందే నేను ఆ లిస్టు గౌరవసభ్యులకు ఇస్తాను· ఈ 7 ట్యూబ్ వెల్సు సక్సెస్ అయినాయి· గౌరవసభ్యులకు ఆ లిస్టు పంపిస్తాను·

శ్రీ సి· నర్సిరెడ్డి (మెదక్):- అధ్యక్షా, దాదాపుగా 900 బోర్లు తీసుకున్నట్లు మంత్రిగారు సెలవిచ్చారు· ఈ 900 బోర్లు అదనంగా నీటిపారుదల క్రింద వచ్చినటువంటి ఏరియా ఎంత? ఎన్ని వేల ఎకరాలు ఈ బోరు వెల్సు క్రింద పారుతున్నది? ఈ బోర్లు వేయడంవల్ల చుట్టుప్రక్కన ఉన్న బోర్లు ఎండిపోతున్నాయా, వాటి గురించి ప్రభుత్వానికి ఏమైనా ఆలోచన ఉందా? ఉంటే ఆ సమస్యను ఏవిధంగా పరిష్కారం చెయబోతున్నారు?

డాక్టర్ పి· శంకరరావు:- అధ్యక్షా, ఒక బోరు వెల్ క్రింద సుమారు 8 నుంచి 10 ఎకరాల ఆయకట్టు వస్తుంది· 899 బోర్లవల్ల సుమారు 8,900 పైచిలుకు ఎకరాల ఆయకట్టు వస్తుంది· ఒక బోరు వెల్ క్రింద సుమారు 3 కుటుంబాలను ఐడెంటిఫై చేస్తారు· దానిలో భాగంగా 2400 కుటుంబాలను ఐ·డి·సి· ద్వారా, ఈ బోర్లుద్వారా లబ్దిదారులుగా గుర్తించడం జరిగింది· ఈ బోర్లు చుట్టుప్రక్కల గ్రౌండు వాటరు టేబులు పడిపోతున్నదని గౌరవసభ్యులు అడిగారు· దాని విషయంలో ప్రభుత్వం చాలా తీవ్రంగా

ఆలోచించి చర్యలు తీసుకొంటున్నది. దానిలో భాగంగా మేము ఈ గ్రౌండు వాటరు లెజిస్లేషను అనే విషయంలో హై. కమిటీ మీటింగుకు గౌరవసభ్యులను, సైంటిస్టులను, రైతులను పిలవడానికి మేము చర్యలు తీసుకొంటున్నామని గౌరవసభ్యులకు తమద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ కుంజా బొజ్జి (భద్రాచలం):- అధ్యక్షా, ఖమ్మం జిల్లా భద్రాచలం నియోజక వర్గంలో ఎమ్‌డిఓ ద్వారా 23 వేల రూపాయలతో జీవనధార భావులు మొదలు పెట్టి చేసారు. కానీ నీరు లేదు. పడకపోతే డి.ఆర్.డి.ఎ. నుంచి 5 వేల రూపాయలతో 200 అడుగులు వేస్తామని అంటే నేను మొత్తం 60 లిస్టు వాటిలో 33 బోర్లు ఎలిజిబుల్ కాదు వారు గిరిజనులు, డబ్బుగలవారు, ధనవంతులు అని తీసివేసి 27 బోర్లు మాత్రమే వేసారు. అవి కూడా పూర్తి కాలేదు. భద్రాచలం నియోజక వర్గంలో వి.ఆర్. పురం మండలంలో ఈ రకంగా జరిగింది. దానిని గురించి మంత్రిగారు సమాధానం చెబుతారా?

డాక్టర్ పి. శంకరరావు:- అది ఏమైనా స్పెసిఫిక్‌గా ఉంటే అధ్యక్షులద్వారా గౌరవసభ్యులు నాకు పంపిస్తే చర్యలు తీసుకుంటాను. ఎస్.సి. కాంపొనెంటు క్రింద ఎస్.టి. కాంపొనెంటు క్రింద యాక్షను ప్లాన్‌లో ఏ అమౌంటు అయితే కేటాయించామో ఆ అమౌంటు వారికే ఖర్చు చేస్తాము అని మనవిచేస్తున్నాను. ఒక్క నయాపైసా కూడా డీవియేట్ కాకుండా చర్యలు తీసుకుంటామని మనవిచేస్తున్నాను.

శ్రీ కుంజా బొజ్జి:- ఇప్పటికి మూడు సంవత్సరాలు అయింది. ఎప్పటికి పూర్తి చేసి మంచినీళ్లు ఇస్తారు?

(జవాబు లేదు)

శ్రీ ఎమ్. రఘుమారెడ్డి (నల్గొండ):- అధ్యక్షా, మంత్రిగారు 1992-93లో 899 బోర్లకు 605 బోర్లు మాత్రమే సక్సెస్ అయినాయి, మిగిలినవి కాలేదని అన్నారు. దీనినిబట్టి 290 బోర్లు సక్సెస్ కాలేదన్న మాట. అంటే 33% సక్సెస్ కాలేదు. ఇన్ని బోర్లు ఫెయిల్ కావడానికి కారణం ఏమిటి? 10 నుంచి 15 శాతం ఫెయిల్ అయినాయంటే మనం ఒపుకుంటాము.. కాని ఈ గ్రౌండు వాటర్ డిపార్టుమెంటులో సర్వే లోపం ఉందా? జియోఫిజికల్ సర్వే లేదా? జియలాజికల్ సర్వే చేయించలేదా? ముందుగా లాండు మీద చేయించలేదా? ఎందుకు యింత డబ్బు వేస్టు అవుతున్నది? కారణాలు ఏమిటి? ఈ డిపార్టుమెంటును మోడరనైజ్ చేసి లేటెస్టు టెక్నాలజీతో పనిచేసే విధంగా తీర్చిదిద్దే విధంగా తగు చర్యలు తీసుకుంటారా? డి.ఆర్.డి.ఎ. యస్.సి.కార్పోరేషన్, ఐ.డి.సి.ద్వారా ఈ మూడు డిపార్టుమెంటులు ద్వారా పనులు చేస్తున్నారు. ఈ మూడింటిని ఒకే ఏజెన్సీ క్రిందకు తీసుకుని వచ్చి ఏక్చుయల్‌గా రైతులకు ఉన్నటువంటి అవసరాలను తీర్చేందుకు జియాలాజికల్ సర్వే చేయిస్తే రైతులకు ఉపయోగ పడుతుంది. ఎవరు యిష్టము వచ్చినట్లు వారు పనులు చేయించడం వలన రైతులకు ఉపయోగంగా ఉండడము లేదు. దీని విషయంలో పరిశీలన చేయిస్తారా?

డాక్టర్ పి. శంకర రావు:— ఫెయిల్యూర్ ఆఫ్ బోర్సు కొన్ని ఉన్నవి. 2000 వేల గ్యాలన్సు నీరు ఉండాలి. అంతకంటె తక్కువ ఉన్నవి ఈ కేటగిరి క్రిందకు వస్తాయి. 2000 గ్యాలన్సు నుంచి 500 గ్యాలన్సు వరుకు ఉన్నటువంటి బోర్సు చాలా తక్కువ. అర్బీకల్చరుకు ఉపయోగపడే విధంగా రైతులకు అప్పగించే ప్రోగ్రాము జిల్లా కలెక్టరుకు అప్పగించడం జరిగింది. అటువంటివి నోటిఫై చేసి ఫార్మరున్నకు యిచ్చి చేస్తారు. గౌరవ సభ్యులు చెప్పిన సలహాలను తప్పకుండా పరిశీలన చేస్తాను.

శ్రీ యం. రఘుమా రెడ్డి:— నేను డిపార్టుమెంటును ఏమైనా మోడరన్నైజ్ చేసే ఆలోచన ఉందా అని అడిగాను. దాని గురించి మంత్రిగారు సమాధానం చెప్పలేదు.

డాక్టర్ పి. శంకర రావు:— దాని గురించి చర్యలు తీసుకుంటాము.

## సత్వర గ్రామీణ నీటి సరఫరా కార్యక్రమం

24—

*8856—సర్వశ్రీ పి. అశోక గజపతి రాజు (విజయనగరం), వై. రామకృష్ణుడు (తుని):-పంచాయితీరాజ్ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింద విషయములు తెలిపెదరా:

(అ) 1992-93 సంవత్సరంతో మొదలుకాని మూడు సంవత్సరాలలో అమలు జరపవలసియున్న సత్వర గ్రామీణ నీటి సరపరా కార్యక్రమం క్రింద 186 కోట్ల రూపాయల వ్యయంతో ఒక ప్రతిపాదనను భారత ప్రభుత్వమునకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమర్పించిన విషయం వాస్తవమేనా:

(ఆ) జిల్లాల వారీగా ఖర్చుచేసిన, ఖర్చు చేయుబడు మొత్తములెంతెంత?

పంచాయితీరాజ్ శాఖా మంత్రి (శ్రీ డి.కె. సమరసింహారెడ్డి):— (అ) అవునండి శీఘ్ర గ్రామీణ నీటి సరఫరా కార్యక్రమం క్రింద 4919 పథకాలను పూర్తి చేయడానికి రూ. 135.54 కోట్లమేము అదనపు నిధులు సమకూర్చ వలసిందని కోరుతూ రూ. 112.54 + రూ. 23.00 20 శాతం పెరిగిన వ్యయం ఒక ప్రతిపాదను 2.7.1992 తేదీగల హైదరాబాదులోని పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్-ఇన్ చీఫ్ గారి నెంబరు జె.ఐ. 2/ పి. డబ్ల్యూ ఎస్./6627/89 లేఖ ద్వారా కేంద్రప్రభుత్వానికి పంపించడం జరిగింది. ఈ కార్యక్రమం క్రింద 1992-93 సంవత్సరానికి రూ. 28.47 కోట్ల మొత్తాన్ని 1993-94 లో 1993 సెప్టెంబరు వరకు మామూలు గ్రాంటు క్రింద రూ. 20.61 కోట్లను విడుదల చేయడం జరిగింది. ఇందులో రూ 7.88 కోట్ల ప్రత్యేక సహాయం కూడా చేరివుంది.

(ఆ) జిల్లావారీ ఖర్చు వివరాలను తెలిపే వివరణను సభా సమక్షంలో వుంచడమయింది. ఆయా ఖర్చు వివరాలు క్రింది విధంగా వున్నాయి.

—

| సంవత్సరం | మొత్తం రూ. కోట్లలో |
|---|---|
| 1992-93 | 28 47 |
| 1993-94 | 20·36 |
| (1993 సెప్టెంబరు వరకు) | |

శీఘ్ర గ్రామీణ నీటి సరఫరా కార్యక్రమం క్రింద 1992-93 సంవత్సరంలో ఖర్చుకు సంబంధించి శాసనసభ సభ్యులు శ్రీ పి·అశోక గజపతిరాజు· శ్రీ వై· రామకృష్ణుడుగారు అడిగిన ప్రశ్న నెం·8856 లోని (బి) ఖండానికి సమాధానం:

| వరుస సంఖ్య | జిల్లాపేరు | ఖర్చు రూ· లక్షలలో |
|---|---|---|
| 1· | శ్రీ కాకుళం | 126·54 |
| 2· | విజయనగరం | 97·97 |
| 3· | విశాఖపట్నం | 155·32 |
| 4· | తూర్పు గోదావరి | 157·04 |
| 5· | పశ్చిమ గోదావరి | 168·18 |
| 6· | కృష్ణా | 164·65 |
| 7· | గుంటూరు | 119·68 |
| 8· | ప్రకాశం | 100·80 |
| 9· | నెల్లూరు | 66·55 |
| 10 | చిత్తూరు | 90·32 |
| 11· | కడప | 50·20 |
| 12· | అనంతపూర్ | 102·80 |
| 13· | కర్నూలు | 83·67 |
| 14. | మహబూబ్‌నగర్ | 196·37 |
| 15. | మెదక్ | 133·72 |
| 16· | నిజామాబాదు | 100·17 |
| 17· | రంగారెడ్డి | 107·16 |
| 18· | నల్గొండ | 117·31 |

| (1) | (2) | (3) |
|---|---|---|
| 19. | వరంగల్లు | 162.09 |
| 20. | ఖమ్మం | 46.92 |
| 21. | కరీంనగర్ | 103.44 |
| 22. | అదిలాబాదు | 136.10 |
| | మొత్తం : | 2547.00 |
| 23. | డా. అంబేద్కర్ శత వార్షిక ఉత్సవాల కార్యక్రమం ఎస్.సి/ఎస్.టి. | 300.00 |
| | పెరశి. మొత్తం : | 2847.00 |

1993–94లో 1993, సెప్టెంబరు వరకు ఈ కార్యక్రమం క్రింద ఖర్చు:

| వరుస సంఖ్య | జిల్లాపేరు | 1993 సెప్టెంబరు వరకు ఖర్చు రూ. లక్షలలో |
|---|---|---|
| 1. | శ్రీకాకుళం | 66.69 |
| 2. | విజయనగరం | 59.66 |
| 3. | విశాఖపట్నం | 25.73 |
| 4. | తూర్పుగోదావరి | 55.50 |
| 5. | పశ్చిమ గోదావరి | 39.65 |
| 6. | కృష్ణా | 40.85 |
| 7. | గుంటూరు | 52.62 |
| 8 | ప్రకాశం | 36.45 |
| 9. | నెల్లూరు | 40.37 |
| 10. | చిత్తూరు | 65.81 |
| 11. | కడప | 48.37 |
| 12. | అనంతపురం | 40.74 |
| 13. | కర్నూలు | 56.47 |
| 14. | మహబూబ్‌నగర్ | 55.06 |
| 15. | మెదక్ | 32.04 |

| (1) | (2) | (3) |
|---|---|---|
| 16. | నిజామాబాదు | 33·75 |
| 17. | రంగారెడ్డి | 41·55 |
| 18. | నల్గొండ | 56·74 |
| 19. | వరంగల్లు | 113·81 |
| 20. | ఖమ్మం | 21·72 |
| 21. | కరీంనగర్ | 23·03 |
| 22. | అదిలాబాద్ | 50·16 |
| | మొత్తం : | 1096·77 |
| 23. | ప్రత్యేక నిధి ఖర్చు | 281·37 |
| 24. | 1992-93లో అయిన అదనపు ఖర్చు | 658·00 |
| | వెరశి మొత్తం : | 2035·14 |

శ్రీ సిహెచ్. రామచంద్ర రావు:- ఎ.ఆర్.డబ్ల్యు.స్కీము క్రింద ఖర్చు పెట్టిన విషయం గురించి మంత్రిగారు చెప్పారు. గ్రామీణ ప్రాంతలలో అందునా కోస్తా ప్రాంతములో మంచినీటి సమస్య ఎక్కువగా ఉన్నది. 365 గ్రామీణ మంచినీటి సమస్యతో ఉన్నవి కోస్తా తీర ప్రాంతములో ఉన్నవి. చేపల చెరువులు ఆ ప్రాంతములో ఎక్కువగా త్రవ్వడం వలన కోస్తా తీర ప్రాంతములో మంచినీటి సమస్య ఏర్పడంది. అందులో తూర్పు గోదావరి జిల్లా తాళ్ళరెవు ప్రాంతములో మంచినీటి సమస్య ఎక్కువగా ఉన్నది. 20 కోట్ల రూపాయలు వరకు విడుదల చేయడం జరిగిందని మంత్రిగారు తమ సమాధానంలో చెప్పారు. కోస్తా జిల్లాల ప్రాంతములో ఉన్నటువంటి మంచినీటి సమస్య గ్రామాల విషయంలో స్కీమ్సు గురించి ఏమ్మైనా ప్రతిపాదనలు చేసే ఆలోచన ఉన్నదా? సమాధానం యిప్పించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- కరువు అన్నప్పుడు కోస్తా ప్రాంతము అని రాయలసీమ ప్రాంతము అని తెలంగాణా ప్రాంతము అని అట్లాంటి విచక్షణ చూపడం జరుగదు. డ్రౌట్ గురించి 93-94 సంవత్సరములో 22·56 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగింది. డ్రాట్ రిలీఫ్ కార్యక్రమాలు చేపట్టడం విషయంలో క్రొత్త బోరు వెల్సు 5116 ఆగ్‌మెంటేషన్ క్రింద-తీసుకుంటే 399 పి.డబ్ల్యు.యస్.స్కీమ్సు కంప్లీట్ అయినవి. మిగిలినవి డ్రిల్లింగుద్వారా కాని, ఆగ్‌మెంటేషను ద్వారా కాని తీసుకుంటారు. సత్వరంగా

గ్రామీణ ప్రాంతాలకు మంచినీటిసప్లయి చేసే విషయంలో ట్రాన్స్‌పోర్టేషను ద్వారా 585 గ్రామాలు ఆ పద్ధతిలో ఎంపిక చేసి యివ్వడం జరిగిందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

## Starting of Polytechnics

26-

*8981-Q. Sri K.V. Narsi Reddy (Guruzala):-will the Minister for Technical Education be pleased to state:

(a) Whether the Government decided to start three Government Ploytechnic Colleges in the State during the Academic year 1993-94.

(b) If so, the location of those Colleges; and

(c) The total number of students that can be accommodated in each College?

Minister for Technical Education (Sri M.K.Baig):- Education Sir,

(b) (i) Government Ploytechnic, (Co-education) Bellampalli Adilabad District.

(ii) Dr. B.R. Ambedker Government Model Residential Polytechnic (S.C.) for women, Karimnagar.

(iii) Government Ploytechnic for Women, Srikakulam.

(c) 150 Student can be accommodated in Government Ploytechnic, Bellampalli, Adilabad District.

120 students each can be accommodated in Dr. B.R. Ambedker Government Model Residential Polytechnic for women (S.C.), Karimnagar and Government Polytechnic for Women, Srikakulam.

శ్రీ కె.వి.నర్సిరెడ్డి:- క్రొత్తగా మూడు కళాశాలను 1993-94 విద్యా సంవత్సరములో ప్రారంభిస్తామని మంత్రిగారు చెప్పారు. కాని రాయలసీమ ప్రాంతములో ఆ మూడింటిలో ఒక ప్రాంతము కూడా లేదు. కోస్తా తీర ప్రాంతములో గుంటూరు, ప్రకాశం, నెల్లూరు

జిల్లాలలో ఒకటి కూడా క్రొత్తగా ప్రారంభించడం లేదు. అందులో ఒకటైనా క్రొత్తగా ప్రారంభిస్తే బాగుటుంది. యిప్పటి వరకు అనేక కళాశాలలో ఉపాధ్యాయులు లేక స్టూడెంట్స్ అంతా పరీక్షలు ఎదుర్కోనేందుకు బాధ పడుతున్నారు. ప్రభుత్వము సాధ్యమైనంత త్వరలో కళాశాలలలో ఉపాధ్యాయులను నియమించేందుకు చర్యలు తీసుకుంటుందా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఎం.కె. బేగ్:- కళాశాలలలో ఉపాధ్యాయుల సంఖ్య తక్కువగా ఉన్న మాట వాస్తవమే ఎ పి.పి.యస్.సి. పేపరు ముఖంగా అప్లికేషన్సు కాల్‌పరు చేయడం జరిగింది. వీటికి త్వరలోనే నిర్ణయాలు తీసుకుని పి. యస్. సి. ఉపాధ్యాయుల నియామకానికి తగు చర్యలు తీసుకుంటున్నారు. ఉపాధ్యాయుల భర్తీ చేయడం జరుగుతుంగి. గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల గురించి సభ్యులు ప్రస్తావించారు. ప్రభుత్వ ఆలోచన ఏమిటంటే ఒక జిల్లాలో కో ఎడ్యుకేశన్ పాలిటెక్నిక్ కళాశాల, రెండు జిల్లాలకు కలిపి ఒక మహిళా పాలిటెక్నిక్ కళాశాల స్థాపించాలని నిర్ణయము తీసుకున్నారు. శ్రీకాకుళం జిల్లా కోస్తా జిల్లా క్రిందకు వస్తుంది. శ్రీకాకుళంలో ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రారంభించబడుతుంది.

మిస్టర్ స్పీకర్:- ప్రశ్న నెంబరు 27 *5652 వాయిదా వేయబడినది. డిస్కషన్ ఆన్ గవర్నర్స్ ఎడ్రస్......

## గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాద తీర్మానముపై చర్చ

Shri K. Vidyadhara Rao:- Sir, Governor's address is a policy statement of the Government - achievements of the Government; what it is going to do for the development of the State అని మిత్రులు చిన్నారెడ్డి గారు తీర్మానం చేస్తూ చెప్పారు. ఆయన తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్నానని ఒక మాట చెబుతారా మరొక ప్రక్కన గవర్నరు ఎడ్రస్సు మాట్లాడుతూ తమ ప్రజా తీర్పు ప్రకారం అధికారంలోనికి వచ్చామనే మాట చెప్పారు. అయిదు గవర్నరు ప్రసంగాలు ఈ శాసనసభలో సమర్పించడం జరిగింది. వాటి మీద మాట్లాడడం జరిగింది.

(శ్రీ సి. నర్సి అధ్యక్షా స్థానములో ఉన్నారు)

నేను ఒకటే మా మిత్రుడిని అడగదలచుకున్నాను. ఒక దానికి ఒక దానికి పొంతన ఉందా 9-5
అని నేను అడుగుతున్నాను. మీ ఎన్నికల ప్రణాళిక, ఏదయితే ఎన్నికల ప్రణాళికను ఉ
పెట్టుకొని మీరు అధికారంలోకి వచ్చారో, గోబల్స్ ప్రచారంతో మీరు అధికారంలోకి వచ్చారో, 26 సుత్రాలు ఇందులో ఉన్నాయి అమలుచేస్తామని. ఈ 26 సూత్రాలు అమలు చేస్తామన్న విషయములో ఎన్ని అమలుచేశారు. అంటే రోశయ్యగారు గబుక్కున లేచి ఏంటిటాక్స్ ఎత్తేసాము కదా అంటారు. ఒక చేత్తో తీసేసారు, రెండో చేత్తో మొబ్బికాయలు మెట్టారు టర్నోవర్ టాక్స్‌తో. ఇది వాస్తవం కాదా అని నేను అడుగుతున్నాను.

1990లో చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఎన్నికై వారు ప్రవేశపెట్టిన గవర్నరు అడ్రసు చూస్తే వారి యొక్క ధ్యేయం, వారి యొక్క గవర్నరు అడ్రసులో ఏగైతే వారు ఆమోదించారో, అది కేవలం తెలుగు దేశం పార్టీ అధికారములో ఉన్నప్పుడు ఏవైతే కార్యక్రమాలను చేపట్టారో వాటిని అన్నీ రద్దు చేయడమే వారు ధ్యేయంగా పెట్టుకొని గవర్నరు అడ్రసులో ప్రతిపాదించారు. కాని చివరకు 1994 గవర్నరు అడ్రసు, విజయభాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వారి మంత్రిమండలి ఆమోదించి మొన్న 15వ తారీఖున సమర్పించిన గవర్నరు అడ్రసు చూస్తే చివరకు స్క్వేర్ వన్‌కు వచ్చాము. తెలుగు దేశం పార్టీ సంక్షేమ కార్యక్రమాలు ఏవయితే చేపట్టిందో, ఏవయితే అమలుచేశారో తిరిగి వాటి పైన విశ్వాసం ఉంచి, ఎందుకంటె ఎన్నికల ముందుకు రాబోతున్నాము ప్రజల ముందుకు వెళ్ళబోతున్నాము మళ్ళా తీర్పు కోసం, ప్రజలు చరమగీతం పాడతారనే భయముతో మళ్ళీ ఆ సంక్షేమ కార్యక్రమాలను అన్నిటిని పునరుద్ధరించి మేమే అవి చేస్తున్నామని చెప్పడం తప్ప మరొకటి లేదని ఈ సభకు తమ ద్వారా మనవి చేస్తున్నాను. అదీకాకుండా మరి 4 సంవత్సరాల గవర్నర్ ప్రసంగములు చూస్తే ఈనాడు గవర్నరు కేవలం కానిస్టిట్యూషనల్ హెడ్‌గా ఏదో ఒక కామన్ ప్రాక్టీస్‌గా ప్రతి సంవత్సరం శాసన సభ సమావేశాలు ప్రారంభం అయ్యే ముందు గవర్నరు ప్రసంగంతో ప్రారంభించాలి కాబట్టి వారు ఏదో చెప్పుకుంటూ పోతున్నారు కాని వారు చెప్పినవి ఎంతవరకు అమలుజరిగినవి, అమలుచేయబోతున్నారు, చేస్తున్నారు, గత సంవత్సరం జరిగింది, ఈ సంవత్సరం జరిగే అవకాశాలు ఉన్నాయా, చెప్పిన వాటిలో వాస్తవాలు ఉన్నాయో అని ఏనాడు ఎవరు కనీసం పరిశీలన చేయడానికి ప్రయత్నం చేసినట్లు ఈనాడు ప్రజాస్వామ్యములో ప్రజలకు కనబడింది లేదని ఈ సభాముఖంగా తమకు మనవి చేస్తున్నాను. అటువంటి పరిస్థితిలో ఈ గవర్నరు అడ్రస్‌ను నేను కాని, నా పార్టీ కాని ఏరకంగాను మేము బలపరచలేము, దీనికి మా మద్దతును, మా ధన్యవాదాలను తెలియజెయ్యము. ఇది దురదృష్టకరమైన పరిణామం ఈ ప్రజాస్వామ్యములో అని చెప్పి మీకు మనవి చేస్తున్నాను. ఈ గవర్నరు చేత సత్యదూరమైన వాస్తవాలను చదివించడం తప్పితే మరొకటి కాదని మనవి చేస్తున్నాను. ఒకసారి మనము ఈ గవర్నరుగారి అయిదు అడ్రసులు మొదటి నుంచి చివరివరకు చూస్తే—మొట్టమొదట 90లో చెన్నారెడ్డిగారు వచ్చినప్పుడు వారు చెప్పారు "ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని మదింపు చేసి ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ కొత్తగా సాంప్రదాయేతర వనరులను అన్వేషించడానికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పటిష్టపరచడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది" అని వారు చెప్పారు. నేను ఒకటే అడుగుతున్నాను. మీరు తీసుకున్న చర్యలు ఏమిటండి? డెవలప్‌మెంట్ ఎక్స్‌పెండిచర్ చూస్తే తెలుగు దేశం హయాములో నాన్‌డెవలప్‌మెంట్ ఎక్స్‌పెండిచర్ 65 ఉంటే ఈనాడు 72 శాతానికి పెంచారు. డెవలప్‌మెంట్ ఎక్స్‌పెండిచర్ ఆ రోజు 32 శాతం దాదాపు ఉంటే ఈరోజు 28 కి పడిపోయింది. ఇదా మీ యొక్క ఆర్థిక వనరుల మదింపు, సక్రమంగా కృషి చేసే విధానం అని నేను అడుగుతున్నాను. ఇదే విధంగా మరి ప్రభుత్వం ఆదాయం సమకూర్చుకోవడం చూసుకుంటే తెలుగు దేశం పార్టీ ఆరున్నర సంవత్సరాల పరిపాలన చూస్తే సగటున 20 శాతం పెరుగుదల చూశాము. కాని ఈనాడు అయితే ఆర్థిక వనరులు మొబిలైజేషన్ ఆఫ్ రిసోర్సెస్ సంవత్సరానికి కేవలం సగటున 13 శాతానికి పడిపోయింది. ఏ రకంగా మీరు మెరుగుపరిచారు. మీరు

మెరుగుపరిచామని చెప్పడములో పూర్తిగా విఫలం చెందారా, లేదా అని సభాముఖంగా అడుగుతున్నాను. అదే విధంగా ఈనాడు చూస్తే మీ యొక్క ఎనిమిదవ పంచవర్ష ప్రణాళిక, ఈ సంవత్సరం వార్షిక ప్రణాళిక కాని అసలు మీరు స్వంతముగా మీ కాళ్ల మీద మీరు నిలబడుతూ ప్రతిపాదించారా అని అడుగుతున్నాను. కేవలం ఒక విదేశీ సహాకారం మీద ఆధారపడుతూ భిక్షాందేహి అని చెప్పి మీరు దేశమంతటా, ప్రపంచమంతటా కూడా పోయి జోళి పట్టి అడుక్కుంటూ ఎదుటి వాడి ఆర్థిక సహాయం మీద మీరు ఈనాడు మీ వార్షిక ప్రణాళికను ప్రతిపాదించారే ఇది ఏరకంగా సమర్థనీయమని అడుగుతున్నాను. దీని వల్ల ధరవరుల ఇన్‌ఫ్లేషన్‌కి దారితీస్తుందా లేక ధరవరులు తగ్గించే విధానానికి దోహదపడుతుందా అని మీరు ఏనాడైనా ఆలోచించారా అని అడుగుతున్నాను. తెలుగు దేశం పార్టీ అధికారం కోల్పోయినప్పుడు రాష్ట్ర అప్పు రు. 4,250 కోట్లు ఉంటే ఈనాడు మరొక రు. 6000 పైచిలుకు దానిని జమచేశారు. మరి పదవ ఆర్థిక ఫైనాన్స్ కమిషన్ ముందు మన ఆర్థిక మంత్రిగారు చెప్పారు–మహాప్రభో మేము జీతాలు ఇవ్వడానికి కూడా అప్పు తీసుకోవలసి వస్తున్నది, మా దగ్గర నిధులు లేవు, రాష్ట్రానికి వనరులు పెంచాలని చెప్పడం, మరి ఈనాడు మీరు చేసిన అప్పు తీర్చడానికి అప్పు తీసుకోవలసి వస్తోంది. You are already in the international debt trap. అటువంటి ఆర్థిక పరిస్థితికి ఈ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి కూర్చి ఇంకా మీరు ఆలోచన చేస్తున్నారు. మేము ఏదో గొప్పలు సాధించాము, అభివృద్ధి చేశాము, మేము చేసిన వాగ్దానాలు, మాముఖ్యమంత్రి గారు చెప్పినవన్నీ చేసి చూపిస్తారని గొప్పలు చెప్పడం ఇది ఎంతవరకు సమంజసమని నేను అడుగుతున్నాను.

అయితే ముఖ్యమైన విషయం, మనమందరం హైదారాబాదులో, రాజధానిలో ఉన్నాము. మరి హైదరాబాదు పట్టణాన్ని మెగాసిటీ చేశారని గొప్పలు చెప్పారు, చాల సంతోషం దీనిని మెగాసిటీగా రూపొందించగలిగితే. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మంత్రి నరసింహారెడ్డిగారు చెప్పారు. కాని హైదరాబాదు సిటీకి మంచినీరు గురించి ఏమైనా ప్రయత్నం చేశారా అని అడుగుతున్నాను. పాపం జనార్ధనరెడ్డిగారు ఆనాడు తెలుగు దేశం హయాములో కుండల ప్రదర్శన జరిపి పెద్ద ఫోటోలు వేయించుకున్నారు. కాని తెలుగు దేశం ప్రభుత్వం చిత్తశుద్ధితో భూసేకరణకు ఆదేశాలు ఇచ్చి దాదాపు రు. 5కోట్లు కేటాయించి నాగార్జున సాగర్ నుంచి కృష్ణా జలాలు మళ్లించాలని ఆనాడు తీర్మానం చేస్తే చెన్నారెడ్డిగారు వచ్చారు, రామారావు గారి పేరుతో ఉన్నవి ఏమీ అమలు చేయడానికి వీలులేదు వాటిని రద్దు చేయాలనే దురుద్దేశముతో ఎక్స్‌పర్ట్స్ కమిటీ అని మరొకటి వేశారు. చివరకు మీరు నిర్ణయం తీసుకున్నది ఏమిటని అడుగుతున్నాను. మళ్ళీ అయిదవ సంవత్సరములో కూడా You have come to square one చివరకు నాగర్జున సాగర్ నుంచి నీళ్ళు మళ్ళించడం మీ ధ్యేయం అని చెప్పి ప్రపంచ బ్యాంకుకు ప్రతిపాదనలు పంపాము అన్నారు. ఆనాడు ప్రపంచ బ్యాంకు సహాయం చేయడానికి కూడా సిద్ధపడింది. విదేశీ సంస్థలు కూడా సిద్ధపడ్డాయి, ఆర్థిక సహాయం చేయడానికి, మీరు ఆ రోజున చిత్తశుద్ధితో, ఆనాడు ఏదయితే ప్లాన్‌ను ఆమోదించామో దానిని అమలు చేసినట్లయితే ఈనాడు కొంత రూపకల్పన

వచ్చేది కదా అని నేను అడుగుతున్నాను. ఇది కేవలం మీ ముడుపుల కోసం, మీ మూర్ఖ నమ్మకం కోసం రాజకీయ కక్షతో మీరు రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారా లేదా అని ఈ సభాముఖంగా అడుగుతున్నాను.

అదే విధంగా పెద్ద తాటికాయంత అక్షరాలతో చెపు తున్నారు. మరి మా రోశయ్యగారు, ఆర్థిక మంత్రి గంభీరంగా చెప్పారు. ఈ రాష్ట్రములో ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీలు అన్నీ వచ్చే ఆరునెలల్లో భర్తీ చేస్తాము అన్నారు. ఇవి భర్తీ కాని నిరుద్యోగ సమస్యను పరిష్కారం చేయలేము అన్నారు. స్వయం ఉపాధి కోసం అనేక విధాలైన రూపకల్పనలు, నిరుద్యోగ యువకులకు స్వయం ఉపాధి ద్వారా రు. 25 కోట్లు ఏమిటి రు. 100 కోట్లు ఇస్తాము అన్నారు. తెలుగు దేశం అధికారము కోల్పోయేటప్పుడు పోలీసు కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్ కోసం ఇచ్చిన నోటిఫికేషన్ మినహా మీరు ప్రభుత్వోగాలలో ఖాళీలను భర్తీ చేయడానికి తీసుకున్న చర్యలు ఏమిటని అడుగుతున్నాను. ఇందాక మిత్రులు యెర్రంనాయుడుగారు అడిగారు. 25 వేల టీచర్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని మీరు ఒక ప్రక్కన చెప్పారు. ఈనాడు డ్రాపవుట్స్ ఎక్కువ అవుతున్నాయి. 100 శాతం ఎన్‌రోల్‌మెంట్ కోసం కృషి చేస్తున్నామని 1990లో చెన్నారెడ్డిగారు గవర్నరు అడ్రసులో ప్రతిపాదించారు. మీరు ఏ రకంగా డ్రాపవుట్స్‌ని అదుపు చేయదలచుకొన్నారు. స్కూల్స్‌లో మాస్టర్స్ లేకుండా ఖాళీలు పెట్టుకొని కూర్చుని స్కూల్స్ మూతపడి ఉంటే డ్రాపవుట్స్ అదుపు చేస్తాము అంటున్నారు ఇది మోసం చేయడం కాదా అని అడుగుతున్నాను. మాట్లాడితే స్టే వచ్చింది అంటున్నారు. స్టే ఎందుకు వచ్చింది? ఆనాడు మొత్తం భారత దేశములో చరిత్ర సృష్టించే విధముగా జిల్లా పరిషత్తు ఛైర్మన్‌కి డైరక్టు ఎలక్షను పెట్టి ఎన్నికై ఉండి, ప్రజాప్రతినిధిగా ఆయన ఉంటె ఆయనను సెలక్షన్ కమిటీ నుంచి తొలగించారు. తొలగించిన తరువాత వారి హక్కుల పరిరక్షణ కోసం కోర్టుకి వెళ్లారు. ప్రజలు ఎన్నుకున్న వ్యక్తితో సెలక్షన్ కమిటీలు ఉంటే వారు చేసిన మోసం ఏమిటి, వారికి ఎందుకు తొలగించవలసి వచ్చింది? ఈ ఇబ్బంది మీరు కదా కలుగచేసింది? ఈ అన్యాయానికి, ఈ అక్రమ చర్యకు కదా వారు కోర్టుకి వెళ్లి స్టే తీసుకువచ్చింది? జిల్లా పరిషత్తులు పోయి ఏనాడో అయింది. అప్పటి నుంచి ఇప్పటివరకు ఏమి చేస్తున్నారు? మీకు చిత్తశుద్ధి లేదు. కారణం ఏమిటంటే మీ ఖజానాలో నిధులు లేవు. ఈ ప్రభుత్వం దివాళా తీసింది. జీతాలు కూడా ఇచ్చే పరిస్థితి లేదు కాబట్టి ఈనాడు కొత్త వారిని రిక్రూట్ చేసుకుంటే వారికి జీతాలు ఇవ్వలేమనే భయంతో ఈ పోస్టులను అన్నిటిని ఖాళీగా పెట్టి ఉంచారని ఈ సభాముఖంగా మనవి చేస్తున్నాను.

అయితే సేద్యపు నీటి విషయానికివస్తే అసలు ఈ ప్రభుత్వానికి 2000 ఎ.డి. అనే సంవత్సరం దృష్టిలో ఉందా అని అడుగుతున్నాను. బచావత్ ట్రిబ్యునల్ ఎవార్డు ప్రకారంగా రెండు వేల సంవత్సరం లోపు మనం ఎంత నీటిని వాడుకొంటామో అంతే తప్ప మిగతా నీటిని హక్కును మనం ప్రతిపాదించడానికిగానీ, క్లెయిమ్ చేయడానికి గానీ అవకాశం ఉందనేది మీ దృష్టిలో ఉందా అని అడుగుతున్నాను. అధ్యక్షా, మీరు కూడా గత శాసన సభలో

ఉన్నారు, మీరు చూశారు; తొడలు చరిచారు, మీసాలు దువ్వారు, చొక్కాలు పైకి లాగారు. మైకులు విసిరారు, మేం రాయలసీమ నాయకులం అని గొప్పలు చెప్పుకొన్నారు. ఆ నాయకులు ఏమైపోయారని నేను అడుగుతున్నాను. ఈనాడు పిల్లుల్లా కూర్చున్నారా అని అడుగుతున్నాను. అధ్యక్షా, హంద్రీ-నీవా, గాలేరు-నగరి, అదే విధంగా వెలుగోడు ప్రాజెక్టు, ఎస్.ఎల్.బి.సి. గురించి ఎన్నో చెప్పారు పెద్దలు. 1990 నుంచి 1994 వరకూ గవర్నరు ప్రసంగాలన్నింటిలోనూ ఈ ప్రతిపాదనలు ఉన్నాయి. కాని ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది. అందుకు కారణం ఏమిటంటే కేవలం కల్లిబొల్లి మాటలతో వారు కాలం గడపాలని చూశారు. ఆనాడు ముఖ్యమంత్రిగారు శ్రీశైలం ఫ్లడ్ ఫ్లోకెనాల్‌గురించి అనుమతి తీసుకువాచ్చారని చెపితే ప్రతిపక్షంలో వుండి తమరుకూడా అభినందించారు అధ్యక్షా. కాని నేను ఆరోజునే హెచ్చరించాను, కేవలం అనుమతి తీసుకువచ్చినంతమాత్రాన సరిపోదు, దానికి ఫనాన్షియల్ సపోర్టు ఏమిటి? ఏవిధంగా మీరు చేయబోతున్నారని అడిగితే దానికి సమాధానం లేదు ఆరోజున. ఆరోజుకు, ఈరోజుకు జరిగిందేమిటి? శంఖుస్థాపన మాత్రం చేశారు. ఫ్లడ్ ఫ్లోకెనాల్‌గురించి కనీసం సర్వేకూడా లేదు, అది వదలివేయండి అసలు శ్రీరాంసాగర్ సెకండ్ స్టేజ్ అన్నింటికన్నా ముఖ్యం. దానిగురించి మీరు తీసుకొన్న చర్య ఏమిటని అడుగుతున్నాను. అలాగే వంశధార సెకండ్ స్టేజ్‌గురించి మీరు తీసుకొన్న చర్య ఏమిటని అడుగుతున్నాను. కేవలం మాటలతో కాలం గడపడం తప్ప చివరికి ఏమీలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా వచ్చినప్పుడు, అప్పుడు పవర్ మినిస్టరుగా వున్న రోశయ్యగారు ఏలూరుకు వచ్చినప్పుడు మనకు బలిమెల అనే ఇంటర్‌స్టేట్ ప్రాజెక్టు ఉందని, అక్కడ మిషనరీ అంతా వచ్చి ఉంది కాని సివిల్ కన్‌స్ట్రక్షన్ పనులకు ఒరిస్సా ప్రభుత్వం అభ్యంతరం చెపుతోందని నేను వారితో చెప్పాను. ఆనాడు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో వుండడంమూలంగా, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వుండడంమూలంగా కుయుక్తితో అనుమతి ఇవ్వలేదు, మీరు ప్రయత్నించి అనుమతి తీసుకురండి దానివల్ల 64 మెగావాట్ల పవర్ జనరేషన్ వస్తుందని చెపితే అలాంటిదేమీలేదని చెప్పారు కనీసం రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల విషయం కూడా తెలియని పరిస్థితులలో మంత్రిగారు చెప్పారు. తరువాత వారి తప్పు వారు తెలుసుకొని దానిగురించి ప్రయత్నం చేస్తామన్నారు. కాని ఆ సమస్యను ఇంతవరకూ మీరు పరిష్కరించలేదని సభాముఖంగా మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, ఇక ఉద్యోగాలలో మహిళలకు 30 శాతం రిజర్వేషన్ కొనసాగిస్తామని కాంగ్రెసు ప్రణాళికలో చెప్పారు. ఇంతవరకు 5 సార్లు గవర్నర్ ప్రసంగాలు జరిగాయి. తెలుగుదేశం ప్రభుత్వం నిర్ణయం తీసుకొంటే మీరు ఎంతవరకు దీనిని అమలుచేశారని అడుగుతున్నాను. మీరు ఏదైనా అమలుచేసి వుంటే గవర్నర్ ప్రసంగంలో పెట్టుకొన్నా అర్థం ఉంది, కాని మీరు ఏదీ అమలుచేయకుండానే గవర్నరు అడ్రసులో ఏవేవో పొందుపరిస్తే దానిని గవర్నరుగారు వచ్చి చదివారంటే ఇది ఎంత దురదృష్టకరమైన పరిణామమో ఆలోచించండి. కేవలం మీరు మాటలు చెప్పి కాలం వెళ్ళబుచ్చదలచుకొంటే దానికి మద్దతు పలుకుతున్న గవర్నరు అడ్రసును ఏరకంగా బలపరచాలని సభాముఖంగా అడుగుతున్నాను.

అదేవిధంగా డ్రింకింగ్ వాటర్ విషయానికివస్తే, గ్రామాలలో డ్రింకింగ్ వాటర్ పరిస్థితి క్రానిక్‌గా వుందని 1990 లో చెన్నారెడ్డిగారి ప్రభుత్వం ఉండగా గవర్నర్ ప్రసంగంలో చెప్పారు కానీ దాని నివారణకు ఇంతవరకూ మీరు తీసుకొన్న చర్యలేమిటని అడుగుతున్నాను 1990-91 లో డ్రికింగ్ వాటర్ పరిస్థితి క్రానిక్‌గా వుందని చెప్పారు, మళ్ళీ 1992లో కూడా డ్రింకింగ్ వాటర్ పరిస్థితి క్రానిక్‌గా ఉందని గవర్నరుగారి ప్రసంగంలో చెప్పారు కాని ఆనాడు ముఖ్యమంత్రి నెం.2 జానార్ధన్‌రెడ్డిగారు చేసిందేమిటో చెపుతాను. ఆయనను ధనార్జనరెడ్డి అని అన్నారు, మేము కాదు అన్నది అటువైపు వారే అన్నారు, వారి కాళ్ళు పట్టుకొని క్రిందికి లాగడానికి. జనార్ధనరెడ్డిగారు జి.ఓ.ను ఇష్యూ చేశారు, ఆ జి.ఓ. ను కూడా రద్దుపరచలేదు మీ ప్రభుత్వం. ఆనాడు వారు ఇష్యూచేసిన జి ఓ. ఏమిటంటే కొత్తగా మంచినీటి పథకాలు ఏవీ ప్రారంభించడానికి వీలులేదని. ఒకవైపు త్రాగునీటి కొరత చాలా తీవ్రంగా వుందని చెపుతూనే మరోవైపు కొత్తగా మంచినీటి పథకాలేవీ ప్రారంభించడానికి వీలులేదని చెపుతున్నారు. ఈనాడు రాష్ట్రంలో చేపట్టిన మంచినీటి పథకాలను పూర్తిచేయాలంటే 300 కోట్ల రూపాయలు అవుతుంది. కాని మీరు కేటాయించింది ఎంత? అందుకు నామ మాత్రపు కేటాయింపులు చేశారంటే మంచినీటి సమస్య పరిష్కారానికి ఎంత కృషిచేస్తున్నారో అర్ధమవుతూనే ఉంది. కేవలం మాటలతో కాలం వెళ్ళబుచ్చడం తప్ప చేస్తున్నదేమీ లేదు గట్టిగా మాట్లాడితే మేము ప్రపంచ బ్యాంకుకు ప్రతిపాదనలు పంపిస్తామంటారు. మీకు ఇక ఆరు మాసాలే ఉంది. ఈ ఆరు మాసాలలో ప్రపంచ బ్యాంకునుంచి నిదులు రానున్నాయి, ఎప్పుడు ఈ కార్యక్రమాలు ఆరంభించనున్నారో ఒక్కసారి ఆలోచించవలసిందిగా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఇక ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్‌గురించి ఆలోచిస్తే ఈనాడు పారిశ్రామికంగా స్టాగ్నేషన్ వచ్చింది. పారిశ్రామికాభివృద్ధి చేస్తామని 1990 లో గవర్నరు ప్రసంగంలో ఉంది, 1992 లోనూ అట్లాగే చెప్పారు, 1993 లోనూ అదేవిధంగా చెప్పారు. ఇప్పుడు రాంభూపాల చౌదరిగారు మేజర్ ఇండస్ట్రీస్ మినిస్టరుగా బాధ్యతలు స్వీకరించారు. పారిశ్రామిక రంగానికి సంబంధించి 1989లో ఏ పరిస్థితి ఉండిందో ఈనాడు కూడా అదే పరిస్థితి కొనసాగుతోంది. There is total neglect of major industries resulting in dismal growth of industries. ఆరోజున చెన్నారెడ్డిగారు కలర్ పిక్చర్ ట్యూబ్ ఫ్యాక్టరీని తీసుకువస్తామని చెప్పలేదా? మీ ప్రభుత్వం చెప్పలేదా? కాని అదెక్కడైనా వచ్చిందా? ఈ ప్రభుత్వం అసలు ఇండస్ట్రీస్‌గురించి ఏమాత్రం శ్రద్ధ వహించలేదని మనవిచేస్తున్నాను. 1991 లో ఆదిలాబాద్ జిల్లాలో, అదేవిధంగా కరీంనగర్ జిల్లాలోని హుజూరాబాద్‌లో కొఆపరేటివ్ షుగర ఫ్యాక్టరీస్‌కు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని చెప్పి మీరు నిధులు కూడా వసూలుచేశారు. షేర్ కపిటల్ క్రింద ఆదిలాబాద్ జిల్లాలో 25 లక్షల రూపాయలు వసూలుచేశారు. ఇప్పుడు తిరిగి ఇచ్చివేస్తామంటున్నారు. 1990లో అదే ప్రతిపాదన, 1991 లో అదే ప్రతిపాదన, 1992 వచ్చేసరికి దాని ప్రసక్తే లేదు. 56 ప్రైవేట్ అప్లికేషన్స్‌ను ఫార్వర్డ్ చేశామన్నారు. మేము ఇప్పుడు వింటున్న దేమిటంటే ఏదో 13 ఫ్యాక్టరీలకు ఇచ్చామంటున్నారు, కాని అది కూడా బయటకు రాలేదు. ఇదీ ఈ ప్రభుత్వం యొక్క విధానమని మనవిచేస్తున్నాను.

ఇకపోతే అన్నింటికంటే బూటకపు మాటలు ఈనాడు బి.సి. ఎల్వేర్గురించి. వెనుకబడిన జాతులవారిని, వెనుకబడిన వర్గాలవారిని ఆకర్షించడం కోసం, ఎన్నికలు దగ్గరగా వస్తున్నాయి కాబట్టి వారిని ఆకర్షించకపోతే, వారి సపోర్టులేకపోతే పరమగీతం పాడతారన్న భయంతో రేపు సూర్యాపేటలో బి.సి. ల సదస్సును ఏర్పాటుచేశారట. అందులో ముఖ్యమంత్రిగారు ప్రసంగించనున్నారట. నేను ఒక్కటే అడుగుతున్నాను, 1983 వరకూ ఉండింది కాంగ్రెస్ ప్రభుత్వమే, 1989 నుంచి ఫిబ్రవరి 5వ తారీఖువరకూ ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమే. ఆనాడు వీరికి ఆ ఆలోచన ఎందుకు రాలేదు? గత సంవత్సరం డిసెంబరు 26 వ తేదీఖున స్థానిక సంస్థల బిల్లును అసెంబ్లీలో ఇంట్రడ్యూస్ చేశారు. ఆనాడు బి.సి. లకు 33 పర్సెంట్ ఇవ్వాలని గుర్తింపురాలేదా వీరికి? కాని ఫిబ్రవరి 6వ తారీఖునాడు జనాన్ని చూడగానే నేను వాగ్దానాలు చేసే ముఖ్యమంత్రిని కాను చెప్పింది చేసి చూపిస్తాను అని బి.సి.లకు 33.33 పర్సెంట్ రిజర్వేషన్స్‌ను ప్రకటించారు. కాని దానిని ప్రజలు జీర్ణించుకోకముందే వారి మంత్రి వర్గంలో సభ్యుడు, మరియు పంచాయతీలు మరియు స్థానిక సంస్థలకు సంబంధించిన బిల్లుపై వేసిన సెలక్టు కమిటీ ఛైర్మనూ అయిన సమరసింహారెడ్డిగారు నిజామాబాద్‌లో స్పష్టంగా చెప్పారు. మాట్లాడితే వారు జాయింటు రెస్పాన్సిబిలిటీ అంటారు. కాని సమరసింహారెడ్డిగారు చెప్పింది ఏమిటి అంటే బి.సి. లకు 33 పర్సెంట్ రిజర్వేషన్ ఇవ్వడం అనేదానిని ఎవర్నైనా సుప్రీం కోర్టులో సవాలుచేస్తే అది చెల్లదు అని చెప్పారు. దీనిగురించి ఇక్కడ నిన్ననే నేను నిలదీశాను, 10 నిమిషాలు చర్చ జరిగింది ఇక్కడ. కానీ వారు నామమాత్రంగా అయినా లేచి దీనిగురించి సమాధానం చెప్పలేదు. బి.సి. లకు 33 పర్సెంట్ రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లును రూపొందిస్తే దానిపై ఎవర్నైనా సుప్రీం కోర్టుకు వెడితే అది చెల్లిపోయే ప్రమాదం ఉందన్నారు. ఎందుకంటే సుప్రీం కోర్టు ఇదివరకు తీర్పు ఇచ్చి ఉంది, ఉద్యోగాల నియామకాలలోగాని, విద్యా సంస్థలలోగాని రిజర్వేషన్ల పర్సెంటేజ్ 50 శాతంకంటే మించితే అది చెల్లదు అన్నవిధంగా వారు చెప్పుకువచ్చారు. 15 పర్సెంట్ హరిజనులకు అన్నారు....

Sri A. Dharma Rao:- With the permission of the Chair, I would like to bring to the notice of the Hon. Deputy Leader of Opposition that the press report attributed to Sri D.K. Samarasimha Reddy is said to have been not correct. He has contradicted it. He has clarified it today. With regard to the non-reply on the other day that in the Zero Hour he need not clarify. He need not respond. That is why he did not respond. He has clarified and it is there in the press. It need not be further harped.

శ్రీ కె విద్యాధరరావు:— అధ్యక్షా, ఇది సమంజసంగా ఉందేమో తమరే ఆలోచించండి. సమరసింహారెడ్డిగారికి ఈవేళ ప్రశ్నోత్తరాల సమయం కూడా ఉండింది. మేము ఈ ఇష్యూ రెయిజ్ చేసిన తరువాత రెండు రోజులు శాసనసభ జరిగింది. జీరో అవర్‌లో సమాధానం

...ప్పుడు లేవనెత్తి ఇక్కడ సమాధానం చెప్పకుండా ఇప్పుడు పత్రికలలో వచ్చిందని
ఉపోద్ఘాతం చెప్తున్నారు. జీరో అవర్‌లో ఎన్నిసార్లు అధికారపక్షం వాళ్ళు లేవనెత్తిన
అంశాలకు మంత్రులు సమాధానాలు చెప్పలేదు? పోనీ అప్పుడు సమాధానం చెప్పకున్నా
మంత్రి గారు తమంతట తాము నోటీసు ఇచ్చి తమ స్టాండ్ ఏమిటనేది క్లారిఫై చేయవచ్చు
కదా? అలా చేయకుండా శాసనసభ జరిగేటప్పుడు బయట స్టేట్‌మెంటు ఇవ్వడం ఎందుకు?
శాసనసభలో ఆయనమీద ఆరోపణ వచ్చింది, అంకెలతో సహా మేము లెక్కలు చెప్పాం,
మీరు ఈ రకంగా చెప్పారు, ప్రత్యక్షంగా కాకపోయినా పరోక్షంగా అయినా కోర్టుకు
వెడితే ఇది చెల్లదు అని సూచన ఇచ్చారు, ఇది మీకు తగునా అని అడిగాను. గ.సి.
మంత్రి అయిన శ్రీనివాస్‌గారిని పేరుతో అడిగాను, అదేవిధంగా రోశయ్యగారిని పేరెత్తి
అడిగాను, సమరసింహారెడ్డిగారిని పేరెత్తి అడిగాను, సవాలు చేశాను. అలాంటప్పుడు ఇక్కడ
సమాధానం చెప్పకుండా నేను అలా స్టేట్‌మెంట్ ఇవ్వలేదని బయట చెప్పడం, అగికూడా
దొంగలు పడ్డ ఆరు నెల్లకు కుక్కలు మొరిగినట్లుగా ఈవేళ బయట క్లారిఫికేషన్
10-10 ఇచ్చారట, అది ఎంతవరకు సమంజసమో అడగండి. ఎంతవరకు సమంజసమైందని నేను
ఉ. అడుగుతున్నాను. యీనాడు యిచ్చినాయివ్వకపోయినా ఆయన పేరుతో ప్రకటన వచ్చింది.
50 శాతం కంటే చేయలేము–ఆ ఇచ్చింది అని అన్నారు. 15 శాతం ఎస్‌సికి,
6శాతం ఎస్‌టికి, 21 శాతం అయింది, 21+33 మొత్తం 54 శాతం అయింది అంటె
చెల్లదు. యిది చెల్లడానికి మీరు ఏమి చర్య తీసుకుంటున్నారో వెనుకబడిన వారికి
స్పష్టంగా తెలియచేయాల్సిన అవసరం వున్నది. ముఖ్యమైనది పవర్ జనరేషన్
అధ్యక్షా, పాపం, రోశయ్యగారు ఆనాడు చెప్పారు తెలుగుదేశం ఆరు సంవత్సరాలలో
పగలు చీకటిగా మార్చిందని, అమావాస్యను వెన్నెలగా తీర్చిదిద్దుతామని కాంగ్రెసు పార్టీ
1992–93లో పవర్ కట్ వుండదని చెప్పారు. నేను యీ సభాముఖంగా తమద్వారా
ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. మీరు తెలుగు దేశం ప్రభుత్వం హయంలో ప్రపోజల్స్
పంపించినది మినహా మీరు కొత్తగా రూపకల్పన చేసినవి ఏమిటని అడుగుతున్నాను. ఆనాడు
ప్రైవేటైజేషన్ చేయాలని 1990లో నిర్ణయించి 1989లో అనుమతి వచ్చిన ప్రాజెక్టులకు
టెండర్లు పిలిచిన మాట వాస్తవం కాదా? ఆనాడు టెండర్లను మీరు ఫైనలైజ్ చేయని
కారణంగా ఎందుకు చేయలేదంటె మన దురదృష్టం అధ్యక్షా, పవర్‌శాఖ మాత్యులు
ప్రతిపాదించినా త్రి మాన్ కమిటీ, ఆ ఆఫీసర్స్ పంపిన ఫైల్స్ ఫుల్‌స్టాప్. కానా కూడా
మార్చకుండా ముఖ్యమంత్రిగారికి పంపించారు. ఆ ముడుపులు దక్కలేదు. అందుకని చెప్పి
రోశయ్యగారు తీర్మానం పంపించారు. అప్పుడు ముడుపులు సరిపోక నిర్ణయం
తీసుకోలేకపోయారు. 1992లో మళ్లీ రికన్‌సిడరేన్‌కు పంపించారు. ఎక్కువ జాప్యం
చేయడం వల్ల మిగతా రెండు కోట్ల ఉత్పాదన కావలసింది 4 కోట్లకు పెరిగి పోయింది.
మూడు సంవత్సరాలలో వెనుకబడి పోయాము. దాని వల్ల 1992–93లో ఈనాడు లింకేజీ
వచ్చింది. యిప్పుడు పూర్తిగా కాకపోగా యింకోసంవత్సరంవరకు పూర్తికాలేదు. యీ
రాష్ట్రానికి కలిగిన నష్టానికి మీరు బాధ్యులు కాదాయని అడుగుతున్నాను. ఈనాడు
లోవోల్టేజి పరిష్కారం చేస్తామని చెన్నారెడ్డిగారు 1990లో గవర్నరు గారి ప్రసంగంలో
పొందుపరిచారు. యీరోజువరకు కూడా పరిష్కారంకాలేదు. ఆత్మపరిశీలన చేసుకోవాలని
కోరుతున్నాను. యీనాడు జిల్లాలలో ఎంత లోవోల్టేజి వున్నదో–ట్రాన్స్‌ఫార్మర్ల విషయంలో

ఎపిజిఎస్‌టి విధించాలా లేదాయని నిర్ణయం తీసుకోలేక సంవత్సరం పాటు ట్రాన్స్‌ఫార్మర్ల మాన్యుఫాక్చరు లేక నిలిపివేశారు. ఎక్కడికి అక్కడ శాంక్షన్ అయి విద్యుత్ కనెక్షన్లు యివ్వలేని పరిస్థితిలోకి పడిపోయింది యీ ప్రభుత్వం అని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం మీద బాధ్యత వుంటె,-ప్రభుత్వం దివాళా తీసింది కాబట్టి ప్రైవేటు వ్యవస్థకు యిచ్చారని చెప్పారు. పవర్ జనరేషన్ అధ్యక్షా, వాగ్దానాలు ఆ విధంగా వుంటె. పరస్పరవిరుద్ధమైన స్టేట్మెంట్సు వుంటె యీ పార్టీకి గాని, యీ ప్రభుత్వానికి శాసన అంటె ఏమాత్రం కేర్ లేదు. ప్రజాస్వామ్యం అంటె ఏమాత్రం కేర్ లేదు. శాసనసభలో యిచ్చిన వాగ్దానాలు ఎంత వరకు నిలబెట్టుకున్నారని అడుగుతున్నాను. అధ్యక్షా, 1992 లో శ్రీ రామచంద్రారెడ్డి గారు మైనర్ ఇరిగేషన్ మినిష్టరుగా వున్నప్పుడు ఈరోపియన్ ఎకనమిక్ కమిటి సహాయంతో ప్రారంభించిన 57 ప్రాజెక్టులకు 28 ప్రాజెక్టులకు క్లియర్ అయ్యాయని మిగతా 29 ప్రాజెక్టులు మా ప్లానులో పెట్టి పూర్తి చేస్తామని లాండు ఎక్విజిషన్ నిధులు యిస్తామని హామీ యిచ్చారా లేదాయని అడుగుతున్నాను. వారు సభలో ఉన్నారు. శంకరరావుగారు తక్కువ మాట్లాడి ఎక్కువ పనిచేయాలి. 100 కోట్లు ఖర్చుచేయాలి. 1992-93న చెప్పారు. యీ 29 ప్రాజెక్టులకు ఒక్కరూపాయైన కేటాయించారా అని అడుగుతున్నాను. మీరు యిచ్చిన హామీలను నిలబెట్టు కోలేరనే నమ్మకం ప్రజలలో వున్నది. యీ శాసనసభ అంటె కేర్ లేదని మీకు మనవిచేస్తున్నాను. అన్నిటికన్నా ముఖ్యమైంది, ఇంటరెస్టు గిలేట్-సన్న కారు రైతులకు సహకార రుణాలు చెల్లించిన వారికి వడ్డీరాయితీ యిస్తామని అన్నారు. శ్రీ కన్నాలక్ష్మనారాయణ 1993లో వారు హామీ యివ్వలేదాయని అడుగుతున్నాను. చిన్న సన్నకారు రైతులకు 38 కోట్లు బకాయీలు చెల్లిస్తామని హామీ యిచ్చారు. 1994 ఫిబ్రవరి వచ్చింది. కనీసం ఒక్క మాటను కూడా 1994, గవర్నరుగారి ప్రసంగంలో దాని గురించి ప్రస్తావించలేదు. ఒక్క మాటను కూడా మెన్షన్ చేయలేదు. మీ మీద విశ్వాసం ఏవిధంగా కలగాలి ప్రజలకు? ఎరువులు-సన్నకారు, చిన్నకారు రైతులకు కేంద్రప్రభుత్వం మీకు రు. 69 కోట్లు యిస్తే ఖర్చు చేయలేదని నిలదేస్తే రెండు కోట్లు ఖర్చు అయ్యాయని ఒప్పుకున్నారు. మగతా 67 కోట్లు వేజేస్‌కు ఎడ్జస్టు చేశామని చెప్పారు. యీ ప్రభుత్వం ఆర్థికంగా దివాళా తీసింది. కాబట్టి జీతభత్యాలకు రు. 67 కోట్లు సర్దుబాటు చేసుకున్నారు. యీరోజువరకు కూడా రైతులకు 67 కోట్లు చెల్లించేవిషయంలో కేంద్రప్రభుత్వమునకు అబద్ధపు మాటలు చెప్పి రైతులకు ఒక్క రూపాయి కూడా యివ్వలేదనే మాట వాస్తవం కాదాయని అడుగుతున్నాను. అది ఎక్కడైనా పొందుపరిచారాయని అడుగుతున్నాను. యికపోతే, ప్రొహిబిషన్ గురించి గొప్పగా చెప్పుకున్నారు. రెండు పేజీలు, మూడు పేజీలు యిందులో, సారా నిషేధం గురించి అమలు చేసిన ఘనత మా ప్రభుత్వానికి దక్కింది అన్నారు. మహిళలు అంత శ్రమ పడితె దాన్ని గౌరవించి చేశామని చెప్పుకున్నారు. ఒకసారి ఆత్మపరిశీలన చేసుకుంటే, ఎంతవరకు ప్రొహిబిషన్‌ను అమలు చేశారో ఒకసారి ఆలోచించాలి. ప్రొహిబిషన్‌ను స్టేజెస్‌గా పూర్తిగా అమలు చేస్తామని చెప్పిన మాట వాస్తవం కాదా? ఎందుకు స్టేజెస్‌లో-పూర్తిగా నిషేధించాలని మహిళలు డిమాండు చేస్తే ఆఖరికి జిల్లాలలో పోలీసులను ఉపయోగించి కేసులను బనాయించి ఎత్తివేస్తామని చెప్పి, జిల్లాలలో కేసులను ఎత్తివేయకుండా మోసపుమాటలు చెప్పుకుంటూ కాలం గడుపుకుంటూ పోతున్నది. స్టేజ్‌స్‌లో నిషేధిస్తామని చెప్పారు. అంటె,

ముందు అరక్ తీసివేస్తామని చెప్పారు. తరువాత ఐఎంఎఫ్ఎల్‌ను ఎత్తివేస్తారని అన్నారు. మీకు అసలు చిత్తశుద్ధి వుందా? ఎన్ని వందల రిటేల్ షాపులకు. సెంటర్లకు లైసెన్సులు యిచ్చారో ఒకసారి చెప్పండి? మీకు నిజంగా ప్రొహిబిషన్ పట్ల చిత్తశుద్ధి వుంటె మీరు కొత్తగా బ్రాంది షాపులకు, రిటేల్ సెంటర్సుకు ఎందుకు అనుమతి యిచ్చారని అడుగుతున్నాను. ఈనాడు ప్రొహిబిషన్ అమలులో జరుగుతుందా? అన్నిటికంటె చెప్పిన మాటలకు విలువలేదు. చెప్పింది చేయడం మాకు అలవాటు లేదు అని చెప్పడానికి క్లాసికల్‌గా రెండు, మూడు ఎగ్జాంపుల్స్ ఉన్నాయి. ముఖ్యంగా డంకెల్ విషయం–వ్యవసాయగారులకు కోతలు పెట్టేది, రైతాంగానికి వ్యతిరేకమని చెప్పి యీ శాసనసభలో సుధీర్ఘంగా చర్చ జరిగితే–తాము కూడా వున్నారు–ప్రతిపక్షాలు ప్రవేశపెడితే, దీని ఘనత ఎక్కడ ప్రతిపక్షాలకు దక్కుతుందనే భయంతో అధికార పార్టీ, కాంగ్రెసు పార్టీ ఆనాడు జనార్ధరెడ్డిగారు అంగీకరించకూడదు, వ్యతిరేకిస్తున్నామని చెప్పి అధికార పార్టీ ఏకగ్రీవంగా ప్రవేశపెట్టిన మాట వాస్తవమా కాదాయని అడుగుతున్నాను. ఒక ప్రక్క అధికార తీర్మానం ప్రవేశపెట్టారు. ఇక్కడ ఇవాళ రోశయ్యగారు గుంటూరు జిల్లాలో పత్రికా ప్రకటన చేశారు. అయన నేను అనలేదు అనవచ్చా? జిల్లాలో తిరిగి. డంకెల్, యిది రైతులకు సహాయం జరుగుతుంది, మంచి జరుగుతుందని ప్రచారం చేస్తామన్నారు. అధ్యక్షా, నేను వ్యతిరేకంగా మాట్లాడితే ఆయన బాధపడతారు. ఇంటలెక్చువల్ గ్రూప్స్ కావాలంటే అసెంబ్లీ కార్యక్రమాలు చూసి వారు తెలుపడానికి ఎవరు ఏమి చేశారనేదానికి మరొకరు ఎందుకు చెంపదెబ్బలు కొట్టడానికి, మనం చేసిన దానికి మనమే చెంప దెబ్బలు వేసుకుంటె పోలేదా? అని అడుగుతున్నాను. డంకెల్‌కు వ్యతిరేకంగా అధికార పార్టీ తీర్మానం ప్రవేశపెట్టి బయటకు పోయి మంచి జరుగుతుందని, తిరిగి, నేను సమర్థిస్తాను, ఎన్‌టిఆర్‌కు అవగాహన వుందా అని అడుగుతున్నారు. ఇంకా గట్టిగా నిలదీస్తే మళ్ళీ రోశయ్యగారు జానారెడ్డిగారిని ఉరితీయడానికి తయారువుతారు. జనారెడ్డిగారిని ఉరితీయడానికి నాకు యిష్టంలేదు. అసలే, రాష్ట్రంలో శాంతిభద్రతలు, మానభంగాలు చాలా చోట్ల ఎక్కువగా జరుగుతున్నాయి. మరి ఆయన మూడు ఉరితాళ్ళు తీసుకుని వస్తారు. డంకెల్ ప్రతిపాధించిన వ్యతిరేక తీర్మానానికి శ్రీ జనారెడ్డిగారిని ఉరి తీస్తామని అంటారు. లేక పోతే, ప్రచారం చేస్తానని పత్రికా స్టేట్‌మెంటుందా లేదా దీనికి నేను ఉరి వేసుకుంటాను లేదా నీవు ఉరి వేసుకొంటావా అని అడుగుతారు. అందుకని యీశాసనసభను ఉపివేయడానికి నేను ఉపయోగించదలచుకోలేదు. నేను ఆయన స్థాయికి దిగజారదలచు కోలేదు. మనమంతా హుందాగా వుండాలి. మేదావుల చేత చెంపలు వాయించుకునే ప్రయత్నం శాసనసభను కించపరచే విధంగా ఏది అయితే లెటర్ వ్రాశారో దాన్ని ఉపసంహరించుకోవాలని, లేదా ముఖ్యమంత్రిగారు చెప్పి ఉపసంహరింపచేసి క్షమాపణ చెప్పించాలని నేను డిమాండు చేస్తున్నాను.

-20 అధ్యక్షా, తమకు కూడా తెలుసు. ఈ శాసనసభలో సుదీర్ఘ చర్చ జరిగిన తరువాత కోర్టుకు కూడా వెళ్ళే పరిస్థితి వచ్చింది. జనార్ధనరెడ్డి గారు తాము నూతన విధానం ప్రవేశపెట్టినట్లు. అది రివల్యూషన్ మెథడ్ అని, చెబుతూ రెండు రూపాయలకు కిలో బియ్యం వున్న దాన్ని మూడున్నర రూపాయలు చేస్తూ పేదల పొట్టలు కొట్టడం జరిగింది.

ఇలా చేస్తూ పేదల పొట్టలు కొట్టడం తనకు యిష్టం లేదని, తద్వారా రూ.147 కోట్లు సేవింగ్స్ వస్తాయని దాని నుండి నియోజకవర్గం అభివృద్ధి కోసం శాసనసభ్యులకు రూ.50 లక్షల చొప్పున యిస్తామని జనార్ధనరెడ్డిగారు చెప్పడం జరిగింది. అధికార పార్టీ శాసన సభ్యులున్న నియోజక వర్గాల విషయంలో నలుగురు సభ్యులతో కమిటి వేశాగా ప్రతిపక్ష సభ్యుల విషయంలో అంతే హుందాతనంతో వ్యవహరిస్తారని మేము అనుకున్నాము. ప్రతి పక్ష శాసనసభ్యులు వున్న నియోజక వర్గాల విషయంలో శాసనసభ్యులు ప్రతిపాదించిన యిద్దరు సభ్యులను వేయడం జరుగుతుందని, మిగతా యిద్దరు సభ్యులను కలెక్టర్ నియామకం చేస్తారని చెప్పడం జరిగింది. రూ. 50 లక్షలు ఖర్చు వేయండని, అవసరం అయితే టైమ్ ఎక్సటెండ్ చేస్తామని కూడా చెప్పడం జరిగింది. కానీ ఈ రోజు వరకు అమలు చేశారా? డిసెంబర్ నెలలో జరిగిన శీతాకాలపు సమావేశాల్లో స్పీకర్ గారి సమక్షంలోనే రోశయ్య గారిని అడిగాము. కోర్టులో స్టే తెచ్చారు. దాన్ని ఎత్తి వేయించండి. వారం రోజుల్లో నిధులను విడుదల చేస్తాము అని-బహుశా డిసెంబర్ 23 లేదా డిసెంబర్ 25వ తారీకు కావచ్చు-స్పీకర్ మరియు ఫ్లోర్ లీడర్స్ సమక్షంతో హామీ యిచ్చారు. ఈనాటి వరకు రాజకీయ కక్షతో. దురుద్దేశంతో చిత్తూరు, నల్గొండ, విజయనగరం జిల్లాలే కాకుండా ఇంకా కొన్ని జిల్లాల్లో, ప్రతిపక్ష నాయకుని నియోజక వర్గమైన హిందూపూర్‌లో ఇప్పటికే కమిటీలను వేయలేదు. ఇంతకంటే అడిన మాట తప్పడం వేరే ఏదైనా వుంటుందా అని అడుగుతున్నాను. ఇంతకంటే సిగ్గుచేటు మారొకటి వుంటుందా?

పంచదార కార్డులను గురించి, రేషన్ కార్డులను గురించి, కిలో రెండు రూపాయలకు బియ్యం గురించి మిత్రులు చిన్నారెడ్డి చెప్పారు. ఎన్నికల ప్రణాళికలో ఈ విషయాలను ప్రస్తావించారు. రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం అమలు చేస్తామని స్పష్టంగా చెప్పడం జరిగింది. 1992 లో జనార్ధన రెడ్డిగారు తాము నూతన విధానాన్ని ప్రవేశపెడు తున్నాట్లు చెబుతూ రెండు రూపాయలకు కిలో బియ్యాన్ని మూడున్నర రూపాయలకు పెంచారు. పంచధార కార్డు మీద కిలో ఒక్కింటికి రూ.4 చొప్పున 25 కిలోలు యిస్తానని చెప్పి. తరువాత దాన్ని 16 కిలోలకు కుదించడం జరిగింది. విజయభాస్కరరెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత మాట్లాడుతూ రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం యన్.టి.రామారావుది కాదు. నాదే అని చెప్పడం జరిగింది. రూ. 1.90 పైసలకే ఆ పథకాన్ని అమలు చేసినట్లుగా చెప్పిన మహానుభావుడు కిలో ఒక్కింటికి మూడున్నర రూపాయల చొప్పున 20 కిలోలకు పరిమితం అయ్యారు. నిజంగా వారి పథకమే అయితే కిలో రెండు రూపాయల చొప్పున 25 కిలోలు ఎందుకు యివ్వడం లేదు అని అడుగుతున్నాను ఆర్థిక వనరులను సమకూర్చుకోలేనప్పుడు పెద్దపెద్ద మాటలు అనడం అనవసరం.

అర్హత లేని కార్డులను ఏరివేయడం అదేది ప్రవేశపెట్టారు. ముఖ్యమంత్రులు మారినంతమాత్రాన ప్రభుత్వాలు మారవు. ప్రభుత్వయంత్రాంగం మారదు. అర్హత లేని వారనే పేరుతో ప్రతి సంవత్సరం రేషన్ కార్డులను క్యాన్సిల్ చేయడంలేదా అని

అడుగుతున్నాను. ముందువరుసలో కూర్చున్న మంత్రులు ఒప్పుకోకపోయినా వెనుకవరుసలో కూర్చున్న సభ్యులను ప్రశ్నిస్తున్నాను. వారి వారి నియోజకవర్గాల విషయం తెలీదా అని అడుగుతున్నాను. కార్మికుల ఏరివేత విషయంలో అర్డివోలకు, యంఆర్వోలకు షేయిర్ ప్రెయస్ సాప్స్ ద్వారా 10 శాతం కార్మికులను కట్ చేయవలసిందిగా ఆదేశాలు యిస్తున్నారు. ఆ విధంగా చేస్తూ ఎంతో సక్రమంగా చేస్తున్నట్లుగా గొప్పలు చెప్పుకుంటున్నారు. మా ప్రభుత్వ కాలంలో కిలో రెండు రూపాయలకు బియ్యం అమ్మినప్పుడు బయట ఓపెన్ మార్కెట్‌లో రూ. 4.50 కిలో బియ్యం వుండేది. అప్పట్లో వీరందరూ విమర్శ చేయడం జరిగింది. ఈనాడు నేను అడుగుతున్నాను కిలో మూడున్నరకు చౌకధరల దుకాణాల్లో అమ్ముతూ వుంటే ఓపెన్ మార్కెట్‌లో రూ. 4.50 కి కిలో యిప్పిస్తారా అని సవాలు చేసి మరీ అడుగుతున్నాను. ఈనాడు బయట కిలో బియ్యం 12 రూపాయలు అమ్ముతోంది వారికి**లేదు చెప్పిన మాట ఏవిధంగా అమలు జరుగుతోందో పరిశీలన చేసే ఆలోచన కూడా లేదు.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి చప్పట్లు)

(బెల్)

శ్రీ ఎ. ధర్మారావు:- అధ్యక్షా, టైమ్ లిమిట్ పాటించవలసిన అవసరం వుంది. బడ్జెట్ గురించి మాట్లాడినంత డిటెయిల్డ్‌గా మాట్లాడడానికి యిప్పుడు టైమ్ వుండదు.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, గంట యిస్తామన్నారు. అధ్యక్షా వెటర్నరీ కాలేజ్ విషయం మనవి చేస్తాను. అధ్యక్షా, ధర్మారావుగారికి, రోశయ్య గారికి, ప్రభాకరరావు గారికి కూడా తెలుసు. ఈ శాసనసభలోనే ప్రతిపాదించాము. తెలంగాణాలో వెటర్నరీ కాలేజ్ వుంది. రాయలసీమలో తిరుపతిలో వుంది. కోస్తా ఆంధ్రలో వెటర్నరీ కాలేజ్ లేదు కాబట్టి తప్పకుండా కోస్తా ఆంధ్రలో ముంజూరు చేస్తామని చెప్పారు. టెక్నికల్ రిపోర్టు ప్రకారం విశాఖపట్టణం అని వుంది. అక్కడ అయినా పెడతాము లేదా ప్రాంతాన్ని మీరే సెలెక్టు చేయండని కూడా చెప్పడం జరిగింది. ఆ విధంగా శాసనసభలో యిచ్చిన హామీ ఏమైంది? అది వాస్తవమా కాదాఅని అడుగుతున్నాను. కోస్తా మంత్రులంతా ఏమి చేస్తున్నారు? అధికార పార్టీలో వున్న కోస్తాశాసనసభ్యులు అందరూ ఏమి చేస్తూన్నారు? కేవలం వాగ్దానమే తప్ప అమలు చేయడానికి ఏమైనా ప్రయత్నించారా అని అడుగుతున్నాను. ప్రయత్నం ఏమీ చేయలేదు.

ధరవరుల విషయం ప్రస్తావించినట్లయితే, కాంగ్రెస్ పార్టీ వారికి గుబులు వుడుతుంది ధరవరలు నేడు తారాస్థాయికి వెళ్లాయి. గుంటూరు జిల్లా కారం తింటే నసాళానికి అంటుతుంది అంటాము. దరవరలు అంతకంటే మించి పోయాయి. రూపాయి విలువ నేడు

** Expunged as ordered the the chair.

ఎనిమిది పైసలకు పడిపోయింది. కారణం చెప్పమనండి. చెప్పగలరా? ప్రజల కొనుగోలు శక్తి హరించబడింది అటువంటి దశలో ధరవరలను 1989 నాటితో పోలిస్తే ఈనాడు నూటికి 60శాతం నుండి 100 శాతం వరకు, అంతకంటే ఎక్కువగా కూడా పెరిగాయి. ఇది చాలనట్లుగా కేంద్రప్రభుత్వం అడ్మినిస్ట్రేటివ్ ప్రైసెస్ ద్వారా, పెట్రోలియం, డీసెల్, బియ్యం, చక్కెర, గోధుమలు వీటన్నింటి ధరలు పెంచిన మాట వాస్తవమా, కాదా అని అడుగుతున్నాను. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం పేద ప్రజల విషయం ఏమాత్రం పట్టించు కుంటోంది?

టర్నోవర్ ట్యాక్స్ విషయంలో అందరం చెప్పాము. మల్టిపుల్ టర్నోవర్ ట్యాక్స్ వల్ల ధరలు యింకా ఎక్కువగా పెరుగుతాయనే, దయచేసి ఆ విధానానికి స్వస్తి చెప్పవలసిందిగా కూడా కోరడం జరిగింది. అందువల్ల ప్రభుత్వ ఆదాయం పెరగదు. రూ.10 లక్షలతో వ్యాపారం చేసుకునే వాడు దాన్ని నాలుగైదు ఫర్మ్స్ పేర్లతో చీల్చి పన్నులను ఎగవేస్తాడు. మల్టిపుల్ టర్నోవర్ ట్యాక్స్ పేరుతో ధరలు మాత్రం విపరీతంగా పెరుగుతాయి. సామాన్యనిపై భారం పడుతుందని చెప్పడం జరిగింది. రోశయ్యగారు సమాధానం చెబుతూ వ్యాపారస్థుల పక్షాన ప్రతిపక్షాలు మొసలి కన్నీరు కారుస్తున్నాయని, ఎంట్రీ ట్యాక్స్ విషయం మరిచి పోయారా అని అడిగారు. వ్యాపార సంఘాలకు సంబంధించిన వ్యక్తి అయివుండీ ఇలా మాట్లాడడం శోచనీయం. ప్రజల యిబ్బందులను ఆర్థిక పరిస్థితులను ఏమాత్రం అర్థం చేసుకోలేక పోయారు. ఇక ధరవరల పరిస్థితి మాత్రం ఏమి అర్థం చేసుకోగలరు? ధరల అదుపు గురించి మేము అడుగుతే రాజా చల్లయ్య కమిటిని వేశామని చెప్పారు. అది దేనికి వేశారు? ట్యాక్స్ సక్రమ వసూళ్ల విషయంలో సలహాల కోసం రాజా చల్లయ్య కమిటీ వేశారు. మూడు నెలల్లో నివేదిక యిస్తారని అన్నారు. ఆ మూడు నెలలు ఎప్పుడో దాటిపోయాయి. ఇంకా నివేదిక యివ్వలేదు. ఆయన హైదరాబాదు వచ్చినప్పుడు స్పష్టంగా చెప్పారు. టర్నోవర్ ట్యాక్స్ విధానం తప్పు Tot has to be replaced by GST అని వారు చెప్పారు. ఆయన చెప్పినప్పటికి ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తలేదు చెవిటి వాని ముందు శంఖం ఊదినట్లుగా అయింది. రాజా చల్లయ్య కమిటీ రిపోర్టు వచ్చే వరకు అంతకు ముందు ప్రకారమే వుంచండని కూడా చెప్పాము. ప్రజలు మీద అధికాభారం వేయవద్దని చెప్పినప్పటికి పటించుకోలేదు. పెద్ద ప్రసంగాలు చేశారు. కేంద్రాలలో అధికారంలోకి వచ్చిన శ్రీ పి.వి.నరసింహారావు గారు ఏమి చెప్పారు? అధికారంలోకి వచ్చిన నెల రోజుల లోపల ధరలను తగ్గిస్తామని చెప్పారు. ధరలు తగ్గాయా? వీరి కువిధానం వల్ల ధరలు పెరుగుతూనే వున్నాయి. ఢిల్లీలో పెట్రోలు ధర ఎంత? హైదరాబాదులో ఎంత? అక్కడకు యిక్కడకు మూడు రూపాయల తేడా వుంది, లీటర్‌కు. ఇదంతా కేవలం ఈ ప్రభుత్వం ట్యాక్స్ ఈ రకంగా విధించడం వల్లనే అని మనవి చేస్తున్నాను.

రైతుల సమస్యల విషయంలో మిత్రులు చిన్నారెడ్డి గారు చెప్పారు. గ్రామీణ ప్రాంతంలో 70 శాతం వరకు రైతాంగం వున్నారు. వారంతా వ్యవసాయం మీదనే ఆధారపడి వున్నట్లుగా ఆయన చెప్పారు. ఆయన ఎగ్రికల్చరల్ యూనివర్సిటీ స్టూడెంట్.

ఆయిల్ పామ్‌లో రీసెర్చ్ చేసి డాక్టర్ కూడా పొందారు. రైతులకు జరిగిన అన్యాయాన్ని చూస్తూ కూడా. గవర్నర్‌గారి ఉపన్యాసంతో ఒక్క మాట కూడా రైతులకు యిచ్చే గాయితీల విషయం ప్రస్తావించలేదు. ఈ ప్రభుత్వం యొక్క విధానం వల్ల కేంద్రంలోని, రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ విధానం వల్ల ఈనాడు ఉత్పత్తి ఆదాయం గణనీయంగా పడిపోయాయి.

(ఉపసభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

10-30 ఉ. 129 మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యం ఉత్పత్తి ఉండేది ఈనాడు 116 మెట్రిక్ టన్నులకు పడిపోయింది. ఇంతే కాకుండా సేద్యపు భూమి ఆహార ధాన్యాల క్రింద నస్తే భూమి 15 శాతం దాదాపుగా పెరిగింది. భూమి విస్తీర్ణం పెరిగినా కూడా ఉత్పత్తి తగ్గింది. ఎందుకు? ఎందుకు పడిపోయిందనే ఆత్మపరిశీలన చేసుకోవాలి. కనీసం ఆలోచించడానికి కూడా ఈ ప్రభుత్వం సిద్ధంగా లేదు. ఎందుకు పడిపోయింది అంటే ఎరువుల ధరలు విపరీతంగా పెరిగాయి. ఆ రోజున రోశయ్య గారు గొప్పలు చెప్పారు. ధాన్య సేకరణ రేటు రు.40 పెంచామని అన్నారు. ఎరువుల ధర 100 శాతం పెరిగితే, ధాన్య సేకరణ కేవలం 15 శాతమే పెంచారు. ఎక్కడ పొత్తు ఉంది? రైతులకున్న వడ్డీ రేట్ల గురించి మాట్లాడరేమిటి? పాల ఉత్పత్తి దారుల గురించి డ్కెరీ డెవలప్‌మెంట్ ఆపరేషన ఫడ్ III పేరుతో చేయూతనిస్తామని చెప్పారు. దానిని సర్వనాశనం చేశారు. రు.18 కోట్లు ఈ రోజుకు బాకీ ఉన్నారు. ఈ మధ్య పేపర్‌లో చూశాను. నేషనల్ డ్కెరీ డెవలప్‌మెంట్ బోర్డు ఛైర్మన్ కొరియన్ మన రాష్ట్రానికి వచ్చారు. ఆయన స్పష్టంగా చెప్పారు. ఎ.పి. డ్కెరీ డెవలప్‌మెంట్ బోర్డు రు.53 కోట్ల నష్టంలో ఉంది. దానికి సహకరించడానికి సిద్ధంగా ఉన్నాము. సగం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తే, సగం నేషనల్ డ్కెరీ డెవలప్‌మెంట్ బోర్డు భరిస్తుందని చెబితే రాష్ట్ర ప్రభుత్వం నిరాకరించింది. నిధులు లేవని అంది. అంటే రైతులను ఆదుకోడానికి నిధులు లేవా? 100 శాతం, 150 శాతం ఎక్సెస్ ఇచ్చి కాంట్రాక్టర్లకు ఇవ్వడానికి, నుడుపులు తీసుకునేందుకు డబ్బు ఉందా? ఇదెంత వరకూ సమంజసం? ఎరువుల ధర బస్తాకురూ.37 నుంచి రు. 127 వరకూ మన రాష్ట్రంలో తగ్గిందన్నారు. అక్కడా మోసమే. కాంప్లెక్స్ ఫర్టిలైజర్స్ మీద కేంద్రప్రభుత్వం సబ్సిడి ఇస్తే డి.ఎ.పి.ఎరువుకి సంబంధం ఉన్న యాజమాన్యంతో సంబంధాలు పెట్టుకుని మొత్తం సబ్సిడీ అంతా ఆ ఒక్క సప్లయర్‌కే ఇచ్చారు. ఇతర కాంప్లెక్స్‌దారులు ఏమవాలి? కంట్రోల్ రేటు రు.105 కు అమ్మాలని వస్తే రు.170 నుంచి రు.180 వరకూ బ్లాకులో అమ్ముతున్న విషయం వాస్తవం కాదా? అమ్మోనియం సల్ఫేటు రు.150 కు అమ్ముతున్న విషయం వాస్తవం కాదా? మెట్ట ప్రాంతంలో పొగాకు రైతులకు తెలుగు దేశం కాలంలో సల్ఫేటోపొటాష్ రు. 145 బస్తాకు ఉంటే, క్రొత్త ఆర్థిక విధానం వల్ల రు. 345కు పెరిగితే, ఈ సంవత్సరం ముఖ్యమంత్రి గారు గొప్పలు చెప్పారు – 14వేల బేరన్లకు పొగాకు రైతాంగాన్ని ఆదుకోడానికి అనుమతి తెచ్చామన్నారు. పొగాకు కొనుగోలుకు రష్యాకు అప్పు ఇచ్చింది కేంద్ర ప్రభుత్వం

అన్నారు. పొగాకు పంటకు అవసరమైన ఎరువు సల్ఫేటొపొటాష్ సరఫరా అవుతోందో లేదో పట్టించుకున్నారా? ప్రభుత్వ దృష్టికి తెచ్చినా కూడా ఆలోచించలేదే. ఈనాడు గు. 345కు క్రొత్త ఫర్టిలైజర్ పాలసీ వచ్చిన తరువాత సల్ఫేటొ పొటాష్ ధర పెరిగితే, ఈ రాష్ట్రప్రభుత్వం పట్టించుకోని కారణంగా కర్నాటక నుంచి దొంగచాటుగా తీసుకువస్తే రు.1000 బస్తాకు పడుతోంది. 50 కిలోల బస్తా రు.1000 పడింది. కనీసం 2 బస్తాలు వేస్తే కానీ పొగాకు నాణ్యత రాదు. వారికేం గిట్టుబాటు కావాలి? కర్నాటకలో దొరకడానికి కారణమేమిటి? మన రాష్ట్రంలో దొరకకపోవడానికి కారణం ఏమిటి? ప్రభుత్వ అసమర్థత కాదా?

హార్టీకల్చర్ గురించి చాలా ఉత్సాహంగా పేర్కొన్నారు. డ్రైల్యాండ్ ఏరియా డెవలప్‌మెంట్ అని ఒక పేరు పెట్టారు. హార్టికల్చర్ డెవలప్‌మెంట్ క్రింద ఎంతో కృషి చేస్తామని చెప్పుకున్నారు. నిన్ననే దానికి సమాధానం వచ్చింది. ఎన్.సి.డి.ఎస్ నుంచి హార్టీకల్చర్ ప్రోడక్ట్స్ — పళ్ళు, కూరగాయలు ఎగుమతి కోసం రైతులకు సహాయం చెయ్యడానికి. హార్టీ కల్చర్ ఏరియా పెంచడానికి కేంద్రప్రభుత్వం ఇస్తున్న సహాయం ఎంత వరకూ వాడుకున్నారంటే ఒక్క రూపాయి కూడా తీసుకోలేదని చాలా గర్వంగా చెప్పారు. అదే మహారాష్ట్రలో మాటలతో కాకుండా చేతలతో హార్టీకల్చర్‌ను ప్రోత్సహిస్తున్నారు. కర్నాటకలో మాటలతో కాకుండా పనులు చేసి చూపుతున్నారు. రైతులకు ఆర్థిక సహాయం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రు.127 కోట్లు తెచ్చి మార్కెట్ ఫెసిలిటీ మహారాష్ట్రలో క్రియేట్ చేశారు. అదే మన రాష్ట్రంలో ఒక్క రూపాయి కూడా వాడుకోలేదని మంత్రిగారు చెప్పారు. అన్నీ తెలిసిన చిన్నారెడ్డిగారు ఈ గవర్నర్ ప్రసంగాన్ని సమర్థించడం ఎంతవరకూ సమంజసం?

ఆయిల్ సీడ్స్ గురించి ఆయిల్ సీడ్స్ మన దేశంలో తగ్గడం వల్ల ఆయిల్‌పామ్ పెంచాలని ఎంతో కృషి చేస్తున్నది ప్రభుత్వం అన్నారు. చాలా సంతోషం. కానీ ఇది నేను చేస్తున్న గొప్ప కాదు. ఆయిల్‌పామ్ ఈ రాష్ట్రంలో కోస్తాలో వెయ్యడానికి రైతు ఎంతో దేశభక్తితో, దేశసేవతో వారికి నష్టాలు వచ్చినా, ప్రతిఫలం అంతగా రాదనే అనుమానం ఉన్నా ముందుకు వచ్చాడు. టెంపరేచర్ 15 డిగ్రీల నుంచి 35 డిగ్రీల వరకే దీనికి పరిమితం. శీతాకాలంలో మనకు 15 డిగ్రీల కంటే తగ్గుతుంది. వేసవిలో 35 డిగ్రీల కంటే పెరుగుతుంది. దీనిని అదుపు చెయ్యడానికి ఫ్లడ్ ఇరిగేషన్ కావాలి. కరెంటు కోతలో ఫ్లడ్ ఇరిగేషన్ ఎట్లా సాధ్యం? అయినప్పటికీ రైతులు ముందుకు వచ్చి చేస్తుంటే ఆ రైతులకు 2 సంవత్సరాల సబ్సిడి ఇవ్వలేదు. 1992-93 సంవత్సరంలో కనీసం సర్వే కూడా చెయ్యలేదు. ఎన్ని హెక్టార్లలో వేశారనే లెక్క లేదు. ప్రత్యేకంగా ఈస్టు గోదావరిలో 1992-93, 1993-94 సంవత్సరాలలో సబ్సిడీ ఇంకా రిలీజ్ చెయ్యలేదే. ఇక్కడ లెక్కలు చెప్పడం కాదు. ఆ జిల్లా శాసన సభ్యులు ఆ జిల్లాకు వెళ్లి తెలుసుకోవాలి.

సెరీకల్చర్:— ఇది రైతులకు చేయూత అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం హయంలో రు.114 కోట్లు ప్రపంచ బ్యాంకు సహాయంతో తెచ్చాము. తెచ్చి, పల్లెంలో పెట్టి

ఇచ్చాము. ఉపయోగించండి అన్నాము. రు.114 కోట్లు ఫైనలైజ్ అయి నష్టపు డబ్బు ఆనాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చాము. 1992లో జనార్ధనరెడ్డి గారు అన్నారు. ఈ నాడు జిల్లాలలో, జిల్లా కేంద్రాలలో రీలింగ్ సెంటర్స్, సర్వేసింగ్ సెంటర్స్ పెడుతున్నాము. కకూన్స్ ఆ మూల నుంచి ఈ మూలకు తీసుకువెడుతుంటే రంగు మారి, క్వాలిటీ తగ్గి గిట్టుబాటు ధర రావడం లేదని చెప్పారు. జిల్లా కేంద్రాలలో రీలింగ్ సెంటర్స్, సర్వేసింగ్ సెంటర్స్ పెట్టకపోవడం వల్ల విదేశాల నుంచి ఇంపోర్ట్ చేస్తున్నారు. దాని వల్ల ధర గణనీయంగా పడిపోయింది. రాష్ట్ర రైతాంగం బ్రతకాలో లేదో ఆలోచించ లేని స్థితిలో పడేశారా, లేదా?

ఈ నాడు ఇన్స్టిట్యూషనల్ ఛేంజెస్ గురించి చెప్పాలి. కర్షక పరిషత్తు పేరు చెప్పగానే ఆ నాడు చెన్నారెడ్డి గారికి కాంగ్రెసు వారికి ఎలర్జీ కనిపించింది. వ్యవసాయ శాఖ మంత్రిగా జనార్ధన రెడ్డిగారు ఇదెంతో మంచిదని, ఉండాలని క్యాబినెట్‌లో చెప్పినట్లు ప్రకటన చూశాను. 1992లో ఆయన ముఖ్యమంత్రి కాగానే దానిని రద్దు చేశారు. విజయభాస్కర రెడ్డిగారు చేసిందేమిటి? ఎం.ఎల్.సిలను తీసుకురాలేక, రాజకీయంగా కొందరికి ఉద్యోగాలివ్వాలని వ్యవసాయాభివృద్ధి బోర్డు అని పెట్టారు. స్టేట్ అడ్వయిజరీ అగ్రికల్చర్ బోర్డు అన్నారు. దానికి కర్షక పరిషత్‌కు తేడా ఏమిటి? బోర్డు కేవలం అడ్వయిజరీ బోర్డు. కర్షక పరిషత్‌కు స్టాట్యుటరీ పవర్స్ ఉన్నాయి. అందులో అవకతవకలుంటే అనుభవంతో చూసి, రైతులను తీర్చిదిద్దే విధంగా. ఇంకా అభివృద్ధి చెందేలా చూడాలి. ఆలోచించాలి. రాజకీయ కక్షతోనే ఈ 5 సంవత్సరాలు పరిపాలించారే కానీ ఏ మాత్రం కూడా రాష్ట్రాభివృద్ధి గురించి ప్రయత్నం చెయ్యలేదనేది నిదర్శనంగా ఉంది.

ఇరిగేషన్‌కు వస్తే, శ్రీరాంసాగర్, శ్రీశైలం కుడి కాలువ పనులు సక్రమంగా జరగని కారణంగా ప్రపంచ బ్యాంకు క్యాన్సిల్ చేసే ఆలోచనలో ఉంటే. శ్రద్ధ వహించి, ముందుకు కొనసాగిస్తున్నాము, త్వరలో పూర్తి చెయ్యడానికి తోడ్పడతాము అని విజయభాస్కర రెడ్డి గారు ప్రమాణస్వీకారం చేసిన తరువాత ప్రతిపాదించిన రెండు గవర్నర్ అడ్రస్‌లలో ఉంది.

10-40 ఉ. అధ్యక్షా, మే 1990 లో మాధవ రావుగారు ఇరిగేషన్ ప్రిన్సిపాల్ సెక్రటరీగా ఉన్నప్పుడు నేను స్పష్టంగా ఒక ఉత్తరం వ్రాయడం జరిగింది. ప్రీ క్వాలిఫికేషన్ టెండర్స్ లో ఈ ప్రభుత్వం కుంభకోణం చేసింది ముడుపులు తీసుకుని ఈ మోసం చేసింది ఈ దేశాన్ని ఈ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి కూర్చబోతున్నారు రు.100 కోట్ల అప్పు కోసం వెళ్లి రు.200 కోట్లకు మీరు పనులు స్టార్ట్ చేయడం న్యాయం కాదు మీరు వెంటనే కాన్సిల్ చేసి రీకాల్ చేయండి అంటే రెండు సంవత్సరాలు పట్టించుకోకుండా ఈసమస్యను ఉత్పన్నం చేసి 1992 లో ముడుపులు కుదుర్చుకుని జనార్ధన రెడ్డి గారు ఇదే శాసన సభలో చేస్తామని చెప్పి ఈ శాసన సభ ముగిసిన తరువాత వారం రోజులకు ఆమోదం ఇచ్చిన మాట వాస్తవం కాదా? ఈ సమస్యను ఉత్పన్నం చేసింది మీరే. ఈ రాష్ట్రానికి అన్యాయం చేసింది మీరే. మళ్లీ మేము సక్రమంగా సరిదిద్దామన్నారు. ఏమి సరిదిద్దారు? ముఖ్య మంత్రిగా విజయ భాస్కర రెడ్డిగారు అధికారంలోకి వచ్చిన తరువాత తెలుగు దేశం పార్టీ

తరపున నేను, యనమల రామకృష్ణుడు, మాధవ రెడ్డి ముగ్గురం డెలిగేషన్‌కు వెళ్ళినప్పుడు మేము వారి దృష్టికి తెచ్చాము. రెండవ దశ టెండర్సు స్కాండల్ తీసుకు వస్తే వాటిని వెంటనే కాన్సిల్ చేసి రీకాల్ చేస్తామని హామీ ఇచ్చి 9 నెలలు మాట్లాడకుండా కూర్చుని ఇవ్వాళ మళ్ళీ కుడి కాలువ శ్రీశైలం టెండర్సు ఆమోదం చేస్తే మిత్రుడు రాజేశ్వర రావు గారు లేచి అడిగారు. కర్నూలు రాయలసీమకు ఒక న్యాయం తెలంగాణాకు వచ్చేసరికి ఒక న్యాయమా అని. ఏ స్థితికి తీసుకు వచ్చింది ఈ ప్రభుత్వం అంటే అక్కడికి నీరు చేసిన కుట్రతో కాకుండా మీ లంచగొండి విధానాలతో కాకుండా ప్రాంతీయ తత్వం రెచ్చగొట్టే విధానం వచ్చింది. కె.సి కెనాల్ గురించి ఎంతో గొప్పగా చెప్పారు. ఆధునీకీకరణ గురించి. ఆ టెండర్సు కుంభకోణంలో కూరుకుపోయింది. మీ పార్టీ ప్రతినిధులు మీ పార్టీ శాసన సభ్యులు కూడా ఉన్నారని పత్రికలలో వచ్చింది. మీరు ఏం చేయగలిగారు? అదుపు చేశారా? శ్రీరాంసాగర్ టెండర్సు రు.194 కోట్ల పని రు. 424 కోట్లది. మీరు అనుమతి ఇవ్వబోతున్నారో తెలియదు. కాన్సిల్ చేయబోతున్నారో తెలియదు. ఒకసారి అనుమతి ఇస్తున్నామన్నారు. ఒక సారి కాన్సిల్ చేస్తున్నామన్నారు. ఏది అన్నది మీరు నిర్ధారణ చేసుకోక 6 నెలలు గడిచాక మళ్ళీ వత్తిడి వచ్చిందని డబ్బులు తీసుకుని నీరు ఎలక్షన్ స్టంట్ చేయాలని చూస్తున్నారు తప్ప మీకు చిత్తశుద్ధి లేదు.

మంచిని మంచిగా గుర్తించడంలో మాకు ధైర్యం ఉంది. సి.ఆర్.సి. లో కొన్ని చోట్ల డ్రైన్స్ వర్క్స్ జరిగాయి. దాని వల్ల ప్రతిఫలం పొందిన మాట వాస్తవం. కాని నేను ఒక్కటే మీ ద్వారా ఆ 6 జిల్లాలకుసంబంధించిన శాసన సభ్యులను మిత్రులను సూటిగా ప్రశ్నించదలచుకున్నాను. ఇది ప్లాన్‌గా జరిగి ఉంటే రు. 1000 కోట్ల ఖర్చు జరిగి ఉంటే దీని వల్ల ఎక్కువ ప్రతిఫలం పొందేవాళ్ళు. మీరే ఆలోచించండి. ఇది అన్‌ప్లాన్డ్‌గా జరగబట్టి కొంతమంది ప్రాంతీయ అధికారులు అధికారంలోకి వచ్చి మంజూరు చేయబట్టి మీరు హడావిడిగా చేసి మీరు ప్రతి ఫలం పొందవలసినంత పొందలేదని ఈ సభాముఖంగా మనవి చేస్తున్నాను.

ఏలూరు సదస్సులను దృష్టిలో పెట్టుకుని గుంటూరు సదస్సుకు జనం రాకుండా ప్రయత్నం చేయాలనే దురాలోచనతో రోశయ్యగారు పాపం చాలా కంగారు పడి నాగార్జున సాగర్ కుడి కాలువ, ఎడమకాలువకు చెందిన శాసన సభ్యులను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు వెళ్ళారట. అక్కడ వారు రు. 20 కోట్లు మంజూరు చేశారట. ఎడమకాలువకు రు.10 కోట్లు, కుడి కాలువకు రు.10 కోట్లు ఏమి సరిపోయాయని నేను సభాముఖంగా మిత్రులు ధర్మారావు గారిని అడుగుతున్నాను ఈ సమస్య పరిష్కారం అవుతుందా? టైలెండ్ ఏరియాలకు యుటి స్ట్రక్చర్స్ ఎక్కడయితే బలహీనంగా ఉన్నాయో, ఎక్కడయితే లైనింగ్ అంతా జారిపోయాయో మెయిన్ కాలువ గండ్లుపడుతున్నాయో అవి పూర్తి చేయడానికి మీరిచ్చే రు.20 కోట్లు కుడి కాలువకు, ఎడమ కాలువకు సరిపోతుందా? ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోండి. ఇవ్వాళ మంత్రి మండలిలో సభ్యులుగా ఉండి

మాట్లాడలేకపోవచ్చు. కనీసం రు.100 కోట్లు ఇస్తే తప్ప ఈ కెనాల్ సిస్టం బాగుపడదని చెప్పి ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను. ఈ ప్రభుత్వం రు.1100 కోట్లు దాదాపు ఖర్చు పెట్టి చేశారో దానికి అన్యాయం చేస్తున్నారు. మొత్తం కెనాల్ సిస్టం నాశనమయ్యే ప్రమాదం ఉంది.

శ్రీ ఎ.ధర్మారావు:- సభ్యులు అడిగిన రు.100 కోట్లు కాదు దాదాపు రు.240 కోట్లు ఖర్చు పెట్టాలి. ఫస్ట్ ఫేజ్డ్ మ్యానర్‌లో ఇమీడియట్‌గా రు. 20 కోట్లు రిలీజ్ చేస్తున్నారు.

శ్రీ కె.విద్యాధర రావు:- అందులో జీతాలకు ఎంత పోతుందో ఆలోచించండి. విద్యుదీరణ గురించి మరొక మాట చెప్పాలి. శ్రీకాకుళం జిల్లా మిత్రులను ఒక్కటే అడుగుతున్నాను. 61/2 సంవత్సరాలు తెలుగుదేశం ప్రభుత్వం పరిపాలించింది. డొమెస్టిక్, ఇళ్ల కనెక్షన్స్‌లో 8 గంటల పాటు పవర్‌కట్ ఎప్పుడయినా చేశారా? 8 గంటలపాటు పవర్‌కట్ చూశామా? ఇది కాకుండా పవర్ లోడ్-షెడింగ్ అని చెప్పి ఎన్ని గంటల పాటు చేస్తారో తెలియదు. ఇందాక ఈ శాసన సభలో చూశాము. తలుక్కుమంది ఇక్కడ కూడా. ఆ పరిస్థితిలో ఈనాటి పవర్ పరిస్థితి.

అది కూడా కాకుండా వ్యవసాయ రంగానికి ముఖ్యమంత్రి గారు చెప్పారు. 18 గంటలకు తగ్గకుండా కరెంటు ఇస్తామన్నారు. నేను ఒక్కటే అడుగుతున్నాను. మీరు అధికార పూర్వకంగా వ్యవసాయ రంగానికి ఇంత పవర్‌కట్ విధించబోతున్నారని ఎందుకు మీరు ప్రకటించరు? తగు విధంగా రైతులు ఏర్పాటు చేసుకుంటారు. మీరు ప్రకటన ఎందుకు చేయరు? దాదాపు 8 గంటలు పవర్‌కట్ చేస్తున్నారు కదా? ఇక్కడ ఏ.సి. రూములో కూర్చుని సి.ఇ. సుబ్బారావు గారని ఒకాయన ఉన్నారట. ఆయన ఏలూరు ఫీడర్ కట్ చేయి. నిడదవోలు ఫీడర్ కట్ చేయి, చింతలపూడి ఫీడర్ కట్ చేయమని ఆదేశాలు ఇస్తారట. లోడ్ షెడెడ్ వల్ల మోటర్లు ఆగిపోవడం వల్ల మళ్లీ ఎన్ని గంటలు కరెంటు పోతుంది. మళ్లీ అదే కాలువ తడుస్తుంది. అసలే ప్రకృతి వైపరీత్యాల వల్ల భూగర్భ జలాలు పడిపోయాయి. కరెంటు కోత వల్ల మెట్ట ప్రాంతం రైతులు ఎంత నష్టపోతున్నారో ఒకసారి గమనించమని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:-గంట అయిపోయింది ఇక ముగించండి.

శ్రీ కె.విద్యాధర రావు:- మీరు అధికార పక్షానికి గంట ఇచ్చారు. కనీసం గంటపావు అయినా నాకు కావాలి. 10 నిముషాలలో ముగిస్తాను. నేను 10 గంటలకు ప్రారంభించాను.

ఇండస్ట్రీస్ విషయానికి వస్తే–ఇండస్ట్రియల్ అన్‌రెస్ట్ గురించి చెప్పనక్కర్లేదు. 30 వేల యూనిట్స్ మేజర్, మీడియం, స్మాల్‌స్కేల్ యూనిట్స్ మూతపడ్డాయి. మీ పుణ్యమే అంతా. కార్మిక వ్యతిరేక విధానాల వల్ల పబ్లిక్ అండర్‌టేకింగ్స్ అన్నీ సర్వ నాశనం అయ్యాయి. లాభాలలో ఉండే ఇండస్ట్రీస్ కూడా నష్టాలు వచ్చాయి. ఏ.పి. స్టీల్స్‌కు 4 నెలల నుంచీ జీతాలు ఇచ్చారా? ఏ.పి స్కూటర్స్‌కు 3 నెలల నుంచీ జీతాలు ఇచ్చారా? ఆల్విన్ కూడా అమ్మేయడానికి సిద్ధంగా ఉన్నారు. ప్రైవేటు రంగానికి వస్తే ఏ.పి. పేపర్ మిల్స్ రాయలసీమ పేపర్ మిల్స్ నెల్లిమర్ల సంగతి ఏమిటి? నెల్లిమర్లకు సమాధానం చెప్పలేదు. దానిని ఎప్పుడు తెరుస్తారో ఏమిటో చెప్పలేదు. అధికారం లేదు. అతిక్రమించ లేమన్నారు. ధర్మారావు గారు సమాధానం చెప్పారు. నేను ఒక్కటే అడుగుతున్నాను. గతంలో రెవిన్యూ రికవరీ యాక్ట్ అరెస్టు చేసి. జీతాలు ఇప్పించి ఒక సంస్థను తెరిపించిన సంగతి అశోకగజపతి రాజు గారు చెప్పారు. వారి దృష్టికి తెచ్చారు. పి ఎఫ్ చెల్లించలేదు. బకాయిలు ఇవ్వలేదు. దీని మీద క్రిమినల్ కేసు పెట్టలేదు. ఏ పి.ఎఫ్ రికవరీ కోసం రెవిన్యూ రికవరీ యాక్ట్ అరెస్టు చేసి క్రిమినల్ కేసు పెట్టి మీరు ఎందుకు వత్తిడి తెచ్చి తెరిపించరు. కారణం ఆ జిల్లాకు చెందిన మంత్రి ఆయాజమాన్యాన్ని బల పరుస్తున్నాడు. యాంటీ లేబర్ యాటిట్యూడ్ ఉండి కూడా ఒక అగ్రిమెంట్ ఇచ్చారు. దానిని డిన్వై చేయలేదు, అగ్రీ చేశారు. ప్రతిపాదించిన మాట వాస్తవమేనని ఆ అగ్రిమెంట్ రూప కల్పన చేస్తే ఈ ప్రభుత్వం వైఖరి స్పష్టంగా తేటతెల్లం అవుతోంది.

హెల్త్ విషయానికి వస్తే 236 హాస్పిటల్స్ సెకండరి లెవెల్ హాస్పిటల్స్ అభివృద్ధి చేయడానికి ప్రపంచ బ్యాంకుకు పంపిస్తున్నామన్నారు. అది ఎప్పుడు వస్తుందో వారికే తెలియదు. వాటి సంగతి దేవుడికే ఎరుక. ప్రైమరీ హెల్త్ సెంటర్స్ లో డాక్టర్లు లేరు మహాప్రభో, మీరు రిక్రూట్ చేసినా వాళ్ళు చేరమంటున్నారు. మీరు రిక్రూట్‌మెంట్ మార్చండి, పట్టణాలకు పోకండి వీలయితే రూరల్ ఏరియాలకు లిమిట్ చేసి రిక్రూట్ చేయండి. ఎవరయితే హానరోరియమ్ పని చేస్తారో ఆ తర్వాత ఉన్న వాళ్లను రెగ్యులరైజ్ చేయమని కనీసం మొర పెట్టుకున్నా ఈ ప్రభుత్వానికి ఆలోచన లేదు. నిన్న గాక మొన్న ఎం.ఐ.ఎం. సోదరులు పట్టణ హాస్పిటల్స్ గురించి చెప్పారు. స్కానింగ్, ఎక్స్–రే మిషన్స్ పనిచేయడం లేదంటే జీరో అవర్‌లో చెప్పారు కాబట్టి నోట్ చేసుకున్నామని టెక్నికాలిటీగా చెప్పి తప్పించుకోవాలని చూస్తున్నారు కాని మీ బాధ్యతను గుర్తించి చెప్పడం లేదు. ఇటీజ్ నాట్ ఏ కాంట్రవర్షియల్ క్వశ్చన్. ఏ విధమయిన చర్య తీసుకోబోతున్నారో చెప్పండి. పోతే నిమ్స్ హాస్పిటల్ గురించి ఇటీజ్ ఏ ప్రీమియర్ ఇన్‌స్టిట్యూట్. ఇక్కడ కూర్చున్న

అందరమూ కూడా ఎంతో గర్వపడ్డాము. నిమ్స్ మన రాష్ట్రంలో ఉందని, భారత దేశం అంతా గర్వపడింది. మీరు దానికి గురించి ప్రత్యేకించి మెన్షన్ చేశారు. ఇవ్వాళ నిమ్స్ పరిస్థితి ఏమిటి? దానిని సర్వనాశనం చేసేదాక నిద్రపోలేదు. పాపం ఆరోజు చెన్నారెడ్డి మంత్రివర్గంలో ఉన్నప్పుడు ఒక కులానికి చెందిన వారు ఉన్నారని మరొకడు అధికారం చెలాయించాలన్న దురాలోచనతో అప్పుడు కాకర్ల సుబ్బారావు డైరెక్టర్‌గా ఉన్నారని–రాష్ట్ర ప్రజలు చేసిన పాపం కొద్దీ ఆయన కమ్మ కులానికి చెందిన వాడు అవడం మూలాన ఆయనను తీసివేసేదాకా నిద్రపోలేదు. ఆయనను తీసి వేసి ఈ రాష్ట్రానికి ఇంత దుర్వినియోగం చేస్తున్నా ఒక కులానికి చెంది వ్యక్తికి కూర్చోబెట్టారు. ఆ వ్యవస్థ ఏ విధంగా నాశనం అయిందంటే ఇవ్వాళ నిమ్స్‌కి ఎవరూ వెళ్ళలేని పరిస్థితి. ఇక్కడున్న సోదరులెవరైనా హార్ట్ ఆపరేషన్‌కు కాని, కార్డియాక్ ట్రీట్‌మెంట్‌కు కాని ఎవరయినా ధైర్యం చేసి నిమ్స్‌కు వెళ్ళగలరా? అపోలోకు ఎందుకు వెళుతున్నారు. ఒక దశలో నిమ్స్ కోసం అందరమూ పోరాడము. ఆ వ్యవస్థను సర్వ నాశనం చేసే దాకా మీరు నిద్రపోలేదు. ఇప్పుడున్న వ్యవస్థలో ఆ సంస్థను కాపాడలేని ఈ ప్రభుత్వం హాస్పిటల అభివృద్ధి చేయడానికి ప్రపంచ బ్యాంకు సిఫార్సు చేసిందంటే. ఎందుకు సిఫార్సు చేసింది? ఆ పేరుతో మళ్లీ దోచుకు తిందామని.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– వన్ అవర్ అయిపోయింది. చాలా మంది మాట్లాడే వాళ్ళు వున్నారు.

శ్రీ కె. విద్యాధరరావు:– వన్ అవర్ కాలేదు. ఇక 10 నిమిషాలలో ముగిస్తాను.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, దయచేసి టైం చూడండి. కరెక్ట్‌గా గం. 9–50లకు మొదలు పెట్టారు. గం. 10–50లు అయింది. నిన్న అనుకున్న మాట ప్రకారం ఒంటి గంటకు ముఖ్యమంత్రిగారు రిప్లయ్ ఇస్తారు.

శ్రీ కె. విద్యాధరరావు:– వారికి ఇబ్బంది లేకుండా ముగిస్తాను.

శ్రీ కె. రోశయ్య:– నో నో మాకు ఏమీ అభ్యంతరం లేదు. మిగతా వారు మానుకుని మీరే మాట్లాడుతారంటే మాకు అభ్యంతరం లేదు. మరల వెంకటేశ్వరరావు నా టైమ్, విద్యాసాగరరావు నా టైము అంటేనే ఇబ్బంది.

శ్రీ కె. విద్యాధరరావు:– నేను ఎవ్వరిని పేర్లు పెట్టి అవమానపరచలేదు. నేను వ్యక్తిగత విమర్శలు చేయడం లేదు. నెల్లిమర్ల జూట్‌మిల్లు మీద మాట్లాడుతూ మోహనరంగా హత్యను తీసుకురాలేదు.

శ్రీ కె. రోశయ్య:- నేను చాలా ఓపికగా ఎందుకు కూర్చొని వింటూ వున్నానంటే వారు ఎవ్వరినీ పేర్లు పెట్టి మాట్లాడడం లేదని అంటూనే మాట్లాడుతున్నటువంటి స్థితి మాత్రమే నా గురించి ప్రస్తావించారు. ఇక్కడ లేని గవర్నరుగా వున్న చెన్నారెడ్డిగారి గురించి ప్రస్తావన చేశారు జనార్ధనరెడ్డిగారి గురించి ప్రస్తావన చేశారు మరల పేర్లు చెప్పలేదంటారు ఒకసారి రికార్డులు తెరిచి చూడండి వారు ఏమి మాట్లాడినా మేము అడ్డు తగలడం లేదు. నా సబ్‌మిషన్ ఒక్కటే నిన్న చేసుకున్న ఒప్పందం ప్రకారంగా - దయచేసి స్పీకర్‌గారికి ఇదే చెప్తున్నాను. ఒంటిగంటకు ముఖ్యమంత్రిగారు రిప్లయి మొదలుపెడతారు మరి వీరు ఎలా అడ్జస్టు చేస్తారో, ఎంత మందితో మాట్లాడిస్తారో అదంతా తమరికే వదలిపెడుతున్నాను.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్.- విద్యాధరరావుగారు త్వరగా క్లోజ్ చేస్తే బాగుంటుంది

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, సంక్షేమ కార్యక్రమాల దగ్గరకు వస్తే హాస్టల్సు సక్రమంగా పని చేయడం లేదు. ఆ హాస్టల్సుకు బదులు రెసిడెన్షియల్ స్కూల్సును ప్రవేశ పెడతామని చెప్పారు. ఎన్ని రెసిడెన్షియల్ స్కూల్సును కట్టారని నేను అడుగుతున్నాను. వున్న హాస్టల్సును అభివృద్ధి చేసి భవనాలు కట్టకపోగా అవి దయనీయ స్థితిలో పడిపోయాయి. ఈనాడు ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. శాసన సభ్యుల జీతాలు, మంత్రుల జీతాలు పెంచుకున్నాము. కాని సాంఘీక సంక్షేమ హాస్టల్స్ వున్న విద్యార్థుల మెస్ ఛార్జీలు నెలకు రు. 150లు ఇస్తున్న దానిని ఇంతవరకు పెంచాలనే ఆలోచన ప్రభుత్వానికి రాలేదంటే ఎంత దురదృష్టకరమో ఒకసారి ఆలోచించాలి. అన్నిటికన్నా ముఖ్యమైనది హౌసింగ్ గురించి గొప్పలు చెప్పుకున్నారు. గొప్పలు చెప్పుకునే వారు అనుకోకుండా కొన్ని వాస్తవాలు కూడా చెబుతూ వుంటారు. 14 లక్షల 96 వేల ఇళ్ళు కట్టామని గవర్నర్ ప్రసంగంలో చెప్పారు. ఈ 14 లక్షల 96 వేల ఇళ్ళు పేదల పొట్టలు కొట్టి వెనకేసిన 147 కోట్ల రూపాయలలో వాళ్ళ డబ్బు వాళ్ళకు ఇస్తామని చెప్పి లక్షా 70 వేల ఇళ్ళు మంజూరు చేశారు అది మరచిపోకండి అది హౌసింగ్ క్రింద శాంక్షన్ చేసిన నిధులు కావు. ఆ లక్షా 70 వేల ఇళ్ళు పోతే 13 లక్షలు 26 వే ఇళ్ళు మాత్రం ఈ ప్రభుత్వం ఇప్పటి వరకు కట్టినవని ఒప్పుకున్నది. అందులో 10 లక్షల 50 వేల ఇళ్ళు తెలుగుదేశం ప్రభుత్వ హాయంలో కట్టారు. అంటే ఈ నాలుగు సంవత్సరాల రెండు మాసాలలో కేవలం 2 లక్షల 76 వేల ఇమ్ళ కట్టారు. ఈ 2 లక్షల 76 వేల ఇళ్ళలో అర్హత గల వాళ్ళకు, హౌసింగ్ ఎలిజబిలిటీ వున్న వారికి ఎంత మందికి ఇళ్ళు ఇచ్చారని నేను సభా ముఖంగా అడుగుతున్నాను. ఎందుకు యివ్వలేకపోయారంటే ఆ రోజున సిమెంట్ బస్తా రు.50 లు వున్నప్పుడు, ఇటుక రు.200లు వున్నప్పుడు రు.8 వేలతో తెలుగుదేశ ప్రభుత్వం 1987వ సంవత్సరంలో కట్టించింది. ఈ రోజు ఇటుక ఖరీదు రు.600లు సిమెంటు ఖరీదు రు. 100లు అయింది. స్టీలు ధర పెరిగింది. అయినా రు. 8 వేలే అంటున్నారు. ఆ ఇళ్ళు పూర్తి అవ్వాలంటే కనీసం ఇంకొక మూడు వేలో లేక నాలుగు వేల

రూపాయలలో అవసరం అవుతుంది ఆ నాలుగు వేల రూపాయలు పెట్టుబడి పెట్టలేని కారణంగా వాళ్ళకు ఇళ్ళు ఇవ్వకుండా నాలుగు వేల రూపాయల పెట్టుబడి పెట్టగలిగిన సెమి ఖరావులకు ఇళ్ళు ఇచ్చారు దీని వలన ఈ హౌసింగ్ స్కీముకు నీరు కార్చేశారు. ఎన్నికలు దగ్గరకు వస్తున్నాయనే ఉద్దేశ్యంతో రు 8 వేలను రు 10 వేలకు పెంచామని ఏలూరు సదస్సులో చెప్పారు. రు. 10 వేలు సరిపోతాయా అని అడుగుతున్నాను. రు.200లు ఇటుక వున్నప్పుడు రు 8 వేలు అయితే రు. 600లు ఇటుక అయినప్పుడు ఇంకొక రు. 2 వేలు పెంచి రు. 10 వేలు అంటే అది ఎంత వరకు సమంజసం అనేది ఒకసారి ఆలోచించాలని మనవిచేస్తున్నాను.

అన్నిటికన్నా ముఖ్యమైనది స్థానిక సంస్థలు. వాటికి మంచి చేసే ఉద్దేశ్యంతో వుంటే చేసి చూసినా తప్పు లేదని గవర్నరు అడ్రస్‌లో చెప్పారు. ఎలక్షన్లు లేకపోతే చేసి చూసినా ఫలితాలేదు ఏలూరు సదస్సుకు ఇన్ని లక్షల మంది వచ్చారని గొప్పలు చెప్పుకున్నారు. 140 ఎకరాల విస్తీర్ణంలో జరిగిన సదస్సుకు 10 లక్షల మంది కూడా రాలేదట ఆ విషయం ఆల్ ఇండియా రేడియో చెప్పింది. గుంటూరు పట్టణం అంతా స్తంభించి పోయింది, ఏ రూటులో చూసినా 7 కిలో మీటర్ల వరకు ట్రాఫిక్ బంద్ అయిందని ఆల్ ఇండియా రేడియో చెప్పింది. ఏలూరు పట్టణం గుంటూరులో ఎన్నవ వంతు ఏలూరులో సి.ఆర్. రెడ్డి కాలేజికి వున్న అప్రోచ్ రోడ్డు ఎన్నివున్నాయి? 10 లక్షల మంది వచ్చారని గొప్పలు చెప్పుకున్నారు ఎన్ని లక్షలు చెప్పుకుని సంతోషపడుతున్నారనేది నేను ఇక్కడ ప్రశ్నించదలచుకోలేదు. అది ప్రజలకే తెలుసు ప్రజలే నిర్ణయిస్తారు. వారికి అంత ధైర్యం వున్నప్పుడు, ప్రజలు వారితో వున్నప్పుడు, లోకల్ బాడీస్ ఎన్నికల గురించి గవర్నర్ అడ్రస్‌లో నామమాత్రంగా అయినా ఎందుకు చెప్పలేదని అడుగుతున్నాను వారికి భయం లేకపోతే నామినేషన్ పద్ధతి లేకుండా ప్రజాస్వామ్య పద్ధతిలో 73వ సవరణ ఏ విధంగా నిర్ణయించారో, ఏ ఉద్దేశ్యంతో వారి నాయకుడు రాజీవ్‌గాంధీ నగర పాలిక బిల్లు పెట్టారో అదే చిత్తశుద్ధితో నామినేషన్ లేకుండా డైరెక్ట్ ఎలక్షన్లు పెట్టే ధైర్యం వారికి వున్నదా అని సవాలు చేస్తున్నాను. వారికి ఆ ధైర్యం కూడా లేదు

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- బోడేపూడి వెంకటేశ్వరరావుగారు మాట్లాడండి

శ్రీ పి. అశోకగజపతి రాజు.- కంక్లూడ్ చేస్తారు సర్.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- సఫిషియెంట్ టైమ్ ఇచ్చాను.

Sri K. Vidyadhara Rao.- No. you cannot, you cannot...

మిస్టర్ డిప్యూటీ స్పీకర్.- నేను చాలా సార్లు చెప్పాను. టైమ్ అయిపోయింది.

శ్రీ కె. రోశయ్య:- వేంకటేశ్వరరావుగారు దయచేసి తమరిని అడుగుతున్నాను. సిన్సియర్‌గా మీరు చెప్పిన మాట ఏమిటి? ఒక్క రోజు అయినా మాట నిలుపుకున్నాం అనే గౌరవం నిలబెట్టుకోండి. విద్యాధరరావుగారు "యు కెనాట్, యు కెనాట్" అని మాట్లాడటం ఏమిటి? ఫింగర్‌ను అలా షేక్ చేస్తూ "యు కెనాట్..." అంటే ఏమిటి అర్థం? మిగతా సభ్యులందరు వింటున్నారా, లేదా?

శ్రీ కె. విద్యాధరరావు:- మైక్ పట్టుకుని అరవడం సమంజసమా? నేను మాట్లాడేప్పుడు మైక్ కట్ చేస్తారు.

శ్రీ కె. రోశయ్య:- నీ మైకు, నా మైకు అని ఇక్కడ లేదు. ఇవన్నీ ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ మైకులు. మన సొంతం ఏమీ లేదు. ఈ విషయం అందరికి అర్థం అవుతున్నది. చెప్పిన మాటకు నిలబడే ఆనవాయితీ మనకు లేకపోతే ఎలా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- విద్యాధరరావుగారు ఒక నిముషములో క్లోజ్ చేయండి.

శ్రీ కె. విద్యాధరరావు:- ఈ శాసన సభ ప్రజాస్వామ్యాన్ని దిగజారుస్తోంది. వారు లేచినపుడు మైకు వచ్చి వాళ్ళ ఇష్టం వచ్చినట్లు అరుస్తారు. మేము మాట్లాడేప్పుడు అప్రజాస్వామ్యంగా కింద మైకులు కట్ చేస్తారు.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ఇప్పటికి గంటా ఏడు నిమిషాల తరువాత మా గల వాళ్ళకు మైకు రాలేదంటున్నారు.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, శాంతి భద్రతల విషయానికి వస్తే చాలా సంతోషకరంగా ఉన్నదని భుజాలు ఎగురవేస్తున్నారు. మా ప్రాణాలు కాపాడండి మహాప్రభో సెక్యూరిటీ ఇవ్వండని ఈ శాసన సభలో మొర పెట్టుకుంటే సెక్యూరిటీ ఇవ్వకపోగా 24 గంటలలోనే హతమార్చిన ఈ ప్రభుత్వంకు శాంతి భద్రతలు సక్రమంగా ఉన్నాయని చెప్పుకునే నైతిక అర్హత ఎక్కడ ఉన్నదని అడుగుతున్నాను. ఈనాడు రాయలసీమలో జరుగుతున్నది ఏమిటంటే గ్యాంగ్ వార్ తప్ప మరొకటి కాదు. ప్రభుత్వాన్ని బలపరిచే వారికి అన్‌లైసెన్సు వెపన్స్ ఇచ్చి, పోలీసు ప్రొటక్షన్ కళ్ళు మూసుకుని అన్యాయంగా, అక్రమంగా మరో ప్రత్యర్థుల మీద దాడి చేసి చంపుతున్నారే, ఇదేనా శాంతి భద్రతలని అడుగుతున్నాను నిన్న గాక మొన్న అనంతపురంలో ఒక బస్సులో ప్రయాణించే ప్రయాణీకుల మీద జీపులో వచ్చి దారుణంగా హతమార్చారు. మాజీ మంత్రి ఇప్పుడున్న శాసన సభ్యుడి సోదరుడు కూడా ఉన్నాడని ప్రత్యక్ష సాక్షులు చెబుతూ ఉన్నారు. బస్సు మీద కాల్పులు జరిపితే బస్సులో ఉన్న వాళ్ళు పారిపోతూ ఉంటే తరిమి, తరిమి వెంటాడి నరికి వేశారే అదేనా ప్రజాస్వామ్యం అని అడుగుతున్నాను. అతనిని ఇంతవరకు కనీసం అరెస్టు చేయలేదు. పోలీసులు పాపం తెలియక అరెస్టు చేస్తే మరి ముఖ్యమంత్రి ఆఫీసునుంచో లేకపోతే ఇంక ఎవరి దగ్గర నుంచో ఫోను రావడం మూలాన వారిని అరెస్టు చేయలేదని తెల్లవారి పేపరులో వస్తే చూశాము. ఇంటరాగేషన్ కొరకు తీసుకువెళ్లారని

ప్రత్యక్ష సాక్షి చెబుతున్నప్పుడు 302 సెక్షన్ క్రింద అరెస్టు చేయవలసిన బాధ్యత ప్రభుత్వానికి లేదా అని అడుగుతున్నాను ఇది ద్వంద్వ వైఖరి కాదా అని అడుగుతున్నాను. రాజకీయ కక్షలతో గ్యాంగ్ వార్‌ను ప్రోత్సహిస్తూ అశాంతి భద్రతలను సృష్టిస్తున్నది ప్రభుత్వం కాదా అని అడుగుతున్నాను. అదే విధంగా ప్రొహిబిషన్‌లో కూడా గొప్పలు చెప్పుకుంటున్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు దొంగ సారా తయారీ, ఇల్లిసిట్ లిక్కర్ తయారీలో పూర్తిగా మునిగిపోయి వున్నారు. ఇది ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదనే దానికి నిదర్శనం కాదా అని అడుగుతున్నాను జంట హత్యల కేసులో దాడి జరిపినప్పుడు శాసన సభ్యుడు ఓంకారరెడ్డి సమీప బంధువు హనుమంతరెడ్డి ఇంటిలో 831 కేసుల ఇల్లిసిట్ లిక్కర్ దొరికిందని ఆనాడు పోలీసు ఆఫీసర్లు ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌కు తరలిస్తే ప్రభుత్వం
1-00 ఏమి చేసిందని అడుగుతున్నాను. జె.సి.దివాకర్ రెడ్డికి ఇల్లిసిట్ సారతో సంబంధం లేదని ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఆయన మేనల్లుడి ఇంటిలో 831 కేసులు దొరికినా ఇంతవరకు అరెస్టు చేయలేదు. అయితే మీ రాజకీయ కక్షలను తీర్చుకోవడం కోసం మురాతగాదాలు సృష్టిస్తున్నారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ - మీరు అడిగిన మూడు నిముషాలు ఇచ్చాను

శ్రీ కె. విద్యాధరరావు:- లాస్టు సెంటెన్స్...ఐ యామ్ వైండింగ్ అప్ . . ఈ విధంగా ప్రభుత్వం ముఠా తగాదాలు ప్రోత్సహిస్తుంది. కాబట్టి మీ విధానాలు మార్చుకోవాలి లేకపోతే ప్రజల ఆశలను వమ్ముచేసిన వారవుతారు. ఎన్నో అవాస్తవాలతో ఉన్న గవర్నర్ ప్రసంగాన్ని నేను కాని, మా పార్టీ సభ్యులు కాని బలపరచడంలేదని, దానికి నా విచారం వ్యక్తం చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్) :-అధ్యక్షా, గవర్నర్ ప్రసంగంలో రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యల గురించి కాని, రాష్ట్ర పునర్నిర్మాణ కార్యక్రమాల గురించి కాని, నూతన సాంఘిక కార్యక్రమాలు, వాటి మార్పులు గురించి కాని, పెరుగుతున్న ధరల గురించి కాని,రాష్ట్రంలో నెలకొని వున్న తీవ్ర ఆర్థిక సంక్షోభం పరిష్కారం చేసేందుకు కాని చేసిన సూచనలు ఏవి గవర్నర్ ప్రసంగంలో లేవని చెప్పడానికి నేను సాహసించుచున్నాను ఈనాడు రాష్ట్రంలో తొమ్మిది జిల్లాల్లో దుర్భిక్ష పరిస్థితులేర్పడ్డాయి. మిగతా జిల్లాల్లో కూడా కనీసం త్రాగడానికి నీళ్ళు లేవు. యుద్ధప్రాతిపదికన కార్యక్రమాలు చేపట్టవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం పైన ఉంది. కాని దానిని గురించి, గవర్నర్‌గారి ప్రసంగంలో ఎక్కడ చూచిన కనపడలేదు, దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కోవడానికి ఏమి చర్యలు తీసుకొనబోతున్నారో కూడ వారు చెప్పలేదు. అదే విధంగా వ్యవసాయ రంగం చూచినట్లయితే, అది కూడ సంక్షోభంలో పడిపోయింది. ఉత్పత్తి పడిపోయింది. పెట్టుబడులు పెరిగిపోతున్నాయి. ఇతర

పారిశ్రామిక వస్తువుల ధరలు పెరిగిపోతున్నాయి. రసాయనిక ఎరువుల ధరలు పెంచడం జరిగింది. పండించిన పంటకు రైతులకు గిట్టుబాటు ధరలు లభించడంలేదు. మనది వ్యవసాయక రాష్ట్రం. కాని వ్యవసాయ రంగం గురించి ఏమి చర్యలు తీసుకొంటున్నారో, ఉత్పత్తి పెంచేందుకు, రైతులకు గిట్టుబాటు ధరలు లభించే విధంగా ఏమి చర్యలు తీసుకొంటునారో గవర్నరు ప్రసంగంలో ఎక్కడా చెప్పలేదు. ఏ చర్యలు తీసుకొంటారో మాకు తెలియడం లేదు. అదే విధంగా విద్యుత్ రంగం గురించి కూడ మీరు అర్థం చేసుకోవాలి. అధ్యక్షా... విద్యుత్ కొరతవల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఉత్పత్తి తీవ్రంగా పడిపోతున్నది విద్యుత్ రంగంలో వోల్టేజ్ సమస్య చాల తీవ్రంగా ఉంది. ఇప్పుడు ఉన్న విద్యుత్ ఉత్పత్తి కంటే అదనంగా 1400 మె.వా. విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేస్తేనే, ఈ వోల్టేజ్ సమస్యను మీరు పరిష్కారం చేయగల్గుతారు. అదే విధంగా విద్యుత్ రంగానికి 4500 కోట్ల రూపాయలు ఖర్చు పెడితేనే, రైతులకు గాని, పరిశ్రమలకు గాని మీరు విద్యుత్ పుష్కలంగా సరఫరా చేయగల్గుతారు పోయినసారి రోశయ్యగారు విద్యుత్‌శాఖ మంత్రిగా ఉన్నప్పుడు చెప్పారు–థర్మల్ ప్రాజెక్టుల గురించి, ఇతర కార్యక్రమాల గురించి, విద్యుత్ ఉత్పత్తిని పెంచడానికి మేము బడ్జెట్‌లో కేటాయింపులు ఎక్కువ చేశామని.. నిజమే బడ్జెట్‌లో కేటాయించారు, కాని మీరు ఉత్పత్తిని ఎంత పెంచారు? అది మీరు స్పష్టంగా చెప్పుకోవలసి ఉంది నిధులు ఎక్కువ చేసినపుడు, ఈనాడు వోల్టేజ్ సమస్య ఎందుకు వస్తున్నది? కొన్ని ప్రాజెక్టులు ఇప్పటికీ పూర్తి కాలేదు ప్రయివేట్ వాళ్ళకు అప్పగించడానికి పూనుకొన్నారు. అయినా వారు ముందుకు రావడంలేదు. కాబట్టి ఈ సమస్య పరిష్కారంకోసం మీరు ఏమి చేయదలచుకొన్నదీ స్పష్టంగా మీరు చెప్పాలి. సాంఘిక పరిణామాలను తీసుకొనివచ్చే ప్రధానమైనది భూసంస్కరణలు. అటువంటి భూసంస్కరణను అమలుచేయడానికి మీకు చిత్తశుద్ధి లేదు. ఈనాడు రాష్ట్రంలో కోట్ల రూపాయల విలువ చేసే లక్షలాది ఎకరాల భూములు ఉన్నాయి. వాటి అన్నింటిని రాబట్టుకొనేందుకు ఏమి చర్యలు తీసుకొంటున్నారో గవర్నర్ ప్రసంగంలో ప్రస్తావించలేదు. మీకుచిత్తశుద్ధి లేదు. కాని మొన్న కేంద్ర క్యాబినెట్‌లో భూసంస్కరణలను తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చాలని చెప్పారు. దాని ప్రకారం మరియు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాజ్యాంగాన్ని సవరించి, భూసంస్కరణలను తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చి, భూమిలేని పేదలకు ఆ భూములను పంచేందుకు, సాంఘిక న్యాయం చేకూర్చేందుకు చేయవలసిన చర్యల గురించి ఎక్కడా గవర్నర్ ప్రసంగంలో లేదు.

అదే విధంగా, ధరల పెరుగుదల విషయానికి వస్తే, అవి తీవ్ర స్థాయిలో పెరిగిపోతున్నాయి. ధరలను హద్దులో పెడతామని చెప్పడంలేదు. కేంద్రప్రభుత్వం ఈ మధ్యనే వంట గ్యాస్, పెట్రోలు, డీజెల్ ధరలను, అదే విధంగా ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేసే పంచదార, గోధుమలు, బియ్యం ధరలను పెంచేశారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ప్రజా పంపిణీ ద్వారావస్తువులను యధావిధిగా పంపిణీ చేస్తామని అంటున్నారు. దాని వల్ల రాష్ట్రప్రభుత్వం మీద, అదనంగా 200 కోట్ల రూపాయల భారం పడబోతున్నది. మీ యొక్క స్టేట్‌మెంట్‌వల్ల రాష్ట్రప్రభుత్వ ఆర్థిక పరిస్థితి సంక్షోభంలో నెట్టబడుతున్నది. ధరల పెంపుదల గురించి మీరు కేంద్రప్రభుత్వాన్ని విమర్శించవచ్చు కాని ఒక్క మాట కూడ అనలేదు.

కేంద్రప్రభుత్వ నూతన పారిశ్రామిక విధానంవల్ల మన రాష్ట్రంలో పరిశ్రమలు మూతపడిపోయాయి. దాని గురించి అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. బహుళజాతి సంస్థలకు మీరు ద్వారాలు తెరవడం వల్ల దేశంలో ఉన్న అనేక మంది యువతీ యువకులు నిరుద్యోగులుగా మారిపోవలసి వస్తున్నది. ఈనాడు 600 పరిశ్రమలు మూతపడ్డాయి. వాటిని తెరిపించడానికి మీరు ఏమి చర్యలు తీసుకొంటున్నారని నేను ప్రశ్నిస్తున్నాను. అదే పరిస్థితి పబ్లిక్ రంగ పరిశ్రమల్లో కూడ ఉంది. రాయలసీమ పేపర్ మిల్సు, గుంతకల్లు స్పిన్నింగ్ మిల్సు నెల్లిమర్ల జూట్ మిల్సు, ఆజాం జాహి మిల్సు, ఏ.పి. స్కూటర్స్ అన్నీ మూతపడిపోయాయి. సుమారు నాలుగైదు లక్షల మంది ఈనాడు నిరుద్యోగులయ్యారు – మీ నూతన పారిశ్రామిక విధానంవల్ల. దేశంలో ఒక తీవ్రమైన ఆర్థిక సంక్షోభం ఏర్పడే పరిస్థితి వచ్చింది. కేంద్రప్రభుత్వ దివాళకోరువల్ల రాష్ట్రానికి తీవ్రమైన నష్టం, సంక్షోభం కల్గుతున్నాయని నేను చెప్తున్నాను.

మనది వ్యవసాయిక రాష్ట్రం. వ్యవసాయానికి ప్రధానంగా కావలసింది నీరు. కానీ నీటి సమస్య రాష్ట్రంలో తీవ్రంగా ఉంది. తెలుగుగంగ ప్రాజెక్టు, శ్రీశైలం కుడి, ఎడమ గట్టు శ్రీరాంసాగర్ ప్రాజెక్టుల నిర్మాణానికి మనం విదేశాలనుండి అప్పులు తెచ్చుకొంటున్నాం. తీసుకొన్న అప్పులను తీర్చేందుకు, వాటిని సక్రమంగా గానీ, సకాలంలో గాని ఖర్చుపెట్టలేకపోతున్నాం. దానివల్ల ఆర్థిక సంక్షోభం ఏర్పడుతున్నది. అప్పులు చెల్లించే పరిస్థితులు ఉండటం లేదు. ప్రాజెక్టులు పూర్తి కావడంలేదు. టెండర్ల విషయానికి వస్తే, ఒక్కొక్క టెండరును అంచనాల కన్నా 100 నుండి 150 శాతం వరకు కంట్రాక్టర్లు కోట్ చేస్తున్నారు. వాటికి హద్దులుండటంలేదు. ప్రభుత్వ ఉన్నతాధికారులు, కాంట్రాక్టర్లు అంతా కుమ్మక్కై, మన సంపదనంతా నిలువు దోపిడి చేస్తున్నారు కాబట్టి అటువంటి వారి మీద మీరు ఏమి చర్యలు తీసుకొంటున్నారు అని నేను ప్రశ్నిస్తున్నాను.

ఇక మూడవ విషయం అధ్యక్షా... రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాదును మెట్రోపాలిటన్ సిటీగా మార్చడానికి 911 కోట్ల రూపాయిలు మేము ఖర్చు పెట్టబోతున్నట్లు చెప్పారు.

దానికి డబ్బు ప్రపంచబ్యాంకు నుంచి తెస్తారా? రాష్ట్రప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో వుంది. గవర్నరుగారి స్పీచ్‌లో వాగ్దానాలన్నీ పెట్టారు. అట్లాగే రాజధానికి నాగార్జునసాగరు నుంచి నీళ్ళు తేవడానికి రూ. 640 కోట్లు ఎస్టిమేటు అయింది. మేము ఖర్చుపెట్టబోతున్నాం, రాజధానికి నీళ్ళు యిస్తామని అంటున్నారు. ప్రపంచబ్యాంకు దయతలచి యిస్తేనే యిది. మ్యాచింగ్ గ్రాంటు మీదగ్గర లేదు. ఈ విధంగా వాగ్దానాలు చేస్తూపోతున్నారు. నాయకులకు చిత్తశుద్ధిలేదు. ఎన్నికలు జరిపే పరిస్థితి లేదు. నేను స్పష్టంగా చెబుతున్నాను.

అదే విధంగా విద్యారంగం చూస్తే – 20 వేల ఉపాధ్యాయ పదవుల ఖాళీలు వున్నాయి. విద్య స్థాయి పడిపోయింది. విద్యార్థులు పాస్‌కావడంలేదు. ఎన్నో సబ్జెక్టులు

మిగిలిపోతున్నాయి. హరిజనులకు, పేద బలహీన వర్గాల వారికి ఉన్నత విద్య లభించే అవకాశం లేకుండా ఈ రాష్ట్రప్రభుత్వం చేస్తున్నది. ఈ విషయం గురించి గవర్నరు గారి ప్రసంగంలో స్పష్టంగా లేదని మనవిచేస్తున్నాను. సామాన్య మానవుడి పరిస్థితి యిలా వుందని నేను బాధపడుతున్నాను.

ఇక శాంతిభద్రతల గురించి. ఈనాడు లౌకిక వాదానికి, ప్రజాస్వామ్యానికి పెద్ద ఎదురు సవాళ్లు వస్తున్నాయి. లౌకిక వాదాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మీపై వుంది. నేను ప్రత్యేకంగా గవర్నరుగారి దృష్టికి తెస్తున్నాను. లౌకిక వాదం చాలా ఉన్నతమైనది. ఈ వాదం కులమత ఛాందసవాద శక్తుల్లో విచ్ఛిన్నం అయ్యే ప్రయత్నమ జరుగుతోంది. దీని గురించి గవర్నరు గారి ప్రసంగంలో ఏ రకంగానూ ప్రస్తావించలేదని చెబుతున్నాను. అన్ని మతాల వారు సక్రమంగా వున్నపుడే దేశ సమగ్రత బాగుంటుంది. మత ఛాందస శక్తులు దేశ సమైక్యతను, సమగ్రతను విధ్వంసం చేయాలని ప్రయత్నం చేస్తున్నాయి. దాని గురించి మీరు ఏమి ఆలోచిస్తున్నారు? ఏ విధంగా పోతేఅ అధికారం వస్తుందా అని మిరు ప్నయత్నిస్తున్నారు. దురదృష్టవశాత్తు భారతదేశంలో ఈనాడు అగ్రకులాల వారివల్ల సర్వనాశనం జరుగుతోంది. పరవసానంగా మన దేశాన్ని, రాష్ట్రాన్ని పీల్చిపిప్పి చేస్తున్నారు. కుల వ్యవస్థను రూపుమాపడానికి మీరు ఏమి ప్రయత్నం చేస్తున్నారని అడుగుతున్నాను. దానిని ఉపయోగించుకుని అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్నారు. దీనిని గురించి గవర్నరు గారి ప్రసంగంలో ఎటువంటి ప్రస్తావనా లేదు. దేశ సమగ్రతను కాపాడుకోవాలంటే లౌకిక శక్తులు, ప్రజాస్వామ్యవాదులు, దేశభక్తులు సమైక్యంగా ముందుకు రావలసిన సమయం ఆసన్నమైంది. దీనిలో మీ పాత్ర ఏమిటని అడుగుతున్నాను. అది లేనే లేదు. ప్రధానంగా అధికారం కావాలి. అధికారం చేపట్టడానికే ప్రయత్నం జరుగుతున్నది. దేశ సమగ్రత, శాంతిభద్రతల గురించి గవర్నరు గారి ప్రసంగంలో లేదు. కుల వ్యవస్థ గురించి లేదు. మత శక్తులు దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని ప్రయత్నం చేస్తున్నారు. దానిని నివారించే శక్తులు గురించి ఏమీ లేదు. కాబట్టి గవర్నరు గారి ఉపన్యాసాన్ని నేను అంగీకరించడం లేదు. దేశంలో, రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాల గురించి, ప్రజల సమస్యల గురించి పట్టించుకోకుండా ఆ ఉపన్యాసాన్ని ప్రభుత్వం తయారుచేసింది. గవర్నరు గారు చదివారు. సమస్యలు, ఉద్దేశ్యాలు అందులో ప్రతిబింబించలేదు కాబట్టి గవర్నరు గారి ఉపన్యాసం గాని, సూచనలు గాని మేము అంగీకరించడం లేదని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- (మధిర) అధ్యక్షా, గవర్నరు గారు మన రాజ్యాంగం ప్రకారం రాష్ట్రానికి పెద్ద వారు కాబట్టి ఆ ప్రసంగం ఆయనతో చదవించారు. నిజానికి గవర్నరు గారి ప్రమేయం యిందులో వుండదు. ఈ ప్రభుత్వం తయారు చేసి ఆయనతో పలికించిన మాటలే గాని వారి పాత్ర ఏమి లేదు. వారి ప్రసంగంలో ఒకదానితో ఒకటి పొంతన లేకుండా, ప్రజాసమస్యలను ప్రతిబింబించకుండా, ఆత్మస్తుతి, పరనిందగా సాగింది. మన

రాష్ట్రం సర్వతోముఖంగా అప్రతిహతంగా పురోగమించేలా, ఆర్థిక వనరులు అన్ని వర్గాల ప్రజలకు అందించే పద్ధతిలో మీరు చెప్పారు. నిన్న కాక మొన్న 10 వ ఫైనాన్సు కమీషను మనకు వచ్చింది. ఈ కమీషనుకు రాష్ట్ర ప్రభుత్వము ఇచ్చిన మెమోరండంలోని చెప్పుకున్న 'గోడు బహిరంగంగా చూస్తే మన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఎంత చిన్నాభిన్నంగా వుందో, దారుణంగా వుందో స్పష్టంగా కనబడుతుంది. రాష్ట్రప్రభుత్వం యిచ్చిన మెమోరాండం గురించే నేను చెబుతున్నాను. ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా వుంది. ఆర్థిక అభివృద్ధి కార్యకలాపాలలో పాలుపంచుకోలేని స్థితిలో వుంది. కేంద్రం కనికరించి మనకు వేసే స్థితిలో వుంది. ఇది ఆత్మవంచన కాద అని అడుగుతున్నాను. దీనికి గల కారణాలు, ఈ రాష్ట్ర ప్రజలను ప్రతిపక్షాలను విశ్వాసంలోకి తీసుకోవాలి. ఈ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బాగుపరచుకోవడానికి ఏ పద్ధతిలో ఆలోచించాలనే దానిని పక్కకు పెట్టి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి విషయంలో కప్పదాటు వేసేలా వున్న ఈ ప్రసంగం అత్యంత మోసపూరితమైనది.
1-20 ఇది పెక్కదారులు పట్టించే ప్రసంగం అని చెప్పక తప్పదు. ఇంకొకటి వుంది. రాష్ట్ర ఆర్థికవ్యవస్థ బాగా వుందని చెబుతూ, రాష్ట్రప్రభుత్వాన్ని గురించి చెప్పాలంటే 1994 లో పెద్ద జోకు. మరొక జోక్ వుంది. పరిశ్రమల గురించి. 45 శాతం ఉత్పత్తి అప్రతిహతంగా జరిగిందని అన్నారు. తమద్వారా మనవి చేస్తున్నాను. నిన్ననే చర్చ జరిగింది. ఈ రాష్ట్రంలో దాదాపు 30 వేల పరిశ్రమలు మూతపడ్డాయి. 3 లక్షల కార్మికులు బజారున పడ్డారు. రోజూ ఎక్కడ చూసినా లాకౌట తెరిపించమని పోరాటం చేస్తే, లాఠీచార్జీలు, తుపాక్ కాల్పులు, అల్లర్లు చదువుతూనే వుంటాము. పారిశ్రామిక అశాంతి రాష్ట్రంలో ఏవిధంగా వుందో కండ్లకు కట్టినట్లు కనిపిస్తూనే ఉంది. అటువంటిది 45 శాతం పారిశ్రామిక ప్రగతి సాధించామని అనడం ఏ రకమయిన పద్ధతి? దీనిని ఏమిటంటే, ఆత్మస్తుతి అనడం కాక మరేదయినా వుందా అని అడుగుతున్నాను. అనేక పరిశ్రమలు మూతపడ్డాయి. ప్రభుత్వరంగా పరిశ్రమలు మూతపడ్డాయి. ప్రైవేటురంగ పరిశ్రమలు మూతపడ్డాయి. వీటిని పరిష్కరించి, రాష్ట్రంలో ఏర్పడ్డ పారిశ్రామిక అశాంతి పరిష్కారానికి, మూతపడ్డ పరిశ్రమలకు ఏ రకంగా తెరిపించాలి అనే విధానాన్ని, ఈ ఆందోళన పలిగించే విధానాన్నిమార్గం చూపించకుండా 45 శాతం అభివృద్ధి సాధించాము అనడం బూటకం కాదా అని అడుగుతున్నాను.

ధరల గురించి చెప్పారు. ఇది ఏవిధంగా ఉందంటే, 1992 నుండి 93 అక్టోబరు వరకు దేశంలో వున్న వ్యవసాయ ఉత్పత్తుల టోకుధర సూచి 8.3 కాగా, మన రాష్ట్రంలో 10.1 శాతం పెరిగింది అన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల టోకుధర సూచి ఇది. ఇక వ్యవసాయదారుల వినమయ ధరల సూచి 8.9 శాతం తగ్గింది అని అన్నారు. టోకుధరల సూచి పెరగడం, వినమయ ధరల సూచి తగ్గిందని అన్నారు. ఏది తగ్గింది కిరోసిన్ తగ్గిందా, గ్యాస్ తగ్గిందా, బియ్యం తగ్గిందా, వంట నూనెలు తగ్గాయా? కిలో బియ్యం 10 రూపాయలు అముతోంది. గవర్నమెంట్ బియ్యం 3.50 లు చేసింది. దానికి కూడా చాలినన్ని బియ్యం ఇవ్వడంలేదు. అది రెగ్యులర్‌గా ఇవ్వడంలేదు. ఇంతకంటే పెద్ద అపహాస్యమయిన మాట ఇంకొకటి వుందా అని అడుగుతున్నాను. దేశం మొత్తంపైన 3.2 శాతం పెరిగింది. మన రాష్ట్రంలో 10.9 శాతం పెరిగింది. వ్యవసాయ కార్మికుల వినమయ సూచి 8.3 శాతం తగ్గిందంటే ఇంతకంటే అపహాస్యమయిన మాట ఉండదు.

ఇక భూసంస్కరణల విషయానికి వస్తే, నాకంటే ముందు మాట్లాడిన వ్యక్తులు కూడా దీనిగురించి చెప్పారు. కేంద్రప్రభుత్వం దీనిని ల్యాండ్ షెడ్యూల్‌లో చేర్చింది. దీనిని గురించి, ప్రభుత్వానికి భూసంస్కరణలు అంటేనే మనవద్ద దులగొండి అని దొరుకుతుంది. అది పూనుకున్న తీరుగా వుంటుంది ప్రభుత్వానికి దూలగొండి పూనుకుంటే ఆ దురద చెప్పడానికి వీలుకాదు. ఆ పరిస్థితిగా వుంది ఈ ప్రభుత్వానికి అని నేను మనవి చేస్తున్నాను. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది స్పష్టంగా, హైకోర్టు ఇచ్చిన దానిని సవరించి భూమి పంచమని, సవరించి పంచుతామని చెప్పారు. ఇక చెన్నారెడ్డి వెళ్లిన తరువాత, జనార్ధన రెడ్డి ఒప్పుకొని, రంగారెడ్డి జిల్లాకు వెళ్లినప్పుడు 30 వేల భూమి పంచిపెడతామన్నారు, 30 సెంట్లు పంచలేదు. నేదునూరులో పట్టాలు యిస్తే, పట్టాలు పేదవాడి ముఖాన, భూములు భూస్వాముల ముఖాన వుంటే, భూసంస్కరణల పై చిత్తశుద్ధి ఉందని ఏ రకంగా అనుకోవాలి అక్టోబరులో 9వ షెడ్యూల్‌లో ఒకభాగం చేస్తా, భూసంస్కరణల చట్టం కొత్తగా....

శ్రీ టి.రాజేశ్వర రావు:- వారు మాట్లాడుతుంటే ఎవరు వింటున్నారు. ఏమిసార్. ఇది పద్ధతా?

శ్రీ బి.వెంకటేశ్వర రావు:- బాధ్యత కలవారు ఎవరూ లేరు నోట్ చేసుకోడానికి, ఏమి పద్ధతి ఇది.

శ్రీ టి.రాజేశ్వర రావు:- అధికార పక్షానికి, అధికారపార్టీకి ఏమీ పట్టలేదు. ఏమిటి సార్ ఇది.

శ్రీ బి.వెంకటేశ్వర రావు:- ఎవరన్నా ఒకరు నోట్ చేసుకుంటున్నామని చెప్పమనండి. ఆర్థికమంత్రి ఉండరు, రెవిన్యూ మంత్రి వుండరు. ఇది ఏమి పరిస్థితి?

శ్రీ టి.రాజేశ్వర రావు:- ప్రధానపార్టీ నాయకులకు ఇంటరెస్టు లేదు. మేము ఏమి మాట్లాడుతున్నాము అనేదానికి వింటానికి ఎవరన్నా మంత్రులు వుంటేగదా? దయచేసి మీరు వారిని అడగండి. అంత ఇంటరెస్టు లేకుంటే ఎట్లా?

శ్రీ ఎన్.రాఘవరెడ్డి:- ముఖ్యమంత్రిగారు ఉండరు. ఈ గవర్నర్ ప్రసంగానికి ముఖ్యమంత్రిగారు, ఆర్థిక మంత్రి లేరు. ఎవరు ఇక్కడ నోట్ చేసుకోడానికి ఉన్నది నాకు అర్థం కావడంలేదు.

శ్రీ ఎం. రఘుమారెడ్డి: - బాధ్యత గల మంత్రి లేకుండా ఉంటే, ముఖ్యమంత్రిగారు ఉండాలి కనీసం లెజిస్లేచర్ ఎఫయిర్స్ మినిస్టరయినా ఉండాలి. గవర్నరు ప్రసంగంపై మొట్టమొదట చర్చ జరుగుతుంటే, బాధ్యతగల ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతుంటే అంత బాధ్యత లేకుండా కూర్చుంటే దానికి అర్థం ఏమిటండీ? మీరు రూలింగ్ ఇవ్వండి.

శ్రీమతి ఎం. లక్ష్మీదేవి:- హౌస్‌లో వున్న వాళ్లను మనుషులు కాదంటే ఓట్లా? మేము నోట్ చేసుకొంటున్నాము.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- లక్ష్మీదేవి గారిని చెప్పమనండి. వారు ఏమి మాట్లాడారో.

శ్రీ టి. వెంకటేశ్వర రావు:- సీనియర్ మంత్రులు ఉండాలండీ.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- ఎవరయినా బాధ్యత గల సీనియర్ మంత్రిని పిలిపించండి. లేకపోతే బాధ్యత కల మినిస్టరను పిలిపించండి.

శ్రీ టి. వెంకటేశ్వర రావు:- లక్ష్మీదేవి గారంటే నాకు గౌరవం ఉంది. వారు నేను మాట్లాడుతున్నది వినలేదు. మీరు రూలింగ్ ఇవ్వండి. మీకు మా హక్కులను కాపాడవలసిన బాధ్యత ఉంది. వారికి ప్రతిపక్షం అంటే గౌరవం ఉందా? ఏ రకంగానూ ఈ ప్రభుత్వానికి ప్రతిపక్షం అంటే గౌరవం లేదు. ప్రజాస్వామ్యం అంటే గౌరవం లేదు. ఎవరయినా ఒక్క మంత్రియినా సభలో వున్నారా?

శ్రీమతి ఎం. లక్ష్మీదేవి:- నేను నోట్ చేసుకుంటున్నాను అంటే ఏమిటండీ మీరు మాట్లాడేది?

శ్రీ ఎం. రఘుమారెడ్డి:-- అది కాదండీ లక్ష్మీదేవిగారూ, మీరు ఏమి నోట్ చేసుకున్నారో చెప్పగలుగుతారా?

శ్రీమతి ఎం. లక్ష్మీదేవి:- నోట్ చేసుకున్నాము. ఇన్‌ఫాం చేస్తాము. చెప్పాలని లేదు.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- ఇది పద్ధతి కాదు. మీరు పిలిపించండి.

శ్రీ టి. వెంకటేశ్వర రావు:- మీరు రూలింగ్ ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు చెప్పిన విషయాలు నోట్ చేసుకొంటున్నారు ఇంతలో వారు వస్తారు.

శ్రీ బి. వెంకటేశ్వర రావు:- న్యాయంగా ఆమె వినలేదు. చెప్పమనండి. మీరు రూలింగ్ ఇచ్చి మా హక్కులను కాపాడాలి. నేను చెప్పేది వారిని వినమనండి.

(ఇంటరప్షన్)

అది మీ సంస్కృతి అని నాకు తెలుసు. మీరు మాట్లాడుతుంటే మేము ఎప్పుడూ
మాట్లాడము. మేము మాట్లాడుతుంటే వినే సహనం, ఓర్పు మీకు లేవు. అందువల్ల 11-30
ప్రజాస్వామ్యం మీద మీకు ఎంత విశ్వాసం ఉందో ఇప్పుడే కనపడుతోంది కనీస సహనం ఉ.
పాలక పక్ష సభ్యులలో లేదు. నేను మిమ్మల్ని అర్థించాను, మంత్రులను పిలవమని కాని
ఒక్క మంత్రి కూడా రాలేదు. అందుబాటులో ఉంటే కదా? ఏదో ఒకటి, మంద బలం ఉంది,
ముద్ర వేయించుకుపోదాము అని తప్ప, ఇది విందాము, ప్రజాస్వామ్యాన్ని కాపాడదామనే
ఆసక్తి ఈ ప్రభుత్వానికి లేదని చెబుతున్నాను. భూ సంస్కరణల విషయంలో. తమరు ఈ
శాసన సభలో ఉన్నారు, జనార్ధన రెడ్డి గారి ప్రభుత్వం ఉండగా రంగారెడ్డి జిల్లాలో
చెప్పిన మాటే కాకుండా, ఆనాడు క్యాబినెట్ మంత్రిగా ఉన్నటువంటి దామోదర్ రెడ్డి గారు భూ
సంస్కరణల చట్టంలోని నిబంధనలను ఉల్లంఘించి, తాను తన భార్య, ప్రత్యేకమైన
హోల్డింగులు కలిగి ఉన్నారని మేము డాక్యుమెంట్లతో సహా రుజువు పంపాము దానికి
సమాధానం చెప్పలేదు. దానిమీద మీరు ఆన్సర్ చేయలేకపోయారు. 15 రోజులలో ఈ
శాసన సభకు సమర్పిస్తాము అని జనార్ధన రెడ్డి గారు చెప్పారు. ఇది మూడవ బడ్జెట్.
మీరు చేసిన వాగ్దానాలు బుట్టదాఖలయ్యాయే తప్ప వాటి మీద నిలబడలేదు. నేను అదే
చెప్పాను. ఆత్మ స్తుతి, పర నిందా తప్ప, మీకు ఏమీ మిగలలేదు. అది కాకపోతే, నేను
నోటీసు ఇచ్చాను. నోటీసు ఇచ్చిన దానిని ఈనాటికీ ఎందుకు పెట్టలేదని అడుగుతున్నాను.
ఈ భూ సంస్కరణలు అనేది ఒక పెద్ద ఘాటకం. అంతేకాదు, పెద్ద పెద్ద ప్రాజెక్టులు
ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు వచ్చిన తరువాత ఈ సీలింగును మళ్ళీ పునర్నిర్ణయం
చేయాలని మన యాక్టులలోనే ఉంది. దాని గురించి మీరు ఏమైనా పట్టించు కున్నారా?
ఈ కాలంలో పెద్ద ప్రాజెక్టులు చాలా వచ్చాయి. అందుకని కాంగ్రెస్ శాసన సభ్యులారా,
సోదరులారా॥ పేదవారు చాలా మంది ఉన్నారు బలహీన వర్గాలు, బలహీన వర్గాలు అని
మొత్తుకుంటున్నారు, ఈ భూమి బలహీన వర్గాల వారికి వస్తే, ఏడు లక్షల మందికి
గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి లభించే అవకాశం ఉందని చెప్పి, పదే పదే ఈ వేదిక
మీదనుంచి చెప్పాను. కాని, పేరు మాత్రం బలహీన వర్గాల నామం జపించి, ఆచరణ
మాత్రం భూస్వాములకు అనుకూలంగా ఉన్నట్లు రుజువు అవుతోందని మనవి
చేస్తున్నాము.

ఇంకొక విషయం. గ్రామీణాభివృద్ధి, గ్రామీణాభివృద్ధి అని అంటున్నారు. ఈ గ్రామీణాభివృద్ధి పైన ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఏమి ఉందని అడుగుతున్నాను. ఈ గ్రామీణాభివృద్ధిలో చాలా చోట్ల చూస్తే, వ్యవసాయ కార్మికుల అభివృద్ధి చూదామా అంటే-

ధరలు మిన్నులనంటుతున్నాయి. దానిని పరిష్కారం చేసేవారే లేరు. నిరుద్యోగం ప్రబలుతోంది. దానితో పాటు ఈ గ్రామీణ ప్రాంతాలలో ఉన్న వ్యవసాయ కార్మికుల గోడు ఎట్లా ఉందో అని మనవి చేస్తున్నాను. గ్రామీణాభివృద్ధి విషయంలో, ఈ రాష్ట్రంలో మూడింట రెండు వంతుల జిల్లాలలో ఈ సంవత్సరం కరువు పరిస్థితి ఏర్పడింది. మహబూబ్‌నగర్, నల్గొండ రంగారెడ్డి జిల్లాలు, వరంగల్ జిల్లాలోని జనగామ ప్రాంతం, నిజామాబాద్ జిల్లా ప్రాంతం, ఈ జిల్లాలలో లక్షలాదిమంది ప్రజలు వలసి పోయారు. ఒక్క మాటంటే ఒక్క మాట దీని గురించి చెప్పారా? గ్రామీణ ప్రాంతాలలో మంచినీరు లేదు. దాని మీద ఒక్కమాట చెప్పారా? గ్రామీణాభివృద్ధి కోసం మీరు చేస్తున్నది ఏమిటని అడుగుతున్నాను. దరిద్రనారాయణల కోసం మీరు ఏమి చేస్తున్నారని అడుగుతున్నాను. మీరు గ్రామీణాభివృద్ధి, గ్రామీణాభివృద్ధి అని చెప్పుకోవడం అంటే, ఇంతకంటే మోస పూరితమైన చర్యమరొకటి లేదు. ఒక చిన్న పని చేశామని వారినిచెప్పమనండి? వారు ఏమి చేశారో, ఏమి చేయనున్నారో ఒక్క వాక్యం గవర్నరుగారి ప్రసంగంలో లేదు. ఇదా గ్రామీణాభివృద్ధి అంటే? అంతేకాదు, స్థానిక సంస్థల గురించి చాలా గొప్పలు చెప్పుకున్నారు. నా సహచరులు చెప్పారు. 73, 74 రాజ్యాంగ సవరణాల ద్వారా విధిగా 5 సంవత్సరాలకొకసారి ఎన్నికలు జరిగేటట్లు చూస్తామని అన్నారు. చివరకు ఒక మాట అన్నారు. కొంత ఆలస్యమైనా ఫరవాలేదు అని. "ఒరే అబ్బాయిలూ, పంచాయతీ ఎన్నికలు వస్తాయి అనుకుంటున్నారు, మేము దానిని పటిష్టం చేయాలంటే ఇంకా రెండు మూడు సంవత్సరాలు ఆగాలి, అంతవరకూ పంచాయతీ ఎన్నికలు రావు అని" అర్థం. ఇంక ప్రజాస్వామ్యం చూద్దామంటే కాంగ్రెసు మార్కు ప్రజాస్వామ్యం. మైనారిటీని మెజారిటీ, మెజారిటీని మైనారిటీ చేశారు. నామినేషన్ పద్ధతి తీసుకువచ్చారు. పైగా ఐదు సంవత్సరాలకు ఒకసారి మేము ఎన్నికలు జరుపుతాము అనే విషయాన్ని 73, 74 రాజ్యాంగ సవరణల ద్వారా తీసుకొచ్చామని చెప్పి, ఈ సెలక్టు కమిటీ పరిశీలనలో ఉంది, ఇంక జరుగవు అని చెప్పకునే చెప్పడం అన్న మాట. ఎందుకంటే, ముఖ్యమంత్రిగారు ఒకసారి ఢిల్లీలో ఎన్నికలు జరుగుతాయి అన్నారని, ఆ తరువాత ముఖ్యమంత్రిగారునేను అలా అనలేదని వచ్చిన ప్రకటనలు కూడా ఉన్నాయి. దానికి అనుగుణంగానే గవర్నరు ప్రసంగం కూడా ఉంది కాబట్టి, పంచాయతీలూ లేవు, ఎన్నికలూ లేవు, గ్రామాలలో ప్రజల పార్టిసిపేషనూ లేదు. ఇందులో ప్రజాస్వామ్యమూ లేదు; అని తెలిపోయింది.

ఇంక వ్యవసాయాభివృద్ధి గురించి చాలా పెద్ద మాటలు చెప్పారు. వ్యవసాయభివృద్ధికి పెట్టుబడుల సేకరణ ఏమిటని నేను అడుగుతున్నాను. పెట్టుబడుల సేకరణ అంటే, ఎరువులు, క్రిమిసంహారక మందులు, ఆర్థిక వనరులు వగైరా. సహకార రంగంలో వారు ఇస్తామన్న ఆర్థిక వనరులు మార్చి నెల దాకా పట్టవచ్చునట. అంటే, ఈలోగా పంటలు కోసుకుంటారు. అంటే వచ్చే కాలానికి అన్నమాట. వ్యవసాయం అయిపోయిన తరువాత మేము సహకార రంగానికి వనరులు కల్పిస్తాము, సహకార రంగానికి ఇచ్చే రుణాలు ఇస్తాము అంటే, ఇంత కంటే, అపహాస్యం అయిన మాట, ఇంతకంటె పెద్ద జోకు మరొకటి ఉండదు. ఎరువులు సమకూర్చుకునే విషయంలో మా వ్యవసాయ మంత్రి

జానారెడ్డి గారు పోయినసారి చెప్పారు, ఎవరైనా ఎరువుల బ్లాక్ మార్కెటింగ్ చేస్తే డొక్క చించి డోలు కట్టేస్తాము అన్నారు.-- ఎవరి డొక్క చించి, ఎవరి డోలు కట్టారో తెలియదు కాని, ఫాస్ఫేటు ఎరువులు దొరకలేదు. యూరియా లేదు. అక్కడకు పోతే, దిక్కే లేదు. మా దగ్గరకు రానిదే మేము ఏమి చేస్తామని అన్నారు. టెలిగ్రాం పంపించినా దిక్కే లేదు. కాబట్టి ఈ వ్యవసాయాభివృద్ధి గురించి, వనరుల గురించి యిన్ని గొప్పలు చెప్పుకోవడం ఎందుకని అడుగుతున్నాను.

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

ఇటీవలనేముఖ్యమంత్రిగారు వ్యవసాయాభివృద్ధి బోర్డు అనేదానిని ఏర్పాటు చేశామని అన్నారు. దానికి ముఖ్యమంత్రిగారు అధ్యక్షులు. ఒక క్యాబినెట్ మినిస్టరు ర్యాంకు హోదా గల ఛైర్మన్. ఇంకా కొంతమంది సభ్యులు. దీనికి ఉన్న విధులు ఏమిటో, నిధులు ఏమిటో, బాధ్యతలు ఏమిటో, దీనిలో లేవు. నేను ఒక్క ఉదాహరణ చెబుతాను. పోయినసారి చెన్నారెడ్డిగారి ప్రభుత్వం ఉన్నపుడు రాజీవ్ టెక్నలాజికల్ మిషన్‌ను ఏర్పాటు చేశారు. నేను ఆనాడే అడిగాను. అయ్యా, దీని విధులు ఏమిటి? నిధులు ఏమిటి అని. సమాధానం చెప్పలేదు. కాని నాకు అర్థం అయింది ఏమిటి అంటే, నిరుద్యోగి అయిన ఒక కాంగ్రెసు నాయకుడికి మాత్రం నిరుద్యోగం పరిష్కారం అయింది. ఆ రాజీవ్ టెక్నలాజికల్ మిషన్‌లో ఉన్న చిన్న ఉద్యోగులకు జీతాలు కూడా రావడం లేదు. దీనికి కూడా అదే ఖర్మ పడుతుందా? ఈ వ్యవసాయాభివృద్ధి బోర్డు అనేదానికి నిధులు, విధులు ఉన్నాయా, లేవా అని అడుగుతున్నాను. ఈ విషయాలేవీ గవర్నరు గారి ప్రసంగంలో చెప్పలేదు. ఇది చాలా అభివృద్ధికరమైన పద్ధతి అని చెప్పారు, కాని ఈ సంగతులేవీ చెప్పలేదు.

ఇంక ఇరిగేషను. ఇరిగేషను గురించి చాలా పెద్ద మాటలు చెప్పారు. మేము చాలా మొత్తము కేటాయించామని చెప్పారు. దీనిలో ఏ ప్రాజక్టులు ఏమి చేయబోతున్నారో చెప్పారు. నేను ఒకటే మనవి చేస్తున్నాను. మొన్న కాంగ్రెసు సదస్సు జరిగినపుడు మన గౌరవనీయ ముఖ్యమంత్రిగారు మనకు కృష్ణా నది బ్యారేజీకు, బ్యాలన్సింగ్ రిజర్వాయిర్‌కు ఉపయోగపడే పులిచింతల ప్రాజక్టు చేపడుతున్నామని ప్రకటించారు. అన్నీ మాటల వరకే. కృష్ణానది జలాలను 6 సంవత్సరాల వరకే మనము వాడుకోవాలి. 20 సంవత్సరాల నుండీ తగాదాలు ఉన్నాయి. పైన ఉండే రాష్ట్రాలన్నీ అనేక ప్రాజెక్టులు కట్టుకున్నాయి. మిగులు జలాలను వాడుకునే విషయంలో మనం చెందినంత వైఫల్యం ఎవరుచెందారని అడుగుతున్నాను. దీనిమీద ఒక్క వాక్యం వ్రాసారాఅని అడుగుతున్నాను. పులిచింతల గురించి దీనిలో ఎందుకు మినహాయించారని అడుగుతున్నాను. శ్రీరాంసాగర్ రెండవ దశ ఉందని చెప్పారు. ముఖ్య మంత్రిగారు తెచ్చారని చెప్పారు. 64 కి.మీ. కాలువ త్రవ్వితే 5 లక్షల ఎకరాలకు గ్యారెంటీ. దానికి ఏ మాత్రం నిధులు ఇచ్చారు, ఒక్క మాటకూడా లేదు. ఎస్.ఎల్.బి.సి.కి రు. 57 కోట్లు ఖర్చు పెట్టామన్నారు. కాలువ త్రవ్వినా పూడి పోతోంది. ఉన్న వాటిని

ఎత్తివేశాము, ఇంతవరకూ దీనిది కాలేదు అంటే ఏమిటి ఈ ప్రాజెక్టు విషయమని అడుగుతున్నాను. జూరాల ప్రాజెక్టు ఉంది. మహబూబ్‌నగర్‌లో చాలా తీవ్రమయిన కరువు ఉంది. 1983-84లోనే 48వేల ఎకరాలకు నీళ్ళు ఇస్తామని చెప్పి ఆలోచించారు. 1994-95 పాక్షికంగా ఇస్తామని, 94-95కి పూర్తి చేస్తామన్నారు. అది ఎప్పటికి పూర్తి అవుతుందని అడుగుతున్నాను. నీటిపారుదల విషయంలో ప్రభుత్వం తీసుకునే చర్యలేమిటని అడుగుతున్నాను. పెండింగ్ ప్రాజెక్టులు అనేకం ఉన్నాయి. వాటిని పట్టించుకునేవారు లేరు. గాలేరు, నగరికి రు.246 కోట్లు అంచనా వేశారు. ఏటా రు.10 కోట్లు కేటాయిస్తున్నారు. ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టలేదు. అసలు ప్రభుత్వ చిత్తశుద్ధి ఏమిటి? దీని గురించి ఎందుకు చదివారని అడుగుతున్నాను. ఏమి చేయబోతున్నారని అడుగుతున్నాను. ముఖ్యమంత్రి, విద్యుచ్ఛక్తిశాఖామంత్రి గ్రామాలలో పవర్ కట్ ఉండదన్నారు, కానీ అప్రకటిత కటింగ్ ఉంది. దయచేసి విచారించండి. ఎప్పుడు కరెంట్ పోతుందో, ఎప్పుడు కరెంట్ వస్తుందో తెలియదు. వ్యవసాయానికి 17 గంటలకు కాదు, 13 గంటలకు కూడా గ్యారెంటీ ఇవ్వడం లేదు. కొండపల్లిలో థర్మల్ స్టేషన్ పని చేయడం లేదు. హైడెల్ ప్రాజెక్టు పని చేయడం లేదని ప్రభుత్వం చెబుతోంది. కాబట్టి దీనిలో ప్రభుత్వం ఎంత ఫెల్యూర్ అయిందో చెప్పవలసిన అవసరం లేదు. 6 ప్రైవేట్ ప్రాజెక్టులు విద్యుత్‌రంగానికి ఇస్తే, అందులో మనకు 3 వచ్చాయని చాలా గొప్పలు చెపుకున్నాము. విద్యుత్ బోర్డు ఉత్పత్తి చేసే దేనికన్నా, ఈ ప్రైవేట్‌రంగంలో వచ్చేవాటివల్ల ఖర్చు తక్కువ అవుతుందా? నాకు తెలిసినంతవరకూ రెట్టింపు ఖర్చు అవుతుంది. కాబట్టి ప్రభుత్వం విధానం ఏమిటి? విద్యారంగానికి వస్తే దాని గురించి చెప్పవలసిన అవసరం లేదు. వైద్యరంగం అత్యంత దయనీయంగా ఉంది. ఈ రాష్ట్రంలో మనము గౌరవించదగిన పెద్ద ఆసుపత్రి, ఉస్మానియా ఆసుపత్రి. అది నిజాం ప్రభుత్వకాలంలోనిది. అక్కడ మందులు లేవు, కనీసం నీళ్ళు లేవు. ఆసుపత్రి పరిస్థితి ఏమిటి? ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లు లేరు. ఈరోజున ఇంత అధ్వాన్న స్థితిలో ఉంది అంటే, దీనికి ఏమి కేటాయిస్తున్నారు? అక్షరాస్యత విషయం కూడా అధ్వాన్నంగా ఉంది. ఖాయిలా పడిన పరిశ్రమలు ఎప్పుడు తెరుస్తారో, ఎప్పుడు మూస్తారో తెలియదు. 30,000 ఖాయిలా పడ్డాయన్నారు. ఆకలి చావుల గురించి చెప్పాల్సివస్తే, రాయలసీమ పేపర్‌మిల్లు మూసివేసి 7 సంవత్సరాలు అయింది. బి.ఐ.ఎఫ్.ఆర్‌వారు జీతాలు ఇవ్వమని చెబుతునే ఉన్నారు, దాన్ని చూసేవారు లేరు. ఈ బి.ఐ.ఎఫ్.ఆర్. క్రింద పెట్టి మళ్ళీ తిరిగి అప్పులు తీసుకొని క్రొత్త పరిశ్రమలు పెట్టి కోట్ల రూపాయలు గడిస్తున్నారు. ప్రభుత్వానికి ఏమి అదుపు ఉందని అడుగుతున్నాను. ఒక్క మాట కూడా దీని క్రింద లేదు. శాంతిభద్రతలు బాగున్నాయనే దాని గురించి ఒక్క మాటా చెప్పలేదు. ప్రతిపక్ష పార్టీల మీద దాడులు పెరుగుతున్నాయి, అధికారపక్ష నాయకుల జోక్యం పెరుగుతోంది. ప్రతిపక్షంవారిని మర్డర్ చేయించడానికి కిరాయి గుండాలను ఉపయోగిస్తున్న పరిస్థితి ఉంది. మేము అనేక విషయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాము. వాటి విషయాలు ఏమి చేశారని అడుగుతున్నాను. శాంతిభద్రతలు ఉన్నాయా అని అడుగుతున్నాను. లంగర్‌హౌజ్ పరిస్థితి, రాయలసీమ పరిస్థితి ఏమిటి? వీటన్నింటిని చూసినట్లయితే ఈ ప్రభుత్వం రాజకీయ

వైఫల్యం చెందిందని చెబుతున్నాను· మధ్యపాన నిషేధం గురించి గట్టిగా చెప్పారు· మహిళలను గట్టిగా అభినందించారు· వారి మీద కేసులు ఎత్తివేయలేదు· క్రొత్తవాటికి లైసెన్సులు ఇవ్వవద్దని చెప్పాము· ఐఎమ్ఎఫ్ కొత్త షాప్స్ ఇవ్వవద్దన్నాము· కానీ క్రొత్త షాప్స్ ఇచ్చారు· బాహాటంగా సారా ప్రవహిస్తోంది· దీనిమీద పత్రికలలో ఒక కార్టూన్ కూడా వచ్చింది ఇద్దరు ఇల్లాళ్లు ప్రక్కనే నిలబడి నిలబడి ఉన్నారు· ఇంట్లో నుండి గంగాళం తీసుకెళ్తున్నాడు ఒకాయన· అందులో ఒకావిడ వదినగారు ఆ గంగాళం ఎందుకు తీసుకుపోతున్నారని అంటే, ఇదివరకూ చెంబులతో సరిపోయేది· ఇప్పుడు గంగాళమయినా సరిపోవడంలేదని ఆవిడె అంది· అంటే కుదవ పెట్టడానికి· ఐ·ఎమ్·ఎఫ్ పేరుతో పేదవారి జేబులు కొడ్తున్నారు· దొంగసారా ఏరులై పారుతోంది· వెంటనే ప్రభుత్వం ఈ మధ్యపాన నిషేధానికై చిత్తశుద్ధితో ఉన్నట్లయితే కొత్త లైసెన్సులను రద్దు చేయించండి· దీనిని తీసివేసి గడువు పెట్టండి· దీనిని ఐచ్ఛితంగా అమలుచేయండి· రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి ప్రతిపక్షాన్ని కాన్ఫిడెన్స్‌తో తీసుకోండి, ప్రజలలో కాన్ఫిడెన్స్ తీసుకొనిరండి· పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ఆలోచించండి· కట్టుకథలు చెప్పకుండా ఉండాలని మనవిచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ ఎ·వీరప్ప (నల్లమడ):—అధ్యక్షా, ఈనాడు గవర్నర్ ప్రసంగానికి అభినందనలు తెలియజేసే ఈ తీర్మానానికి హృదయపూర్వక అభినందనలతో బలపరుస్తున్నాను· చాలా మంది మిత్రులు మాట్లాడినంతవరకూ ఒకే మొత్తంపై ఈ ప్రసంగం గురించి చెప్పారు కాని కనీసం ఒక సబ్జెక్టుపైన అయినా ఈ విషయంలో మేము వ్యతిరేకిస్తున్నాము· ఈ విషయంలో సపోర్టు చేస్తున్నాము అనే మాట ఇంతవరకూ వినలేదు· ముఖ్యంగా మనవిచేసేదేమంటే, నల్లజెండా పట్టుకుంటే మంచిదేకానీ, గవర్నర్ ప్రసంగం మొదలు కొని చివరి వరకూ మొత్తం బుక్ స్పీచ్ అంతా అపోజ్ చేస్తూ వచ్చారు· అందులో అనేకమయిన సబ్జక్ట్స్ ఉన్నాయి· కనీసం ఈ రాష్ట్ర పురోభివృద్ధికి అన్ని రంగాలలో అభివృద్ధి అయ్యేందుకు ప్రయత్నం చేస్తామని అనడం తప్పా? దానికి నల్ల జెండా చూపుతారా? బలహీనవర్గాల అభివృద్ధికి మేము పాటుబడిఉన్నామని అంటే అదీ తప్పా, దానికీ నల్లజెండానేనా? సబ్సిడైజ్డ్ రైస్ ద్వారా రు· 600 కోట్లు, 700 కోట్లు అవుతుంది, అయినా దానిని పెట్టుకొస్తున్నామూ, చేస్తున్నాము అంటే తప్పా, పెడ్తున్నామన్నా తప్పా· ఇంతవరకూ బోడేపూడి వెంకటేశ్వరరావు గారి ఉపన్యాసంలో ఒకచోట వారు మనవిచేసింది ఏమంటే, ల్యాండ్ రిఫార్మ్స్ అంటే కాంగ్రెస్ పార్టీకే ఎలర్జీ అట· అసలు అది ఎవరు చేశారు? అసలు ఏ ప్రభుత్వం అయినా అటెమ్ప్ట్ చేసిందా? కాకపోతే దానిలో ఏదైనా సజెషన్స్ఇచ్చి అమెండ్‌మెండ్స్ అయినా తెచ్చారా?

(అంతరాయం)

ఆ రకంగా ఒక్క విషయంలో వారు చేసో, ప్రభుత్వం చేసో ఇది తప్పని ఒక్క ఎమెండ్‌మెంట్ తీసుకువచ్చేది లేదు, సజెషన్ ఇచ్చేది లేదు· ల్యాండ్ రిఫార్మ్స్ అంటే ఎలర్జీ

-50 అని ఎలా అంటారండీ? అది ఎంత అన్యాయమండీ? ఎంత దురాగతమండీ? ఇది ఎంత అన్యాయమండి. దురాగతం అండి నేను అనేది అటువంటివి చేయకుండా ఎక్కడైతే అవసరమో అక్కడ చేయాలి. ఇది న్యాయం కాదు ప్రజలకు ఇబ్బంది కరమైన విషయం అని చెపితే మేము మార్చుకోవడానికి ప్రయత్నం చేస్తాము. అదే విధంగా మొట్టమొదటి పేజిలో In the basic infrastructure required for accelerated growth of the State, provide basic necessities to the people అనేది కూడా బేసిక్‌గా తప్పా? అన్ని ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తాము అనే మాట కూడా తప్పా? చేయకూడదంటే ఎట్లా అండీ. అదే కాకుండా ఇంకోటి రాబోయే సంవత్సరాలలో విద్యుచ్ఛక్తికి, ఇరిగేషన్‌కి ప్రాధాన్యం ఇస్తున్నాము అందుకోసం కష్టపడుతున్నాము, మేము పవర్ అభివృద్ధి చేయడానికి ప్రయత్నిస్తున్నాం అంటే తప్పా, దానికి నల్ల జండాలు ఊపాలాండీ. ఏ సబ్జక్టులో ఎక్కడ తప్పు ఉన్నా లొసుగులు ఉన్నా ప్రజలకు అన్యాయం జరుగుతుంది అని వివరిస్తే మేము చిత్తశుద్ధితో దిద్దుకొంటాము, చేతులెత్తి నమస్కరిస్తాము, కానీ ఉన్నదానికి లేని దానికి ఒకటేనా అండీ, అది తప్పు మంచిది కాదు అని చెపుతున్నాను. ఎక్కడైతే ప్రభుత్వానికి ఉత్సాహం ఇవ్వాలో అక్కడ ఇవ్వకుండా చేస్తే అన్యాయం అని మనవి చేస్తున్నాను. ఈనాడు బి.సి లకు మూడు వంతుల రిజర్వేషన్ ప్రకటించిన విషయం గవర్నర్ ప్రసంగంలో వస్తే వానికి మీరు నల్ల జండాలు ఊపాలా? అంటే బి.సి.రిజర్వేషన్ వద్దనా? మీ అభిప్రాయం లేక పోతే ఎక్కువ చేయాలనా? అట్లా చేసినట్లయితే మీరు బలహీన వర్గాలకు అన్యాయం చేసినట్లు అవుతుంది, మీ పార్టీకి మంచి జరగదని మనవి. చేస్తున్నాను. ఇంకా ఎక్కువ ఇవ్వమనండీ, మూడవ వంతు చాలా దనండీ లేక పోతే చేసినదానికి శభాష్ అనండి సంతోషిస్తారు మీ యొక్క ఆదరాభిమానాలు వారి ఎడల చూపండి. ఇటువంటిది చేసినందువల్ల బలహీన వర్గాలకు అన్యాయం జరుగుతుందని మనవి చేస్తున్నాను. మీకు ధైర్యం ఉంటే బి.సి.లకు మూడు వంతులు చాలావనండి. కాకపోతే ఇది లోకలబాడీస్ లోనే ఎందుకు ప్రత్యేకంగా చేయాలి, అసెంబ్లీకి, కాకపోతే పార్లమెంటుకి అవసరం లేదా అని అడిగితే సంతోషిస్తాను, లోకల్ బాడీస్ కంటే ఇవి అసెంబ్లీకి, పార్లమెంటుకి పెడితే ప్రధానమైన పాత్ర వహిస్తాయనీ చెప్పండి మీకు నమస్కారం చేస్తాను. మూడువంతులు పెడితే బ్యాకిలాగ్ చూపించితే మీకు బ్యాక్‌లాగ్ లే అది వదలండి వేరే సబ్జక్టుకి రండి. ఇంతవరకు ఒక మిత్రుడు చెప్పిన విషయంతో నేను ఏకీభవిస్తున్నాను. హౌస్ సైట్ల గురించి, హౌసింగ్ స్కీమ్‌లో 8000 రూపాయలు ఇస్తే చాలడం లేదు అందువల్ల హౌసింగ్ స్కీమ్ కుంటు పడుతోంది అన్నారు ఇది చాలా బాధకరమైన విషయమే దీనిని ఇంకో మూడు, నాలుగు వేలకు పెంచ వలసిన అవసరం ఉంది, కాబట్టి నేను ముఖ్యమంత్రి.గారితో మనవి చేస్తున్నాను దీనిని 8 వేల నుంచి 12 వేల రూపాయలకు పెంచి బీదవారిని అభివృద్ధి చేయాలని కోరుతున్నాను.

అదే రకంగా ప్రొహిబిషన్ సారా పై విధించారు, మహిళా ఉద్యమాన్ని అందరూ బలపరచారు, ప్రస్తుతం ప్రొహిబిషన్ అమలు చేస్తున్నారు, సక్రమంగా అమలు

చేస్తున్నారా అంటున్నారా, ఇప్పుడు అమలు వ్యక్తపనీ వచ్చింది, ఏదైనా అమలు చేసే చట్టము చేస్తేనే సరిపోతుందా? దానికి ఏదైనా సరంజామా తయారు చేయాలి దానికి మీరు మేము అందరం కావలసిన సరంజామా తయారు చేసుకొని లోపాలను సవరించి ప్రొహిబిషన్ని గట్టిగా అమలు చేయవలసిన పరిస్థితి మనందరిపైనా ఉంది. ప్రొహిబిషన్ ప్రభుత్వం చేసని తరువాత మాకు సంబంధం లేదు అనే పరిస్థితి రారాదని అందరూ కోష్పడి సమూలంగా సమగ్రమైన ప్రొహిబిషన్ చేస్తే బాగుంటుంది, మిత్రులందరికి ఒక విజ్ఞప్తి చేస్తున్నాను చేసిన వారికి చేయూత నివ్వండి చేయని వాటికి చేయాలని డిమాండ్ చేయండి అది నేను కోరేది. మా జిల్లా విషయం ఒకటి మనవి చేస్తాను. మా దగ్గర నీటి కొరత ఉంది డ్రింకింగ్ వాటర్ విషయంలో అనేక బోర్స్ వేసి ఆదుకోవాలని మనవి చేస్తున్నాను. అదే కాకుండా అఫారెస్టేషన్ చెక్ డ్యాంలు ఎక్కువ తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

(బెల్...బెల్...)

అధ్యక్షా, మాకు పది నిమిషాలకే కొట్టేస్తారు, అక్కడ వారికి గంటన్నర టైము ఇస్తారు...

శ్రీ కె. విజయభాస్కర రెడ్డి:- ఒంటి గంట వరకు నేను ఉండేది లేదు ఒంటి గంటకు నేను మాట్లాడి తీరాలి, మా వాళ్ళను కూడా దృష్టిలో పెట్టుకోవాలి.

మిస్టర్ స్పీకర్:- వాళ్ళంతా మాట్లాడితే టైమ్ కంట్రోల్ చేయాలండి.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:- అయ్యా, 3 రోజుల టైమ్ ఏమో పోగొట్టుకొన్నాము, మీరు ఏమి మాట్లాడతారో నని నేను ఆదుర్దాగా కూర్చొని చూస్తున్నాను, ఈ రోజు రెండు గంటలు దొరికింది, ఇందులో ఎంత మందికి వీలు ఉంటే అంతమందికి ఇవ్వండి మా వాళ్ళకి కూడా ఆశలు ఉంటాయి.

శ్రీ కె. విద్యాధరరావు:- మూడురోజుల నుంచి చూశాము అన్నారు ఆయన రాష్ట్రంలోనే లేరు అధ్యక్షా..

శ్రీ కె. విజయభాస్కర రెడ్డి:- ఈ రోజు జరిగింది 10 గంటల నుండి.

శ్రీ కె. విద్యాధరరావు:- మీరు ఈ రోజు వచ్చారు కాబట్టి ఈ అవకాశం వచ్చింది.

శ్రీ కె. విజయభాస్కర రెడ్డి:- ఈ రోజు నాకు ఇక్కడ ఉండలేని పరిస్థితి ఉన్నా వచ్చాను, మీరు చెప్పేది వినాలని.

12-00 మ శ్రీ సిహెచ్ విద్యాసాగర రావు:- అధ్యక్షా, గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపడానికిగానూ ముఖ్యంగా కాంగ్రెసు పార్టీకి చెందిన సభ్యులు సుముఖంగా లేరని చాలా స్పష్టంగా తెలుస్తోంది. ఎందుకంటే రాష్ట్ర శాసన సభలో అటెండెన్స్ చాలా పలచగా వుంది. గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే కార్యక్రమానికన్నా లాల్‌బహద్దూర్‌స్టేడియంపై ఎక్కువగా దృష్టి వున్నట్లు వుంది. అందులో కాస్త వాస్తవం వుంది. ఎందుకంటే గత 2,3 సంవత్సరాలుగా గవర్నరుగారు రాజకీయాలనూ, రాజకీయ నాయకులను తిట్టిన తిట్టు తిట్టకుండా తిడుతున్నారు. మరి ఆబాధ మనసులో తప్పకుండా వుండే వుంటుంది. రాష్ట్రంలో కాంగ్రెసు పార్టీ విధానాలు, రాజకీయాలూ సర్వనాశనం అవుతున్నాయన్న దశలో కాగల కార్యాన్ని గంధర్వులు తీర్చారన్నట్లుగా, రాష్ట్ర శాసనసభనూ, కాంగ్రెసు పార్టీనీ పరిరక్షించే నిమిత్తం కేంద్రం రాష్ట్రానికి శ్రీ విజయభాస్కర రెడ్డిగారిని పంపింది. ఐ వాంట్ ఆన్ రికార్డ్. గతంలో గౌరవ చెన్నారెడ్డిగారు పైనా, జనార్ధన రెడ్డిగారి పైనా మా పార్టీ పరంగా అవినీతి ఆరోపణలు చేయడం జరిగింది వాటిని వారు శాసన సభలో ఒప్పుకోవడమూ, అప్రజాస్వామిక విధానముల ద్వారా చేసిన జి.ఓలనూ, విధానాలనూ ఉపసంహరించుకోవడం కూడా జరిగింది. గౌరవనీయులైన శ్రీ కె.విజయభాస్కర రెడ్డిగారిపై మేము అటువంటి అభియోగాలేవీ చేయడం లేదు. కానీ శ్రీ విజయ భాస్కర రెడ్డిగారు ఈ రాష్ట్ర రాజకీయాల్లో రాష్ట్ర ప్రజలకు ఎటువంటి ప్రయోజనాలకూ ముడిపడి లేదన్న విషయాన్ని నేను మనవి చేస్తున్నాను. గవర్నరు గారి ప్రసంగంలో ఇంతవరకూ వారు ఏమి చేసినదీ ప్రభుత్వం ఏమి సాధించినదీ, భవిష్యత్తులో ఏమి సాధించ దలచుకున్నదీ అన్నవాటి వివరణే లేదు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం వచ్చింది. అందుకు గానూ శ్రీకారం శ్రీ యన్.టి.రామారావు చుట్టడం జరిగింది. దానికి దీటుగా, దానిని ఎదుర్కొనడానికి గానూ కాంగ్రెసు పార్టీవారు కూడా ఏలూరులో సదస్సు నిర్వహించారు. అంతేగానీ రాష్ట్రంలో వున్న ఆర్థిక సంక్షోభాన్ని గూర్చిగానీ, దానిని ఎదుర్కొనడానికి చేపట్టవలసిన అభివృద్ధికర చర్యలగూర్చి, రాష్ట్ర పునర్నిర్మాణం కోసం చేపట్టే చర్యల గూర్చి వీరికి ఎక్కడా ఆలోచనే లేదు. కేవలం ఒకరిపై ఒకరికి విమర్శలూ, సదస్సులూ తప్ప మరో విషయంపై ధ్యాస లేదు. భవిష్యత్తులో వృధాప్య పింఛను వుండదని స్పష్టమైంది. రాష్ట్ర ప్రజలకు అవసరమైన చట్టాలను చేయాలన్న ఆలోచనే లేదు. రాష్ట్రంలో వున్న కోటి మంది రైతుకూలీలకు ఉపాధికల్పించే విషయమూ, 44 వేల మంది రజకులకు ఉపాధి కల్పనకుగాను దోభీ ఘాట్స్ నిర్మాణం గూర్చి, అందుకు అవసరమైన చర్యల కొరకు ఎవరిని నియమించాలన్న విషయాల గూర్చిగానీ, కమ్మరి, కుమ్మరి, గీత, నేత కార్మికుల, వ్యవసాయదారుల వుపాధి కల్పనగూర్చి ఎక్కడా చెప్పబడలేదు. అసలీ శాసన సభలో ఈ అంశాలపై ఆలోచనే లేదు. నాకు తెలిసినంతవరకూ ఈ శాసన సభలో జౌట్ రేటింగ్ ఆఫ్ మోడస్టీ ఆఫ్ విమన్ పై ఒక బిల్లు చేయడమూ, అది పాస్ చేయడమూ అనంతరం దానికి సవరణచేయడం ఒక్కటే జరిగింది. రాష్ట్రంలో ప్రస్తుతం సెక్స్ డిటెర్మినేషన్ టెస్ట్ ద్వారా తల్లి గర్భంలో వున్నప్పుడే పిండ నిర్ధారణ చేసి, స్త్రీ శిశువును దారుణంగా హత్య చేయడం, అబార్షన్స్ చేయించడం వంటి కిరాతక చర్యలతో, స్త్రీలపై పెరిగిన తరువాతే కాక పుట్టకముందే అత్యాచారాలు చేయడం నేడు మన రాష్ట్రంలో ఎక్కువగా వుంది. ఈ లాంటి విషయాలపై మన రాష్ట్రంలో ఒక చట్టం లేదు, సవరణ లేదు.

మహారాష్ట్ర మిగతా రాష్ట్రాలలో ఖచ్చితంగా ఆ చట్టాలు వున్నాయి· గ్రూప్ ఆఫ్ రిజర్వేషను కొరకు దాదాపు అన్ని డిపార్టు మెంట్సులోనూ ఫ్లోట్ అయినట్లు సంబంధిత రిపోర్టులు వస్తే అవి పకడ్బందీగా చట్టబద్ధంగా అమలు చేయాలన్న ఆలోచన ఈ రాష్ట్రానికి లేదు· అసలు శాసన సభ అంటే చట్టాలు చేయడానికి గానీ, ఒకరినొకరు శాపనార్థాలు పెట్టుకోవడానికి కాదు· కనీ మన శాసన సభ మాత్రం అలాగే కనిపిస్తోంది· ముఖ్యమంత్రిగారు వారు వచ్చినప్పుడన్నారు, డిప్యూటీ చీఫ్ మినిష్టర్ పదవిని ఒక హరిజనునికి యిస్తాం అన్నారు కానీ అమలు చేయలేదు· అలాగే ముఖ్యమంత్రిగారి పదవిని లోకాయుక్త పరిధిలోకి తెచ్చి నీతి వంతమైన ప్రభుత్వాన్ని యిస్తాం, పరిపాలన చేస్తాం అని చెన్నారెడ్డిగారూ, జనార్ధన రెడ్డిగారూ, అందరూ అన్నారు కానీ అన్న మాటను ఎవరూ నిలబెట్టుకోలేదు· మరో విషయం పరిపాలనా సంస్కరణలు లేనిదే మనం ఎన్ని చేసినా కూడా ప్రజలకు సహాయం చేయడం సాధ్య పడదు· రాష్ట్రంలో కొన్ని డిపార్టు మెంటుల సంగతి చూడండి· విజిలెన్సు డిపార్టు మెంటును చూస్తే అందులో సర్కిల్ ఇన్స్పెక్టర్, యస్·ఐ పోస్టుల నిమిత్తం కొన్ని లక్షల రూపాయలను బ్యాగ్‌లలో పెట్టుకుని తిరగడం మనకు కనపడుతోంది· సివిల్ సప్లైస్ డిపార్టుమెంట్ అస్థవ్యస్థం అయిపోయింది· చివరకు విజిలెన్సు డిపార్టుమెంట్‌వారు కేవలం చిన్నచిన్న వ్యాపారస్తుల వేధించడం తప్ప మరోటి కనిపించడం లేదు· నేడు డంకెల్ ప్రపోజల్ మీద ప్రతిపాదనలపై దేశం మొత్తంలో ఏజిటేషన్ జరుగుతోంది· అయినా రేపు ఏప్రిల్‌లో పార్లమెంట్‌లో దానిపై అంటే "గ్యాట్" అగ్రిమెంట్‌పై సంతకాలు చేయడానికి భారత ప్రభుత్వం సిద్ధంగా వుంది· దాని యొక్క ప్రభావం వెంటనే మనమీద పడక పోవచ్చుగానీ, రైతు సోదరులను దృష్టిలో వుంచుకుని మనం అందుకు నిరసనగా ఒక తీర్మానం చేశాము· రెజల్యూషన్ పాస్ చేశాము· కానీ అక్కడ పార్లమెంటులో ఈ విధానంపై కాంగ్రెసు పార్టీ అనుకూలంగా సంతకాలు చేయబోతున్నది· అలాంటి వాటి గురించి మనం చర్చించడం లేదు· అటువంటి ముఖ్యాంశాలకు మనం ప్రాధాన్యత యివ్వడం లేదు· నిర్మాణాత్మక పనుల చేపట్టేందుకు గానూ చర్చలూ, చర్యలు చేపట్టకుండా కేవలం పార్టీ పరంగా ఎన్నికలు వస్తున్నాయి కనుక రాబోయే ఎన్నికలలో తిరిగి ఆంధ్ర రాష్ట్రంలో కాంగ్రెసు పార్టీని తీసుకు రావాలన్న దృష్టితోనే వ్యవహరిస్తున్నారు తప్ప మరోటి కనిపించడం లేదు· రాష్ట్రంలో నేడు కనీవినీ ఎరుగని ఆర్థిక సంక్షోభంలో వున్నాం· ఈ పరిస్థితులను మనం పార్టీ రహితంగా ఎదుర్కొనేందుకు ప్రయత్నించాలి· కానీ యిక్కడ గవర్నరు గారి ప్రసంగంలో అలాంటి ఆలోచనలేవీ లేవు· నా ప్రభుత్వం తిరిగి ఎలా, ఏవిధంగా చేస్తే తిరిగి వస్తుందంటూ ఒకరికన్నా ఒకరు సదస్సులూ, సమావేశాలూ నిర్వహిస్తూ ఎన్నికల్లో పోటీ చేయడానికి బ్రహ్మాండమైన సదస్సులు నిర్వహిస్తున్నారంటే సరిపోతుంది· ఇందులో అంతకంటే మరేం లేదు· గౌరవనీయులు శ్రీ కోట్ల విజయభాస్కర 12—
రెడ్డిగారు పేరు చాలా చక్కగా ఉంది· ఈ ఆర్థిక సంక్షోభంని మనం దృష్టిలో పెట్టుకొని మ·
ప్రపంచ బ్యాంకు సహాయం చూస్తే ఎన్ని కోట్ల రూపాయలో తమరు లెక్కపెట్టండి· కొంతమంది మంత్రులు కేవలం ప్రపంచ బ్యాంకు ముందు నివేదికలు సమర్పించి అప్పులు వచ్చినట్లుగానే భావించి కేటాయింపులు చేసినట్లు పత్రికా ప్రకటనలు ఉన్నాయి· జపాను నుంచి, ఐఎంఎఫ్ నుంచి నెదర్లాండు నుంచి అప్పులు తీసుకొంటున్నాము· దాని ద్వారా ఈ రోడ్డు తీసుకొంటాము· వ్యవసాయ పరమైన కార్యక్రమాలు తీసుకొంటాము· ఈ ప్రాజెక్టు చేస్తాము, ఆ ప్రాజెక్టు చేస్తామని కేటాయింపులు చేసుకొన్నారు· అసలు నిధులు

నుంచి ఎంత ఖర్చు పెడుతున్నారు శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డి గారు ఏ విధంగా కోట్లాది రూపాయలు ప్రపంచబ్యాంకు నుంచి తీసుకొని విచ్చలవిడిగా ఆ డబ్బును వచ్చే విధంగా చేసి భాస్కరుని వలె వెలగాలని ఆలోచన మనకు ఉంది. దానితోపాటు గౌరవనీయులు రోశయ్య గారు వారియొక్క ఆర్థిక సంక్షోభంలో మునిగి ఉన్న గాఢాంధకారాన్ని ఎప్పటిలాగా ఎదిరించే ప్రతిపాదించి పెట్టినారు. భవిష్యత్తులో ఈ వెలుగును ఏవిధంగా వెదజల్లడం, భాస్కరుడు వెలుగును వెదజల్లుతాడా లేదా అనేటటువంటి అనుమానాలు మాత్రం ఈ గవర్నర్ ప్రసంగం చూస్తే చాలా స్పష్టంగా కనబడుతుంది. భవిష్యత్తులో ఈ రాష్ట్రంలో కాంగ్రెసు పార్టీని ఉంచడానికి వీలులేదు, లేదు అనే ఆలోచన చేయకపోతే అన్నపూర్ణగా పేరు పొందిన ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తులో ఉండదని గవర్నరుగారి ప్రసంగంలో స్పష్టంగా చెప్పినారు. గవర్నరుగారి ప్రసంగం సారాంశం చూస్తే ఖచ్చితంగా కాంగ్రెసు పార్టీని వారే స్వయంగా వీడ్కోలు ఇస్తున్నట్లు ఆ ప్రసంగం సారాంశం ఉన్నది అని మనవిచేస్తున్నాను. మన రాష్ట్రం అంతా అప్పుల ఊబిలో ఉంది. గతంలో టెంపరరీ షాపు గురించి సంబంధించినటువంటి బిల్లు పాస్ చేసుకోవడం జరిగింది. అందులో కూడా చెప్పడం జరిగింది. మన ఆదాయం డైరక్టు, ఇన్‌డైరక్టు ట్యాక్స్ వల్ల 4 వేల కోట్ల రూపాయలు ఉంటే ఖర్చు 4,200 కోట్ల రూపాయలు ఉంది. 1993 మార్చి చివరకు చూస్తే ప్రభుత్వం చేసినటువంటి ఋణము, 191 కోట్ల 60 లక్షల రూపాయలు 1993-94లో వారి ఎస్టిమేట్సు వేసుకొంటే 11 వేల కోట్ల రూపాయలకు పైగా ఉంది. మనం తీసుకు వచ్చిన ఋణం మనం చెల్లిస్తున్నటువంటి వడ్డీలకు 1,011.55 లక్షల రూపాయలు చెల్లిస్తున్నాము. ఈనాడు ప్రపంచ బ్యాంకు నుంచి మిగతా ఇతర సంస్థల నుంచి కేంద్రం నుంచి మనం తీసుకొన్న ఋణాలలో 81 శాతం డబ్బులు కేవలం వడ్డీలకే పోతుంది. 19 శాతం మాత్రమే మనం రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగించుకొంటున్నామని ప్రభుత్వం ఇచ్చిన నివేదికలో ఉంది. ఇటువంటి దారుణమైనటువంటి పరిస్థితి రాష్ట్ర చరిత్రలో కల్గలేదని మనవిచేస్తున్నాను. ఈ రాష్ట్ర విద్యుత్ సంస్థ, సహకార బ్యాంకులు సహకార సంఘాలు, ప్రభుత్వ రంగ సంస్థలు, కంపెనీలు, కార్పొరేషనలు కానియండీ వీటి అన్నిటికి దానికి సంబంధించిన 4.269.85 లక్షల రూపాయలు ప్రభుత్వం పరోక్షంగా అంగీకరించిన భారం ప్రభుత్వం మీద ఉంది. ఈ నాటి వరకు కేవలం కేంద్రానికి చెల్లించవలసినటువంటి బకాయిలు 6, 405 కోట్ల రూపాయలు మనం చెల్లించాలని మనవిచేస్తున్నాను. ఈ రాష్ట్రంలో అమలు అవుతున్న 25 పథకాల కోసం 5,729 కోట్ల రూపాయలు విదేశీ ద్రవ్య నిధి నుంచి మనం తీసుకొన్నాము. వారు ఇచ్చినారు: వీటిలో 11 పథకాలకు ప్రపంచ బ్యాంకు ఋణాల సహాయంతో మనం అమలుచేస్తున్నాము 3,275 కోట్ల రూపాయలు అప్పు తెచ్చుకొని, 5,368 కోట్ల రూపాయలు ఖర్చు కాగల 5 పథకాలకు శ్రీకారం చుట్టడం జరిగింది. ప్రపంచ బ్యాంకుకు దరఖాస్తు పట్టుకొని 1000 కోట్ల రూపాయలు జపాన్ నుంచి నెదర్లాండు నుంచి మనం విడిగా కోరడం జరిగింది. వనరులు లేక రాష్ట్రంలో అంధత్వ నివారణకు చేసుకోవలసిన సంక్షేమ కార్యక్రమాలు కూడా ఇది ఎంతో

సిగ్గు చేటు. అంధత్వ నివారణ కోసం చేపట్టవలసిన కార్యక్రమానికి మనం ప్రపంచ బ్యాంకు సంహాయం కొరకు అటువంటి దుస్థితి ఈనాడు రాష్ట్రానికి పట్టింది. హరిత విప్లవం పేరిట వ్యవసాయ అభివృద్ధికి సంబంధించినటువంటి కార్యక్రమానికి 1900 కోట్ల రూపాయలు తేవడం కోసం గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు ఇదివరకే ప్రకటించారు శ్రీ జనార్ధనరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దారిద్ర్య నిర్మూలన పథకానికి 1149 కోట్ల రూపాయలు ఇదివరకే దరఖాస్తు పెట్టడం జరిగింది. కృష్ణా జలాలకోసం 640 కోట్ల రూపాయలు ఒక్కటి మాత్రం చెప్పినారు గవర్నరు గారి ప్రసంగంలో, 1000 కోట్ల రూపాయలకు మించిన పథకాలు అన్నీ మరచిపోయినారు. కృష్ణా జలాలను జంట నగరాలకు ఇవ్వడం కోసం 10 సంవత్సరాలనుంచి చూస్తున్నాము. కృష్ణా జలాల గురించి. దారిద్ర్య నిర్మూలన గురించి హరిత విప్లవం గురించి, అడవుల అభివృద్ధికి 360 కోట్ల రుపాయలు రోడ్ల అభివృద్ధికి 120 కోట్ల రూపాయలు, కె.సి.కెనాల్ ఆధునీకరణకు 146 కోట్ల రూపాయాలు, మీరు చెప్పిన గొట్టపుభావుల పథకం నెదర్లాండు నుంచి 372 కోట్ల రూపాయలు ఇవి అన్నీ కోట్లు చూస్తూ ఉంటే ఏవిధంగా ఉంది. మనం కుటుంబ నియంత్రణ పాటించిన జనాభా 7 కోట్లకు మించింది. 7 కోట్ల జనాభాను మనం తీసుకురానున్నవంటి ప్రపంచ బ్యాంకు సహాయం భాగించిన ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి ఒకరికి 1,567/- రూపాయలు అప్పుఅవుతుందని మనవిచేస్తున్నాను. గర్భస్థ శిశువు కూడా భయపడాల్సినపరిస్థితి ఉంది. పైగా బయటకు వస్తే నాకు 1,567/- రూపాయలు నేను ఇవ్వవలసి ఉంటుందని భయపడే పరిస్థితి ఉంది. ఈ రాష్ట్రంలో జీతాలు, పెంషన్సు ఎంప్లాయిస్ కావలసినటువంటి జీతాలు, పంచాయితీరాజ్ ఇతర డిపార్టుమెంటులలో అటువంటి వాళ్లకు ఇవ్వవలసిన గ్రాంటు ఇన్-ఎయిడ్ 4,277 కోట్ల రూపాయలు మనం ఇవ్వాలి. ఈనాడు విజయభాస్కరరెడ్డి గారు వచ్చిన తరువాత జరిగిన విషయం కాదు ఇది. ఈ నాడు ఆర్థిక సంక్షోభంలోనుంచి బయటకు తేవడానికి చేయదలచుకొన్న ఆలోచన ఏమిటి? ప్రభుత్వానికి ఎలాంటి ఆలోచన లేదా ఇంకా అప్పులు తీసుకొచ్చి పప్పుకూడా తినాలనే ఆలోచన తప్ప. రాష్ట్రాన్ని స్వావలంబన చేయాలని ఆలోచన చేయడం లేదా అని మనవిచేస్తున్నాను. ధరలు ఎక్కువ అయిపోయినాయి ధరలతో బాటు గౌరవనీయులైన శ్రీ విజయభాస్కర రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత 1992 డిసెంబరులో విద్యుచ్ఛక్తి, చార్జీలు పెంచినారు. దానితోబాటు వాహనాలు పన్ను పెంచి 89 కోట్ల రూపాయాలు తీసుకొన్నారు. టర్నోవర్ ట్యాక్సు 250 కోట్ల రూపాయలు, వాటర్ ట్యాక్సు అన్నారు. మొన్న శీతాకాలసమావేశంలో సాధ్యమైతే మళ్లీ ప్రజల మీద ట్యాక్సు వేసే ఆలోచన మీరు చేసినారు. 1993-94 మన బడ్జెట్టు ప్రతిపాదనలు 2076 కోట్ల రూపాయలు. 485 కోట్లరూపాయలు ప్రపంచబ్యాంకు సహాయం తగ్గడం జరిగింది.

(ఉపసభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

ఒక వైపున రాష్ట్రాన్ని స్వలంబన చేసేది లేదు 4000 వేల కోట్ల రూపాయలు వస్తే 4002 కోట్లరూపాయలకు పైగా ఖర్చుపెట్టినారు; జీతభత్యాలకు. ప్రజలకు ఒక్క పైసాకూడా ఖర్చుపెట్టలేదు. మంచినీరు కోసం, సాగు నీరు కోసం రక్షిత మంచినీటి పథకం కోసం.

50 లక్షల రూపాయలు ఖర్చు చేసి కృత్రిమ వర్షాలు కురిపించడానికి కోసం పథకం వేసి డబ్బులు లేక దానిని ఉపసంహారించుకొన్నారు. ఇటువంటి పరిస్థితులలో మీరు ఈనాడు రాష్ట్ర ప్రజలమీద దాడిచేసి వివిధ డిపార్టుమెంట్లుద్వారా లక్షలాది, కోట్లాది రూపాయలు వసూలు చేస్తున్నారు. ఎలక్ట్రిసిటీ ఛార్జీలు వసూలు చేస్తున్నారు. సహకార రుణాలు మీరు వసూలు చేస్తున్నారు బలవంతపు వసూళ్ళు నిలిపి, వేస్తున్నామని ఒకవైపు ముఖ్యమంత్రిగారు చెబుతూనే ఉన్నారు. ఒక్క కరీంనగర్‌లోనే ముగ్గురు వ్యవసాయదారులు చనిపోవడం జరిగింది. మీరు మంగళ సూత్రాలు కూడా జప్తు చేస్తున్నారు. కరంటు మోటర్లు సిపిసి ప్రకారం జప్తు చేయడానికి కాని ఎటాచ్‌మెంటు చేయడానికి కాని వీలులేదు... But you are attaching all utencils, electrical appliances - all the articles, even wooden articles- etc., you are attaching. ఉడెన్ ప్లాంకులు, హౌసెస్ అన్నీ ఎటాచ్ చేయడం జరుగుతున్నాది. ఈనాడు ప్రభుత్వానికి ఎందుకు పన్నులు కట్టాలి? రాష్ట్రంలో ఈ ఆర్థిక సంక్షోభాన్ని చూసిన తరువాత, గవర్నరుగారి ప్రసంగం చేసిన తరువాత ఈనాడు రాష్ట్ర ప్రజలకు ఆ ఆలోచన వస్తే తప్పు లేదని మనవిచేస్తున్నాను. కోఆపరేటివ్ సహకార రుణాలు కాని ఎలక్ట్రిసిటీ ఛార్జీలు కాని నీటితీరువా కాని వివిధ రూపాలలో చెల్లించే పన్నులు ఈ ప్రభుత్వానికి ఎందుకు చెల్లించాలి? ఈ చెల్లించిన పన్నులన్నీ కేవలం జీతభత్యాలకే పెడుతున్నారు, ఎయిర్ కండిషన్ రూములకే పెడుతున్నారు తప్ప హరిజనులకు, గిరిజనులకు, నేత, గీత కార్మికులకు కాని ఏ కార్మికునికి కాని ఈనాడు ఏ ఒక్క పథకం చేసే పరిస్థితులలో లేనప్పుడు ఇటువంటి ఆలోచన వస్తుంది. ఈ ప్రభుత్వం ఏవిధంగా ఉందంటే- గౌరవనీయులైన రోశయ్యగారు బ్రహ్మాండంగా ఉందంటారు. నేను స్వయంగా మార్కెట్‌కు పోయాను. శ్రీ రోశయ్యగారి లాంటి చతురత కలిగినటువంటి కార్యదక్షత కలిగినటువంటి ఒక వ్యవసాయదారుడు అక్కడ ఉన్నాడు. నేను ఒక గేదెను కొనుక్కోవాలని అనుకున్నాను. అక్కడ ఒక గేదె ఉంది. ఆ గేదెకు ఒక గేదె దూడ ఉంది. దీనిధర ఎంత అంటే శ్రీ రోశయ్య గారిలాంటి చతురత కలిగిన అతను ఆ గేదె, గేదె దూడకు కలిపి 5వేల రూపాయలు అన్నాడు. ఆ గేదె పాలు ఇస్తుంది, మళ్ళీ దూడలను కంటుంది. ఇంకొక గేదె ఉంది. ఆ గేదెకు దూడ లేదు, మళ్ళీ దూడలను పెట్టే అవకాశం లేదు. అది ఎప్పుడూ పాలు ఇవ్వదు దాని ధర ఎంత అంటే 10 వేల రూపాయలు అన్నాడు. పాలు ఇచ్చే గేదెకు 5 వేల రూపాయలు, పాలు ఇవ్వని గేదెకు 10 వేల రూపాయలు ఏమిటని అంటే వీరేమంటారు- దాని క్యారెక్టరు మంచిదని అంటారు. దాని క్యారెక్టరు మంచిది కనుక దాని ధర ఎక్కువ అన్నాడు. ఈనాడు ప్రభుత్వ ఉంది. అయ్యా, ఈ ప్రభుత్వానికి ఎందుకు పన్ను కట్టాలి, ఈ రాష్ట్రంలో ఈ ప్రభుత్వం ఎందుకు కొనసాగాలి అంటే మా ప్రభుత్వం మంచిది, శ్రీ కోట్ల విజయభాస్కర రెడ్డిగారు బ్రహ్మాండంగా వచ్చారు. మేము ఢిల్లీనుంచి తెప్పించు కున్నాం ముఖ్యమంత్రిగా, వారు ఏదో మహిమచేసి ఏదో చేస్తారు, అని వారి క్యారెక్టర్ గురించి చెప్పడమే కాని...

(నవ్వులు)

శ్రీ కె. రోశయ్య :- అసలు అన్నింటికన్నా ఆశ్చర్యమైనది ఏమిటంటే - గేదెలు, దూడలు మార్కెట్లో ఎక్కడ అమ్ముతారో తెలియదు కాని సంతలో దొరుకుతాయి; కూరగాయల మార్కెట్లో, చిల్లర దుకాణా మార్కెట్లో ఎక్కడ దొరుకుతాయి ? బి.జె.పి. వాళ్ళు ఇక్కడ కాదు, ఎక్కడైనా ఏ రాష్ట్రంలో అయినా పొరపాటున వస్తే గేదెలను కేసులలో పెట్టి అమ్ముదురుగాని, ఇక్కడెక్కగా అమ్మడం లేదు.

(నవ్వులు)

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు :- అధ్యక్షా, ఈ రాష్ట్రంలో బడుగు వర్గాలకు కిలో రెండు రూపాయలు బియ్యం పథకం కాని గృహ నిర్మాణ పథకం కాని చాలా అవసరం. ముఖ్యమంత్రిగారు ఏలూరు సదస్సులో చెప్పారు. అది సరైన విషయం. 8 వేల రూపాయలకు ఇల్లు కాదు. పట్టణాలలో 12 వేల రూపాయల చొప్పున ఇంటికి ఇస్తున్నారు. 8 వేలకు బదులు 12 వేలు, 12 వేలకు బదులు 16 వేలుగా చేయవలసిన అవసరం ఉంది. వారు కేవలం ఏలూరులో చెప్పారు. రిజర్వేషన్స్ గురించి కూడా వారు ఏలూరులో చెప్పారు. కాని అది గవర్నరుగారి ప్రసంగంలో లేదు. అది ముఖ్యమంత్రిగారు తమ సమాధానంలో చిటితే మేము హర్షిస్తాము. అది ఈనాడు రాష్ట్రంలో అది ప్రధానమైన అంశం రెండు రూపాయలు కిలో బియ్యాన్ని 3-50 పైసలు చేసినప్పుడు మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్ధనరెడ్డిగారు తమ బడ్జెటు ప్రత్యేకమైన బడ్జెటు అని అన్నారు. ప్రతి శాసనసభ నియోజక వర్గంలో 50 లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నాము, రెండు రూపాయల కిలో బియ్యం ధర ఎక్కువ చేస్తున్నాము, కనుక ఈ 50 లక్షలు దానికి ఉపయోగిస్తామని చెప్పారు. దాదాపు 147 కోట్లు ఇంతవరకు ఖర్చు చేయకుండా ఇప్పుడిప్పుడు ఖర్చు చేస్తున్నారు. ఇంతటి ఆర్థిక సంక్షోభ పరిస్థితిలో ఈనాడు ఈ రాష్ట్రం ఉంది. గవర్నరుగారి ప్రసంగంలో ఏమీ చెప్పలేదు. ఆయనకు ప్రజా ప్రతినిధులమీద కోపం ఉండి ఉండవచ్చు. ఎందుకంటే చాలి మంది డెకాయిట్స్, చాలామంది నేర ప్రవృత్తిగల వారు బ్రోకర్స్ are being elected as Legislators అని కామెంటు చేసినటువంటి గవర్నరుగారికి కోపం ఉండి చేస్తే చేయ వచ్చు కాని ప్రభుత్వం వారికి ఏవిధంగా ఎడ్వయిజ్ ఇచ్చింది అనే విషయం ఏమైనా కావచ్చు ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్నటువంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నేను గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే పరిస్థితులలో లేనని చెబుతున్నాను. అధ్యక్షా, మీరు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు మాత్రం నా హృదయ పూర్వకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

شری سید سجاد : ۔ گورنر کے خطبہ کے اندر حکومت کی جو ناکامیاں ہیں وہ ایوان میں ظاہر ہوچکی ہیں ۔ حکومت کی کوئی بھی کسی بھی قسم کی کامیابی کا ذکر نہیں ہے ۔ صرف ناکامیوں کے دھبے ہی زیادہ ہیں ۔ برقی کی پیداوار اور آبپاشی پروجکٹس پر ہزارہا کروڑوں روپئے مختص کرنے کا دعویٰ بالکل کھوکھلا ہے ۔ سارے آندھرا پردیش میں برقی کی کٹوتی کردی گئی ۔ بالخصوص [illegible] میں بھی لائٹ کی کٹوتی کردی گئی یہ ایک زندہ مثال موجود ہے ۔ آندھرا پردیش میں بالخصوص چیف منسٹر مسٹر وجئے بھاسکر ریڈی صاحب نے شراب پر پابندی نافذ کردی ہے ۔ اسکو تمام سیاسی جماعتیں اور عوام دونوں کی تائید حاصل ہے لیکن کانگریس پارٹی اسکو اپنا الیکشن سلوگن کے طور پر استعمال کررہی ہے ۔ اس شراب بندی پر جو کمیٹیاں بنائی گئی ہیں ان میں ایسے افراد کی شمولیت ضروری ہے جنہوں نے اس تحریک کو چلائی ہے ۔ انہیں غیر ذمہ دار لوگوں کو اس کمیٹی کا ممبر بنایا گیا ہے ۔ بلکہ ایسے افراد کو شامل کرنا چاہیئے جنہوں نے اس مہم کو شروع کیا ہے ۔ ہر چھوٹی اور بڑی اسکیم کو ورلڈ بینک سے قرض لیکر شروع کرنیکا اعلان کیا جاتا ہے ۔ تلنگانہ کے اندر جو پروجکٹس ہیں جیسے سری سیلم ، سری رام ساگر پروجکٹس کیلئے کوئی گنجائش نہیں رکھی گئی ۔ آندھرا میں جو بھی پروجکٹس ہیں وہاں بالخصوص منظوری دے دی جاتی ہے ۔ اور وہاں پر کام بھی ہوتا ہے ۔ تلنگانہ کے پروجکٹس کو بالکل نظرانداز کیا جاتا ہے ۔ تلنگانہ کے کوئی بھی پروجکٹس کیلئے ورلڈ بینک سے قرض لینے کی بات کی جاتی ہے ۔ اگر بھیک نہیں ملتی تو کوئی بھی پروجکٹس پورا نہیں ہوتا ۔ مجلس اتحادالمسلمین کا مطالبہ ہے کہ تلنگانہ کے جو بھی پروجکٹس ہیں اسکے لیئے فنڈ فوری طور پر مختص کیا جائے ۔ شہر حیدرآباد میں عوام کیلئے پینے کا پانی نہیں ہے ۔ اسوقت کی حکومت تلگو دیشم نے کرشنا سے پانی لانے کا وعدہ کی تھی ۔ ڈاکٹر ایم چنا ریڈی صاحب جب چیف منسٹر تھے انھوں نے ایک ایکسپورٹ کمیٹی قائم کی تھی ۔ وہ بھی کرشنا سے پانی لانے کیلئے کہی تھی ۔ سیاسی اختلافات کی وجہ سے چنا ریڈی کو ہٹانے کے بعد مسٹر این جناردھن ریڈی صاحب چیف منسٹر بنے ۔ انھوں نے بھی وعدہ کیا اسکے بعد مسٹر وجئے بھاسکر ریڈی صاحب آئے ۔ شہر حیدرآباد کے پینے کے پانی کیلئے ابھی کوئی بجٹ فراہم نہیں کیا گیا ہے ۔ ۴ کروڑ روپئے ۱۰ کروڑ روپئے سے کوئی بات چلنے والی نہیں ہے بلکہ اس اسکیم کو ۱۰۰۰ کروڑ روپئے کی ضرورت ہے ۔ شہر حیدرآباد میں پینے کے پانی کی قلت دن بہ دن بڑھ رہی ہے ۔ گنڈی پیٹھ اور حمایت ساگر میں پانی نہیں ہے ۔ فوری طور پر شہر حیدرآباد کو پانی سپلائی کرنیکا انتظام کرنا چاہیئے ۔ چیف منسٹر صاحب سے ہمارا مطالبہ ہے کہ شہر حیدرآباد کیلئے پینے کے پانی کا فوری طور پر بندوبست کریں ۔ اقلیتیں بالخصوص مسلمانوں کیلئے گورنر کے خطبہ میں ۲ صفحات کی گنجائش رکھی گئی ۔ الیکشن کے لیئے مسلمانوں کے دل کو بہلایا نہیں جاسکتا ۔ اقلیتی فینانس کارپوریشن کیلئے ایک کروڑ روپئے کی گنجائش رکھی گئی ۔ اقلیتی کمیشن کے لیئے ۶۱ لاکھ روپئے اور اردو اکیڈیمی کے لئے ۳۰ لاکھ روپئے رکھے گئے ۔ اقلیتی فینانس کارپوریشن میں دو کروڑ روپئے رکھے گئے جبکہ آندھرا پردیش میں مسلمانوں کی آبادی ایک کروڑ ہے ۔ اگر یہ مسلمانوں میں تقسیم کیا جائے تو ۲ روپیہ کا حساب پڑتا ہے ۔ اس طریقہ سے مسائل حل نہیں ہوتے ۔ مسلمانوں کے مسائل کو حل کرنے کے وعدے کئے گئے یہ ایک کھوکھلا پن کا ثبوت ہے ۔ ۱۵ نکاتی پروگرام کے تحت کتنے مسلمانوں کو سرکاری ملازمتوں میں ملازمت دیگئی ۔ فائر سرویس اور پولیس میں کتنے مسلمانوں کو بھرتی کیا گیا ۔ اور دوسرے محکموں میں کتنے مسلمانوں کو ملازمتیں فراہم کی گیئں ۔ کہیں بھی مسلمانوں کو ملازمتیں نہیں دی جارہی ہیں ۔ یہ ملازمتوں میں مسلمانوں کا تناسب دن بہ دن گھٹتا جارہا ہے ۔ مائناریٹیز فینانس کارپوریشن کو ۲۰ کروڑ روپئے اردو اکیڈیمی کے لئے ایک کروڑ روپئے رکھے جائیں ۔ فینانس کارپوریشن کو دو کروڑ روپئے دیئے گئے اگر یہ پیسہ آندھرا پردیش کے مسلمانوں میں تقسیم کیا جائے تو ہر ایک کو دو روپئے آتے ہیں ۔ یہ چیزیں صرف اخبارات کی زینت بنی ہوئی ہیں ۔ وقف بورڈ کے اندر کروڑہا روپیوں کی جائیداد تباہ و برباد ہورہی

ہے ۔ گورنمنٹ وقف بورڈ کو عاملانہ اختیارات دینے کیلئے ایک قانون بنانے کا وعدہ کی تھی ۔ اسکو ابھی تک پورا نہیں کیا گیا ۔ چیف منسٹر نے ابھی کے ایک ایلور کی میٹنگ میں انھوں نے اعلان کیا کہ ایس سی ، ایس ٹی اور بی سی کیلئے ۳۴ فیصد ریزرویشن دینے کا اعلان کیا اب پنچایت راج ، بلدیہ کے الیکشن ہونے والے ہیں ان میں مائنارٹیز بالخصوص مسلمانوں کے لئے کوئی ریزرویشن کا اعلان کرتے جائینگے تو کوئی بھی مسلمان پنچایت راج اور بلدیہ کے الیکشن میں منتخب نہیں ہوسکیگا ۔ سراسر مسلمانوں کے ساتھ ناانصافی ہوگی ۔ کانگریس پارٹی پچھلے الیکشن میں صرف ۴ فیصد ووٹوں کی طرف سے اقتدار حاصل کی ہے ۔ مسلمانوں کے مسائل کو حکومت پس پشت ڈالنا چاہتی ہے ۔ اب الیکشن کے لئے ۸ مہینہ باقی ہے ، ہم بھی کانگریس کو سبق سکھادینگے جس طریقہ سے تلگودیشم کو سکھائے ہیں اسی طریقہ سے کانگریس کو بھی سکھادینگے ۔ اب مسلمان خاموش نہیں بیٹھنے والے ہیں ۔ اقلیتوں کی طرف سے آپ نے ایک منسٹر کو بنادیا ہے ۔ وہ بھی اقلیتوں کی فلاح و بہبود کیلئے ۔ وہ مسلمانوں کے مسائل کو حل کرنیکا اختیار نہیں رکھ سکتا انھیں کوئی اختیارات حاصل نہیں ہیں ۔ یہ صرف اخبارات کی زینت بنی ہوئی ہے ۔ چیف منسٹر صاحب جتنے بھی اعلانات کرتے ہیں آسمیں سے کوئی بھی مسئلہ حل نہیں ہوتا ۔ میں حکومت سے مطالبہ کرتا ہوں کہ وہ مسلمانوں کے مسائل کو حل کرنیکے لئے اقلیتی نمائندوں کو بلایا جائے ۔ ہمارے کئی مسائل ہیں ہمارے معاشی مسائل ہیں ۔ ہمارے تعلیمی مسائل ہیں ۔ اردو میڈیم اسکولس کیلئے بلڈنگ نہیں ہیں بچوں کو بیٹھنے کیلئے کرسیاں نہیں ہیں ۔ وہاں پر برابر ٹیچرس نہیں ہیں ۔ ہمارے نوجوانوں کو تعلیم نہیں مل رہی ہے ۔ ہمارے نوجوانوں کو ملازمتیں نہیں مل رہی ہیں ۔ ہم وزیر تعلیم سے نہیں مل سکتے ۔ ہمارے ساتھ ایک مذاق ہورہا ہے ۔ انھوں نے باربار اعلان کرتے ہیں کہ اردو ٹیچرس کے تقررات کئے جائینگے لیکن تقررات نہیں ہورہے ہیں ۔ ہم لوگ چیف منسٹر صاحب سے مل سکتے ہیں لیکن وزیر تعلیم سے ملنا مشکل ہے ۔ سب پہلے ان کے پی اے کو بتلانا پڑتا ہے ۔ یہ تو حالت وزیر تعلیم کی ہوگئی ہے ۔ اولڈ سٹی کی ترقی کیلئے کچھ کرنا چاہئیے ۔ بالخصوص اولڈ سٹی میں مسلمان زیادہ تعداد میں رہتے ہیں ۔ قلی قطب شاہ کو ۱۰۰ کروڑ روپئے دئیے جانے چاہئیے ۔ پرانا شہر کو بھی نئے شہر کے مماثل رکھنا چاہئیے ۔ وزیر فینانس نے ۲۰ کروڑ روپئے دینے کا اعلان کیا اس میں سے ۴۰ فیصد اولڈ سٹی میں خرچ کرنیکا وعدہ کیا گیا اور ۶۰ فیصد نئی سٹی میں خرچ کرنیکا اعلان کیا گیا ۔ لیکن اس پر ابھی تک کوئی عمل نہیں ہوا ۔ پرانے شہر کے کئی مسائل ہیں ۔ قلی قطب شاہ اربن ڈیولپمنٹ کے چیرمن ہمارے چیف منسٹر صاحب ہی ہیں انھوں نے آجتک ایک میٹنگ بھی نہیں بلوائی ہے ۔ فینانس کارپوریشن کو ۲۰ کروڑ روپئے اور اردو اکیڈیمی کو ایک کروڑ روپئے دینے کا اعلان کریں ۔ اس اکیڈیمی میں ایسے لوگوں کو لاکر بٹھا دیا گیا ہے جو اقلیتوں کے مسائل سے واقف ہی نہیں ہیں ۔ وہاں پر حقیقی اقلیتی نمائندوں کو رکھا جائے ۔

مسٹر ڈپٹی اسپیکر :۔ گھنٹی .....

شری ابراھیم بن عبداللہ مسقطی :۔ ابھی دو منٹ بولنے دیجئیے ۔

شری سید سجاد :۔ ھاؤزنگ اسکیم میں مکانات اور زمینات الاٹ کررہے ہیں ۔ آسمیں مسلمانوں کو کوئی بھی مکان اور زمینات نہیں دیئے جارہے ہیں ۔ بنکوں سے مسلمانوں کو کوئی قرضہ نہیں مل رہا ہے ۔ بنک والے دو ہزار روپئے تین ہزار روپئے قرض دے رہے ہیں اس سے صرف موز کی بنڈی میوہ وغیرہ کی بنڈی لگاکر کاروبار کرسکتے ہیں کوئی بڑے کاروبار نہیں کرسکتے ۔
آندھرا پردیش میں لا اینڈ آرڈر بہت ہی خراب ہے ۔ ایرہ گڈہ کے اندر ایک ۶ سالہ لڑکی کا قتل ہوتا ہے تو وہاں کے مسلمان نوجوان لڑکوں کو پکڑ کر ان کے خلاف ٹاڑا لگایا جاتا ہے ۔ ای ایس آئی کے نام پر کئی مسلم لڑکوں کو پکڑا جارہا ہے ۔ انھیں پریشان کیا جارہا ہے ۔ میں چیف منسٹر صاحب سے مطالبہ کرتا ہوں کہ ایسے فرقہ پرست پولیس آفیسرس کے خلاف کارروائی کریں ۔ صنعت نگر میں ایک معصوم کا قتل ہوتا ہے تو وہاں پر کسی کو گرفتار نہیں کرتے جبکہ ہم نام بھی دیتے ہیں تو پولیس انھیں گرفتار نہیں کرتی ہے ۔ ہم لوگ انصاف کرنے

2.8 18 ఫిబ్రవరి, 1994

గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాద తీర్మానముపై చర్చ·

رہینگے۔ اب الیکشن صرف ۸ مہینہ رہ گیا ہے۔ ہم بتلائیں گے کہ اقلیتیں کیا کر سکتے ہیں۔ ہم یہاں پر ایک انقلاب لائینگے۔ ہم خاموش بیٹھنے والے نہیں ہیں۔ کانگریس حکومت مائناریٹیز کیلئے کچھ کرنا نہیں چاہتی۔ صرف اخبارات میں بیانات دیتی ہے۔ یہ صرف خیانت کی زندہ مثال ہو رہی ہے۔ آپ بی سی کیلئے ۴۴ فیصد ریزرویشن دینا چاہتے ہیں لیکن مسلمانوں کیلئے کوئی ریزرویشن نہیں دے رہے ہیں۔ مسلمان بھی بہت بیک ورڈ ہیں۔ ہم معاشی اعتبار سے بیک ورڈ ہیں تعلیمی اعتبار سے بیک ورڈ ہیں۔ ہمارے کئی مسائل ہیں جنکی وضاحت ضروری تھی لیکن وقت کی کمی کی وجہ سے میں اقلیتوں کے سارے مسائل کو پیش نہیں کر سکا۔ آئندہ باقی مسائل کو پیش کرنے کی کوشش کرونگا۔ مجھے آپ نے جو وقت دیا اسکا شکریہ ادا کرتا ہوں۔

12-30 మ· శ్రీ యం· ఓంకార్ – అధ్యక్షా, గవర్నరు ప్రసంగం గురించి నా సూచన ఏమిటంటే – బడ్జెట్ స్పీచ్ యింత లెంగ్తీగా ఉండకూడదు గవర్నరుగారి ప్రసంగంలో ప్రభుత్వ పాలసీ విధానాలు గురించి తెలియచేయాలి ఈ విషయాన్ని ప్రభుత్వము దృష్టిలో ఉంచుకుని పునరాలోచన చేయాలని కోరుతున్నాను గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలియచేయడం లేదు· విచారం తెలియచేస్తున్నాను· ఎడ్మినిస్ట్రేషను విషయం తీసుకుంటే కొంతమంది ఉద్యోగస్తులు ఉదయం నుంచి సాయంత్రము వరకు పని చేస్తూనే ఉంటారు – కొంతమంది ఉద్యోగుల విషయం తీసుకుంటే - పని చేసే విధానం తీసుకుంటే లంచాలు, రాజకీయం, అసమర్థత తగిలి పరిపాలన చిన్నా భిన్నము అవుతున్నది· దానిని సరిదిద్దాలి· విజిలెన్సు సెల్స్ బిజినెస్ సెల్స్‌గా మారిపోతున్నవి ప్రభుత్వ యంత్రాంగం ప్రజలకు దూరము అవుతున్నది ట్రైబుల్స్ విషయంలో ముఖ్యమంత్రిగారికి ఒక విషయం మనవి చేయదలచుకుంటున్నాను· రాష్ట్రములో ట్రైబుల్స్ విషయంలో వెనుకబడిన వారు యింకా వెనుకబడిపోతూనే ఉన్నారు· కొండలలో ఉండే కొండజాతులు ఈ రోజున నాశనము అవుతున్నాయి· కోయవారు, గోండ్లు మాయమైపోతున్నారు· చిన్న చేపను పెద్ద చేప మింగినట్లుగా – అటవీ కొండ జాతులు వారు నామ రూపాలు లేకుండా పోతున్నారు· ట్రైబల్స్ విషయంలో ప్రత్యేకంగా ట్రైబల్స్‌కు ప్రాంతీయ స్వపరిపాలన యివ్వండి· యివ్వకపోతే లాభం లేదు· బి·సి·లను వర్గీకరించినట్లుగా యస్·టీ·లను కూడా ఎ·బి·సి· క్రింద విభజించాలని కోరుతున్నాను· కొండజాతులు, అటవీ జాతులు, ప్లెయిన్ ఏరియాలలో ఉండేవారిని ఈ మూడింటిని ఎ·బి·సి· క్రింద విభజించండి· కేబినెట్ వారు నిర్ణయము తీసుకున్నారని విన్నాను· అప్పుడే ఎ·బి·సి· క్రింద విభజించడానికి వీలు లేదని సంతకాలు సేకరణ మొదలైందని మనవి చేస్తున్నాను· ఈ సూచన మీద ప్రభుత్వము వెంటనే స్పందించాలని తక్షణమే అందుకు తగిన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను· యిక శాంతిభద్రతల విషయానికి వస్తే – శాంతిభద్రతలు మూడు భాగాలుగా విభజించి చూడండి·

(సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

ఈరోజున పీపుల్స్‌వార్ గ్రూప్ వారి యొక్క హింసా రాజకీయాలు, వారి యొక్క టెర్రరిజమ్ అనేది చాలా తీవ్ర స్థాయిలో ఉన్నది కాని ప్రభుత్వం కుంభకర్ణుడిలా నిద్రపోతూ ఉంటె 'తెలంగాణా జిల్లాల్లో చాలా ప్రాంతాలలో అసలు పరిపాలన మీకు లేదు. మీ రిట్ ఎక్కడ ఏమీ చారడం లేదు. ఉద్యోగస్థులు అంతా కూడా వారిని బిక్కుమోగడుకొని బతకవలసి వస్తోంది. పైగా నో కాల్ సరెండర్ పాలసీ, మీరు వారికి అందించేది ఎన్ని ప్రోత్సాహాలు చేసినా లక్షల రూపాయలు వారికి ఇనాము ఇవ్వడం, పునరావాస సౌకర్యం కల్పించడం, మళ్లీ విశ్రాంతి తీసుకొని నాలుగు రోజులు పోయాక దళాల్లో చేరడం వాళ్లు 10 మందిని చంపడం దానికి దారితీసింది తప్ప ఈ ఉద్యమం కొంపడానికి కాని లేక ప్రజలను విలువ చేయడం కాని ఇది కాదు. ఆ విషయములో ఏదైనాసరే ఉంటే మీ విధానములో మార్పు రావాలి. దానికి గాను టెర్రరిజమును అరికట్టడానికి పోలీసు వ్యవస్థ ఎలా చక్కబరచుకోవాలి, అది చూడండి. అదే విధముగా సోషియో ఎకనామిక్ కండిషన్స్‌తో ముడిపడి ఉంది. కనుక మీ ప్రభుత్వం యొక్క మిగిలిన డిపార్ట్‌మెంట్స్, పోలీసు డిపార్ట్‌మెంట్ మధ్య సమన్వయం, సహకారం లేకుండా ఇది అంతా పోలీసుల మీదకే వదిలేసి మీరు చేసే ఇది అయ్యే పని కాదు. మూడవది, అసలు ప్రజలను వారికి వ్యతిరేకముగా మీరు సమీకరించుకోవడానికి రాజకీయ పార్టీ పరిపాలనలో ఉన్నప్పుడు మీ పార్టీ వారు ప్రజలలోకి వెళ్లి వారి హింసా రాజకీయాలను బట్టబయలు చేసి ప్రభుత్వానికి అనుకూలంగా మార్చుకోవలసిన బాధ్యతను చేపట్టవలసి ఉంటుంది కాని దానికి విరుద్ధముగా మీ పార్టీ వారే వారికి రక్షణ కల్పిస్తూ వస్తున్నారు. ప్రభుత్వం వేరు, ప్రభుత్వాన్ని పరిపాలించే పార్టీ వేరు, రెండు విధానాలుగా తూర్పు, పడమరయిగా ఉంటున్నాయి. ఇది సవరించుకోవలసిన అవసరం ఉందని చెపుతున్నాను. రెండవది, ప్రతిపక్షాల మీద దాడులు అనేది వరుసగా జరుగుతూ ఉన్నాయి. చాలా తీవ్రమైన స్థాయిలో జరుగుతున్నాయి. ఘటనలు చెప్పడానికి టైమ్ లేదు. ఇది ఒక రాయలసీమలోనే కాదు, రాష్ట్ర మంతాటా జరుగుతూ ఉన్నాయి. ఇది కూడా మార్చుకోకపోతే మంచిది కాదు. మూడవది, పోలీసుల దురాగతాల విషయములో నిజాయితీ కలిగిన పోలీసు అధికారులు డ్యూటీకి కట్టుబడి ఉంటూ పనిచేసే వారు, త్యాగం చేసే వారు, ప్రాణాలు కూడా ఇస్తున్న వారు ఉన్నారు. కాని అదే సమయములో అధిక భాగం వారికి లంచాలు తప్పితే ఇంకోటి లేదు. ప్రజలు, ప్రజా సమస్యలు అంటే వారికి పట్టింపు లేదు. మానము, మర్యాద అంతకంటె లేదు. పైగా శాంతియుతంగా ఉద్యమాలు నడిపేటప్పుడు ఉద్యమకారుల మీద దాడులు – ఈ మధ్యనే కరీంనగర్ జిల్లాలో జరిగిన సంఘటన మీద 'ఆంధ్రప్రభ' వారు ఒక సంపాదకీయం వ్రాశారు. ఈ సంపాదకీయంలో ఉన్న దానిని బట్టి చూస్తే చాలా బాధ కలుగుతోంది. అసలు మానవ నాగరిక సమాజములో ఉన్నామా అనాగరిక సమాజములో ఉన్నామా? ఏ వ్యక్తి అయినా ఏదైనా పొరపాటు చేస్తే చట్టప్రకారం

శిక్షించండి. అది వేరే సంగతి కాని, ప్రగతిశీల మహిళా సంఘం వారు, రైతు కూలీ సంఘం వారు, అదే విధంగా ఇతర ప్రజా సంఘాలు, కార్మిక సంఘాల వారు ఒక సదస్సు జరుపుతూ ఉంటే ఆ సదస్సుకి పర్మిషన్ ఇవ్వలేదు. బహిరంగసభకు పర్మిషన్ ఇవ్వలేదు. పోనీసదస్సు ఒక హాలులో మీటింగు పెట్టుకుంటే ఆ మీటింగును కూడా నిరోధించవలసిన పని ఏమి ఉంది? సరే, నిరోధించారు, దౌర్జన్యం చేశారు. అది మంచిది కాదని అసమ్మతిని ఒక నిశ్శబ్ద రూపంలో ప్రదర్శించడానికి బయలు దేరిన మహిళలను వారి స్థనాలను పిసకడం నిగపట్టి గుంజడం, వేరలు చింపెయ్యడం, చాలా అనమానకరంగా మర్మాయవాల మీద తన్నడం, ఈ రకమైన అవమానాలు, ఇది నాగరిక ప్రపంచం సహించుతుందా? చివరకు విలేఖరులను తన్నారు, తలలు పగలకొట్టారు, వారి కెమేరాలు పగలకొట్టారు. పైగా చివరకు పత్రిక ఒక మాట వ్రాయవలసి వచ్చింది. నా అటువంటి వాడు తలకాయ వంచుకోవలసిన గతి పడుతూ ఉంది. "ఇంతటి ఘాతుకాలు నిర్నిరోధంగా నిరంతరం అలా సాగిపోతూ ఉంటే, ఇప్పుడు కరీంనగర్‌లో మరొకటి ఆ జాబితాలో చేరిపోతే రకరకాల పార్టీల మహాప్రతినిధులు యావన్మందీ ఏమిచేస్తున్నారు అని ప్రశ్నించవలసివస్తున్నది." ముఖ్యమంత్రి గారు ఈ ప్రశ్నకు మరి జవాబు చెప్పవలసి ఉంది. "అసలు కరీంనగర్ ప్రాంతీయులైన ప్రజాప్రతినిధులు లేవరేమి? కదలరేమి? నోరువిప్పరేమి? భద్రతా భయం పీడిస్తున్నదా? విసిగి వేసారి మరోదారి లేక అసెంబ్లీని, అంతటి దారుణం జరిగిన కరీంనగర్ జిల్లాలో జరిగే ప్రభుత్వ కార్యక్రమాలను బహిష్కరించాలన్న ఆలోచన జర్నలిస్టు మస్తిష్కాలకు కలిగితే అది తుప్పు అనగలిగేవారెవరు?" ఈ తీవ్రమైన పరిస్థితి ఏదయితే ఉందో ఇది రాష్ట్రములో ఉన్నప్పుడు ఇక దానికి అంతకన్నా ఎక్కువగా వివరించవలసిన పనిలేదు. చాలా ప్రమాదకరమైన పరిణామాలు ఉన్నాయి. ఇది మీరు సవరించుకోకుండా ఆత్మసమర్థన చేసుకుంటే అది మీకే నష్టం. ఆర్థిక పటిష్టతకు వచ్చేటప్పటికి ఒక మాట చెప్పాలి. సర్వవాధిక సంక్షోభములో దిగబడిపోతూ ఉన్నాము. విదేశాల మీద ఆధారపడే పరాధీనత బాగా పెరుగుతూ ఉంది. స్వయంపోషకం అనే దానిని నగుబొట్లపాలు చేశారు. బలహీనవర్గాల ఇళ్ళ విషయములో మీరు ఇచ్చే డబ్బు సరిపోదు. ఇప్పుడు ఇచ్చేదానికి పక్కా ఇళ్ళకు రెట్టింపు చేయండి. రు.8 వేల రు. 16 వేలు చేయండి. అదే విధంగా సెమీ పక్కా ఇళ్ళకు రు.4 వేలు ఇస్తున్నారు. ఆ రు.4 వేలను రు.8 వేలవరకు చేయండి. ప్రభుత్వం యొక్క చదువులు, ప్రభుత్వ ఆసుపత్రులు ఇవి రెండు నగుబొట్ల పనిగా ప్రజల ముందు ఉన్నాయి. ప్రజలకు ఏ రకంగా కూడా సహాయపడేటటువంటి స్థితిలో లేనటువంటి పరిస్థితికి దిగజారిపోతూ ఉన్నాయి. వీటిని మీరు చక్కదిద్దకపోతే పేదలకు న్యాయం జరగదు, వారికి చదువు రాదు బడులలో, హాస్పిటల్స్‌లో మందులు రావు. ఇక చివరగా ఒక మాట ఈరోజున కంట్రాక్టర్స్ యొక్క బెడద మొత్తం మన కజానానే కాదు రాష్ట్రము మొత్తంగా మింగే విధంగా ప్రమాదకరంగా పరిణమిస్తూ ఉంది. వారిది ఒక రింగ్‌గా ఏర్పడింది. ప్రభుత్వ కార్యాలయాలు చాలా ఉన్నాయి. ప్రభుత్వం వర్క్స్ కూడా చాలా ఉన్నాయి. వాటి అన్నిటి విషయములో ప్రైవేటు కంట్రాక్టర్స్ రింగ్‌ను బ్రద్దలు చేయడానికి ప్రభుత్వం వైపు నుంచి ఇదివరకు కనస్ట్రక్షన్ కార్పొరేషన్ లాంటిది మీరు పేరు ఏదైనా పెట్టండి కాని అటువంటిది ఒకటి లేకపోతే కోట్లానుకోట్లు వారికి ఇచ్చి మనము మొత్తం మునగవలసి వస్తుంది. ఈ సమయం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు.

*శ్రీ డి. కిరణ కుమార్:- (అచ్చంపేట) అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగం ఈ రాష్ట్రాభివృద్ధికి, ఈ రాష్ట్ర ప్రజల యొక్క సర్వతోముఖాభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలను తీసుకొని రావడానికి ప్రయత్నించింది. అనే [illegible]ములో ఒక సమసమాజాన్ని స్థాపించడానికి మరి సామాజిక న్యాయం కల్పించడా[illegible] [illegible]యాలలో ఈ కార్యక్రమం ఉందని చెప్పినందుకు వారికి ధన్యవాదాలు తెలప[illegible] అవసరం ఉంది. ముఖ్యంగా ఈ సందర్భముగా ఈ ప్రసంగం విషయాన్ని గురించి ఒక రెండు మాటలు గవర్నరుగారి విషయములో, అలాగే మన ముఖ్యమంత్రి శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డి గారి విషయములో కూడా చెప్పవలసిన అవసరం ఉంది. అధ్యక్షా, గవర్నరుగారు గాంధేయవాది. అంతేకాదు, గాంధేయ సిద్ధాంతాన్ని ఇంకా కొంచెం ముందుకు తీసుకువెళ్లి స్పీడ్‌గా అమలుచేయడానికి కావలసిన కార్యక్రమం వేయాలని వారు వయస్సులో ఉన్నప్పుడు సోషలిస్టుగా కూడా మారడం జరిగింది. అది ఒక విధంగా చెప్పాలంటే ఆయన స్టేట్స్‌మన్. మన ముఖ్యమంతి విజయభాస్కరరెడ్డిగారు స్టేట్స్‌మెన్. ఈ ప్రసంగం చూసిన తరువాత ప్రభుత్వ విధానాన్ని స్పష్టముగా అమలుపరచి ఈ రాష్ట్రాన్ని ఈ రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి జరగడానికి, సమసమాజాన్ని స్థాపించడానికి కావలసిన కార్యక్రమాలు దీనిలో ఉన్నాయన్న విషయం ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను. నేను స్టేట్స్‌మన్ అంటున్నాను అంటే స్టేట్స్‌మన్‌కి పొలిటీషియన్‌కి అక్కడ కొంత భేదం ఉందన్న విషయం మీ ముందు మనవి చేస్తున్నాను. పొలిటీషియన్ ఎప్పుడూ నెక్స్ట్ ఎలక్షన్ గురించి ఆలోచన చేస్తాడు, స్టేట్స్‌మన్ ఎప్పుడూ కూడా నెక్స్ట్ జనరేషన్ గురించి ఆలోచన చేస్తాడు. కాబట్టి నెక్స్ట్ జనరేషన్‌కు కావలసిన కార్యక్రమాలు ఇందులో ఉన్నాయన్న విషయం ఈ సంర్భముగా మీ అందరికి మనవి చేస్తున్నాను. ఒక్క మాటలో చెప్పాలంటే 20 సూత్రాల కార్యక్రమం ఈ దేశములో సమసమాజాన్ని స్థాపించడానికి సామాజిక న్యాయం తీసుకురావడానికి, అంతేకాదు ఆర్థిక సమానత్వం తీసుకురావడానికి భారత దేశములో కొండల్లో, కోనల్లో ఉండేటటువంటి వారిని, సమాజములో ఎక్స్‌ప్లాయిట్ కాబడుతున్న వారిని ముందుకు తీసుకురావడానికి 20 సూత్రాల కార్యక్రమాన్ని శ్రీమతి ఇందిరా గాంధీగారు పెట్టిన విషయము మనము చూసినట్లయితే భారత దేశములో మొదటగా ఉండి ఈ కార్యక్రమం మన ప్రభుత్వం అములుచేస్తున్నది. దీని ద్వారా ఈ రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి జరుగుతూ ఉంది. అంతేకాదు, ఈ వేళ సంక్షేమ కార్యక్రమాలు తీసుకున్నప్పుడు మనము స్వాతంత్ర్యం రాకముందు కూడా ఈ దేశములో స్వాతంత్ర్య సమరం జరిగినప్పుడు కూడా భూస్వాములు భుములు, జమిందారుల భూముల, జాగీర్‌దారుల భూములు అందరికి పంచి ఇచ్చే కార్యక్రమం చేపట్టి ఈవేళ భూసంస్కరణలు తీసుకొని రావడానికి ప్రయత్నం చేశారు. ఆ పయత్నం చేయడముతోపాటు అనేక ఇబ్బందులు ఉన్నా, కోర్టులపాలైనా అనేక కార్యక్రమాలు జరుగుతూ ఉన్నా ఈవేళ భారతదేశములో మనము ముందంజలో ఉన్నాము. లెక్కలను బట్టి మరి చూసినట్లయితే ఈవేళ దీనికి కారణం ఇంకోటి ఉంది. ఈ విధానాన్ని సోషలిస్టు సమాజ తరహాలో మనము పైకి తీసుకుపోవడానికి సంక్షేమ రాష్ట్రాన్ని నిర్మించడానికి అనేక కార్యక్రమాలు జరుగుతూ ఉండె. ముఖ్యంగా కొంత మన దగ్గర అడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్స్ లేకపోవడం వల్ల, శ్రీమతి ఇందిరాగాంధీగారి 20 సూత్రాల కార్యక్రమం చేపట్టినప్పుడు

---

* An asterisk before the name indicates confirmation by the member.

ఒక ¦ ! ఇ చెప్పింది. మనము ఎప్పుడో వలన విధానములో ఉండే బ్యూరోక్రసీ ఏదయితే ఉంటే మిటెడ్ అడ్మినిస్ట్రేషన్ లేని పరిస్థితి దేశములో ఉంటే కమిటెడ్ జుడీషియర్ లేని పరిస్థితి ఈ దేశములో ఉంటే సరిపోదు. దీనిని కొంత ముందుకు తీసుకుపోవలసిన
2-50 అవసరం ఉంది. దానిని కొంత ముందుకు తీసుకుపోవలసిన అవసరం ఉంది దీనిని అధిగమించడానికి కొంత ముందుకుపోవలసిన అవసరం ఉందని కూడా మనవిచేస్తున్నాను.

అంతేకాదు, ఈనాడు స్త్రీలు మద్యపాన నిషేధాన్ని అమలుచేయాలని ఉద్యమాలు నడిపారు. అందుకు మన ప్రభుత్వం స్పందించి మద్యపాన నిషేధాన్ని అమలుచేయడానికి గట్టి ప్రయత్నంచేసింది. ఇక ఈనాడు రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉందన్న మాట నిజమే. అయితే ఇది కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన తప్పువల్ల కాదు, అంతకుముందు ఉన్నవాడు చేసిన తప్పువల్ల ఇట్లా జరిగింది. ఎవరో మీసాలోడు చేసిపోతే గడ్డంవాడిని పట్టుకొన్నట్లుగా ఉంది మన పరిస్థితి. ఇంతకుముందు అటు కేంద్రంలోగానీ, ఇటు రాష్ట్రంలోగానీ గతంలో ఉన్న ప్రభుత్వాలు చేసిన కొన్ని కార్యక్రమాలవల్ల మనం కొంత ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నామన్న విషయం మనం ఆలోచించవలసిన అవసరం ఉంది. సారాను నిషేధించిన తరువాత నిషేధాన్ని పకడ్బందీగా అమలు చేయడానికి ప్రభుత్వం కార్యక్రమాన్ని మొదలుపెట్టింది. ఏదో ఉద్యమాలు చేశారు కాబట్టి సారాను నిషేధించామని కాదు, దీని వెనకాల ఒక ఉదాత్తమైన కార్యక్రమం ఉంది. సారా త్రాగడంవల్ల సమాజంలో అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయి, సామాజిక సంక్షోభం ఏర్పడుతున్నది సారావల్ల నియారిచ్ కమ్యూనిటీ హరిజనులు, గిరిజనులు, బలహీనవర్గాలవారిని ఎక్స్‌ప్లాయిట్ చేయడం జరుగుతోంది, ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ కార్యక్రమాల ఫలితాలు పేదవారికి అందడానికి సారాను నిషేధించడం జరిగిందన్న విషయాన్ని మనం అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. ఇకపోతే ఈనాడు స్త్రీలకు రిజర్వేషన్స్ కల్పిస్తున్నాం, వెనుకబడిన తరగతులు, తదితర బలహీన వర్గాలవారికి రిజర్వేషన్స్ కల్పిస్తున్నాం. ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలతోపాటుగా గ్రామాలను గ్రామీణులే పరిపాలించుకోవాలన్న ఆలోచనతో ఈనాడు గ్రామ పంచాయతీలలో కూడా అనేక కార్యక్రమాలను ఏర్పాటుచేయడం జరిగింది.

అధ్యక్షా, రాజ్యాంగానికి నేతృత్వం వహిస్తున్నవారియొక్క ప్రతినిధిగా గవర్నరు ఇక్కడికి వస్తే అపహాస్యం మాదిరి చేశారు. అంతేకాదు, ఈ ప్రభుత్వం అప్పులుచేసి, వెయ్యి కోట్ల రూపాయలు అప్పుతెచ్చి రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలో పడవేస్తుందని అన్నారు. అప్పు తెచ్చేది ఎక్కడలేదు? ఊరికే అప్పు చేయడంలేదుకదా, అనేక కార్యక్రమాలను చేసడుతోంది ప్రభుత్వం. ఇక ఒక్క మాట, ఈ ప్రసంగంలో ఏమీలేదని చెప్పడానికి ప్రతిపక్ష నాయకులైన ఎన్.టి రామారావుగారు చాలా ప్రయత్నం చేశారు ఇక్కడికి రాకుండా, చూడకుండా వారు చేసిన "A blind man is searching for a black cat in a dark room which is not there". అని అన్నట్లు ఉంది.

ఈ రకమైన వ్యాఖ్యలు చేయడం మంచిది కాదు. కాస్త చూడండి, చూసి నిర్మాణాత్మకమైన సూచనలు ఇవ్వండి అని కోరుతున్నాను. మీరు ఏడు సంవత్సరాలు పరిపాలనలో ఉంటే ఒక్క రోజున కూడా ఒక్క రోడ్డుకు కూడా మట్టి వేసిన పాపానపోలేదు....

మిస్టర్ స్పీకర్:- ఇక అవకాశం లేదు....

శ్రీ యం. రఘుమారెడ్డి:- అధ్యక్షా ఎన్.టి.రామారావుగారు గవర్నరు ప్రసంగాన్ని చదవకుండా విమర్శించారన్నారు. వారు చదివే చెప్పారు. గౌరవ సభ్యులు ఈ విధంగా కామెంట్ చేయడం పద్ధతి కాదు, దానిని తొలగించండి....

## 1993 పంచాయతీరాజ్ బిల్లుపై సెలెక్టు కమిటీలో సభ్యుని నియామకం గురించి.

Sri D.K.Samarasimha Reddy:- Sir, I beg to move: "That Sri N.Yethiraja Rao be nominated in the vacancy caused on the resignation of Sri K.Vidyadhara Rao in the Select Committee on the Panchayathi Raj Bill, 1993."

Mr.Speaker:- motion moved Now, the Question is: "That Sri N.Yethiraja Rao be nominated in the vacancy caused on the resignation of Sri K.Vidyadhara Rao in the Select Committee on the Panchayathi Raj Bill, 1993."

(Pause)

The motion was adopted.

## గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం పై చర్చ.

శ్రీ బి.సత్యనారాయణమూర్తి:- అధ్యక్షా, గవర్నరు గారు వివిధ జిల్లాల్లో పర్యటనలుచేస్తూ చెప్పిన మాటలూ, ఇక్కడ ప్రసంగంలో పేర్కొన అంశాలు చూస్తే ప్రసంగం ఎంత వాస్తవ విరుద్ధంగా ఉంది అంటే సామాన్య ప్రజానీకం గవర్నరుగారి ప్రసంగం గురించి హాస్యాస్పదంగా చెప్పుకొనే పరిస్థితి ఈరోజు ఉంది. గవర్నరుగారు జిల్లాలలో పర్యటిస్తూ సారా నిషేధాన్ని కేవలం ప్రచారంకోసమే చేశారు తప్ప ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు, మహిళలు బ్రాందీ షాపులముందు ధర్నాలుచేయండి అని ప్రసంగాలు చేస్తూ ఉన్నారు.

కాని అసెంబ్లీలో చేసిన ప్రసంగంలో సారా నిషేధాన్ని ఒక విజయవంతమైన కార్యక్రమంగా వారు చెప్పారు. అంటే గవర్నరుగారు ఏ ఉద్దేశంతో అసెంబ్లీలో ఆ రకమైన ఉపన్యాసం చేశారో ఆలోచించవలసిన పరిస్థితి. ఇక రెండవది ఏమిటంటే అసెంబ్లీలో రౌడీలు, గూండాలే ఉన్నారని వారు బయట చెప్పడం జరిగింది. కాని ఇక్కడికి వచ్చి ప్రజాస్వామికమైన ఈ అసెంబ్లీకి విలువ వుందని చెప్పడం జరిగింది. అంటే వారి ఉపన్యాసం ఎంత చిత్తశుద్ధితో వుందో మనకు అర్థమవుతోంది. ఇకపోతే ఏ రాష్ట్రమైనా సే ఉత్పత్తిని కోరుతుంది. కాని రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కోరుతున్నది ఏమిటంటే ఉత్పత్తి కాదు, కేవలం లప్పులు కోరుతోంది. ఇందాకా కొందరు చెప్పారు. రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతోందని చెప్పారు. ఈ రాష్ట్రం రెండు వేల కోట్ల రూపాయల అప్పుతో ఉంటే, ఏడేళ్ల పరిపాలన తరువాత మేము 4 వేల కోట్ల రూపాయల అప్పుతో మేము ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీకి అప్పగిస్తే నాలుగేళ్లలోమన అప్పును 4 వేల కోట్ల రూపాయలనుంచి 10 వేల కోట్ల రూపాయలకు పెంచారు. కాని ఈ అప్పుల భారం ఎవరిపై పడుతుంది? ఈ అప్పుల భారమంతా సామాన్య ప్రజానీకంపై పడుతుంది. ఈ అప్పులకు మీరు బాధ్యత వహిస్తారా? కాంగ్రెస్ ప్రభుత్వమే దీనికి బాధ్యత వహించాలని చెపుతున్నాను. ఇక మరొక విషయం ఏమిటంటే ఈనాడు ప్రాజెక్టుగురించి చాలా మంది చెప్పారు. మనం సాధించిన ప్రాజెక్టులేవి అని అడుగుతున్నాను. ఈనాడు కేంద్రంలో అనేక ప్రాజెక్టులు పెండింగులో ఉన్నాయి. మన రాష్ట్రానికి చెందినవారు ప్రధానిగా ఉన్నారు. కాని ఈరోజు పోలవరం ప్రాజెక్టుగురించి ఎవరూ మాట్లాడడం లేదు. ఈరకంగా అనేక ప్రాజెక్టులు పెండింగులో ఉన్నాయి. అలాగే ఈరోజున విద్యుచ్ఛక్తి ఉత్పత్తిని పెంచుతున్నామని అంటున్నారు. ఈ ఐదేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఒక మెగావాటు కూడా విద్యుదుత్పాదన పెరగకపోగా కోత ఎక్కువైంది. మా కాలంలో కేవలం మూడు గంటలు మాత్రం ఇలాంటి పరిస్థితి ఉంటే ఈనాడు 14 గంటలపాటు కోత విధిస్తున్నారు. ఏ శాసనసభ్యుడైనా, అటు అధికార పార్టీకి చెందిన శాసనసభ్యులుగాని, ఇటు ప్రతిపక్షాలకు చెందిన శాసన సభ్యులెనా, గ్రామాలకు పెడితే రైతులు ఎదురుతిరిగే పరిస్థితి ఏర్పడింది. దాని గురించి ఎక్కడా సమాధానం చెప్పలేదు. కాని విద్యుచ్ఛక్తి ఉత్పాదనను పెంచామన్నారు. ఇప్పుడు విశాఖపట్టణం థర్మల్ పవర్ స్టేషన్‌గురించి అనేకసార్లు గొప్పలు చెప్పుకొంటున్నారే, అది ఏ స్టేజీలో ఉందని అడుగుతున్నాను. ఇప్పటికి నిర్మాణ కార్యక్రమం మొదలుపెట్టారా? ఆనాడు రామారావుగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు, కేంద్రంలో రాజీవ్‌గాంధీగారు వున్నప్పుడు తాల్చేరునుంచి బొగ్గును తీసుకురావడానికి, విశాఖపట్టణంలో ప్రభుత్వపరంగా థర్మల్ పవర్ స్టేషన్‌ను నిర్మించడానికి ఆనాడు మేము ఒప్పందం చేయించడం జరిగింది. కానీ ఈ ప్రభుత్వం వచ్చాక దానిని ప్రైవేటు రంగానికి అప్పగిస్తామని చెప్పి, ఇప్పటికీ ఒక రూపం దాల్చకుండా ఇంకా ఎన్నేళ్లకో, వందేళ్లకో మనమంతా నాశనమైపోయి మొత్తం విదేశాల చేతుల్లో పెట్టి ఈ విద్యుదుత్పత్తి చేస్తామని చెపుతున్నారు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని దీనినిబట్టి అర్థమవుతోంది. బీసీల రిజర్వేషన్ గురించి కోర్టుకు పోండి అని సలహా

యిచ్చారు. అంటె యీ ప్రభుత్వంలో వున్న మంత్రివర్గానికి బిసి ఎర్గాల పట్ల చిత్తశుద్ధి లేదని మనకు అర్థమవుతొంది. నిజంగా, బీసిలకు సంబంధించి మంత్రిగారు ప్రకటన చేయడం ముఖ్యమంత్రిగారు ఆయనను అభినంశించవలసి వుంటుంది. ధరల గురించి మాట్లాడతాను. ఉప్పు 10 రూపాయలకు కెజి ఎప్పుడు అమ్మింది అంటె యీ కాంగ్రెసు ప్రభుత్వంలోనే. ఉల్లిపాయలు 10 రూపాయలకు కెజి అమ్మారు. ప్రభుత్వం కేవలం మాటలకు చేతలకు పొంతన లేదు. కాబట్టి గవర్నరు ప్రసంగాన్ని నేను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాను.

శ్రీ ఎన్. వి. కృష్ణయ్య:- అధ్యక్షా,.... నేను మాట్లాడతాను అని పోడియం దగ్గరికి వచ్చి అడిగారు.

మిస్టర్ స్పీకర్:- మీ సీటునుంచి మాట్లాడండి, యిక్కడి నుంచి మాట్లాడనీయను. క్లారిఫికేషన్‌కు మీకు అవకాశం యిస్తాను, కూర్చోండి.

(ఇంటరప్షన్)

శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డి:- డిస్కషన్ బాగా జరగాలనే వారిలో నేను ఒక్కన్ని. తప్పకుండా, వేదికను ఉపయోగించుకొని అన్ని భావాలు బయటపెట్టితే అందరికి బాగానే ఉంటుంది. దాన్ని ఉపయోగించుకోవడం మాటలు తగించుకోవడంలో కొన్ని పరిస్థితుల్లో నేను ఉండడానికి వీలు లేదు కాబట్టి నేను ఒంటిగంటకు రిప్లయి ఇస్తానని చెప్పాను. చాలా సంతోషం. చెప్పిన వీరందరు మా ప్రభుత్వ విధానాలపై వారి అభిప్రాయాలు తెలిపారు. సహజం. ప్రతిపక్షంలో ఉన్న వారు మేము చేసే కార్యక్రమాలు సరిగా లేవని చెప్పడం. కొందరి అభిప్రాయాలు కూడా విన్నారు. చేసే కార్యక్రమాల గురించి వ్యక్తిగతంగా కూడా కొన్ని మాటలు చెప్పారు. అందరికీ నా కృతజ్ఞతలు. నాది మొదటి నుంచి ఒకటే ధ్యేయం. కాబట్టి, యి రాష్ట్రాన్ని సమగ్రాభివృద్ధిచేయాలని, అన్ని రంగాలలో ముందుకు తీసుకుపోవాలని ప్రయత్నం చేస్తున్న దాన్ని ఎవరూ మాత్రం శంకించలేదని అనుకుంటాను. చాలా తీవ్రంగా కొందరు అప్పుల గురించే చాలా మాట్లాడారు. యి ప్రభుత్వం ఎన్నో వందల కోట్లు తెస్తున్నది. తేర్చేది ఎట్లా ఏమిటి అనే విషయం చాలా ఆందోళనకరంగా వున్నట్లుగా మాట్లాడారు. యిది ఏమి కొత్త విధానం కాదు, మార్చే పరిస్థితి లేదు. నాకంటె ముందు వున్న ప్రభుత్వాలు చేసిన విధానమే. అభివృద్ధి కార్యక్రమాలలో ఇంకా పెద్ద ఎత్తున తెచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధిచేయడానికి యి తెచ్చిన డబ్బు అంతా మళ్ళీ ఒక సెక్షన్‌కు తగిన విధంగా ఉపయోగపడి దాని వల్ల రాష్ట్రం అభివృద్ధి కావడం కాదా? ఆదాయం పెరగడానికి ఉపయోగించే కార్యక్రమాలకు పెట్టడం జరుగుతోంది. ఇరిగేషన్ ప్రాజెక్టులలో చాలా పెట్టాము. వరల్డ్ బ్యాంకు లెన్నో ఇంకేదో పెడుతున్నాము. ఎ.పి. 2 చెప్పుతాను. వరల్డ్ బ్యాంకు వారు యి మధ్య మానివోయారు. సర్ ఆర్థర్ కాటన్ 150 సంవత్సరాల క్రితం ఒక 10 లక్షల లోపునే కట్టారు. ఎప్పుడో కొంత 1969లో రైతుల

సహాయంతో కొంత చేశాము కాని యింత పెద్దఎత్తున జరగలేదు 1990లో ఏమో తుఫాను వచ్చినప్పుడు నేను కూడా రాజీవ్‌గాంధీతో ఆ ప్రాంతం అంతా తిరిగి చూశాను చెన్నారెడ్డి గారు ముఖ్యమంత్రిగారు వున్నారు, ఆయన ఆరోగ్యం బాగు లేక పోయినా వచ్చి చూశారు ఆ తరువాత, అమెరికా వెళ్లి అక్కడ వరల్డు బ్యాంకుతో మాట్లాడి 700 కోట్ల రూపాయలను అప్పుగా తెచ్చారు. అది యినాడు వెయ్యి కోట్లు వున్నది. దాదాపు మిగతాది మేము పూర్తి చేశాము కొన్ని జిల్లాల్ల రైతులున్నారు శాసనసభలో అన్ని పార్టీల వారు ఉన్నారు. మరి వెయ్యి కోట్లు ఖర్చు ప్రాజెక్టు రైతులకు ప్రయోజనం వుందా లేదా అని చెప్పాలి. 6నుంచి 10 బస్తాలు యివాళ ఎక్కువగా వస్తుందా లేదా చెప్పాలి యిసారి వర్షాలు వచ్చినా వరి పోయింది. ఖర్చుపెట్టడం తప్పు అంటారా? రాష్ట్రంలో మనం 700 కోట్లు పెట్టగలుగుతామా? మరి ఎక్కడ నుంచి తెవాలి? యి డబ్బు సద్వినియోగం అయింది చాలా సంతోషంగా వున్నది. రైతులను అడగాలి మైనర్ డ్రైన్స్ చేయాలి చేస్తే పూర్తి అవుతుంది. అన్ని వర్గాలతో నేను తీవ్రంగా ఆలోచన చేసి మైనర్ డ్రైన్స్ రెండు సంవత్సరాలలో చేయించాలని ప్రయత్నం చేస్తున్నాము. 45 కోట్లు అవుతుంది. ఇటువంటివి అదనంగా పని చేస్తే రాష్ట్రానికి ఆదాయం వస్తుందా లేదా చెప్పండి? ఎ పి 2 1983లో శాంక్షన్ అయింది. వరల్డు బ్యాంకు లోన్ 800 కోట్లు, నేనే చెప్పేది వాస్తవం. మీకు యిష్టం వున్నా లేకున్నా వాస్తవం వినక తప్పదు ఎప్పుడు ప్రాజెక్టు మొదలు అయిందో చెప్పండి. 1983–84 నుంచి ఆదనంగా డబ్బు తెచ్చిఖర్చు చేయడం మొదలు పెట్టారు. వరల్డు బ్యాంకు వారు వచ్చి చూసి పని జరగకపోతే క్యాన్సిల్ కూడా చేశారా లేదా చెప్పండి? యినాడు యిటువంటి పరిస్థితి – నేను మళ్లీ అవస్థపడ్డాను ప్రధానమంత్రి గారిని ఎవరినో ఉపయోగించి ఇది రాయలసీమ తెలంగాణా వెనుకబడిన ప్రాంతానికి తేవడం జరిగింది. పని చురుకుగా అవుతుందా లేదా మీరు చెప్పండి? నేను వస్తే ఆ ప్రాంతం బాగు అవుతుందా లేదా చెప్పండి.? నిన్న నేను లేను, స్నేహితులు సాయిరెడ్డిగారు కొన్ని విషయాలు చెప్పారు. అది మీకు తెలుసు. చెప్పుతున్నారో లేదోగాని, నేను వచ్చిన తరువాత టెండర్ల మీద తీవ్రమైన చర్య తీసుకుంటున్నాను. టెండర్లలో ఇంతకు ముందు వున్న పద్ధతి తీసివేశారు. ఎ.పి. 2 అనుకున్న ప్రకారం ఖర్చు చేసి ఇంకా అదనంగా వరల్డు బ్యాంకు నుంచి తెచ్చే ప్రయత్నం చేస్తున్నాము. అంతేకాదు, శ్రీశైలం ఎడమ కాలువ ఇంతవరకు దానికి టెక్నికల్ శాంక్షన్ లేదు. క్లియరెన్సు యిస్తున్నదని ఆశ. క్లియరెన్సు తీసుకుని టన్నెల్ మూడు వేల అడుగుల క్రింద అక్కడ త్రవ్వాలి. అక్కడ టైగర్ ప్రాజెక్టు వున్నది ప్రాజెక్టు ముందు క్లియర్ చేసి ఖర్చుచేసి రూ. 40 కోట్లతో కాలువలు త్రవ్వడం నేను ప్లాను చేస్తున్నది. టన్నెల్, కాలువ రెండూ ఒకేసారి మూడు సంవత్సరాలలో పూర్తి కావాలని ప్రయత్నం చేస్తున్నాము. అదేవిధంగా ఫ్లడ్ కెనాల్ చేశాము. కె.సి. కెనాల్, సర్ ఆర్థర్ కాటన్‌గారు అది కూడా 130 సంవత్సరాల నాడు కట్టారు. అప్పటి నుంచి ఒక నాలుగు కోట్లు ఖర్చుచేశాము. యీరాష్ట్ర ప్రభుత్వం నుంచి 40–50 కోట్లు ఖర్చు చేస్తున్నాము. 150 కోట్లు అని విద్యాధరరావు గారు చెప్పారు వారిని అడుగుతున్నాను. సుంకేశుల నుంచి కడపదాకా వచ్చే కాలువ వచ్చే సంవత్సరం పూర్తి చేయాలని ప్రయత్నం చేస్తున్నాము. తుంగభద్రా లోవెవెల్ కెనాల్, రాజోలి బండ యీ సంవత్సరం తీసుకోవాలని ప్రయత్నం చేశాము. దీనికి రాష్ట్రంలో

ఎన్నో ఆర్థిక యిబ్బందులున్నాయి. రహస్యం ఏమీ లేదు. అప్పు చేయకపోతే దేన్ని ప్రభుత్వం ఎలా చేస్తుంది. అది నేను చేస్తున్న కార్యక్రమం. అప్పులు తెస్తున్నాము వరల్డు బ్యాంకు నుంచి తెస్తున్నాము. దాని వల్ల రాష్ట్రం అభివృద్ధి అయితే పెద్ద అప్పుకాదు. అదేరకంగా మైనర్ ఇరిగేషన చాలా ప్రాధాన్యత పోయిన సంవత్సరం యిచ్చాము. వారు ప్రభుత్వంలో ఏడు సంవత్సరాలు వున్నారు. ఆనాడు ప్రభుత్వంలో వున్నప్పుడు చెప్పిన మాటలకు, యిప్పుడు చెప్పే మాటకు ఎంతో తేడా వుంది. ప్రపంచ బ్యాంక్ లోన్ రూ. 800 కోట్లు ఎందుకు క్యాన్సిల్ అయింది? మరలా వరల్డ్ బ్యాంక్ ఛైర్మన్‌తో మాట్లాడిమేము, మా ప్రధానమంత్రి, 1993 నవంబరులో మరలా లోన్ తెప్పించాము. ఎ.పి. 3 క్రింద మరో 700 కోట్లు తెస్తున్నాము. ఐయాం నాట్ షర్కింగ్ వాస్తవాన్ని గుర్తించండి నిజమే, అప్పులు తెస్తున్నాము.

(ఇంటరప్షన్స్)

డెవలప్‌మెంట్ యాక్టివిటీస్ కొరకు, దేశాభివృద్ధి కొరకు ఖర్చు పెడుతున్నాము. విద్యుచ్ఛక్తి, మైనర్ ఇరిగేషన్ గురించి కూడా చెబుతాను. మైనర్ ఇరిగేషన్ విషయంలో మేము కానివ్వండి వారు కానివ్వండి రూ. 300 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. మా ప్రభుత్వం మైనర్ యిరిగేషన్‌కు ప్రాధాన్యత యిస్తూ ఈ సంవత్సరం కూడా ఖర్చు చేయాబోతున్నాము. అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి కావాలనే వుద్దేశంతో మేము చేస్తున్నాము కేవలం ఇరిగేషన్ ప్రాజెక్టులు మాత్రమే కాకుండా, వ్యవసాయ బావులు, అందులోను వెనుకబడిన కులాల వారికి, హరిజనులకు అధిక ప్రాధాన్యత యివ్వడం, అప్పులు యివ్వడం కానివ్వండి విద్యుచ్ఛక్తి, సరఫరా కానివ్వండి అధిక ప్రాధాన్యత యిచ్చి చేస్తున్నాము విద్యుచ్ఛక్తి గురించి వారు ఏదేదో చెబుతున్నారు. 1983 నుండి 1989 వరకు విద్యుచ్ఛక్తి పరిస్థితి ఎలా వుంది? పోయిన సంవత్సరం మెరుగ్గా వున్న విషయం ఒప్పుకోక తప్పదు. ఏడు సంవత్సరాల పరిపాలనా కాలంలో వారు ఖర్చు చేసిన దానికంటే పదింతలు ఎక్కువ ఖర్చు చేశాము. విద్యుచ్ఛక్తి రంగంలో రూ 915 కోట్లు ఏడు సంవత్సరాల కాలంలో వారు ఖర్చు చేసినంత, మేము ఒక్క సంవత్సరంలో ఖర్చు చేశాము. విద్యుచ్ఛక్తి విషయం అందరూ చూస్తున్నారు వారి అభిప్రాయాలు మాకు అవసరం లేదు. ప్రజలకు తెలుసు.

(ఇంటరప్షన్స్)

(అధికార పక్ష సభ్యుల నుండి హర్షధ్వానాలు)

ఈ సంవత్సరం విషయం చూద్దాం. పోయిన సంవత్సరం కంటే ఈ సంవత్సరం వర్షాభావ పరిస్థితులు ఎక్కువగా వున్నాయి. చెరువుల్లో నీరు లేదు. వాటర్ లెవల్ తగ్గిపోయింది.

నాస్ విద్యుచ్ఛక్తి పరిస్థితి గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మెరుగు జనిసించుకోవడానికి మేము ప్రయత్నం చేస్తున్నాము. కొన్ని యిబ్బందులు వున్నా, యితరత్రా తెచ్చి గత సంవత్సరం ఎండాకాలం నుండి యిప్పటివరకు విద్యుచ్ఛక్తి బాగానే సరఫరా చేశాము. ఎండాకాలంలో పరీక్షలకు చదువుకోవడానికి పిల్లలకు విద్యుచ్ఛక్తి లేక యిబ్బందులు కలుగుతున్నట్లు వారి తల్లిదండ్రులు విజ్ఞప్తి చేసినట్లుగా ఈ హౌస్‌లో చెప్పలేదా? గత చరిత్ర మరచి పోయారా? ఈనాడు అభినందిస్తారని అనుకున్నాము. విద్యుచ్ఛక్తి విషయంలో పది సంవత్సరాల దాకా సంవత్సరానికి 800 మెగావాట్ల దాకా ఉత్పత్తి అయ్యే ప్రణాళికలు, కోల్ లింకేజ్, సెంట్రల్ శాంక్షన్ తెచ్చాను. ఈ విషయంలో చాలామంది ప్రతిపక్షాల వారు అభినందిస్తారని అనుకున్నాము. వాస్తవాన్ని ప్రజలు గుర్తిస్తే చాలు. ఇది వాస్తవం కాదంటారా? ఆరు ప్రైవేట్ రంగంలో యిస్తే 3 మాకు యిచ్చింది. 10 గ్యాస్ బేస్డ్ ప్రాజెక్టులు కూడా వున్నాయి. విగురూపాడులో ఒకటి, కాకినాడలో ఒకటి మొదలు పెట్టబోతున్నారు. వైజాగ్‌లో ఒకటి స్పెన్ చేశాము . లింకేజ్ అంతా అయిపోయిందని అంటున్నారు. త్వరలో అది ప్రారంభం అవుతుంది. రామగుండం, కృష్ణపట్నం ఈ రెండింటి విషయంలో టెండర్స్ పిలిచి ఫైనలైజ్ చేయబోతున్నాము. రామగుండం, కొత్తగూడెం, కృష్ణపట్నం, ఇబ్రహీంపట్నం స్టేజ్ - 3 వీటికి కోల్ లింకేజ్ తెచ్చాము.

(ఇంటరప్షన్స్)

చెబితే వినే ఓపిక వుండాలి. అధ్యక్షా, వారు చేయలేనిది మేము చేస్తూ వుంటే. ప్రజల స్పందన వస్తూ వుంటే, ఓర్చలేక మాట్లాడుతూ వుంటే సహించేది లేదు.

(అధికార పక్ష సభ్యుల నుండి చప్పట్లు)

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి షేమ్ షేమ్ అంటూ కేకలు)

ఏ రంగంలో చేసినప్పటికి మాతో వారు పోటీ పడలేరు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- అందరూ కూర్చోండి. The Chief Minister is replying.... He is on his legs..

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:- దయచేసి బాగా వినండి. ఇటువంటి మంచి కార్యక్రమాలను వారు చేయలేదు. చెబితే వినే ఓపిక లేదు. వాస్తవం చూడలేరు. చెబితే వినలేరు. ప్రజలే బుద్ధి చెబుతారు.

హరిజనులను గురించి, రైతులను గురించి వారు ఏదేదో చెబుతారు. రైతుల విషయంలో 1984లో టంగుటూరులో ఏమి చేశారు? టొబేకో రైతులను ముగ్గురిని పోలీసులు చంపలేదా? ప్రత్తి రైతులు 30 మంది వారి హయాంలో ఆత్మహత్యలు చేసుకుంటే, వారి గురించి ఆలోచన చేశారా? ప్రత్తి రైతులు చావలేదా? ఈనాడు అలాంటిది ఏదైనా జరిగిందా? కొన్ని వందల బేళ్లు వదలి మేము బయటకు పంపించి, రైతులకు న్యాయం చేకూర్చాము. స్పీకర్‌గారు కూడా పది సార్లు ఈ విషయంలో ఢిల్లీకి వెళ్లివచ్చారు. మీరు పొగాకు పండింపుతారు కాబట్టి మీకు బాగా తెలుసు అధ్యక్షా, ఇంతకంటే ఎక్కువ రైతులకు సహాయం చేసిన ప్రభుత్వం ఏదైనా వుందా అని అడుగుతున్నాను.

(ఇంటరప్షన్స్)

ఎరువుల విషయం కూడా చెబుతాను మిరప రైతుల గుంటూరు జిల్లా వారు వున్నారు. రూ. 500 ధర వున్న దాన్ని రూ. 1500కు కొనిపించి, కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి కొనిపించి మిరప రైతులకు న్యాయం చేశాము. దానివల్ల రాష్ట్రానికి రూ. 10 కోట్లు, కేంద్రానికి రూ. 10 కోట్లు నష్టం వస్తుంది, అయినప్పటికి రైతులకు సహాయం చేయడం జరిగింది. ఈ సంవత్సరం కూడా పొగాకు రైతులు ఎవరు పొగాకు వేయకూడదు అనే నిర్ణయానికి వస్తే వారిని ఒప్పించి ఈసారి కూడా పర్మిషన్ యిప్పించాము. మొన్న ఢిల్లీకి పోయినప్పుడు టొబేకో విషయంలో రాబోయే యిబ్బందులను గురించి కామర్స్ మినిస్టర్‌తో కూడా మాట్లాడాము.

ఎరువుల విషయంలో గత సంవత్సరం కేంద్రప్రభుత్వం సబ్సిడీ విధానాన్ని తీసివేయడం జరిగింది. ఇతర రాష్ట్రాల వారు ఎవరూ చేయని విధంగా మా ప్రభుత్వం చేసింది, మ్యానుఫ్యాక్చరర్స్‌తో మాట్లాడి రూ. 100 చొప్పున తగ్గించి రైతులకు యిప్పించిన మాట వాస్తవమా, కాదా? కేంద్రప్రభుత్వం పై మరలా ఒత్తిడిని తీసుకువచ్చి, నేను మరి కొందరు కాంగ్రెసు ముఖ్యమంత్రులు కలిసి కేంద్రంపై ఒత్తిడి తెచ్చి మరలా సబ్సిడిని ప్రవేశపెట్టడం జరిగింది. రైతులకు మద్దతు ధరలను ముందే నిర్ణయించాలని, ఎప్పుడూ లేని విధంగా ముందే మద్దతు ధరలను కూడా నిర్ణయించడం జరిగింది. అనుభవజ్ఞులైన రైతులతో ఒక కమిటీని వేసి, వారి సలహాలను తీసుకొని, కమిటీ ద్వారా నిర్ణయాలను చేయడం జరిగింది. పార్టీలకు అతీతంగా కమిటీలో సభ్యులను వేసి, రైతులకు సహాయపడాలనే వుద్దేశంతో చేస్తున్నాము.

ఏడు సంవత్సరాల పరిపాలనా కాలంలో వారు ఎన్ని ఇళ్ల స్థలాలను యిచ్చారు? ఎన్ని యిళ్లు కట్టించారు?

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- My appeal to the Members is that this is not good. When the Leder of the House is on his legs and when he is particularly replying, it is not good on your part to interrupt...

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:- మా ప్రభుత్వం వచ్చాక బ్యాన్ తీసివేశాము. పోయిన సంవత్సరం కొన్ని గ్రామాలకు యిచ్చాము. ఈ సంవత్సరం రెండు లక్షల ఇళ్ల స్థలాలను యివ్వబోతోంది ఈ ప్రభుత్వం.

(అధికార పక్ష సభ్యుల నుండి చప్పట్లు)

ఇళ్లు కట్టడంలో వారు 7 సంవత్సరాల కాలంలో కట్టిన దానికంటే నాలుగు సంవత్సరాల కాలంలోనే అంతకంటే ఎక్కువ కట్టాము. లెక్కలు తీసుకోండి.

(ఇంటరప్షన్స్)

పోయిన సంవత్సరం 2 లక్షల 40 వేలు, భారతదేశంలో ఎక్కడా లేని విధంగా మేము చేశాము. వచ్చే సంవత్సరం యింకా తీవ్రంగా కట్టిస్తాము.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- ఇది మంచి పద్ధతి కాదు. లీడర్ ఆఫ్ ది హౌస్ రిప్లయ్ చెప్పేటప్పుడు గొడవ చేయకూడదనే మినిమం కర్టసీ వుండాలి. Please resume your seats... If you do not observe minimum courtesy, nobody can tell you...

(Repeated Interruptions)

-20 మీకు మినిమం కర్టెసీ లేకపోతే ఎవరూ ఏమీ చెయ్యలేరు. జనార్ధన్‌రెడ్డిగారు మినిమం
). కర్టెసీ ఉండాలి. కూర్చోండి. లీడర్ ఆఫ్ ది హౌస్ మాట్లాడేటప్పుడు కర్టెసీ ఉండాలి. మరీ మరీ చెబుతున్నాను గౌరవసభ్యులకున్న కొద్దిపాటి గౌరవన్ని కాపాడండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. రఘుమా రెడ్డి:- అధ్యక్షా....

మిస్టర్ స్పీకర్:- రఘుమారెడ్డిగారూ మీరు పార్లమెంట్ మెంబర్‌గా కూడా ఉండేవారు. ఇది మంచిది కాదు. మాట్లాడరాదు. కూర్చోండి.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:- సారా సారా అన్నారు ఎక్కడో ఉద్యమం వచ్చింది. దానిని అవకాశం చేసుకుని ప్రయత్నం చేసి రాజకీయ పార్టీల గురించి తెలుసు. నమ్మకం ఉండి చేస్తే చాలా సంతోషం. రు. 200 కోట్లు....

(ఇంటరప్షన్స్)

వారు చెప్పింది నేను ఓపికతో విన్నాను. నేను చెప్పేది కూడా వినాలి. ఎక్సైజ్ ఇన్‌కం రు. 200 కోట్ల నుంచి రు. 800 కోట్లకు పెరగడం మా టైంలో కాలేదు. బాట్లింగ్ యూనిట్ జిల్లా జిల్లాలో పెట్టి, దానిని తీసేసి, సాచెట్స్ పెట్టి ప్రతి ఒక్కరికీ దగ్గర చేసింది తెలుగుదేశం పార్టీనే, అక్కడ స్త్రీలు కావాలంటే మేము బయలుదేరు తున్నామని అన్నారు. అది కాదు. మాకు నమ్మకం ఉంది. గతంలో మా ప్రభుత్వాలే నిషేధం పెట్టాము. ఇప్పుడు మళ్ళీ ఆ కోరిక వస్తే తీవ్రంగా ఆలోచించాలని దీనిపై నమ్మకం గల కాంగ్రెస్ పార్టీ చేసింది. నేను రాగానే కమిటీ వేసి అందరితో మాట్లాడాను. ఒకసారి గతంలో ప్రొహిబిషన్ పెడితే ఫెయిల్ అయింది. దానిని దృష్టిలో పెట్టుకుని మెట్టు మెట్టుగా చెయ్యాలని సారా నిషేధంతో మొదలు పెట్టాము. తరువాత దొంగ సారా అక్కడక్కడా ఉన్న మాట వాస్తవమే. ఇది ఒక్క రోజుతో పోయేది కాదు. మేము తీసుకున్న చర్యల వల్ల పోక తప్పదు.

(తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు గౌరవ సభ్యుల నుండి అభ్యంతరం)

వినండి. తొందరపాటు వద్దు.

| | |
|---|---|
| Cases Booked | - 17,014 |
| Arrests made | - 6,808 |
| Quantum seized | - 6,48,000 Ltrs. of arrack<br>86,523 Ltrs. of I.d.<br>13,302 Ltrs. of denatured spirit. |
| Value | - Rs. 3.5 crores |
| Vehicles seized | - 240 |
| Value | - Rs. 2.18 |

35 notorious offenders detained.

దీనిని స్ట్రింగ్జెన్ చెయ్యడానికి I am prepared to give 4 D.I.Gs., 7 D.S.Ps., 16 Inspectors, 1200 armed constables and 2,000 Home guards in addition to the excise staff. ఒక విషయం చాలా సార్లు చెప్పాను. మళ్ళీ చెబుతున్నాను. వ్యక్తుల మీద కాదు. దీనిని జయప్రదం చేయాలని మా ఉద్దేశం. ఎవరు చేసినా – వారు చేసినా, మేం చేసినా కూడా ఒకటే తప్పకుండా జయప్రదం చేస్తాము. సారా నిషేధం జయప్రదం చేస్తాము.

(ఇంటరప్షన్స్)

వెంకటేశ్వరరావుగారు చెప్పారు. ఏజిటేషన్‌లో పాల్గొన్న స్త్రీలపై కేసులున్నాయని అన్నారు. 716 కేసులు డ్రాప్ చేశాము. 140 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి.

(తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు గౌరవ సభ్యుల నుండి అభ్యంతరం)

మిస్టర్ స్పీకర్:– డిస్టర్బ్ చెయ్యరాదనే పద్ధతి తెలియకపోతే ఎట్లా?

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– ముఖ్యమంత్రిగారిని ఒక క్లారిఫికేషన్ అడుగుతాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– అధ్యక్షా.....

మిస్టర్ స్పీకర్:– ఇది మంచిది కాదు డిస్టర్బ్ చెయ్యరాదని తెలుసుకోకపోతే ఏమి చెయ్యలేము. రిప్లయ్ అప్పుడు ఓపిక కావాలి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– నేను అప్పీల్ చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:– అప్పీల్ ఒకరు చేస్తే అందరికీ ఇవ్వాలి. ఏ అప్పీల్ లేదు. వారు మాట్లాడిన తరువాత చెప్పండి.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:– అటువంటివేమయినా ఉంటే చెప్పమనండి. విత్‌డ్రా చేస్తాము. రోజ్‌గార్ పథకం అని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పథకం ఉంది. రైతులకు, రైతు కూలీలకు ప్రణాళికలు లేవు, చట్టాలు చెయ్యలేదు అన్నారు. నేను ఈ మధ్యన

అనుకున్నాను. కేంద్ర ప్రభుత్వం స్త్రీలకు, చదువుకున్న వారికీ, నదువుకొని కూలీలకు కొన్ని పథకాలు ప్రవేశపెట్టింది. వాటితో పాటు, మేము అనుకున్నది కలిపి అన్ని జిల్లాలలో రైతు కూలీలకు, చదువుకున్న వారికి కేంద్ర ప్రభుత్వ సహకారంతో చెయ్యాలనే ప్రయత్నం చేస్తున్నాము. స్త్రీలకు సంబంధించినంత వరకు భారతదేశంలో మన రాష్ట్రం ముందుంది. రైతు కూలీలకు ఉపయోగపడే కార్యక్రమాలు చెయ్యాలనే మా ఆశ. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి అన్ని రంగాలలో రాష్ట్రాన్ని ముందు తెచ్చే ప్రయత్నం ఉంది. సారా ఉద్యమాన్ని గురించి ఒక్క మాట. అందరూ దీన్ని సపోర్టు చేస్తున్నారు. ఉద్యమ సమయంలో బ్యాన్ పెట్టాలని అన్నారు. ఆ తరువాత అందరం కలిసి పని చేయ్యాలని కోరుతున్నాను. అందరం కలిసి చేద్దాము. దీనిలో పార్టీలు వద్దు. అందరి సహాయం కావాలి. నేను ఎక్కడకు వెళ్ళినా స్త్రీల నుంచి మంచి స్పందన కనిపించింది. గ్రామాల నుంచి నాకు వచ్చే సమాచారం ప్రకారం బీద కుటుంబాలలో సారా అలవాటు మానడం వల్ల ఆర్థికంగా వారికి ఉపయోగంగా ఉన్నట్లు తెలిసింది. స్మాల్ సేవింగ్స్‌లో గత సంవత్సరం రు. 90 కోట్లు ఉంటే ఈ సంవత్సరం రు. 370 కోట్లు ఉంది. దీని వల్లనే చిన్న మొత్తాల పొదుపు ద్వారా ఎన్నో కుటుంబాలు బాగు పడుతున్నాయిని తెలిసింది. గ్రామాలలో దీని ప్రభావం ఉంది. నేను ఎక్కడకు వెళ్ళినా స్త్రీలు వస్తున్నారు. రాజకీ పార్టీలు సదస్సులు పెట్టుకోక తప్పదు. వారూ పెట్టుకుంటున్నారు. మేము పెట్టుకుంటున్నాము.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- కానీ మిస్‌యూజ్ చెయ్యరాదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:- మిమ్మల్ని మించి ఎవరూ చెయ్యలేరు. మీ లాగా అనుకోకండి. ఎన్ని లక్షలు పెట్టినా ప్రజలు రారు. పది సదస్సులు పెట్టినా మాకు ఏకం కాదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా....

మిస్టర్ స్పీకర్:- ఇది మంచి పద్ధతి కాదు.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:- ప్రజల హృదయాలలో ఉండాలి.

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యుల నుండి అభ్యంతరం)

మిస్టర్ స్పీకర్.— కనీస మార్యాద లేకపోతే ఎట్లా? ఇది మంచిది కాదని తెలుసుకోకపోతే ఎన్ని సార్లు చెప్పాలి?

శ్రీ డి. శివరామరాజు.— సదస్సుల విషయం ఎందుకు?

మిస్టర్ స్పీకర్ — అంతా మీదే అనుకుంటే ఎట్లా? కూర్చోండి.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:— హైదరాబాదు సిటీ గురించి చెప్పాలి. ఇక్కడ మంచి నీటి విషయంలో కృష్ణా జలాలు తేవాలనే ఆలోచన ఉంది.

(ఇంటరప్షన్స్)

నేను చెప్పేది వినాలి. వారు చెప్పినట్లు చెయ్యడానికి తయారుగా లేను. కృష్ణా జాలాలను తెప్పించే విషయంలో తుది స్థాయికి వచ్చింది. ప్రపంచ బ్యాంకులో త్వరగా క్లియర్ అవుతుంది. త్వరగా చేసే లక్ష్యంతో ఉన్నాము. మొన్న ఢిల్లీ వెళ్లినప్పుడు మాట్లాడాను. మెగా సిటీగా హైదరాబాదు సిటీని డిక్లేర్ చేశారు. వచ్చే 5 సంవత్సరాలలో రు. 900 కోట్లు ఖర్చు చెయ్యడం జరుగుతుంది. జనాభా పెరుగుదలను దృష్టిలో పెట్టుకుని లైట్ రైల్ సిస్టం ప్రవేశపెట్టాలనే పధకం ఉంది. త్వరలో దాని పని ప్రారంభమవుతుంది. ఈ ఒకటిన్నర సంవత్సరంలో రోడ్లు ఎట్లా ఉన్నాయో చూడండి. రు. 20 కోట్లు గత సంవత్సరం ఖర్చు చేశాము. అందులో 40 శాతం పాత నగరంలో పెట్టాము కాదని చెప్పమనండి. పాత నగరం బాగు పడుతోంది. సిటీ అభివృద్ధి చెందుతోంది.

(ఇంటరప్షన్స్)

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు,

శ్రీ టి. జనార్ధన్, శ్రీ ఎం. రఘుమారెడ్డి తదితర సభ్యులు తమ స్థానాలలో నిలబడి అభ్యంతరం తెలుపసాగారు)

చూడలేరు, వినలేరు, చేతకాదు, నోరు మూసుకుని కూర్చోడానికి ఓపిక ఉంటే చాలు.

(తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు గౌరవ సభ్యులు అభ్యంతరం తెలుపసాగారు)

మీకంతే, చెవులు, నోరు మూసుకుని కూర్చోవాలి తప్ప...

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నోరు మూసుకుని కూర్చోవాలి అన్నది తీసేయాలి అదేం మాట?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:- హైదరాబాదు సిటీలో హుస్సేన్‌సాగర్‌లోని కలుషితాన్ని నిర్మూలించడానికి రు. 16 కోట్లు ఖర్చు పెయ్యబోతున్నాము.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:-- అధ్యక్షా....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఇదేం పద్ధతి? ఏం మాట్లాడుతున్నారు.

(అంతరాయం)

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:- వారు చేసిన కథ నేను చెప్పాను. చెవులు నోరు మూసుకుని కూర్చోలేదా అని మొన్న నిలబడి. 1-30 ప.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- మీరు మాట్లాడేది కరక్టు, మేము మట్లాడేది తప్పు మీరు ఏది అన్నా కూడా అంతే, మీరు అన్నీ తెలిసిన పెద్దలు. దయచేసి కూర్చోండి. కూర్చోండి మంచిది కాదు. మంచిది కాదు. మంచిది కాదు ఇది.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:- మైనారిటీ గురించి మా ప్రభుత్వం ప్రత్యేకత చూపించింది. మైనారిటీ గురించి మా ప్రభుత్వం ప్రత్యేక మంత్రి కాకుండా శాసనం కూడా సృష్టించి మైనారిటీస్ డెవలప్‌మెంట్ గురించి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నాము. మైనారిటీ కార్పొరేషన్‌కు కూడా అదనంగా డబ్బు ఇవ్వడానికి మేము ఆలోచన చేస్తున్నాము. అదే విధంగా బి.సిలకు కూడా అదనంగా అది కావాలి, ఇది కావాలి అంటున్నారు, పంచాయతీరాజ్ మూడింట భాగం బి.సి రిజర్వేషన్స్ నియమించింది అన్నది కూడా అనౌన్సు చేశాము. దాన్పైన అటువంటి, ఇటువంటి వ్యాఖ్యలు చేయడం వల్ల సాధించేదేమీ లేదు.

మేమంతా ఏకంగా ఉండే ఆలోచన చేసిన మాట ఇది. దయచేసి అందరూ దృష్టిలో పెట్టుకోవాలి. బి.సి డెవలప్‌మెంట్ కోసం సపరేట్ డిపార్టుమెంట్ పెట్టి బి.సి డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ పెట్టి బి.సిల అభివృద్ధికి చర్య తీసుకోవడం కోసం ప్రభుత్వం నిర్ణయించింది. మాది ఒక్కటే ధ్యేయం. రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి కావాలి. సంఘంలో ఉండే అందరూ కూడా అభివృద్ధి కావాలి. ఈ ధ్యేయంతో నిర్ణయం చేసుకుంటూ పోతున్నాము. అందరూ దయచేసి బలపరచమని కోరుతూ శెలవు తీసుకుంటున్నాను.

(అంతారాయం)

మిస్టర్ స్పీకర్:- దయచేసి కూర్చోవాలి. I have given permission only for clarification.

శ్రీ ఎన్. వి. కృష్ణయ్య:- అధ్యక్షా, మీరు క్లారిఫికేషన్ అడగడానికి నాకు అవకాశం ఇచ్చినందులకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- కాన్‌స్టిట్యుయన్సీ డెవలప్‌మెంట్ గురించి అడిగాము సర్.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:- కాన్‌స్టిట్యుయన్సీ డెవలప్‌మెంట్ కొంచెం ఇబ్బంది వచ్చింది. పోయినసారి అనుకున్న దానిని అమలు పెట్టడంలో రెండు మూడు రోజుల్లో ఫైనాన్సు మినిస్టరు గారితో కూర్చుని దానిని తప్పకుండా ఖర్చు పెట్టుకొవడానికి అవకాశం కల్పిస్తాము.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- కమిటీలో చెప్పారు.

మిస్టర్ స్పీకర్:- కమిటీలోనే చెప్పారు. ఇప్పుడు వారిని అడిగిన రెండు మూడు రోజుల్లో చెబుతారు.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- అధ్యక్షా....

మిస్టర్ స్పీకర్:- నాయుడు గారు మీరు కూర్చోవాలి. ఈ అలవాటు ఎవరు చెప్పారు? మిమ్మలను చూసి ఇంకొకరు లేచారు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- మేము అడిగాము సర్.

...స్పీకర్:- మీరు అడిగారు. దయచేసి కూర్చోండి. మీకు ఇంకా 4 సంవత్సరాల నుంచే నేర్పడమేనా?

శ్రీ కె. రోశయ్య:- కాన్స్టిట్యుయన్సీ డెవలప్‌మెంట్ కమిటీస్ ఇంకా 19 వరకూ కాన్స్టిట్యూట్ చేయవలసినవి ఉన్నాయి. డబ్బు ఖర్చు పెట్టడంలో వీలు లేకపోయింది. దానికి ముఖ్యమంత్రిగారు చెప్పారు. రెండు, మూడు రోజులలో మాట్లాడి కమిటీస్ కాన్స్టిట్యూషన్‌కు దానికి కావలసిన డబ్బు ఖర్చుపెట్టే గడువు గురించి నిర్ణయం తీసుకోమని చెప్పారు. యుయ్ విల్ అటెండ్ టు ఇట్.

(అంతరాయం)

శ్రీ ఎన్. వి. కృష్ణయ్య:- అధ్యక్షా, గౌరవనీయ ముఖ్యమంత్రిగారు గవర్నరుగారి ప్రసంగానికి చేసిన విషయాల మీద వారు రిప్లయి చేస్తూవారికి ముందుగా మాట్లాడిన ఓంకార్‌గారు చాలా సీరియస్‌గా కరీంనగర్ జిల్లాలో ఈనాడు సాగుతున్న, అక్కడి ప్రజలకు ప్రాథమిక హక్కులు అన్ని విస్మరింపబడ్డాయి.

మిస్టర స్పీకర్:- హక్కుల గురించి.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:- అందువల్ల తిరిగి పీపుల్స్‌వార్ పార్టీ కాకుండా మరొకపార్టీ కూడా అదే పరిస్థితికి వెళితే దానికి ఎవరు బాధ్యులు? ఈ మొత్తం అసెంబ్లీలో ఉన్న శాసన సభ్యులు అందరూ కూడా బాధ్యత వహించవలసిన అవసరం లేదా? కరీంనగర్ జిల్లాలో ఉండే ప్రధానంగా ఏ పార్టీకి సంబంధించిన శాసన సభ్యులయినా దీనిని గురించి ఆలోచించవలసిన అవసరం లేదా? ఆంధ్రభూమి పత్రికా సంపాదకీయంలో వ్రాసిన విషయం మిత్రులు ఓంకార్ గారు ఇంతకు ముందుగానే మీ ద్వారా ఈ సభ దృష్టికి తెచ్చారు. నేను ముఖ్యమంత్రిగారిని మీ ద్వారా అడుగుతున్నాను. మేము ఏమి తప్పు చేశాము?

మిస్టర్ స్పీకర్:- లా అండ్ ఆర్డర్ సరిగా చేయమనే కదా. మీరు చెప్పేది నాకు అర్థం అయింది. కూర్చోండి చెబుతారు.

శ్రీ ఎన్. వి. కృష్ణయ్య:- 12, 13వ తేదీలలో నేను ముఖ్యమంత్రిగారితో మాట్లాడిన తరువాత బహిరంగ సభకు, ఊరేగింపుకు పర్మిషన్ ఇవ్వనంటే మేము సదస్సుకు పరిమితం అయ్యి సదస్సు జరుపుకున్నాము. ముఖ్యమంత్రిగారికి గుర్తు ఉంటే అక్కడ జిల్లా అడ్మినిస్ట్రేషన్‌కు చెప్పిండి – బి లిబరల్ అని కూడా వారు చెప్పిన తరువాత 12, 13 తేదీలలో...

మిస్టర్ స్పీకర్:- మీరు క్లారిఫికేషన్ అంటే మొత్తం స్పీచ్ ఎలా?

శ్రీ సి హెచ్. విద్యాసాగర రావు:- కరీంనగర్ జిల్లాకు సంబంధించి ప్రత్యేకంగా ..

శ్రీ ఎన్. వి. కృష్ణయ్య:- ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు రావాలి.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:- కరీంనగర్ జిల్లాలకు సంబంధించి ప్రత్యేకంగా ఎడిటోరియల్‌లో వచ్చిన మాట వాస్తవం. కరీంనగర్ జిల్లాకు సంబంధించి ప్రజా ప్రతినిధులు కృష్ణయ్య గారికి సంబంధించి ఆ పార్టీ పిలుపు మేరకు జరిగిన కన్వెన్షన్ భగ్నం చేయడం, అమానుషంగా కొట్టడం ఇవన్నీ జరిగాయి. ఈ చర్యలన్ని ఖండించకపోతే పీపుల్స్ వార్ పార్టీ మాదిరి మరొక పార్టీ ఉద్భవించే అవకాశం ఉన్నదని ఒక త్రెటనింగ్‌గా చెప్పడం మా పార్టీ పరంగానే కాకుండా కరీంనగర్ యొక్క శాసన సభ్యునిగా ప్రజాస్వామ్యబద్ధంగా ఉండే రాజకీయ పార్టీకి ప్రజాస్వామిక హక్కులను ఎవరూ హరించినా తప్పకుండా మేము ఖండిస్తాము. అదే విధంగా పీపుల్స్ వార్ కాని లేకు మీరు కాని ప్రజా ప్రతినిధి గొంతులు కోసినా, కోట్ల రూపాయలు వసూలు చేసినా, అరాచకాన్ని కరీంనగర్ జిల్లాలో సృష్టించినా దానిని కూడా తీవ్రంగా ఖండించే శక్తి మాకు ఉందని మీ ద్వారా సభ్యులకు మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడు మిమ్ములను క్లారిఫికేషన్ అడగమంటే క్లారిఫికేషన్ అడగకుండా సమాధానాలు మీకు మీరే ఇచ్చుకుంటున్నారు. మీరు నా ద్వారా అడుగుతున్నారు. వారు సమాధానం చెబుతున్నారు. దీని మీద ఎంక్వయిరీ చేయమంటున్నారు అంతే కదా: క్లారిఫికేషన్ అడగమంటే స్పీచ్ పనికి రాదు.

శ్రీ ఎన్. వి. కృష్ణయ్య:- ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు రావాలి.

మిస్టర్ స్పీకర్:- మీరు క్లారిఫికేషన్ అడగండి. మీకు సమయం ఇచ్చినా కాని మర్రో పార్టీ అవుతుంది. ఒక పార్టీ కాదనకూడదు. ఒక మాట వినండి. జర్నలిస్టుల మీద మీ దగ్గర జరిగిన దానికి ఏదయినా యాక్షన్ తీసుకుంటున్నారా లేదా అని మీ ప్రశ్న. వారు చెబుతారు. మీరు కూర్చోవాలి.

శ్రీ. ఎన్. వి. కృష్ణయ్య:- సర్ నన్ను అడగనివ్వండి.

మిస్టర్ స్పీకర్:- మీరు అడిగారు. అయిపోయింది. అంతసేపు ఉండదు. క్లారిఫికేషన్‌క లెక్చర్ ఉండదు.

శ్రీ ఎన్.వి.కృష్ణయ్య:- ఒక మాట చెబుతాను. నాకు అనుమతి ఇవ్వడం లేదు కాబట్టి విజయభాస్కర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలం కరీంనగర్ కాదు యావత్ ఆంధ్ర దేశం రాష్ట్ర ప్రజల ప్రాథమిక హక్కులు రక్షింపబడవు.

మిస్టర్ స్పీకర్:- మీరు ఆ మాట అనే అవసరం లేదు. అది ప్రజలకు తెలుస్తుంది. It is not a clarification. Therefore, it does not arise. Krishnaiah Garu, please sit down.

శ్రీ ఎన్.వి.కృష్ణయ్య:- నన్ను చెప్పనివ్వండి. తలలు పగలగొట్టినా...

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- కూర్చోండి. ఇది బాగాలేదు. మీరు క్లారిఫికేషన్ అడగడానికి అవకాశం ఇవ్వడం పొరపాటు జరుగుతుంది. క్లారిఫికేషన్ అడగడం లేదు. ఇది క్లారిఫికేషన్ అంటారా? కూర్చోమన్నప్పుడు కూర్చోండి.

(అంతరాయం)

శ్రీ కె.విజయభాస్కర రెడ్డి:- అధ్యక్షా...

మిస్టర్ స్పీకర్:- ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పడానికి లేచినా మీరు కూర్చోవడం లేదు. ఇంకా క్లారిఫికేషన్ ఏమిటి?

శ్రీ కె.విజయభాస్కర రెడ్డి:- నేను చెప్పడం మర్చిపోయాను. చెప్పి ఉండవలసింది లా అండ్ ఆర్డర్ విషయంగా. లా అండ్ ఆర్డర్ ముఖ్యంగా ఓంకార్ గారు చెప్పిన విషయంలో చాలా ముఖ్యమయిన విషయం - ఓంకార్ గారు సరయిన దృక్పథంలో ఆలోచన చేస్తున్నారని అనుకున్నాను కాని ఆయన భావాలతో నేను ఏకీభవించ లేకపోతున్నాను. పి.డబ్ల్యు.సి ని ఒక రకంగా చూస్తున్నామా. ఇంకొక దానిని ఇంకొక రకంగా చూస్తున్నామా, దానికి దీనికి పెద్ద భేదం ఉన్నదో కనపడడం లేదు. నేను ఒకటి ఖచ్చితంగా 1-40 చెప్పదలచుకున్నాను. మీటింగ్ పెట్టడానికి వీలు లేదని బ్యాన్ చేసి 144 సెక్షన్ వున్నప్పుడు మ. మీటింగ్ పెట్టారు. నా దగ్గరకు వచ్చి పర్మిషన్ అడుగుతే ఇక్కడ కాదు లా అండ్ ఆర్డర్ అక్కడ వాళ్ళు చూస్తారు, వాళ్ళ పర్మిషన్ తీసుకుని సదస్సు పెట్టుకున్నారు. ఇలాంటివి ఏదో జరుగుతూ వుంటాయి. పత్రికల వాళ్ళపైన జరిగాయంటే నేను ఎవరిని అయినా పంపించి విచారిస్తానని చెప్పాను. 144వ సెక్షన్ వున్నప్పుడు మీటింగ్ పెట్టారు. లా అండ్ ఆర్డర్ మెయిన్టెన్ చేయకపోతే రేపు పొద్దున ప్రజలు క్షమించరు. నేను ప్రజాస్వామ్య వాదిని. నేను ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఏమయినా ఇబ్బందులు వస్తే వాటిని పరిరక్షించ

డానికి, పి·డబ్ల్యు·జి· వాళ్ళు చేసే కార్యక్రమాలను కట్టుదిట్టం చేయడానికి తీవ్రమైన [illegible] తీసుకున్నాను· దేనికి నేను భయపడే వాడిని కాదు·

శ్రీ ఎన్·వి·కృష్ణయ్య:- అధ్యక్షా, రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవు, ప్రజలకు రక్షణ లేదు·

(గౌరవ సభ్యులు శ్రీ ఎన్·వి·కృష్ణయ్య 'వెల్' లోకి వచ్చి గవర్నరు ప్రసంగపు ప్రతిని చింపి వేసి మాట్లాడడం ప్రారంభించారు)

మిస్టర్ స్పీకర్:- మీరు మాట్లాడేది రికార్డులోకి పోదు· మీరు అక్కడి నుంచి మాట్లాడినది తప్ప ఇక్కడికి వచ్చి మాట్లాడినది ఏదీ రికార్డులలోకి పోదు· ఇక్కడే ఇంత పెద్దగా చేస్తే ఇంక అక్కడ ఏమి చేశారో అనే అనుమానం వస్తుంది· గనుక మీరు మీ సీటు దగ్గర నుంచి మాట్లాడితే మంచిది· ఇక్కడకు ఈ విధంగా వస్తే ఏదో జరిగినట్లు కనబడుతుంది· మీరు అక్కడే వుండాలి· మీ సీటు దగ్గరకు వెళ్ళాలి· లేకుంటే మీరు పొరపాటు చేసినట్లు కనబడుతుంది· మీ సీటు దగ్గరకు వెళ్లి కూర్చోవాలి· కూర్చోమన్నప్పుడు కూర్చోవాలి· మాట్లాడమన్నప్పుడు మాట్లాడాలి·

(శ్రీ ఎన్·వి· కృష్ణయ్యగారు వారి స్థానమునకు వెళ్ళారు)

శ్రీ ఎం·ఓంకార్:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారికి వుండే అభిప్రాయాలు వారికి వుంటాయి· నాకు వున్న అభిప్రాయాలు నాకు వుంటాయి· ఇక్కడ సమస్య ఏమిటంటే ఏదయినా ఒక రాజకీయపార్టీ ఎన్నికలలో పాల్గొని వారి ప్రతినిధులను గెలిపించుకుంటూ మామూలుగా ప్రజా స్వామ్య జీవన స్రవంతిలో భాగస్వామ్యం అవుతూ పని చేస్తూ వున్నప్పుడు రహస్యంగా వుంటూ పీపుల్స్ వార్ గ్రూప్ వాళ్ళు ఏ టెర్రరిస్టు కార్యక్రమాలు చేపడుతున్న వాళ్లను, వీళ్లను ఒకే గాట కట్టడం అనేది న్యాయం అవుతుందా? రెండవది 144వ సెక్షన్ విధించారు· పబ్లిక్ మీటింగ్ పెట్టలేదు· అది చట్టాన్ని ధిక్కరించినట్లు కాదు గదా? 144వ సెక్షన్ వున్నప్పుడు వారు మీటింగ్ పెట్టుకోకుండా ఆపాలని ఎక్కడ వున్నది? మీటింగ్ పెట్టుకోకుండా ఆపడం అనేది అక్కడ మన పోలీసు అధికారులో, రెవిన్యూ అధికారులో లేకపోతే జుడీషియల్ అధికారులో పూనుకుంటే అది ప్రజాస్వామ్య వ్యతిరేక చర్య ఔతుందా, కాదా? ఈ ప్రభుత్వ విధానానికి భిన్నం అవుతుందా, కాదా? మూడవది మహిళల గురించి నిత్యం చెబుతూ వుంటారే, అలాంటిది వారి మర్మావయాల మీద తన్నడం, స్తనాలు పిసకడం, సిగ పట్టుకుని గుంజడం ఇవన్నీ ప్రభుత్వం ఖండించవద్దా?

(అంతరాయం)

ప్రభుత్వమే అక్కడికి వెళ్లి విషయాలు తెలుసుకుంటే మంచిది· అన్ని పార్టీలతో హౌస్ కమిటీని వేయండి, విచారిద్దాము· నేను ముఖ్యమంత్రిగారికి చేసే విజ్ఞప్తి ఒక్కటే· ఒక వైపు టెర్రరిస్టులతో ఒక రకంగా లాలూచీ, కుస్తీ పడతారా? ప్రజా జీవితంలోకి వచ్చిన వాళ్లను అడవులకు పొమ్మని తరిమి వేస్తారా? వీళ్ళు పొరపాటు చేసి వుంటే చట్ట ప్రకారం

చర్య తీసుకోండి. నేను వద్దని అనడం లేదు. నేను ఈ పదాన్ని చాలా జాగ్రత్త తోటి వివరించాను కానీ ఆ పేరుతో కొన్ని విషయాలు మీ మనస్సులో పెట్టుకుని వాళ్లను ప్రజాస్వామ్య జీవన స్రవంతిలోకి రాకుండా వుండే విధంగా సెట్ చేసే పద్ధతి ఎంత వరకు సమంజసం?

శ్రీ కె. విజయభాస్కర రెడ్డి:— నేను ఇచ్చిన జవాబులో చాలా క్లియర్‌గా చెప్పాను. ఎలాంటి వారినయినా క్షమించేది లేదని చెప్పాను. విచారణ చేయిస్తానని చెప్పాను.

శ్రీ ఎం. ఓంకార్:— ఎవరిని క్షమించేది లేదు? మౌన ప్రదర్శన చేస్తున్న వారి మీద, మహిళల మీద అఘాయిత్యాలు చేసిన వారి మీద చర్య తీసుకుంటారా? చెప్పండి? అదేనా ప్రభుత్వ ఉద్దేశ్యం? ముఖ్యమంత్రిగారి ఉద్దేశ్యం మీద నేను అర్థం చేసుకున్నది ఏమిటంటే ఏ పార్టీ వాళ్ళు అయినా తప్పులు చేస్తే వాళ్లను ఏదో రకంగా తన్ని బాదడం అన్నట్లుగా నాకు అర్థం అయింది.

మిస్టర్ స్పీకర్:— పొరపాటు చేసిన వాళ్ల పైన తప్పక చర్య తీసుకుంటామని అన్నారు.

శ్రీ ఎం. ఓంకార్:— ఏమి పొరపాటండి? పోలీసులు అంత దౌర్జన్యం చేయవలసిన పొరపాటు ఏమిటి? ఎవరి మీద దౌర్జన్యం చేయవలయునో ఎక్కడ ఎవరిని అణవవలయునో అక్కడ మాత్రం పోలీసులకు చేత కాదు. అక్కడ లాలూచీలు, కుస్తీలు. ఇక్కడ ప్రజా జీవన స్రవంతిలో వుండి పని చేయడానికి వచ్చిన వాళ్ల మీద దౌర్జన్యాలా? ఏ రకంగా ఈ రెండింటికి పొంతన వుంటుంది? ప్రజా సహకారం కావాలి, అందరు సహకరించాలని అంటున్నప్పుడు ప్రభుత్వం చేసే ఈ చర్యలు ఎంతవరకు సమంజసం? ముఖ్యమంత్రిగారు దయచేసి చెప్పడం మంచిది.

శ్రీ కె. విజయభాస్కర రెడ్డి:— నాకు చెప్పడానికి ఏమీ లేదు. ఆ వివరాలలోకి నేను పోదలచుకోలేదు. చాలా విషయాలు చెప్పవలసినవి కావు. నాకు అంతా తెలుసు. పత్రికల వాళ్లపైన జరిగినది నేను సమర్థించడం లేదు.

శ్రీ కె. విద్యాధర రావు:— ముఖ్యమంత్రిగారు చాలా చక్కగా చెప్పారు. పత్రికా విలేఖరుల మీద జరిగిన దానిని నేను హర్షించడం లేదని అన్నారు. పోలీసు ఆఫీసర్ల మీద కూడా చర్య తీసుకోమనండి. ముఖ్యమంత్రిగారు చెబుతూ గత ప్రభుత్వ 7 సంవత్సరాల పరిపాలన కంటే ఈ ప్రభుత్వ నాలుగు సంవత్సరాలలో ఎక్కువ శాశ్వత గృహాలు కట్టడం జరిగిందని చెప్పారు. 1991వ సంవత్సరం గవర్నర్ అడ్రస్ ఆమోదించి ప్రకటించిన దానిలో 1990వ సంవత్సరం వరకు 11 లక్షల 74 వేల ఇళ్ళు మంజూరు అయితే 10 లక్షల 18 వేల ఇళ్ళు పూర్తి అయ్యాయని పట్టిక ఇచ్చారు. మరి ఇవాళ గవర్నర్ అడ్రస్‌లో ఫిబ్రవరి వరకు 14 లక్షల 96 వేల ఇళ్ళు కట్టామన్నారు. అంటే అందులో ఒక లక్షా 70 వేల

ఇళ్లు నియోజక వర్గం డెవలప్‌మెంట్ డబ్బుతో కట్టిన ఇళ్లు ప్రజల సొమ్ము కోట్ల ప్రోత్సహించిన డబ్బుతో కట్టిన ఇల్లు దానిని బట్టి ఏది వాస్తవమో చెప్పాలి. ప్రభుత్వం చెప్పిన మాటను ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

(అధికార పక్షం నుంచి అభ్యంతరం)

మిస్టర్ స్పీకర్:- అడిగినప్పుడు మన దగ్గర నుంచి సమాధానం వస్తుంది. కొందరు పదేపదే ఎందుకు? అధికారంలో వున్న వాళ్లు ఇంత హడావిడి చేస్తే మరల వారు చేయవచ్చు మనకు ఇబ్బంది అవుతుంది. సౌమ్యంగా వుండడం మంచిది. గం. 2-00లకు క్లోజ్ చేయాలి.

శ్రీ కె. విద్యాధరరావు.- తెలుగుదేశ ప్రభుత్వం ఆరున్నర సంవత్సరాల కాలంలో 10 లక్షల ఇళ్లు పూర్తి చేసిన మాట వాస్తవం కాదా? 1986వ సంవత్సరంలో ఎ.పి.టు ఇరిగేషన్ స్కీము క్రింద వరల్డ్ బ్యాంక్ డబ్బులు విడుదల చేసిన మాట వాస్తవం కాదా? 1989వ సంవత్సరంలో ఫస్ట్ ఫేజ్ టెండర్స్ కాల్‌ఫార్ చేసి కాంట్రాక్ట్‌కు అప్పగించిన మాట వాస్తవం కాదా? అదే 1989వ సంవత్సరంలో 81 కోటి రూపాయలు గొయ్యల పెంపకం కోసం మంజూరు చేస్తే 5 సంవత్సరములు గడిచినా కూడా ఇంతవరకు బెనిఫిషరీస్‌ను ఎంపిక చేసి స్టాక్ హ్యాండోవర్ చేయలేక కాలయాపన చేసిన మాట వాస్తవం కాదా?

శ్రీ కె. విజయభాస్కర రెడ్డి:- అధ్యక్షా, 1983...

శ్రీ కె. విద్యాధర రావు:- 1990వరకు 11 లక్షల 74 వేల ఇళ్లు....

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:- 1983 నుంచి కాదండీ, 1969 నుంచి.

శ్రీ కె. విద్యాధర రావు:- కాదండీ, గవర్నర్ అడ్రస్ కాపీ చూడండి. మీ పత్రిక మీద మీకే నమ్మకం లేకపోతే ఎలా?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:- 1969వ సంవత్సరంలో ఇళ్లు కట్టినప్పటి నుంచీ లెక్కలోకి తీసుకుని మీ లెక్కలో పెట్టుకుంటే మేము ఏమి చేస్తాము.

శ్రీ కె. విద్యాధరరావు:- 1988వ సంవత్సరంలో ఎ.పి. టు ఇరిగేషన్ స్కీము వరల్డ్ బ్యాంక్ టెండర్ విషయం అడిగాను. ఎ.పి.టు ఇరిగేషన్ స్కీముకు వరల్డ్ బ్యాంక్ డబ్బు రిలీజ్ చేసిన మాట వాస్తవం కాదా? 1989వ సంవత్సరంలో ఫస్ట్ ఫేజ్ టెండర్స్ ఎంటర్టైన్మెంట్ కూడా అయింది.

శ్రీ కె. విజయభాస్కర రెడ్డి:- ఎంత ఖర్చు పెట్టారు. రు. 30 కోట్లు జీతాలకు...

శ్రీ కె. విద్యాధర రావు:- అధ్యక్షా, ఇందాక *** చెప్పి ఇప్పుడు ఎట్లా పెట్టారనిఅంటే ఎలా? 1988వ సంవత్సరంలో రిలీజ్ చేసిన దానికి 1994వ సంవత్సరం *** చెప్పడం సమంజసంగా లేదు.

శ్రీ కె. రోశయ్య.- అధ్యక్షా, విద్యాధరరావుగారు ఇందాక మాట్లాడుతూ *** అని అన్నారు అది మంచి సంప్రదాయం కాదు. మీరు ఒయిటీసి చేసండి. నేను చెప్పిన మాట ఏమిటంటే, మొన్న గవర్నర్ ప్రసంగం జరిగినప్పుడు, వారు చేసిన ఏర్పాటు గురించి చెప్పాను-చెవులకు అడ్డం పెట్టుకోవడం, నోటికి అడ్డం పెట్టుకోవడం గురించి చెప్పాను. కాని మీరు అవి అన్నీ *** మంచిది, అదే బాగుంటుంది అని అనుకొంటే ఐ లెవ్ ఇట్ టు యు.

శ్రీ కె. విద్యాధర రావు:- ఐ విల్ రెక్టిఫై స్టేట్మెన్ట్ అధ్యక్షా. *** అన్న మాట అన్‌పార్లమెంటరీ అని రోశయ్యగారు భావిస్తే, నేను సంతోషంగా విత్‌డ్రా చేసుకొంటున్నాను. కానీ అవాస్తవాలు చెప్పిన మాట వాస్తవమా? కాదా? అని అడుగుతున్నాను. ఏ.పి-2 స్కీంకు 1988లో డబ్బు రిలీజ్ అయితే, 1994లో రిలీజ్ అయిందని చెప్పడం అవాస్తవం కాదా? సత్యదూరం కాదా? ఇది *** కాదా అని నేను అడుగుతున్నాను.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ రెస్యూమ్ యువర్ సీట్స్. సభకు ఎందుకు వచ్చామో దయచేసి అర్థం చేసుకోండి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, సారా నిషేధం ఉద్యమంలో పాల్గొన్న మహిళల మీద కేసులు ఎత్తివేయకుండా, అంతకన్నా చాల సీరియస్ కేసులు, మర్డర్ కేసులతో సహా ఎత్తివేశారు.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, తమరి ద్వారా విద్యాధరరావుగారిని వినమని కోరుతున్నాను ఏ.పి.-2 ప్రాజెక్టుకు......

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- మీరు కనీసం సీట్లలో కూర్చోండి. ఐ రెక్వెస్ట్ ది మినిస్టర్స్ ఆల్‌సో. ఏప్‌లను, చీఫ్ విప్‌లను ఏమని అనాలో నాకు తెలియడం లేదు. ఐ రెక్వెస్ట్ ది మినిష్టర్స్ ఆల్‌సో ఐ రిక్వెస్ట్ ది మెంబర్స్ ఆల్‌సో... ఐ కాంట్...

***Expunged as ordered by the Chair.

శ్రీ ఎ.మాధవరెడ్డి:- (కాంగ్రెసు పార్టీ సభ్యులనుద్దేశించి) క్రమశిక్షణ లేదు.

మిస్టర్ స్పీకర్:- అది రెండు వైపుల వారికీ వర్తిస్తుంది, అనే వాళ్ళు జాగ్రత్త.

శ్రీ టి.వెంకటేశ్వరరావు:- నేను అడిగిన దానిలో...ఇంత కంటె దారుణమైన కేసులను కోట్ల రూపాయలను తగులబెట్టిన కేసులను మీరు ఏకపక్షంగా ఉపసంహరించుకొన్నారు, మహిళలపై పెట్టిన కేసులు ఉపసంహరించుకోకపోవడం అన్యాయం అని. నేను ఫైనల్‌గా ఒక మాట చెప్పుతాను. కృష్ణయ్య అడిగిన దాని విషయంలో, వాళ్ల పార్టీని మీరు నిషేధించారా? చట్ట విరుద్ధంగా వాళ్ళు ప్రవర్తిస్తే, అభ్యంతరం లేదు. కాని మౌనంగా ఊరేగింపు జరుపుకొంటున్న ఆడ వారి మీద అత్యంత దారుణంగా, అత్యాచారం జరిగితే, దానిని మీరు సమర్థిస్తారా అని అడుగుతున్నాను. ఆంధ్రప్రభ దినపత్రిక సంపాదకీయంలో వ్రాసిన విషయాలు చూచి సిగ్గుతో తలవంచుకోవాలి ఎవరైనా. ఇంత కంటె దారుణం మరొకటి లేదు. ఈ విధంగా మీరు ఈ ప్రభుత్వ నిర్బంధ విధానాన్ని సమర్థించ పూనుకోవడం పచ్చి అన్యాయం. వాళ్ళు దౌర్జన్యాలు చేస్తే కేసులు పెట్టండి. వాళ్లను లాకప్‌లో పెట్టండి అభ్యంతరం లేదు. వాళ్ల పార్టీ తప్పు చేస్తే నిషేధించండి. ఆడవారి మీద జరిగిన అత్యాచారాలన్నింటిని 'ఆంధ్రప్రభ సంపాదకీయంలో వ్రాసింది చదువుకొని మీరు సమర్థించగలరా అని నేను అడుగుతున్నాను. ఈ పేపర్ మీరు చదవండి..'

(పేపర్‌ను సభాపతికి అందజేశారు)

శ్రీ సిహెచ్.విద్యాసాగరరావు:- అధ్యక్షా, మీరు చేతో బిల్లను, మైక్‌ను కొట్టి, కొట్టి మీ చేతికి నొప్పి పుడితే బాధ్యత ఎవరు వహిస్తారు? ముఖ్యమంత్రి వహిస్తారా, రోశయ్యగారు వహిస్తారా? ముఖ్యమంత్రిగారు అత్యవసర పని మీద వెళ్లారు, అభ్యంతరం లేదు. కాని ప్రభుత్వ పరంగా కొన్ని క్లారిఫికేషన్లు రావలసిన అవసరం ఎంతైనా ఉంది. కొన్ని అంశాలు స్పష్టంగా లేవు. ఒకటి అధ్యక్షా... భూసేకరణ గురించి పదే పదే చెప్పడం జరిగింది. భూసేకరణకు సంబంధించి ప్రతి జిల్లాలోనూ ప్రభుత్వం నుండి కొన్ని ఆర్డర్లు వచ్చాయి. ఏ గ్రామంలో అయితే ఇంతవరకు భూసేకరణ చేయబడలేదో, అటువంటి గ్రామాల్లో మాత్రమే తీసుకోవాలన్న చాల స్పష్టంగా చెప్పబడింది. అంటే అధ్యక్షా, ఇప్పటి వరకు సాధారణంగా హరిజనులకు, వెనుకబడిన తరగతుల ప్రజలకు ఇండ్ల కేటాయింపు కోసం లాండ్ అక్విజిషన్ జరిగేది. కాని ఇప్పుడు ఈ జి.వో. ప్రకారం క్రొత్తగా హరిజనులకు, వెనుకబడిన తరగతుల వారికి ఇండ్లు ఇచ్చేందుకు భూసేకరణ చేసే పరిస్థితిలేదు. కాబట్టి ఆ జీ.వో.ను ఉపసంహరించుకొని, అవసరాలకు అనుగుణంగా ప్రతి జిల్లాలో ఏ గ్రామల్లో అయితే అవసరం ఉందో, ఆ గ్రామాల్లో లాండ్ అక్వయిర్ చేయడం కోసం మీరు ఒక అవకాశం కల్పిస్తారా? ఎందుకంటే ఇప్పుడు ఆ సర్క్యులర్ వల్ల ఆ అవకాశం లేదు. అది ఒకటి. ఇక రెండవది, గృహనిర్మాణానికి సంబంధించిన విషయం. ఏదో సదస్సులో మీరు చెప్పారు, గ్రామంలో ఇండ్ల నిర్మాణానికి 8 వేల రూపాయలు

సరిపోవడం లేదని, దాని కన్నా ఇంకా ఎక్కువ ఖర్చు పెట్ట ఉందని. దానిని దృష్టిలో ఉంచుకొని, 8 వే రూ.ల నుండి 12 వేల రూపాయలకు చేయాలని, ప్రస్తుతం అర్బన్ ఏరియాల్లో ఇస్తున్న 12 వేలు చాలవని దానికి 16 వేల రూపాయలు చేయాలని చెప్పడం జరిగింది. దానిని గురించి ఒక విధానపరమైన నిర్ణయం తీసుకొంటారా అని అడుగుతున్నాను. ఇక చివరిది ధర్మారావుగారికి సంబంధించినది. గతంలో కూడ ఒక జర్నలిస్టు మీద ఒక సబ్–ఇన్‌స్పెక్టరు దౌర్జన్యం చేస్తే, అతన్ని ట్రాన్స్‌ఫర్ చేశారు. అయితే ట్రాన్స్‌ఫర్ చేసి, ఇదివరకు కన్నా మంచి పోస్టింగ్ ఇచ్చారు. ఒకవేళ మీరు పొరపాటును గ్రహిస్తే, అతనికి పనిష్‌మెంట్ ఇస్తే బాగుండేది కాని, దానిని ప్రమోషన్‌గా భావించి, మంచి స్థానంలో వేసారు. ఇక సి.పి.ఐ. (ఎం.ఎల్) యాక్టివిటీస్ విషయానికి వస్తే, అప్రజాస్వామిక పద్ధతిలో ముఖ్యంగా స్త్రీల మీద దౌర్జన్యం, పత్రికా విలేఖరుల తలలు పగులగొట్టడం జరిగింది. వారు మీ ఛాంబర్‌కు కూడ వచ్చి చూపించారు. కాబట్టి దాని మీద విచారణ జరిపించండి. ఎందుకంటే వారు స్పీకర్ దగ్గరికి కూడా వచ్చి చెప్పడం జరిగింది. అందుకు మీరు (గౌరవ స్పీకర్) కూడ స్పందించారు. హోమ్ మినిష్టరు గారు హుందాతనంగా నిష్పక్షపాతంగా విచారణ జరిపించండి. ఒకవేళ సి.పి.ఐ.(ఎం.ఎల్). యాక్టివిటీస్ అభ్యంతరకరంగా ఉంటే, బ్యాన్ చేయండి. ఆ విధంగా అణిచివేస్తే నాకు అభ్యంతరం లేదు. కాని ప్రజాస్వామ్య పద్ధతిలో ఊరేగింపు జరుపుతున్న మహిళలు, ముఖ్యంగా బడుగువర్గాలకు చెందిన మహిళల పట్ల అత్యాచారం జరపడం అన్యాయం. ఆంధ్రప్రభ ఎడిటోరియల్‌లో దారుణంగా వ్రాసారు. విలేఖరులకు అన్యాయం జరిగింది. వారు శాసనసభ ప్రాంగణంలోకి వచ్చారు. మేమందరం చూసాం కూడ. దాని మీద విచారణ జరిపించి, యాక్షన్ తీసుకోండి ఈ మూడు ప్రశ్నలకు సమాధానాలు ఇప్పిస్తే, మీకు పది వేల నమస్కారాలు సార్.

శ్రీ ఎ.ధర్మారావు:– అధ్యక్షా, ... ఈ రకంగా ఎంత సేపు అయినా చర్చను కొనసాగించవచ్చు. ప్రొసీజర్ ప్రకారం ఛీఫ్ మినిస్టరుగారు రిప్లయి ఇచ్చారు, కొన్ని క్లారిఫికేషన్లకు సమాధానాలు కూడ చెప్పారు. కొన్నిటికి సంతృప్తికరమైన సమాధానాలు ఇచ్చారు. వారు సమయం లేక వెళ్ళిపోయారు. అయినా ఇంకా గంటా వాయిదా చేయమంటే వీలు కాదు. కాని ముఖ్యంగా, వెంకటేశ్వరరావుగారు, విద్యాసాగరరావుగారు హోమ్ డిపార్టుమెంట్‌కు సంబంధించి చెప్పారు. కరీంనగర్‌లో జరిగిన సంఘటనల గురించి, జర్నలిస్టుల మీదదాడి గురించి చెప్పారు...

శ్రీ కె.విద్యాధరరావు:– అధ్యక్షా, తెలుగుదేశం అంటేనే వారికి ఎలర్జీగా కనపడుతున్నది. పోలీసు వాళ్ళ మీద చర్య తీసుకోమని ముఖ్యమంత్రిగారిని అడిగింది నేను.

శ్రీ ఎ.ధర్మారావు:– ముఖ్యమంత్రిగారు సభ నుండి వెళ్ళిపోయిన తరువాత వారిద్దరు మాట్లాడారు, కాబట్టి, హోమ్ మినిస్టరుగా నాకు బాధ్యత ఉంది కాబట్టి చెప్పుతున్నాను. కరీంనగర్‌లో జరిగిన సంఘటనలో జర్నలిస్టులకు కొద్దిగా దెబ్బలు

తగిలినట్లుగా మా దృష్టికి వచ్చింది. దాన్ని మీద విచారణ జరిపించి, యాక్షన్ తీసుకోబడుతుంది. అయితే గతంలో జరిగిన సంఘటనలో ఒక జర్నలిస్టు మీద దాడి జరిగితే, అందుకు సంబంధించిన ఎస్.ఐ ను ట్రాన్స్‌ఫర్ చేసి, మంచి పోస్టింగ్ ఇచ్చారని విద్యాసాగరరావు గారు అన్నారు. ఎస్.ఐ.ను ఎక్కడ వేసినా ఒకటే. అతను తప్పు చేశాడా, లేదా అని విచారించడానికి ఒక ఉన్నతాధికారి చేత విచారణ జరుగుతున్నది. ఈ విచారణ జరిగేలోపల, అతనిని అక్కడే ఉంచితే ఎవిడెన్స్‌కు భంగం వాటిల్లవచ్చునని భావించి, ఫ్రీ ఎంక్వయిరీకి ఫెసిలిటేట్ చేస్తూ, ఎస్.ఐ.ను మరొక చోట వేశాం. అయితే ఇందులో ప్రమోషన్ ఇవ్వలేదు. ఇట్ ఈజ్ ది రిక్వైర్మెంట్ ఆఫ్ ది సిట్యుయేషన్. దట్ హాజ్ బీన్ డన్. ఇకపోతే ప్రస్తుతం కరీంనగర్‌లో జరిగిన సంఘటనలపై విచారణ జరిపించి, యాక్షన్ తీసుకొంటాము అధ్యక్షా, కానీ, ఎట్ ది సేమ్ టైమ్, ఏదో మహిళలను ఇన్‌హ్యూమన్‌గా చూశారని, దౌర్జన్యం చేశారని వెంకటేశ్వరరావుగారు ఇతరులు చెప్పిన దాంట్లో వాస్తవం లేదు. కాని మహిళలను అరాచక చర్యలకు పాల్పడేటట్లు ప్రోత్సహించి, వారిని సూడో పి.డబ్ల్యు.జీ.గా తయారుచేయవద్దని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. అది రాష్ట్రానికి మంచిది కాదు, వారి పార్టీకి మంచిది కాదు? పి.డబ్ల్యు.జీ. అనే వాళ్లు కూడ వారి పార్టనర్సే. ఇప్పుడు వారికి
౦౦ కూడా ముప్పు వచ్చింది. ఈ విధమైన ప్రోత్సాహం వల్ల వారి పార్టీ కూడ అనుభవించవలసి వస్తుంది. కాబట్టి ఆ విధంగా మహిళలను సూడో పి.డబ్ల్యు.జీ. వర్కర్స్‌గా తయారుచేయవద్దని మాత్రం నేను మనవి చేస్తున్నాను. చట్ట ప్రకారం మేము చర్యలు తీసుకొంటాము.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అభ్యంతరం)

మిస్టర్ స్పీకర్:- ఇంత క్లారిఫికేషన్ వచ్చిన తరువాత కూడా ఇలా చేస్తే ఎట్లా?

(శ్రీ పి. అశోకగజపతిరాజు లేచి మాట్లాడటానికి ప్రయత్నిస్తుండగా)

మీకు ఒక్కరికే రూల్స్ తెలుస్తాయని, ఈ దేశంలో నాకు తెలిసినంత ఎవరికి తెలియదనే భావన ఉండొద్దు. దయచేసి కూర్చోండి ఏమి చెప్పుతున్నారో వినండి.

(శ్రీ పి. అశోక్‌గజపతిరాజు ఇంకా నిలబడి ఉండటంతో)

మిస్టర్ అశోక్ .... ఐ హావ్ ఆల్‌రెడీ సెడ్ .. ఐ హావ్ హై రిగార్డ్ టు యు.

(ఇంతలో శ్రీ జి. యాదగిరిరెడ్డి కూడ లేచి మాట్లాడటానికి ప్రయత్నించడంతో)

యాదగిరిరెడ్డి గారు నేను ఒక్కొక్క పార్టీకి ఒక్కొక్కరికి ఇస్తానని చెప్పాను. మీరు ఏ పార్టీకి చెందిన వారు? కనుక దయచేసి కూర్చోండి.

శ్రీ ఎం.బి. చౌహాన్:- ఆయన ఏ పార్టీవారో మీకు తెలియదా?

మిస్టర్ స్పీకర్:- నాకు తెలుసు కాబట్టి చెప్పాను ఒక్కొక్క పార్టీకి ఒక్కొక్కరని.

శ్రీ ఎం.బి.చౌహాన్:- ఏ పార్టీ అని క్వశ్చన్ వేయడం ఏమిటండీ?

మిస్టర్ స్పీకర్:- చౌహాన్‌కు నోరు ఉంటే, మైక్ అవసరం లేదు.

శ్రీ కె.రోశయ్య:- ఏ.పి-2 గురించి వారు (శ్రీ కె.విద్యాధరరావునుద్దేశించి) చెప్పారు. కాబట్టి వారి అటెన్షన్ డ్రా చేస్తూ వారికి ఇన్‌ఫర్మేషన్ చెప్పాలని ప్రయత్నిస్తున్నాను అధ్యక్షా... 1986 లో డిస్కషన్స్ ప్రారంభమయితే, 1988 వరకు కూడా మోడల్ డాక్యుమెంట్స్ సబ్‌మిట్ చేయకుండా రెండేళ్ళు కాలంవృధా చేసుకోవడం జరిగింది. 1988లో మడల్ డాక్యుమెంట్స్ ఇచ్చిన, కాంట్రాక్టులను ఫిక్స్ చేశారు. ఆ కంట్రాక్టర్సు మొబిలైజేషన్ అడ్వాన్సులను కూడా తీసుకొని.....

శ్రీ కె.విద్యాధరరావు:- విత్ ది పర్మిషన్ ఆఫ్ ది ఛైయిర్, ఒక సబ్‌మిషన్ సార్... నేను కోరిన వివరణకు వారు ఒకటి ఇచ్చారు. 1984 కాదు, 1986లోనే నెగోసియేషన్స్ ప్రారంభమయ్యాయని, 1986 వరకు డాక్యుమెంట్లు ఇవ్వలేదని, 1988 లో ఇచ్చారని చెప్పుతూ నా వాదనకు వారు వచ్చారు. అది చాలు. ముఖ్యమంత్రిగారు 1984లో అని ఆరోపణ చేశారు. కాని నేను రెండవ ప్రక్కన కూడ అడిగాను 81 కోట్లు "ప్రాన్ కల్చర్" గురించి, 1989లో వస్తే, ఇప్పటి వరకు ప్రారంభించలేదన్న విషయం వాస్తవమా? కాదా?

శ్రీ కె.రోశయ్య:- అధ్యక్షా, వారు చెప్పారు-నేను మరల వారికి ఇన్‌ఫర్మేషన్ చెప్పాలను కొంటున్నాను. ఉదాహరణకు వాళ్ళు పాపం ఏడేళ్ళు పరిపాలన చేస్తే, ముఖ్యమంత్రిగారు చాల లిబరల్‌గా లెక్క వేసి ఎనిమిదేళ్ళు అని అన్నారు. అది కూడా మీరు వద్దంటున్నారు. ఒక సంవత్సరం ఎక్కువ పెత్తనం చేశారని చెప్పినా బాధనా?

శ్రీ కె.విద్యాధరరావు:- మాకు ఆ అలవాటు లేదు. అవసరం లేదు.

శ్రీ కె.రోశయ్య:- అట్లాగే, 86లో డిస్కషన్స్ ప్రారంభమైనా, యు కుడ్ నాట్ కంప్లీట్ ఇట్ టిల్ 1988. రెండేళ్ళు డిస్కషన్ కోసమే తీసుకొన్నారు.

శ్రీ కె.విద్యాధరరావు:- మీరు మూడేళ్ళు తీసుకొన్నారు.

శ్రీ కె.రోశయ్య మోడల్ డాక్యుమెంట్సు ఇచ్చి, 88లో కంట్రాక్టరును మీరుఫైనలైజ్ చేసి వారికి పని అప్పగించారు. పని ఏమి చేయకుండానే, మొబిలైజేషన్ అడ్వాన్స్ తీసుకొని, పనులకు ఆటంకాలు కల్పించి, తప్పుకొన్నారు. దానిని మరల 1991లో రివైజ్ చేయవలసి వచ్చింది. అధ్యక్షా, కంట్రాక్టర్లుగా విద్యాధరరావు స్వంత మనుష్యులను తీసుకొన్నారని కూడ నేను అనడం లేదు. అనను కూడ. ఆ రోజున కంట్రాక్టర్లు మొబిలైజేషన్ అడ్వాన్స్ తీసుకొని తప్పుకొన్నారు. ఈ రకంగ ఆలస్యం జరిగింది. 1991లో మరల మేము రివైజ్ చేస్తే, 1992 డిసెంబరులో... దయచేసి గురు పెట్టుకోండి... 1992 డిసెంబర్‌లో వరల్డ్ బ్యాంక్ వారు, మేము సాంక్షన్ చేసిన డబ్బును మీరు సకాలంలో

సక్రమంగా వాడుకోలేదు, ఖర్చు పెట్టలేదు, కనుక మేము రద్దు చేస్తామని చెప్పడంతో చాల ఆందోళన పడి, ప్రధానమంత్రితో మాట్లాడి, ఆయన ప్రమేయంతో, ప్రైమ్ మినిస్టర్ ఆఫీసు నుండి వరల్డ్ బ్యాంక్ వారికి నచ్చజెప్పించి, మరల దానికి ఒక అవకాశం తీసుకొన్నాం. అధ్యక్షా, మరొక మాట....

శ్రీ కె. విద్యాధరరావు:- రొయ్యల పెంపకం గురించి చెప్పండి...

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఎంత సేపు వారు 39 సంవత్సరాల పరిపాలన చేశారు, మీరు 7 సంవత్సరాల పరిపాలన చేశారు, వారు ఏమి చేయలేదు, వీరు ఏమి చేయలేదు అని అనుకోవడమేనా? లేకపోతే ఈ రాష్ట్ర అభివృద్ధి గురించి మాట్లాడేదేమైనా ఉందా?

మిస్టర్ స్పీకర్:- ఎగ్జాట్లీ....ఐ అప్రిసియేట్ రాఘవరెడ్డి.. నేను అర్థం చేసుకొన్నాను.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, నేను వారి సంగతే చెప్పుతాను. పాపం రాఘవరెడ్డిగారి సంగతి చెప్పుదామంటే ఇంతవరకు ఎప్పుడూ ఆ అవకాశం రాలేదు. బహుశా వస్తుందని కూడా నేను అనుకోను.. అధ్యక్షా.. విద్యాసాగరరావుగారు ఒక మాట చెప్పారు ఇండ్ల స్థలాల సేకరణకు సంబంధించి. ఇందులో మేము చాల నిబంధనలు పెట్టామని, చాల ఆంక్షలు ఉన్నాయని అన్నారు వాటిని రిలాక్స్ చేశాము. The existing policy has been relaxed allowing the acquisition of house-sites even in hamlets treating them as independent Units. విలేజ్ మొత్తం కాకుండా, హేమలెట్స్‌ను కూడ సెపరేట్‌గా ట్రీట్ చేయడానికి అవకాశం కల్పిస్తున్నాం. దీనికి కావలసిన అదనపు డబ్బులు ప్రొవైడ్ చేశాం. తరువాత యూనిట్ కాస్ట్ గురించి కూడ వారు ప్రస్తావన చేశారు. అధ్యక్షా, కాస్ట్ ఆఫ్ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ పెరిగిన మాట వాస్తవమే. దీనిలో రెండు రకాలైనటువంటి వాదనలు లేవు. అయితే మనం ఇంతవరకు ఇస్తున్న రూరల్ హౌజింగ్‌కి సంబంధించి 8 వేల రూపాయలను పెంచమని కోరుతూ ఉన్నారు. కాని...

శ్రీ ఎం. టి. చౌహాన్:- ఎంత పెంచుతున్నారు?

మిస్టర్ స్పీకర్:- ఏమి చౌహాన్? ఇప్పుడే క్రొత్తగా వచ్చిన వాడిలాగా బిహేవ్ చేయకు.

శ్రీ ఎం. టి. చౌహాన్:- అప్సెట్ సార్.

మిస్టర్ స్పీకర్:- అది మంచి పద్ధతి కాదు. సమాధానం వినకుండా, అడగటం మంచిది కాదు.

శ్రీ కె.రోశయ్య:- 8 వేల రూపాయల రుణం ఇచ్చే ప్యాటర్న్ తమరికి కూడ తెలుసు. నాలుగు వేల రుపాయలు గ్రాంట్ క్రింద, నాలుగు వేల రూపాయలు లోన్ క్రింద ఇస్తున్నాం. అది చాలదు, బిల్డింగ్ కాస్ట్ పెరిగిపోయింది. రుణ మొత్తం పెంచాలని చాల కాలం నుండి కోరుతున్నారు. అయితే యూనిట్ కాస్ట్ పెరిగితే సబ్సిడీ పెరగాలి. లోన్ అమౌంట్ పెరుగుతుంది. ప్రస్తుతం రాష్ట్రప్రభుత్వానికి ఆర్థిక చిక్కులు ఉన్న కూడ, 12 వేల రూపాయిల వరకు లోన్ అమౌంట్ పెంచాలని కోరుతున్నారు. ఆ మేరకు కాకపోయిన కనీసం 10 వేల రూపాయలకు పెంచాలి. అందే 5 వేలు గ్రాంట్ వస్తుంది. 5 వేలు లోన్. ఇది క్లబ్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందువలన దయచేసి ఇంకా పెంచాలని మాట ఆర్థిక పరిస్థితి మెరుగయితే తప్పకుండా ఆలోచిస్తాము. 2-10 మ.

శ్రీ సిహెచ్.విద్యాసాగర్ రావు:- రూరల్ గురించి మీరు చెబుతున్నారు. రూరల్‌లో 8 వేలు అయితే 12 వేలు మీరు అంటున్నా 16 వేలని మేము అంటున్నాము.

శ్రీ కె.విద్యాధర రావు:- కోస్తా ఆంధ్రలో వెటర్నరీ కాలేజి గురించి చెప్పండి.

శ్రీ కె.రోశయ్య:- అది మీకు, నాకు అందరికీ ఇంటరెస్ట్ ఉంది. కానీ నా వద్ద రడిగా సమాచారం లేదు.

Sri Mohd. Virasat Rasool Khan:- Mr. Speaker, Sir, I thank the Hon'ble Chief Minister for giving a detailed reply, but to my utter dismay, he has been silent on almost all very important matters.

During the Chiefministership of Dr. M.Channa Reddy, it was decided to bring water to twin cities from Gōdavari during Mr. Janardhan Reddy's time it was decided to bring water from Nagarjunasagar, and now during Mr. Vijayabhaskara Reddy's time it has been decided to bring water from Krishna. However, very meagre has been allotted in 1993-94 budget, for this purpose. Morever, the Government has not yet started the scheme. The World Bank has not yet agreed to provide any funds. With this speed, it would take atleast seven years for this project to be completed. In the meantime, during these seven years, how do the Government propose to supply water to the population of twin cities?

For Mega City Scheme, Rs.900 crores are said to have been provided. But when this scheme was prepared and finalised no

local M.L.As were consulted. First a plan was prepared and cancelled, then a second time on plan was prepared and cancelled. We do not know what happens to this plan.

Instalments to the Municipal Corporation of Hyderabad have not been released, with the result they are not in a position to repair the roads, let apart the taking up of new roads.

The Chief Minister has not said anything about Urdu Schools and financial assistance to minority institutions.

In panchayat Raj institutions and local bodies the Government is going to have a reservation of 33% for women and 33% for S.C., S.T. and Backward Communities. As a result of this no Muslim community can be represented either in local bodies or panchayat raj institutions, because only one community Laddaf has been termed as B.C. I therefore appeal to the Chief Minister to announce reservations for Muslims and to include various backward communities amongst Muslims as backward and give them place in local bodies.

شری ایم ۔ نرسمہا ریڈی :۔ آپ کے سوال کا جواب یہ ہے کہ پہلے بھی شہر حیدرآباد کو پینے کا پانی لانے کے لئے جو اسکیم تھی وہ کرشنا سے پانی لانے کی تھی ابھی بھی وہی اسکیم ہے ۔ آپ نے کہا کہ بجٹ اسکے لئے نہیں رکھا گیا ہے۔ ہمارے بزرگ چیف منسٹر صاحب کام کر رہے ہیں ۔ اسکے لئے پہلے پیپر پر ٹیکنیکل لوگوں سے پلان لینا پڑتا ہے ۔ اسکے بعد کلیرنس لینا پڑتا ہے ۔ آپ نے کہا کہ ناگرجنا ساگر سے پانی لانے کے سات سال کا عرصہ ہوگا ۔ ہمارے چیف منسٹر صاحب نے اس کام کے لئے ۴۶ کروڑ روپئے رکھے ہیں ۔ ہم کام کرنے والے ہیں صرف بات کرنے والے نہیں ہیں ۔ میگھا سٹی کے تعلق سے آپ نے پوچھا ہے ۔ اسکے لئے ۱۵ کروڑ روپئے سنٹرل گورنمنٹ نے جاری کی ہے اور اسٹیٹ گورنمنٹ بھی ۱۵ کروڑ روپئے دے رہی ہے ۔ ابھی یہ کام فائنل نہیں ہوا ہے ۔ آپ کہہ رہے ہیں کہ اس تعلق سے ایم ایل ایز سے کوئی مشورہ نہیں کئے ہیں ۔ ابھی کوئی فائنل نہیں ہوا ہے ۔ ضرور اس وقت ایم ایل ایز سے مشورہ کرینگے ۔ مائناریٹیز کے ریزرویشن کے تعلق سے پوچھے ہیں ابھی یہ سلیکٹ کمیٹی کے سامنے ہیں اسمیں یہ حل کیا جائیگا ۔

శ్రీ జి. యాదగిరి రెడ్డి:- అధ్యక్షా, కనీసం రెండు మూడు నిముషాలు ఇవ్వాలని కోరుతున్నాను. ఈ రోజు, ఈ అవిశ్వాస తీర్మానం....

మిస్టర్ స్పీకర్.- మీరు అడుగుతారు. సమాధానం చెప్పేందుకు ఇక్కడ వుంటే నాకేమీ అభ్యంతరం లేదు.

శ్రీ జి. యాదగిరి రెడ్డి:- ఈరోజు నాన్ అస్పిషియల్ డే. క్లారిఫికేషన్ అడుగుతాను. ఇది కూడా అడుగుతాను. అదీ, ఇదీ రెండు

మిస్టర్ స్పీకర్:- మీరు అర్థం చేసుకోండి. క్లారిఫికేషనకే అవకాశం ఇస్తున్నాను. ఇంకొకదానికి అడగవద్దు.

జి. యాదగిరి రెడ్డి:- అధ్యక్షా, వ్యవసాయ బోరు బావులకు పవర్ కట్ చేస్తున్నారు పవర్ కట్ కాకుండా గవర్నమెంట్ గ్యారంటీ యిస్తుందా? కరువు ప్రాంతాలుగా ప్రకటించిన ప్రాంతంలో వున్న రైతాంగానికి ఇన్‌వెల్ బోరు సౌకర్యం కలిగిస్తారా? రానున్న వేసవి కాలంలో రక్షిత మంచినీటి సౌకర్యం, గ్రామాలకు మంచినీటి సౌకర్యం కలిగిస్తారా? కేంద్రప్రభుత్వం ద్వారా ఎస్.ఎల్.బి.సికి ఆమోదం తెచ్చి ఆ పని ప్రారంభించడం, శ్రీ రాంసాగర్ ఎగువకాలువ, మరి దీనికి ప్రధానమంత్రిగారు ప్రారంభోత్సవం చేశారు. అది అక్కడనే ఆగిపోయింది. ఆ పని ప్రారంభిస్తారా? కరువు ప్రాంతాలకు ప్రకటించిన నిధులకు గ్యారంటీ యిస్తారా?

మిస్టర్ స్పీకర్:- క్లారిఫికేషన్లు రెంటి కంటే ఎక్కువ అవకాశం లేదు.

శ్రీ జి. యాదగిరి రెడ్డి:- కరీంనగర్ సంఘటన మీద విచారణ జరిపిస్తారా?

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, వ్యవసాయదారులకు వేసవి కాలంలో వారు ఉపయోగించే 2-2 పంపు సెట్లకు ఇచ్చే పవర్‌కు సంబంధించి 13 గంటలు తప్పనిసరిగా ఇవ్వాలి అనే మ. నిర్ణయంతో ప్రభుత్వం ఆలోచన చేసి, దానికి ఎక్కడా విఘాతం లేకుండా ఇవ్వాలని ప్రయత్నం చేస్తున్నాము. తాత్కాలికంగా ఈ మధ్య కొంత ఇబ్బంది వచ్చి, కొంత అసౌకర్యం కలిగిన మాట వాస్తవమైనప్పటికి కూడా కొంత సర్దుబాటు చేసి చెప్పిన మాట ప్రకారం 13 గంటలపాటు విద్యుత్ సరఫరా చేయడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ఏలూరు సదస్సులో రోజుకు 18 గంటలు విద్యుత్ సరఫరా చేస్తామని ముఖ్యమంత్రిగారు ప్రకటించారు. సూపర్ ముఖ్యమంత్రిగారు ఇప్పుడు 13 గంటలు అంటున్నారు. ఇదెక్కడి న్యాయం?

శ్రీ కె. రోశయ్య:- మాకు ఒకే ముఖ్యమంత్రి ఉన్నారు. మాకు సూపర్ ముఖ్యమంత్రి లేరు. ప్రతిపక్షనాయకుడిగా పాపం, ఆయన రాను అంటే నువ్వు ప్రతిపక్ష నాయకుడికి మించిన నాయకుడిగా పోజు వేయడానికి ప్రయత్నిస్తున్నావు. మాకు అక్కర

లేదు. మాకు ఒక నాయకుడు ఉన్నారు. ఆయన నాయకత్వంలో మేము పని చేస్తాము.

శ్రీ కె.సాయి రెడ్డి:- అధ్యక్షా, నేను క్లారిఫికేషను అడగడంతోపాటు క్లారిఫికేషను ఇవ్వవలసిన అవసరం కూడా ఏర్పడుతున్నది. దయచేసి మంత్రివర్యులు తమరు, ప్రతిపక్ష నాయకులు కూడా వినాలి అని కోరుతున్నాను. నిన్న బి.జె.పి.సభ్యులు డా"రాజేశ్వర రావు గారు జీరో అవర్‌లో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు టెండర్లు రద్దయినట్లు ఈనాడు లో వచ్చిన వార్త గురించి ప్రస్తావించినపుడు.

మిస్టర్ స్పీకర్:- మీరు అది అడిగి ఒక క్లారిఫికేషను తీసుకోండి. 304లో అడ్మిట్ అయింది తీసివేస్తాను. మీరు అర్థం చేసుకోండి. 304లో అడిగారు, అడ్మిట్ చేశాము. If anything goes I will cancel your 304 సబ్జెక్టు వచ్చినపుడు అడగండి, ఇపుడు ఇంకొకటి అడగండి.

శ్రీ కె.సాయి రెడ్డి:- అధ్యక్షా, మీకు దండం పెట్టి అడుగుతున్నాను. ముఖ్యమంత్రి గారు ఇంతకు ముందు నా పేరు తీశారు. అది అపార్థాలకు దారితీసే పరిస్థితి వచ్చింది కాబట్టి చెబుతున్నాను. నిన్నవారు మాట్లాడుతున్నపుడు టెండర్లు విషయం సెటిల్ చేయమన్నాము. అంతేకాని, మేము కుంభకోణం కమ్మని అనలేదు. విద్యాధర రావు గారూ, రోశయ్య గారూ, పరస్పరం క్లా రిఫికేషను ఇచ్చారు. వారు ఇరువురి కంటె నాకు ఎక్కువ వివరాలు తెలుసు. నేను ఆ ప్రాంతం శాసన సభ్యుడిని. పనులు ఆగిపోయాయి ఎనిమిది సంవత్సరాలుగా రైతాంగానికి నీళ్లు లేవు. 1988 లో టెండర్లు పిలిచిన తరువాత వాళ్ళు మిస్-కోట్ చేసి, పనులు చేయకపోతే, మొబిలైజేషన్ అడ్వాన్సు తీసుకుని వారు పనులు చేయలేదని రోశయ్యగారు అన్నారు. That is not the case, with all the contractors కొంతమంది 60 శాతం చేశారు. మా ప్రాంతానికి కూడా అందరినీ సమానంగా చూసి, టెండర్లు రద్దు చేయవద్దని కోరాము. తెలుగుదేశం ప్రభుత్వం ఉన్న సమయంలో టెండర్లు పిలువబడ్డాయి. టెండర్లు క్యాన్సిల్ చేస్తే లేట్ అవుతుంది, నిర్మాణ వ్యయం పెరుగుతుంది, ఎక్కువ కోట్ చేయండని అందరం కోరాము. ముఖ్యమంత్రిగారు కూడా సభలో ఒప్పుకున్నారు. It is a fact that they have quoted less. టెండర్లు క్యాన్సిల్ చేయమని ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు. తరువాత చేశారు. వివరాలు ఏమైనా కావచ్చు. మళ్లీ టెండర్లు పిలవడానికి సంవత్సరన్నర పట్టింది. రు.100 కోట్లు ఎక్కువ అయింది. ఇది పేపర్లో వచ్చింది కాబట్టి వారు ప్రస్తావన చేశారు. తెలంగాణా వెనుకబడిన ప్రాంతాలలో రెండు జిల్లాలకు నష్టం జరుగుతోంది. దాదాపు రెండు లక్షల ఎకరాలకు నీటి సదుపాయం పోతుందని మంత్రివర్యులకు చెప్పినారు, వారు ముఖ్యమంత్రిగారికి చెప్పినారో లేదో తెలియదు. కేవలం నా అదుర్దా, అక్కడ పనులు జరగాలి. అధ్యక్షా, మనం అంతా కరీంనగర్ జిల్లా శాసన సభ్యులము. అది మంచో, చెడో తెలియదు, అదృష్టమో, దురదృష్టమో తెలియదు. We are three Independents from Karimnagar and have responsibility

to talk about the editorial o- ... Pradesh ఆంధ్ర ప్రభలో వచ్చిన దాని గురించి మేము స్పందించ - ... అని పార్టీల వారూ స్పందించారు. ముఖ్యంగా కరీంనగర్ జి... ముగ్గురు శాసన సభ్యులము ఉన్నాము కనుక మేము స్పందించవలసిన అవసరం ఉందని భావిస్తున్నాను. మేము ఇది వరకే ఆంధ్ర ప్రభలో జిల్లా ఎడిషన్‌లో ఈ సంఘటన ఖండించడం జరిగింది. విలేఖరులపై దాడి, సి.పి.ఐ. (ఎం.ఎల్.) కార్యకర్తలపై దాడి కూడా ఖండించడం జరిగింది. మరొకసారి ఖండిస్తూ, ఈ విషయమై విచారణ జరిపించమని నేను ప్రభుత్వాన్ని కోరుతూ, తమరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ కె. యర్రన్నాయుడు:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు మద్యపాన నిషేధం మీద మాట్లాడుతూ, అంచెలవారీగా ఈ రాష్ట్రంలో సంపూర్ణ మద్య నిషేధాన్ని ప్రవేశపెడతామని అనేక సందర్భాలలో ప్రకటించారు, శాసన సభలో చెప్పారు. కాబట్టి ఈ రాష్ట్రంలో సారాను నిషేధించి, అంచెలవారీగా మద్యపాన నిషేదాన్ని ప్రవేశపెట్టి ప్రజలకు ఒక నమ్మకం కలిగిస్తామని చెప్పిన ప్రభుత్వం చీప్ లిక్కర్‌ను ప్రవేశపెట్టి క్రొత్తగా లిక్కర్ షాపులకు ఎందుకు లైసెన్సులు ఇస్తున్నది? దానికి సమాధానం చెప్పాలి. (2) మైనర్ ఇరిగేషన్ యియర్‌గా ఈ సంవత్సరాన్ని పాటిస్తున్నామని చెప్పారు. మీరు మైనర్ ఇరిగేషన్‌కు ఒక ప్రత్యేక ప్రొవిజన్ పెట్టి రు. 100 కోట్లు కేటాయించామని చెప్పారు. రాష్ట్ర శాసన సభ ఒక బడ్జెట్‌ను పాస్ చేసిన తరువాత, దాని తాలూకు పనులు ఏమీ చేపట్టకుండా మైనర్ ఇరిగేషన్ పేరుతో మీరు రు. 100 కోట్లు కేటాయించి, ఈ బడ్జెట్‌ను అమలు చేయకుంటే, ఈ విధానంలో స్వయం ప్రతిపత్తి ఏ విధంగా వస్తుందని మనవి చేస్తున్నాను. ఇంక మూడో విషయం-రాష్ట్రంలో....

మిస్టర్ స్పీకర్:- మీరు క్లారిఫికేషను అంటే, దానిని ద్యూ అడ్వాన్‌టేజ్‌గా తీసుకోకండి. మీరు ఎట్లా అడుగుతారు?

శ్రీ కె. యర్రన్నాయుడు:- ఈ రాష్ట్రంలో తెలుగు గంగ, శ్రీరాం సాగర్ వంటి అనేకమైన ప్రాజక్టులు పూర్తిగా కేంద్ర ప్రభుత్వంక్లియరెన్సులు రాకపోయినా సరే బడ్జెట్‌లో కేటాయింపులు చేసి, పనులు ప్రారంభించినపుడు వంశధార రెండవ దశ గురించి గవర్నరు ప్రసంగంలో ఎందుకు చోటు చేసుకోలేదు? అప్పటి నుంచి ఉన్న వంశధార రెండవ దశకు ఎందుకు బడ్జెట్‌లో కేటాయింపులు చేయడంలేదు అని అడుగుతున్నాను.

శ్రీ ఎం. రఘూమా రెడ్డి:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఏలూరు సదస్సులో రోజుకు 18 గంటలు రైతులకు విద్యుత్ సరఫరా చేస్తామని చెప్పారు. ఇపుడు 13 గంటలని మంత్రిగారు చెబుతున్నారు. ఈ విధంగా రైతులను మోసం చేస్తారా అని అడుగుతున్నాను. ఆర్థిక మంత్రిగారిని హామీ ఇవ్వమని అడుగుతున్నాను. రైతులు యాజిటేట్ చేస్తున్నారు. వారు ఇబ్బంది పడుతున్నారు. కరెంటు లేక బాధ పడుతున్నారు. ఇప్పుడు పంటలు ఒక స్టేజ్‌లో ఉన్నాయి. ఇప్పుడు మీరు కరెంట్ బంద్ చేస్తే, మొత్తం రైతులకు ఇబ్బంది కలిగే

పరిస్థితి ఏర్పడుతోంది కనుక ముఖ్యమంత్రిగారు ఏలూరులో చెప్పిన మాటకు కట్టుబడి, రైతులకు రోజుకు 18 గంటలు విద్యుత్ సరఫరా చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎ మాధవ రెడ్డి:- అధ్యక్షా, ఈ ప్రశ్నకు జవాబు చెబితే అన్నిటికీ జవాబు చెప్పినట్లే. ముఖ్యమంత్రిగారు చాలా గొప్పలు చెప్పి పోయారు. ఏమైనా అంటే, తెలుగుదేశం ప్రభుత్వం హయంలో ఏమీ జరుగలేదు, కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అన్నీ చేశాము అంటారు. రోశయ్యగారు సరియైన సమాధానం చెబుతారని అనుకొంటున్నాను.

శ్రీ ఏ.మాధవరెడ్డి:- దాదాపు అరున్నర సంవత్సరాల తెలుగుదేశ ప్రభుత్వ కాలంలో బలహీనవర్గాలకుగానీ, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలుగానీ ఎన్నో చేపట్టాము. ఈ 4 సంవత్సరకాలంలో వీరు ఎంత అభివృద్ధి సాధించారో శ్వేత పత్రాన్ని విడుదల చేసే దమ్మూ, ధైర్యం వీరికి ఉందా అది చెప్పండి.

(అంతరాయం)

శ్రీ కె.రోశయ్య:- వారు ఒక మాట అన్నారు. అన్నిటికి కలిపి జవాబు చెప్పమన్నారు. చెబుతున్నారు. అదే అర్థం తీసుకొని.......

(అంతరాయం)

నేను ఎన్నోసార్లు చెప్పాను. దమ్మూ, సవాలు, తొడలు కొట్టడం, మీసాలు మెలేయడం అక్కర లేదు. మీసాలు మెలేయడానికి ఎరువు అక్కర లేదు, నీళ్లు అక్కర లేదు, పెరుగు తూనే ఉంటుంది. పెరిగినప్పుడల్లా మీసాలు మెలేయడం, తొడలు కొట్టడం కాదు రాజకీయాల్లో కావలసింది. ప్రజలే అన్నీ నిర్ణయించబోతున్నారు. వీరికి అనేకమయిన డిమాండ్స్ ఉన్నాయి. ప్రతీ డిమాండ్ మీద వీరు మాట్లాడవచ్చు. ఇందాక వీరు చెప్పారు. 90 వరకూ ఇన్ని అంటే మేము చేసినది కాదా, అంటే 1983 వరకూ ఉన్నవన్నీ కొట్టుకుపోయాయా? నాగార్జునసాగర్ 1993కి కట్టాము అంటే మేమే కట్టామని చెప్పమనండి శ్రీశైలం ప్రాజెక్టు మేమే కట్టామని చెప్పమనండి, ఈ మాటలకు సమాధానం చెప్పే వేదిక ఇది కాదు. వీరు చేసే సవాళ్లు, ఆ మీసాలు మెలేయడం కొంచెం తగ్గించుకుంటే వీరికి మంచిది, అందరికీ మంచిది. వీరి 7 సంవత్సరాల పరిపాలనలో బి.జె.పి.వారు ఛార్జిషీట్ పెట్టి శ్వేతపత్రం ప్రకటించమన్నారు, వీరు ప్రకటించారా? శ్వేతపత్రం ఎందుకు? అరమరికలు లేకుండా ఏ రోజుకు ఆ రోజు ఉన్న పరిస్థితిని కప్పిపుచ్చడానికి ప్రయత్నం చేయకుండా అన్నీ వివరిస్తున్నాము.

(అంతరాయం)

రేపు స్టేట్‌మెంట్ తీసుకొచ్చి చూపిస్తా.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, రోశయ్యగారు మాట్లాడుతూ డిమాండ్స్ అన్నీ వస్తున్నాయి. డిస్కస్ చేయమంటున్నారు. ఇదే హౌస్‌లో వీరు ఎన్నికయిన మొదటి సంవత్సరం 1990లో, తెలుగుదేశంపార్టీ ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని ఒక వైట్ పేపర్ పెట్టి ఆ రోజు డిస్కస్ చేశాము. అదే విధంగా ఈనాడు 10వ ఫైనాన్స్ కమీషన్‌కి వీరు వెళ్ళినప్పుడు రాష్ట్రంలో డబ్బులు లేవు, దివాళా తీసాము, రాబోయే రోజులలో అప్పును చెల్లించే పరిస్థితిలో లేము, ఉద్యోగులకు జీతాలు చెల్లించే పరిస్థితిలో లేము, కాబట్టి లిబరల్‌గా సహాయం చేయాలని వీరు అడిగారు. అదే విధంగా ఈ హౌస్‌లో పే స్కేల్స్ గురించి చర్చ పెట్టారు. జీతాలు కూడా చెల్లించలేమని వీరే ఒప్పుకున్నారు. ఈ రోజు ముఖ్యమంత్రి మాట్లాడుతూ మేము అప్పులు తెస్తున్నాం, బృహత్తరమయిన అభివృద్ధి సాధించాము, ఇంతకుముందు ప్రభుత్వం ఏమి చేసిందో అదే చేయడం జరిగిందని చెప్పారు. తెలుగుదేశ ప్రభుత్వ 7 సంవత్సరాల పరిపాలనలో రు. 2,500 కోట్లు అప్పు తెచ్చాము, కానీ ఈ 4 సంవత్సరాలలో రు. 6,500 కోట్లు అప్పు తెచ్చి ఇంకా నాలుగైదు వేల కోట్ల రూపాయలు అప్పుతెచ్చి పూర్తిగా రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి దించాలని ప్రయత్నం చేస్తున్నారు. అంతేకాకుండా అభివృద్ధిని సాధించామని గొప్పలు చెబుతున్నారు. నేను మంత్రిగారిని డిమాండ్ చేసేదేమంటే, రు. 6,500 కోట్లు వీరు తెచ్చింది దేనిదేనికి ఖర్చు పెట్టారు? ఎంత పర్సెంటేజ్ ఎక్సెస్ టెండర్స్‌కి ఇచ్చారు, ఆ వాస్తవాలన్నింటిని బయట పెట్టండి? అదే వైట్ పేపర్‌ది పబ్లిష్ చేస్తే, ఇది రాష్ట్రానికి రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగపడిందా లేక వీరి జేబిలలోకి ఉపయోగపడిందా ప్రజలకు తెలుస్తుంది. దానికి వీరు సిద్ధంగా ఉండాలని అడుగుతున్నాను.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఇది ప్రశ్నోత్తరాల సమయం కాదు. లేకపోతే మాట అంటే మాట జవాబు చెప్పే సందర్భమూ కాదు. కానీ వారు చెప్పినవికొన్ని ప్రధానమయినవి కాబట్టి నేను క్లుప్తంగా సమాధానం చెప్పడానికి ప్రయత్నం చేస్తాను. 1989 నవంబర్‌లో తెలుగుదేశం పార్టీ అప్పటివరకూ అధికారంలో ఉండి ఎన్నికల అనంతరం కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చింది. ప్రభుత్వ వ్యవస్థలో మార్పు వచ్చింది. ఆనాటి పరిస్థితి ప్రజలకు తెలియపర్చాలనే ఉద్దేశంతో ఒక వైట్ పేపర్ ప్రకటించడం జరిగింది. ఈ రోజు వారే చెప్పారు. 10వ ఫైనాన్స్ కమీషన్ ఇచ్చిన నివేదిక మొత్తాన్ని ఓపిక ఉంటే దయచేసి వీరి-ని చదవమనండి రేపు అంటే 21, 22ననో తెచ్చి ఈ సభలో ప్రతీ సభ్యుడికి అందచేయ బోతున్నాము. ఏదయితే చెప్పామో అదే. అందులో రహస్యం ఏమీ లేదు. మాదంతా బాగుంది. మేమేదో చేశామని చెప్పలేదు. ముఖ్యమంత్రిగారు చెప్పినా, నేను చెప్పినా చంద్రబాబునాయుడుగారికి, మిగతావారికి ఏదో ఒక భయం ఉన్నట్లు ఉంది. ఏదో మేమూ అప్పులు చేశామనే, వీరు వచ్చి అప్పులు తీర్చాలనే. వీరికి అంత అవస్థ కలిగించము. అప్పులో, సొప్పులో మేమే చూసుకుంటాము. మాకు చేతనవుతుంది, వీరిని కూర్చోమనండి. వైట్ పేపర్, వైట్ పేపర్ అని అంటున్నారు. నేను క్లియర్‌గా చెప్పాను. ఒక ప్రభుత్వ వ్యవస్థలో మార్పు వచ్చింది కాబట్టి ఆనాడు మీరు చెప్పారు. మొన్న నేనూ లెజిస్లేషన్

తీసుకువచ్చినప్పుడు ఎస్.ఎమ్.ఆర్ కానీ, టెంపరరీ అపాయింట్‌మెంట్స్ జరుగుతున్న పరిస్థితులపైన దాచిపెట్టాలనుకుంటే బిల్లు ప్రవేశపెట్టి ఉరుకునేవాణ్ణి కానీ చెప్పలేదే. నేటి పరిస్థితి వీరికి తెలియాలనే, వీరూ అవగతం చేసుకోవాలనే, ఇవాళ పాలకపక్షంగా మేము ఉన్నప్పటికీ ఆంధ్రప్రదేశ్ శాసనసభ మొత్తంగా బాధ్యత తీసుకుంటుంది కాబట్టి వాస్తవాలను కప్పిపుచ్చాలని చెప్పడం లేదు. ఎప్పటికప్పుడు పరిస్థితి తెలియపరుస్తున్నాము. ఏది దాచి పెట్టడం లేదు.

Mr. Speaker :- Now, amendments.

Sri K. Yerrannaidu :- Sir,I beg to move:

Add the following at the end --

"Failure to mention about the inflationary and cascading effects of taxes due to imposition of multipoint turnover tax."

Sri K. Yerrannaidu :- Sir, I beg to move:

Add the following at the end --

"Failure to mention about the scarcity of drinking water in the State."

Mr. Speaker :- Amendments moved.

Sri Y. Ramakirshnudu :- Sir,I beg to move:

Add the following at the end --

"For not mentioning steps to prevent unemployment which is rampant."

Mr. Spaker :- Amendment moved.

Sri N. Prasanna Kumar Reddy :- Sir, I beg to move:

Add the following at the end --

"For not taking corrective steps to improve the deteriorating law and order situation in the State."

Mr. Spaker :- Amendment moved:

Smt. E. Sitaramamma :- Sir, I beg to move:

Add the following at the end --

"For being silent about imposition of total prohibition in the State."

Mr. Speaker :- Amendment moved.

Sri Y. Ramakrishnudu :- Sir, I beg to move:

Add the following at the end --

"For not mentioning about utilisation of Krishna waters according to Bachawat Award before 2000 A.D."

Mr. Speaker :-Amendment moved.

Smt. K. Pratibha Bharathi : Sir, I beg to move:

Add the following at the end --

"For not mentioning the steps for the control of the spiraling price rise."

Smt. K. Pratibha Bharathi :- Sir, I beg to move:

Add the following at the end --

"For being silent about to conducting of the Election for the Local Bodies.

Smt. K. Pratibha Bharathi:- Sir, I beg to move.

Add the following at the and --

"For being silent about the implementation of the scheme of 13% reservation to women introduced by the previous Government for the purpose of the employment."

Mr. Speaker:- Amendments moved.

Sri M. Damodar Reddy :- Sir I beg to move:

Add the following at the end --

"Does not mention about the severe drought condition and the relief measures taken."

Sri M. Damodar Reddy :- Sir I beg to move:

Add the following at the end --

"Failure to mention the corrective steps to arrest the fall in the production of food grains."

Mr. Speaker :- Amendments moved:

Sri G. Appala Suryanarayana :- Sir, I beg to move:

Add the following at the end --

"For being silent on the imposition of ban on cotton exports."

Mr. Speaker :- Amendment moved.

Sri C. Mutyam Reddy :- Sir, I beg to move.

Add the following at the end --

"For not mentioning the steps taken to overcome the losses in the public sector."

Sri P. Kanaka Sundara Rao :- Sir, I beg to move:

Add the following at the end --

"For not mentioning about the recruitment of teachers in the existing vacancies."

Mr. Speaker :- Amendment moved.

Sri G. Appala Suryanarayana :- Sir, I beg to move:

Add the following at the end --

"Failure to mention about the steps taken to overcome the shortage of power."

Mr. Speaker :- Amendment moved.

Sri R.S.D.P. Appala Narasimha Raju :- Sir, I beg to move:

Add the following at the end --

"Does not factually mention the Bebt Trap and consequent financial burden on the population."

Mr. Speaker :- Amendment moved.

Sri D. Sivarama Raju :- Sir, I beg to move:

Add the following at the end --

For being silent about the issue of new Ration cards to eligible beneficiaries."

Sri D. Sivarama Raju:- Sir, I beg to move: Add the following at the end.

"For not maintaining the consumption of fertilizer and other Agricultural inputs".

Mr. Speaker:- Amendment moved.

Smt. K. Prathibha Bharathi :- Sir, I beg to move:

Add the following at the end --

"For not mentioning about the illegal trade of arrack which is perpetuated by unscrupulous elements."

Mr. Speaker :- Amendment moved:

Sri Y. Ramakrishnudu :- Sir, I beg to move:

Add the following at the end --

"Does not cover Industrial unrest like Nellimarla Jute Mill, Rayalaseema Paper Mill and other Public Undertakings alongwith the consequent unemployment generated in the State."

Sri K. Yerrannaidu :- Sir, I beg to move:

Add the following at the end --

"Does not mention about the arrears to farmers of amounts like Fertilizer subsidy of 67 crores, co-operative subsidy of 38 crores, sugar-cane growers of 11 crores, milk producers 5 crores, crop Insurance of 135 crores, totalling 256 crores."

Mr. Speaker :- Amendment moved.

Sri K. Yerrannaidu, Sir, I beg to move:

Add the following at the end --

"Does not mention the facts about the existance of the Government Order prohibiting the takingup of fresh Drinking Water Schemes in the Urban & Rural areas."

Mr. Speaker :- Amendment moved.

Sri P. Nageswara Rao :- Sir, I beg to move:

Add the following at the end --

'దినదినం పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను అదుపులో వుంచటానికి మరియు అరికట్టుటకు ప్రభుత్వ చర్యలు ప్రస్తావించక పోవటం మరియు డంకెల్ ప్రతిపాదనల దృష్ట్యా ఏర్పడ్డ ప్రతిష్టంభనను ప్రస్తావించకపోవడం-"

Add the following at the end --

రైతులు పండించే పంటలకు ఉదా. పత్తి, పొగాకు, మిరప, ధాన్యం మొదలైన పంటలకు గిట్టుబాటు ధరలు రాక బాధపడుచున్న రైతాంగ విషయాన్ని ప్రస్తావించక పోవటం.

Add the following at the end-

"మూత పడ్డ పరిశ్రమలను తెరిపించడానికి ఎలాంటి చర్యలను ప్రస్తావించకపోవడం"

Sri P. Nageswara Rao:- Sir, I beg to move:

Add the following at the end --

'ముఖ్యంగా రాష్ట్రంలో నెలకొన్న కరువు మరియు మంచినీటి కొరతలను నివారించడానికి ప్రభుత్వం తీసుకోవలసిన సహాయక చర్యలను ప్రస్తావించకపోవటం."

Sri P. Nayeswara Rao :- Sir, I beg to move:

Add the following at the end --

"రాష్ట్రంలో ఖాళీగా ఉన్న వేలాది ఉపాధ్యాయ పోస్టులను భర్తీచేయడానికి సుస్పష్టమైన విధానాన్ని ప్రస్తావించకపోవటంపై."

Sri P. Nayeswara Rao :- Sir, I beg to move:

Add the following at the end --

"రాష్ట్రంలో ఏర్పడిన విద్యుత్ కొరతను అరికట్టడానికి చర్యలపైన, అప్రకటిత విద్యుత్ కోతపైన ప్రస్తావించకపోవడంపై."

Mr. Speaker :- Amendments moved:

Sri B. Venkateswara Rao:- Sir, I beg to move:

Add the following at the end --

"It is however regretted that no mention is made about the increasing unrest among the industrial workers due to growing industrial sickness and the repressive measures adopted against the agitating workers of Rayalaseema Paper Mills, Nellimarla Jute Mill etc. "

Sri B. Venkateswara Rao :- Sir, I beg to move:

Add the following at the end --

"It is however regretted that no mention is made about the acute drought condition prevailing in several parts of the State and the difficulties of the people living therein for drinking water and food and fodder for the cattle."

Sri B. Venkateswara Rao :- Sir, I beg to move:

Add the following at the end --

"It is however regretted that no mention is made that regarding acute financial difficulties of the poor and middle class people as result of rise in prices of all commodities due to the economic policies of the Government of India and the adverse impact on State financial outlays on all the programmes."

Sri B. Venkateswara Rao :- Sir, I beg to move:

Add the following at the end --

"It is however regretted for mentioning that no wait is too long for the establishment of new democratic order in the matter of local self Government in the name of continuing deliberatiions with a view to justify further intended delay in holding elections to local bodies in the State contrary to the spirit of Constitution 73rd and 74th Amendments."

Sri B. Venkateswara Rao :- Sir, I beg to move:

Add the following at the end --

"It is however regretted that no mention is made regarding the rising unemployment among the youth and steps contemplated to mitigate their hardship."

Sri B. Venkateswara Rao :- Sir, I beg to move:

Add the following at the end --

"It is however regretted that no mention is made regarding the formation and implementation of any programme for the opening of closed industries and for the revival of sick industries, as a consequence of which lakhs of workers were rendered jobless, besides losing industrial production."

Mr. Speaker :- Amendments moved:

Mr. Speaker :- The question is :

"That the Members of the Ninth Andhra Pradesh Legislative Assembly assembled in the Twelfth Session are deeply grateful to the Governor for the address which he has been pleased to deliver to the Legislative Assembly on 15th February, 1994".

(Pause)

The motion was adopted:

## అనధికార తీర్మానం

శ్రీ జి. యాదగిరి రెడ్డి:- అధ్యక్షా, ఈ క్రింది అనధికార తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్నాను. "మిగులు భూములను స్వాధీనపరచుకొనటానికి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ భూసంస్కరణల చట్టాన్ని సవరించాలని, భూసంస్కరణలను వెంటనే అమల చేయాలని ఈ సభ ప్రభుత్వానికి సిఫారసు చేయుచున్నది".

(ప్రతిపాదించబడినది)

Mr Speaker :- Non-official Resolution moved.

Mr. Speaker :- The House is adjourned to meet again at 8.30 a.m. on Monday, the 21st February, 1994.

(The House then adjourned to meet again at 8.30 a.m. Monday, the 21st February, 1994).